ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-10-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 264, పేజీలు : 10+6 వెల : 6.50

## మమ్మల్ని ఎన్‌కౌంటర్ చేస్తారేమో: ఆజంఖాన్

5లో

## లోక్‌సభ ఎన్నికల్లో పిడిఏదే హావా: అఖిలేష్



## శుభాకాంక్షలు

విజయదశమి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు

-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు**

పండుగ సందర్భంగా సోమవారం 'వార్త' కార్యాలయానికి సెలవు. మంగళవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 25వ తేదీ బుధవారం

# ఇక రవాణా పటిష్టం

### నేషనల్ హైవేలను 400 కి.మీ మేర అనుసంధానిస్తూ 25 రహదారులు

### వెనుకబడిన రాయలసీమ జిల్లాలలోని ప్రాంతాలకు కనెక్టివిటీ

### ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెన: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని రవాణా వ్యవస్థలో పూర్తి స్థాయిలో మార్పులు తీసుకుని వస్తామని సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలో పారిశ్రామికరణను ప్రోత్సహించే దిశలో ఈ చర్యలను చేపట్టినట్లు తెలిపారు.రాష్ట్రంలో గ్రామీణ రహదారుల నిర్మాణం, నిర్వాహణ, నూతన వంతెనల నిర్మాణాన్ని చేపట్టామ న్నారు. రెండు విడతలుగా ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టారు. ఆంధ్రరా ష్ట్రంలోని రవాణా వ్యవస్థలో పటిష్టమైన మౌలిక మార్పులు తీసుకుని రావాలని ప్రభుత్వం భావిస్తోంది. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు,నిరంత పర్యవేక్షణలో అయిదు ప్రధాన పోర్టులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది.రవాణా వ్యవస్థలో మౌలిక మార్పులు తీసుకుని రావడం ద్వారా మంచి ఫలితాలను సాధించడానికి నేషనల్ హైవేలను అనుసంధానిస్తూ 400కిలోమీటర్ల మేరకు 25 రహదారులను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాద నలను రూపొందించింది. ఇందుకు అనుగుణంగా అత్యధిక హైవేల నిర్మాణానికి సంబంధించి కేంద్రంతో సమన్వయం చేసుకునే దిశలో అడుగులు వేస్తోంది.
ఇందుకు అనుగుణంగా సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారయంత్రాంగంతో చర్చించి కార్యచరణ ప్రణాళికను రూపొందించారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం కార్యాచరణను చేపట్టింది.రవాణా వ్యవస్థ అన్ని



విధాలుగా మెరుగు పడితే పారిశ్రామికాభివృద్ధి సత్వరం జరుగుతుందని పలు సంద ర్భాల్లో వెల్లడించారు. అధికార వర్గాల సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో నిర్దేశిత రహదారుల అభివృద్ధిపై సిఎం జగన్ తరచు ఉన్నతస్థాయి అధికార యంత్రాంగంతో ఇటారక్ట్ అవుతున్నారు. అయిదు ప్రధాన రోడ్ల అభివృద్ధి, 25 వాటికి ≫2




ఆదివారం తిరుమలలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న గవర్నర్ జస్టిస్ నజీర్

# తిరుమలలో గవర్నర్

### వెంకన్న ఆశీస్సులందుకున్న గవర్నర్ జస్టిస్ నజీర్

**తిరుమల,అక్టోబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల వేళ ఆదివారం ఉదయం రాష్ట్రగవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ కుటుంబంతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం తిరుమలలోని అతిథిగృహం నుండి ఆలయం వద్దకు చేరుకున్న గవర్నర్ జస్టిస్ నజీర్ దంపతులకు టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికిచేరుకున్న గవర్నర్ దంపతులు తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనంద నిలయంలోనికిచేరుకుని శ్రీవారినిదర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి చైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవిధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు.



ఆదివారం విశాఖలో జరిగిన కార్యక్రమంలో వైవి సుబ్బారెడ్డి

# 26 నుంచి వైఎస్సార్సీ సామాజికన్యాయ బస్సుయాత్ర

### ఇచ్ఛాపురంలో ప్రారంభం

### నవంబర్ 9న అనకాపల్లిలో ముగింపు

### నాలుగున్నరేళ్ల జగన్ సంక్షేమ పాలనను ప్రజలకు వివరిస్తాం

### ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి

**విశాఖపట్నం అక్టోబరు 22, ప్రభాతవార్త:** గడచిన నాలుగున్నర సంవత్సరాలలలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పాలనను రాష్ట్ర ప్రజలకు వివరించేందుకు ఈనెల 26వ తేదీ నుంచి సామాజిక న్యాయ బస్సు యాత్రను ప్రారంభించను న్నట్లు వైఎస్సార్సీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి తెలియజేశారు. స్థానిక ఒక హోటల్లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర సంవత్స రాలలో సామాజిక న్యాయం అంటే ఏమిటో ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు చేసి చూపించారని అన్నారు. గత ప్రభుత్వాలు పేద ≫6

# పెంచిన డిఎ నవంబర్ నుంచి అమలు

**విజయవాడ,అక్టోబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డిడ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు 2022 జూలై1 నుంచి 3.64 శాతం డిఎను వర్తింప చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో పాటు ప్రభుత్వశాఖలో ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీక రిస్తామని వెల్లడించారు. వీటిని చట్టబద్దం చేస్తూ జీవోలను విడుదల చేసామన్నారు. నవంబరు1 నుంచి ప్రభుత్వం ఉద్యో గులకు దసరా పండుగ కానుక విడుదల చేసిన డీఏ 3.64 శాతం జీతంలోకి తీసుకుని వస్తారు.ఈ జీవోను ఉద్యోగులకు వారి బేసిక్‌పేలో 22.75శాతం నుంచి 26.39 శాతానికి పెంచిన కరువు భత్యాన్ని 2022 జూలై1 నుంచి అమలుల్లోకి తీసుకుని వచ్చారు. ఇందుకు సంబంధించిన బకాయిలను మూడు విడ తలుగా జీపీఎఫ్ ఖాతాలో జమచేస్తారు. ఇందుకు సంబంధించి సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్య దర్శి ప్రసాద్ ఉత్తర్వులు ఇప్పటికే జారీ చేసారు.పెరిగిన కరువు భత్యం నవంబరు 2023నుంచి అమలులోకి వస్తుంది. పెరిగిన డిఎను నగదు రూపంలో డిసెంబరు జీతంతో అందు కుంటారు,ఈ విషయాన్ని ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు. 2022 జూలై1 నుంచి ఈ ఏడాది అక్టోబరు31 ≫2

# నేను జైలులో లేను.. ప్రజల హృదయాల్లో ఉన్నా



### తెలుగు ప్రజలకు జైలునుంచి చంద్రబాబు బహిరంగ లేఖ

### ప్రజల నుంచి నన్ను ఒక్క క్షణం కూడా ఎవ్వరూ దూరం చేయలేరు

### ఆలస్యమైనా న్యాయం గెలుస్తుంది.. నేను త్వరలో బయటకొస్తాను

### ప్రజల కోసం, రాష్ట్ర ప్రగతి కోసం రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తాను

### అందరికీ దసరా శుభాకాంక్షలు: చంద్రబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు22, ప్రభాతవార్త :** ఓటమి భయంతో జైలు గోడలమధ్య బంధించి ప్రజలకి నన్ను దూరం చేశామనుకుంటున్నారు. నేను ప్రస్తుతం ప్రజల మధ్యలో లేకపోవచ్చు. అభివృద్ధి రూపంలో ప్రతీ చోటా కనిపిస్తాను. సంక్షేమం పేరు వినిపించినా ప్రతీసారి నాపేరే తలుస్తారు. ప్రజల్నించి ఒక్కరోజు కాదు, ఒక్క క్షణం కూడా నన్ను దూరం చేయలేరు.
నేను జైలులో లేను, ప్రజల హృదయాల్లో ఉన్నాను అంటూ తనకు ప్రజలతో ముడిపడిన అనుబంధాన్ని టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి తెలుగు ప్రజలకు విడుదల చేసిన లేఖలో వివరించారు. ములాఖత్‌లో భాగంగా తనను కలిసిన కుటుంబ సభ్యులకు తెలుగు ప్రజలను ఉద్దేశించి తాను రాసిన లేఖని అందజేశారు.

**రాసిన బహిరంగ లేఖ....**
నా ప్రియాతి ప్రియమైన తెలుగు ప్రజలందరికీ నమస్కారాలు. నేను జైలులో లేను. మీ అందరి గుండెల్లో ఉన్నాను. ఉవ్వెత్తున ఎగసిపడుతున్న ప్రజా చైతన్యంలో ఉన్నాను. విధ్వంస పాలనని అంతం చేయాలనే మీ సంకల్పంలో ఉన్నాను. ప్రజలే నాకుటుంబం. జైలు గోడల మధ్య కూర్చుని ఆలోచిస్తూఉంటే 45 ఏళ్ల ప్రజా ≫2

## భారత్‌లోకి 70 మంది ఉగ్రవాదులు?

5లో

# మరో 83 మంది డి. కలెక్టర్లు బదిలీ

**రాజంపేట అర్బన్, 22 ప్రభాతవార్త :** 3 రోజుల క్రితం రాష్ట్రంలో 60 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం మరో 83 మందిని మరలా బదిలీ చేస్తూ ఆదివారం జిఒఆర్‌టి 2072 ఉత్తర్వులు జారీ చేసింది. మన్యం జిల్లా పాలకొండ ఆర్‌డిఒగా ఎం.లావణ్య, నందిగామ ఆర్‌డిఒగా శ్రీసాయిబాబు, గుంతకల్ ఆర్‌డిఒగా వాకా శ్రీనివాసులరెడ్డి, నందాల ఆర్‌డిఒగా వి.మల్లి కార్జునరెడ్డిలను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.
శ్రీకాకుళం సిఇఒగా ఎం.అప్పారావు, ఏలూరు సిఇఒగా ఎన్‌వివి సత్యనారాయణను నియమించారు. చిత్తూరు డిఆర్‌ఒగా శ్రీనివాసరావును, అల్లూరి సీతారామరాజు జిల్లా డిఆర్‌ఒగా కె.భవానిలను నియమించారు.
నెల్లూరు డిఆర్‌ఒగా ఎస్.లవన్నను నియమించారు. కడప ఎపిఐఐసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ఎ.పద్మజను నియమించారు. అదేవిధంగా చిత్తూరు డ్వామా పిడిగా ఎన్.రాజశేఖర్, గుంటూరు పిడిగా బి.పెంచలప్రభాకర్, గుంటూరు మెప్మా పిడిగా కె.వెంకటేశ్వర్లు, పశ్చిమగోదావరి జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా డిఎస్ సునీతలను నియమించారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు డైట్ ఛార్జీలు హెచ్చింపు

### విలేజ్ క్లినిక్‌లలో 12 రకాల వ్యాధి నిర్ధారణ కిట్లు

### అందుబాటులో 67 రకాల మందులు: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు22.ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉండి చికిత్స పొందుతున్న రోగులకు ఆహారఖర్చు(డైట్ చార్జీ)లు పెంచుతున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఆరోగ్యశ్రీ పరధిలోని రోగులకు అందిస్తున్నట్లే వారికి డైట్ చార్జీలు పెంచి ఇస్తామని తెలిపారు.ప్రస్తుతమిస్తున్న ఆహార ఖర్చుకు తోడు మరో రూ.100 అదనంగా ఇస్తామన్నారు.విలేజీ క్లినిక్‌ల్లో 12రకాల వ్యాధినిర్ధారణ కిట్లు, 67రకాల మందులు అందుబాటులో ఉంచుతామన్నారు. అంతేకాకుండా ఇప్పటికే ప్రతి విలేజీ క్లినిక్ పరిధిలో కోవిడ్ వ్యాధి నిర్ధారణ కిట్ అందుబాటులో ఉంటుందన్నారు.వ్యాధి నియంత్రణ మందులుంటాయన్నారు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీ అనుబంధ సేవల కింద ఏడాదికి రూ.2500 కోట్లు వ్యయం చేస్తుందన్నారు.ఆరోగ్య ఆసరాకు రూ.300 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు.108.104 అత్యవసర వైదసేవల సంచార వాహనాలకు రూ.400కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ కింద ప్రతి నెలా రూ.270కోట్లు వరకు వ్యయం చేస్తున్నామన్నారు. ఆరోగ్య ఆసరా కింద నెలకు కనీసంగా రూ.37కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో ఆరోగ్యమిత్రలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో వారికి కేటాయించిన శిబిరాల్లో కచ్చితంగా ఉండి పథకం పరిధిలో నమోదులు సరిగ్గా చేయాలన్నారు. సేవల అందుతున్న తీరు పరిశీలన చేయాలన్నారు.
ఆస్పత్రుల్లో జరిగే ఈ ఏ ప్రసవానికైనా తల్లికి రూ.5వేలు ఆరోగ్య ఆసరా కింద ఇస్తామ న్నారు.సహజ ప్రసవమైనా,సిజెరియనైనా తల్లి సంరక్షణ కోసం ఈ మొత్తం ఇస్తామన్నారు.నాడు,నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేపట్టామన్నారు. దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విలేజీ/అర్బన్ క్లినిక్ ప్రతిఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయ ≫6

## పాలస్తీనాకు భారత్ మానవతా సాయం

### 6.5 టన్నుల సామాగ్రితో బయలుదేరిన విమానం

5లో





పాలస్తీనా బాధితులకు సహాయం కోసం ఆదివారం ఢిల్లీనుంచి సరకుతో బయలుదేరుతున్న విమానం

# నవంబర్ నుంచి అమలు

≫ వరకు ఉన్న బకాయిలను మూడు దఫాలుగా జనరల్ ప్రావిడెంట్ ఫండ్‌లో జమచేయచేయనున్నట్లు తెలిపారు. సిపిఎస్ ఉద్యోగులకు బకాయిల్లో 10శాతం ప్రాన్ అకౌంట్‌లో జమచేస్తారు. మిగిలిన 90శాతం మూడు దపాలుగా అందజేస్తారు.వచ్చే ఆర్థికసంవత్సరం ఏప్రిల్,జూలై,అక్టోబరు నెలల్లో ఈ బకాయిలను జమచేస్తారు. జిల్లా,మండలపరిషత్తులు,గ్రామ పంచాయతీలు,పుర,నగరపాలకసంస్థలు ఏఎంసీలు, జిల్లా గ్రంథాలయ సమి తిలు, రివైజ్డ్ పేస్కేల్ 2022 కింద రెగ్యులర్‌గా జీతాలు అందుకుంటున్న వారు,ఎయిడెడ్ పాలిటెక్నిక్ కాలేజీలతో పాటు అన్ని ఎయిడెడ్ విద్యాసంస్థల్లోని బోధన,బోధనేతర సిబ్బంది ,విశ్వవిద్యాలయాల్లో పనిచేసే అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బందికి ఈ డీఏ పెంపు వర్తిస్తుంది.ఈ మేరకు ట్రెజరీ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయంగా సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి రాష్ట్ర విభజన జరిగిన 2జూన్2104కు ముందు వివిధ ప్రభుత్వశాఖల్లో నియమితులైన కాంట్రాక్ట్ ఉద్యోగులరు ఆయా శాఖల్లో ఖాళీలుగా భర్తీ చేయాల్సిందిగా ఈఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కేవలం ప్రభుత్వ శాఖల్లో నియామకాలకే ఇది వర్తిస్తుందని వివిధ పథకాలు,ప్రాజెక్టులు కింద పనిచేసేవారికి ఇది వర్తించదని స్పష్టం చేసారు.ఆయా శాఖాధిపతుల నిబంధనల ప్రకారం అర్హత కలిగిన కాంట్రాక్ట్ ఉద్యోగులను గుర్తిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని ఆదే శించింది.ఈ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుస్తూ డీఏతో పాటు కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వు జారీ చేసింది.కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ సీఎం జగన్ పాదయాత్రలో చేసిన వాగ్దానం,ఆయన ఇటీవల ఈ వాగ్దానాన్ని అమలులోకి తీసుకుని వస్తున్నట్లు వెల్లడించారు.అయితే ఉద్యోగుల జీవో వర్తింపు పరిధిని 2014 జూన్ ముందువారికి పెంచాలంటూ ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంకోరింది. ఉద్యోగసంఘాల విజ్ఞప్తిమేరకు ప్రభుత్వం స్పందించి నిర్ణయం తీసుకోవడం సంతోషమని ప్రభుత్వ ఉద్యోగులసంఘం అధ్యక్షుడు కాకర్ల వెంట్రామిరెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు.



ఆదివారం 'మహా అష్టమి' సందర్భంగా పాట్నాలోని దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపిన బీహార్ సిఎం నితీష్ కుమార్

# ఇక రవాణా పటిష్టం

≫ అనుసంధాన రహదారులకు సంబంధించి సమాచారాన్ని అనుసరించి ఈ సందర్భంలో ఆయన ఆయా అధికారులు మార్గదర్శనం చేస్తూ ఇప్పటికే రాష్ట్రంలో కొత్తగా జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించిన అనేక ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు తెలిపారు. విజయవాడలో శరవేగంగా పెరుగుతున్న ట్రాఫిక్ కోసం బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు.విజయవాడలో 78కిలో మీటర్లకు రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి వుందన్నారు.దీని వలన రవాణా వ్యవస్థ మెరుగుపడటంతో పాటుగా రాష్ట్రం ఆర్థికంగా బలిష్టమగుతుందన్నారు.విజయవాడ బెంజిసర్కిల్ వద్ద పశ్చిమవైపున మూడు లైన్ల ఫ్లైఓవర్‌ను సంబంధించిన ప్రతిపాదనను కేంద్రం దృష్టిలో పెట్టినట్లు తెలిపారు. ఈ దారిలో ట్రాఫిక్‌ను నియంత్రించే క్రమంలో భాగంగానే ఎన్‌హెచ్-5,ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెనను తొలికతో నిర్మించాల్సి వుందన్నారు. ఇందుకు కేంద్రం అనుమతి లభించిందన్నారు.వెనుకబడిన రాయలసీమ జిల్లాలలో ప్రాంతాలకు కనెక్టివిటీని ఏర్పాటు చేసి బెంగుళూరు-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌ను భారతమాల తొలిదశలో చేపట్టాల్సి వుందన్నారు. కొడికొండ చెక్‌పోస్టు, పులివెందుల, ముద్దనూరు మీదుగా రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు. రహదారుల అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. కేంద్ర సహకారంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యమవుతుందన్నారు. కేంద్రానికి జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి స్థానికంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారంతో పాటుగా, భూసేకరణలో రాష్ట్రప్రభుత్వం పూర్తి సహకారాన్నిస్తుందని తెలిపారు.పెట్టినంత త్వరగా ఆయా ప్రాజెక్టులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరినట్లు ముఖ్యమంత్రి జగన్ వివరించారు.ఇప్పటికే కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ కీలకమైన బెంగుళూరు-విజయవాడ ఎక్స్‌ప్రెస్‌హైవేతో సహా రూ.7500కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారన్నారు. రాష్ట్రంలో జాతీయరహదారుల నిర్మాణానికి సంబంధించి అధికారులు నిత్యం కేంద్రఉపరితల రవాణాశాఖతోను,జాతీయ రహదారుల అభివృద్ధిసంస్థలతోను అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు.పోర్టుల అభివృద్ధి,రహదారుల అభివృద్ధి,పారిశ్రామికరణ దిశలో ప్రభుత్వం చేపట్టిన కార్యచరణ నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత పనులకు అనుమతి,నిధుల విడుదల తదితరాలపై విషయంలో అధికారులు సంబంధిత కేంద్ర మంత్రిత్వశాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు.గత ప్రభుత్వ హయాంలో రా ష్ట్రంలో రహదారుల నిర్మాణం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందన్నారు.తమ ప్రభుత్వ హయంలో జాతీయరహదారుల నిర్మాణం కేంద్ర సహకారంతో సహకారంతో వేగవంతంగా జరుగుతుందన్నారు.2013-14లో రోజుకు 12కిలోమీటర్లు మాత్రమే రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రతి రోజూ 30కిలోమీటర్లు రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రాజెక్టుల కోసం భిన్న మార్గాల్లో నిధులు సేకరించడంతో పాటుగా, టిపిటి (టోల్-నిర్వాహణ-బదిలీ) పద్ధతిలో ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు. టిఓటి ప్రక్రియలో తొలుత 682కిలో మీటర్లకు సంబంధించి 30ఏళ్లకుగాను రూ.10కోట్లు ఆదాయం లభించడం జరిగిందన్నారు. వీటిల్లో మన రా ష్ట్రంలో 442 కిలో మీటర్ల రహదారులు ఉన్నాయన్నారు.గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ రోడ్డుల్లో 375కిలో మీటర్లు పొడవైన ఆరు రహదారులనున్నాయన్నారు.ప్రధాని నరేంద్రమోడీ దేశవ్యాప్తంగా 7600ల కిలోమీటర్లు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలను రూ.3.3లక్షల కోట్లుతో చేపట్టారన్నారు. అందులో మన రాష్ట్రంలో రోడ్లు ఉన్నాయన్నారు.రహదారుల కనెక్టివిటి వల్ల ఆర్థికరంగం శరవేగంగా అభివృద్ధి చేందుతుందన్నారు. రాష్ట్రంలో 6880కిలో మీటర్లు మేరకు జాతీయ రహదారుల విస్తరణ పెరిగిందన్నారు.రాష్ట్రంలో రూ.15,592కోట్లు విలువైన రహదారుల ప్రాజెక్టులు పూర్తయ్యాయన్నారు.1411 కిలో మీటర్లుకు సంబంధించి ఈ రోడ్డు ప్రాజెక్టులను ఇటీవల కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో కలిసి జాతికి అంకితమిచ్చామన్నారు.గిరిజన ప్రాంతాల్లో నాలుగులైన్ల రహదారి కనెక్టవిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు కేంద్ర ఆమోదం లభించిందని వివరించావిశాఖపట్టణం నుంచి విజయనగరం జిల్లా బోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు బీచ్ రోడ్డును అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్యనిర్వహక రాజధానిగా అభివృద్ధి చేయాలనుకుంటున్న క్రమంలో ఈ రహదారి నిర్మాణం అవసరమన్నారు,రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి,నూతనంగా అనుసంధాన రోడ్ల నిర్మాణం తదితరంశాలపై సిఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. రాజమండ్రి - రంపచోడవం- కొయ్యూరు,-అరకు- బౌదారా- విజయనగరం రహదారుల అనుసంధానం చేస్తూ నిర్మించేందుకు కేంద్రం అనుమతించిందన్నారు,.తూర్పు గోదావరి,విశాఖపట్టణం, విజయనగరం జిల్లాలోని సుదూర గిరిజన ప్రాంతాలను కలిపే సుమారు 380కిలో రెండు లైనుల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. మైదుకూరు-బద్వేలు-నెల్లూరు, మదనపల్లె-పీలేరు-తిరుపతి, అనంతపురం- గుంటూరు, కర్నూలు-దోర్నాల, అనంతపురం-మైదుకూరు రహదారులకు రాష్ట్ర పంపిన ప్రతిపాదనలపై కేంద్రం సుముఖతను వ్యక్తంచేసింది.ఈ దారుల నిర్మాణానికి మంజూరు నిచ్చిందన్నారు.అనంతపురంలో రహదారి విస్తరణ,ఎన్‌హెచ్-42కు అనుసంధానం,పట్టణంలో ఆర్వోబీతో సహా నాలుగు వరుసల రహదారి కోసం గత ఆర్థిక సంవత్సరంలో జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఇప్పటికే కేంద్రం రూ.90కోట్లు కేటాయించిందన్నారు.అయితే రూ.220కోట్లు మంజూరు చేయాలన్న రాష్ట్రప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు వివరించారు,ఉభయగోదావరి జిల్లాలకు మంచి అనుసంధానంగా నిలిచే ఎన్‌హెచ్-216 నరసాపురం బైపాస్ నిర్మాణంలో భాగంగా వశిష్టగోదావరిపై వంతెన నిర్మాణం చేయాల్సివుందన్నారు.ఇందుకు అవసరమైన నిధులు,ఇతరంశాలపై కేంద్ర సహకారాన్ని కోరుతూ ప్రతిపాదనను పంపినట్లు వివరించారు. ఎన్‌హెచ్-67లో భాగంగా కావలి,ఉదయగిరి,సీతారామపురం మధ్యఉన్న రెండు వరుసల రహదారిని అభివృద్ధి చేయాల్సివుందన్నారు. ఇందుకోసం దాదాపుగా రూ.450కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. 2020-21 జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఆమేరకు అదనంగా నిధులు మంజూరు చేయాల్సివుందన్నారు. ఈ రహదారి వల్ల నెల్లూరు,కడప, ప్రకాశం,చిత్తూరు జిల్లాల మధ్య కనెక్టివిటీ ఏర్పడుతుందన్నారు.రాష్ట్రంలో కీలకమైన 25 రహదారుల అనుసంధానికి సంబంధించి మొత్తంగా ఎనిమిది ప్రతిపాదనలను రాష్ట్రం నుంచి పంపామన్నారు.వీటికి అనుమతి లభిస్తే రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు నడుమ కనెక్టివిటి పెరుగుతుందన్నారు.

# ప్రజల హృదయాల్లో ఉన్నా

≫జీవితం నా కళ్ల ముందు కదలాడుతోంది. నా రాజకీయ ప్రస్థానమంతా తెలుగు ప్రజల అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యంగా సాగింది. దీనికి ఆ దేవుడితో పాటు మీరే సాక్ష్యం. ఓటమి భయంతో నన్ను జైలు గోడల మధ్య బంధించి ప్రజలకి దూరం చేశామనుకుంటున్నారు. నేను మీ మధ్య తిరుగుతూ ఉండకపోవచ్చు. కానీ అభివృద్ధి రూపంలో ప్రతీ చోటా కనిపిస్తూనే ఉంటాను. సంక్షేమం పేరు వినిపించిన ప్రతీసారి నేను గుర్తుకొస్తూనే ఉంటాను. ప్రజల్నించి ఒక్కరోజు కాదు కదా ! ఒక్క క్షణం కూడా నన్ను దూరం చేయలేరు. కుట్రలతో నాపై అవినీతి ముద్ర వేయాలని ప్రయత్నించారు కానీ.. నేను నమ్మిని విలువలు, విశ్వసనీయతని ఎన్నడూ చెరిపేయలేరు. ఈ చీకట్లు తాత్కాలికమే. సత్యం అనే సూర్యుడి ముందు కారు మబ్బులు వీడిపోతాయి. సంకెళ్లు నా సంకల్పాన్ని బంధించలేవు. జైలు గోడలు నా ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీయలేవు. జైలు ఊచలు నన్ను ప్రజల్నించి దూరం చేయలేవు. నేను తప్పుచేయను, చేయనివ్వను. ఈ దసరాకి పూర్తి స్థాయి మ్యానిఫెస్టో విడుదల చేస్తానని రాజమహేంద్రవరం మహానాడులో ప్రకటించాను. అదే రాజమహేంద్రవరం జైలులో నన్ను ఖైదు చేశారు. త్వరలో బయటకొచ్చి పూర్తిస్థాయి మ్యానిఫెస్టో విడుదల చేస్తాను. నా ప్రజల కోసం, వారి పిల్లల భవిష్యత్తు కోసం రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తాను. ఎప్పుడూ బయటకు రాని స్వర్గీయ నందమూరి తారకరామారావు బిడ్డ, నాభార్య భువనేశ్వరిని నేను అందుబాటులోలేని ఈ కష్ట కాలంలో ప్రజల్లోకి వెళ్లి వారితరుపున పోరాడాలని నేనుకోరాను. ఆమె అంగీకరించింది. నా అక్రమ అరెస్టుతో తల్లడిల్లి మృతిచెందిన వారి కుటుంబాలని పరామర్శించి, అరాచక పాలనను ఎండగట్టడానికి 'నిజం గెలవాలి' అంటూ మీ ముందుకు వస్తోంది. జనమే నా బలం, జనమే నా ధైర్యం. దేశ విదేశాల్లో నా కోసం రోడ్డెక్కిన ప్రజలు వివిధ రూపాల్లో మద్దతు తెలుపుతున్నారు. నా క్షేమం కోసం కుల, మత, ప్రాంతాలకు అతీతంగా మీరు చేసిన ప్రార్థనలు ఫలిస్తాయి. న్యాయం ఆలస్యం అవ్వొచ్చునేమో కానీ, అంతిమంగా గెలిచేది మాత్రం న్యాయమే. మీ అభిమానం, ఆశీస్సులతో త్వరలోనే బయటికి వస్తాను. అంతవరకూ నియంత పాలనపై శాంతియుత పోరాటం కొనసాగించండి. చెడు గెలిచినా నిలువదు, మంచి తాత్కాలికంగా ఓడినట్లు కనిపించినా కాల పరీక్షలో గెలిచి తీరుతుంది. త్వరలోనే చెడుపై మంచి విజయం సాధిస్తుంది. అందరికీ విజయదశమి శుభాకాంక్షలతో మీ చంద్రబాబు నాయుడు స్నేహబ్లాక్, రాజమహేంద్రవరం జైలు నుంచి.

# నేపాల్‌లోని కత్మాండులో భూకంపం

**కత్మాండు, అక్టోబరు 22:** నేపాల్‌లో ఆదివారం ఉదయం భూకంపం సంభవించింది. ఈ ప్రభావం ఢిల్లీ-ఎన్‌సిఆర్ ప్రాంతంలోనూ కనిపించి కొద్దిపాటి ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 6.1గా నమోదనట్లు అధికారులు తెలిపారు. ధాడింగ్ జిల్లా జాతీయ భూకంప పర్యవేక్షణ, పరిశోధన కేంద్రం తెలిపిన వివరాల మేరకు.. ఉదయం 7.39 గంటలకు ప్రకంపనలు మొదలయ్యాయి. బాగ్‌మతి, గండకి ప్రావిన్సుల్లోని ఇతర జిల్లాల్లోనూ కుదుపులు వచ్చినట్లు సమాచారం. ఈ ఘటనలో ప్రాణ, ఆస్తి నష్టం వివరాలు తెలియరాలేదు. ఈ భూకంపం ప్రభావం ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలోనూ స్వల్ప ప్రకంపనలు వచ్చాయి.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:22/10/23

DAY - SINGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 316984
2nd Prize Rs.7000/- 60750
3rd Prize Rs.3500/-
07066 13748 37005 37344 42143
59410 82986 84478 90823 96634
4th Prize Rs.200/-
1994 2554 2771 4043 4079 6589 6718
7402 8785 9136
5th Prize Rs.100/-
0827 1315 4467 4806 5555 5799 6506
8647 8702 9462
6th Prize Rs.50/-
0061 2130 3424 4738 6117 7671 9227
0064 2148 3492 5032 6151 7835 9233
0132 2163 3532 5049 6358 7935 9278
0171 2199 3598 5064 6646 8001 9298
0347 2381 3607 5435 6656 8203 9415
0438 2418 3847 5494 6730 8230 9551
0615 2443 3848 5571 6812 8345 9570
0770 2465 3873 5636 6891 8379 9605
0966 2476 4022 5777 7024 8645 9676
1053 2711 4165 5803 7098 8716 9836
1122 2754 4265 5870 7200 8969
1224 2894 4344 5871 7459 8985
1409 3204 4514 6009 7513 9057
1812 3216 4585 6061 7574 9103
2041 3375 4594 6093 7643 9185

DAY - KUIL SERIES Dr No:209
1st Prize Rs.100000/- 958872
2nd Prize Rs.7000/- 80324
3rd Prize Rs.3500/-
00136 07688 16082 25615 53181
66134 70670 71740 94314 96646
4th Prize Rs.200/-
2397 3097 3407 4208 4643 4685 4996
6077 9174 9202
5th Prize Rs.100/-
0787 1448 1737 3269 5098 5248 5882
7231 8962 9647
6th Prize Rs.50/-
0120 1720 2954 3922 6152 7369 8839
0340 1736 3129 4035 6171 7563 9272
0359 1828 3183 4225 6235 7721 9417
0454 2161 3197 4359 6241 7868 9476
0608 2213 3372 4512 6408 7872 9536
0700 2370 3381 4577 6409 8005 9582
0929 2548 3478 4737 6467 8023 9638
1040 2592 3558 4752 6539 8061 9881
1071 2595 3583 4777 6607 8131 9929
1195 2603 3588 5011 6618 8194 9976
1239 2685 3590 5377 6721 8397
1269 2703 3599 5574 6792 8450
1627 2747 3681 5838 6865 8536
1633 2776 3794 6091 6979 8653
1636 2782 3866 6140 7252 8745

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:22/10/23

DAY - ROSA SERIES Dr No:209
1st Prize Rs.100000/- 861790
2nd Prize Rs.7000/- 70684
3rd Prize Rs.3500/-
12579 18588 31854 50399 57239
64925 79292 88696 90405 99492
4th Prize Rs.200/-
0144 0590 2401 3297 5629 5992 7985
9016 9431 9816
5th Prize Rs.100/-
0065 0255 0292 0612 0988 2769 5477
6789 8633 8910
6th Prize Rs.50/-
0137 1527 3574 4768 5728 7166 9340
0150 1705 3592 4788 6067 7331 9531
0202 1949 3722 4830 6254 7435 9544
0342 1951 3847 4834 6264 7466 9607
0511 1964 3965 4838 6309 7491 9630
0548 2289 4062 4861 6368 7525 9693
0737 2595 4132 4898 6472 7619 9784
0772 2783 4169 4919 6503 7661 9795
0874 3211 4331 4950 6514 7737 9879
1169 3249 4420 5111 6523 8002 9957
1195 3250 4570 5202 6561 8393
1356 3285 4658 5269 6617 8459
1375 3310 4666 5564 6842 8744
1477 3456 4707 5669 7061 8781
1505 3505 4752 5710 7151 9211

DAY - DEAR SERIES Dr No:209
1st Prize Rs.100000/- 687466
2nd Prize Rs.7000/- 15865
3rd Prize Rs.3500/-
08976 09969 14960 15342 27677
40554 41595 88491 89921 98141
4th Prize Rs.200/-
1961 3748 4986 5433 5846 6410 7376
7395 7663 8638
5th Prize Rs.100/-
0308 1223 2268 2634 3239 4192 5731
6100 8669 9915
6th Prize Rs.50/-
0012 1676 3122 4644 6303 7945 9140
0035 1854 3220 4726 6364 8046 9174
0221 1944 3303 4750 6392 8049 9233
0240 2189 3330 4826 6426 8060 9237
0292 2231 3447 5058 6573 8252 9456
0304 2236 3486 5115 6618 8344 9550
0446 2337 3563 5404 6706 8376 9741
0591 2491 3631 5419 7056 8436 9806
0705 2537 3730 5471 7059 8511 9929
0792 2539 3744 5519 7100 8567 9952
0940 2552 4040 5523 7267 8686
0962 2556 4373 5631 7391 8739
1179 2804 4385 5835 7518 8899
1205 2875 4535 6077 7555 9109
1247 3102 4637 6247 7907 9130

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:22/10/23

DAY - THANGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 543100
2nd Prize Rs.7000/- 11209
3rd Prize Rs.3500/-
14389 15049 18540 31973 37137
58471 60426 66986 83201 98870
4th Prize Rs.200/-
1647 2148 2347 3746 3966 5519 5885
6742 8915 9135
5th Prize Rs.100/-
0006 1023 1076 1481 2321 3418 7508
8008 8379 8879
6th Prize Rs.50/-
0013 1524 3295 4355 5852 7235 8949
0021 1624 3476 4504 5919 7340 9104
0152 1628 3532 4509 5972 7352 9206
0356 1724 3563 4589 6063 7559 9282
0517 1765 3754 4668 6252 7770 9296
0696 1820 3772 4893 6262 7818 9357
0741 1906 3780 4936 6314 7821 9468
0813 2263 3916 5082 6498 7862 9678
0910 2350 3963 5136 6541 7868 9835
0974 2547 4023 5197 6724 8062 9916
1003 2596 4036 5206 6919 8139
1082 2662 4090 5575 6983 8199
1100 2800 4140 5614 7024 8297
1342 2949 4199 5617 7103 8460
1482 3290 4309 5712 7147 8791

DAY - VAIRAM SERIES Dr No:68
1st Prize Rs.50000/- 193229
2nd Prize Rs.7000/- 36666
3rd Prize Rs.3500/-
06157 31535 42781 52005 55509
66693 72906 76277 86425 97483
4th Prize Rs.200/-
0306 0721 1165 1378 4254 6222 6225
7616 8066 8441
5th Prize Rs.100/-
1109 1514 2242 2538 4262 5237 5982
6124 6435 7627
6th Prize Rs.50/-
0021 1466 2761 5059 6862 7968 9269
0092 1643 2767 5195 6934 7974 9313
0258 1787 3150 5224 6987 8503 9321
0310 1828 3312 5390 6991 8586 9322
0321 1913 3323 5778 7062 8599 9354
0374 1966 3344 5884 7084 8612 9787
0483 2131 3430 5953 7109 8774 9882
0695 2160 3629 5972 7287 8868 9905
0866 2270 3829 6101 7349 8882 9907
1079 2356 4224 6244 7402 8892 9927
1081 2494 4278 6372 7675 8977
1177 2515 4415 6378 7686 8997
1239 2585 4734 6488 7764 9164
1251 2594 4853 6582 7841 9209
1347 2654 4971 6638 7935 9249

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:22/10/23

DAY - NALLANERAM SERIES Dr No:209
1st Prize Rs.50000/- 631420
2nd Prize Rs.7000/- 01877
3rd Prize Rs.3500/-
13854 22292 34251 40893 46363
48445 48536 51521 90239 96633
4th Prize Rs.200/-
1083 4713 4758 6114 8054 8478 8861
9517 9732 9810
5th Prize Rs.100/-
0495 1044 2097 3282 5892 6121 6684
8073 9182 9239
6th Prize Rs.50/-
0063 1907 2951 5380 6351 7668 9094
0072 1965 3256 5556 6447 7737 9171
0097 2036 3270 5566 6514 7854 9173
0298 2060 3302 5748 6761 7959 9330
0452 2370 3412 5787 7128 7988 9760
0474 2432 3456 5791 7236 8015 9785
0580 2509 3476 5814 7275 8057 9819
0587 2579 3770 5895 7303 8561 9820
0985 2583 3782 5929 7436 8578 9839
1123 2678 3806 6006 7460 8607 9941
1257 2702 4684 6072 7477 8693
1527 2707 4996 6165 7509 8736
1724 2754 5152 6273 7563 8765
1733 2781 5243 6303 7572 8927
1850 2930 5362 6313 7610 9041

DAY - MANI SERIES Dr No:68
1st Prize Rs.50000/- 782641
2nd Prize Rs.7000/- 81752
3rd Prize Rs.3500/-
08821 12619 22757 23111 33110
33669 34429 40160 59276 98915
4th Prize Rs.200/-
0693 0972 1219 1355 1364 4369 6660
7544 7894 9243
5th Prize Rs.100/-
0922 1005 1226 3197 3731 4082 4509
6185 7412 7632
6th Prize Rs.50/-
0095 2017 3894 5069 6531 7396 8998
0103 2183 3923 5077 6583 7492 9171
0133 2289 3951 5079 6616 7552 9268
0324 2386 3979 5180 6759 7581 9383
0363 2684 4003 5413 6768 7604 9471
0528 2991 4032 5434 6842 7679 9505
0700 3151 4037 5622 6882 7877 9583
0709 3258 4078 5796 6958 7907 9685
1141 3368 4085 5913 7007 8151 9846
1179 3375 4104 5973 7017 8254 9851
1269 3559 4330 6142 7192 8313
1360 3576 4523 6333 7199 8332
1464 3775 4555 6339 7214 8341
1895 3803 4660 6362 7340 8634
1906 3869 4948 6516 7348 8903

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:22/10/23

DAY - KUMARAN SERIES Dr No:209
1st Prize Rs.50000/- 335146
2nd Prize Rs.7000/- 85928
3rd Prize Rs.3500/-
11361 11503 29963 31862 32532
47449 56046 57485 61750 72166
4th Prize Rs.200/-
0075 0555 2417 2643 3048 4610 4815
5775 6622 9845
5th Prize Rs.100/-
0419 1560 2079 2120 3425 7633 8165
8716 8850 9319
6th Prize Rs.50/-
0174 1749 3042 4795 5767 7746 8830
0198 1780 3235 4846 5848 7805 8910
0238 1790 3324 4911 5984 7858 8938
0260 1903 3643 4972 6018 7900 8992
0721 1927 3699 4980 6220 8093 9110
0768 1932 3888 5001 6369 8168 9415
0896 2113 3972 5081 6894 8215 9474
0947 2122 4074 5121 6901 8250 9578
1005 2186 4304 5133 7138 8315 9584
1189 2318 4457 5141 7139 8425 9895
1375 2372 4467 5536 7222 8460
1384 2633 4562 5539 7504 8480
1483 2704 4631 5584 7609 8493
1657 2894 4709 5628 7620 8499
1716 2958 4743 5671 7692 8641

DAY - VISHNU SERIES Dr No:209
1st Prize Rs.50000/- 236902
2nd Prize Rs.7000/- 64601
3rd Prize Rs.3500/-
13598 13767 18583 24079 62338
80095 90734 91200 92791 99177
4th Prize Rs.200/-
0827 1701 1705 2342 3392 3871 5462
7860 9435 9854
5th Prize Rs.100/-
0798 1409 1714 2334 2381 3076 3975
4088 8433 9115
6th Prize Rs.50/-
0039 1295 2402 3592 5513 6836 8458
0075 1389 2481 3688 5584 7100 8474
0275 1446 2538 3920 5619 7202 8660
0304 1472 2655 3960 5771 7232 8830
0329 1481 2834 3984 5787 7244 8983
0467 1618 2961 4245 5799 7275 9623
0563 1649 3008 4347 5832 7361 9758
0647 1696 3009 4480 5983 7377 9834
0771 1721 3021 4741 5986 7650 9851
0814 1723 3109 4773 6094 7931 9970
0854 1727 3309 4793 6140 8022
1013 1738 3312 4843 6316 8084
1140 1809 3323 4980 6350 8103
1184 1844 3361 5214 6668 8155
1270 2087 3579 5317 6801 8228

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:22/10/23

SWARNALAXMI SERIES Dr No:209
1st Prize Rs.50000/- 859148
2nd Prize Rs.7000/- 94536
3rd Prize Rs.3500/-
15813 26247 26948 37826 48234
59319 61218 61742 72653 94965
4th Prize Rs.200/-
0111 0189 5009 5092 7066 8170 8229
8906 9470 9931
5th Prize Rs.100/-
0063 1021 2107 2394 2424 7305 8211
8435 9204 9796
6th Prize Rs.50/-
0275 2418 4018 5517 6442 7813 8977
0422 3020 4123 5542 6499 7945 9228
0543 3171 4158 5575 6636 7955 9371
0811 3173 4236 5621 6666 7960 9438
1013 3264 4451 5719 6738 8071 9579
1026 3298 4618 5806 7128 8127 9640
1108 3359 4708 5920 7157 8226 9648
1181 3410 4737 5930 7184 8410 9689
1333 3424 4775 6017 7208 8508 9745
1375 3669 4969 6025 7219 8565 9764
1427 3858 5047 6110 7255 8613
1496 3862 5124 6162 7415 8746
1589 3869 5156 6176 7417 8759
1874 3930 5180 6220 7482 8818
2293 3964 5295 6316 7648 8886

DAY - LION SERIES Dr No:68
1st Prize Rs.50000/- 647238
2nd Prize Rs.7000/- 69356
3rd Prize Rs.3500/-
14325 25222 25796 36638 47593
58690 71450 82159 82986 93283
4th Prize Rs.200/-
0470 0901 4178 4530 4869 6168 6838
8423 9160 9253
5th Prize Rs.100/-
0276 0786 0844 3789 5115 5749 5890
6164 7206 9379
6th Prize Rs.50/-
0055 1412 2334 3571 5276 6945 8463
0197 1416 2344 3617 5285 6974 8577
0210 1431 2542 3618 5398 7034 8666
0299 1557 2591 3725 5502 7093 8728
0327 1605 2666 3964 5658 7100 8772
0350 1667 3006 4128 5663 7104 8951
0656 1704 3159 4143 5798 7379 9367
0812 1729 3193 4282 5864 7446 9434
0864 1912 3297 4580 5929 7860 9592
0865 1916 3311 4696 6060 7915 9993
0965 1962 3313 4771 6200 7971
1001 2090 3337 4779 6221 7981
1202 2119 3390 4797 6492 7995
1206 2237 3502 5223 6581 8107
1277 2287 3561 5271 6737 8386



## సైకో జగన్ అనే చెడుపై మంచి అనే చంద్రబాబు సాధించబోయే విజయం

### -నారా లోకేష్

**అమరావతి, అక్టోబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశం చేస్తోంది రావణాసురదహనం.. మనం చేద్దాం జనాసుర దహనం..అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదివారం సాయంత్రం ప్రకటన చేశారు.. అరాచక, విధ్వంసక పాలన సాగిస్తున్న సైకో జగనాసురుడి పీడ పోవాలని నినదిద్దామన్నారు.. అక్టోబర్ 23 విజయదశమి పర్వదినం సందర్భంగా రాత్రి 7 గంటల నుంచి 7.05 గంటల మధ్యలో వీధుల్లోకి వచ్చి, సైకో పోవాలి .. అని రాసి ఉన్న పాత్రలను దహనం చేయండని అన్నారు.
ఆ వీడియో, ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేయండని పిలుపు నిచ్చారు.. సైకో జగన్ అనే చెడుపై మంచి అనే చంద్రబాబు సాధించబోయే విజయంగా ఈ దసరా పండగను ఆనందంగా జరుపు కుందామని పేర్కొన్నారు.

### భారతీయులందరికీ

## విజయదశమి శుభాకాంక్షలు

### జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** దుర్గాం దేవీమ్ శరణమహం ప్రపద్యే.. అని పఠిస్తూ ఆది పరాశక్తిని పూజిస్తున్న శరన్నవరాత్రులు విజయ దశమిలోకి ప్రవేశిస్తున్న శుభ తరుణాన తెలుగు ప్రజలందరికీ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.నవరాత్రులు ప్రవేశించిన రోజు నుంచి ఇప్పటివరకు అటు తెలంగాణ, ఇటు ఎపి రాష్ట్రాలు భక్తిప్రపత్తులతో ఓలలాడుతున్నాయని.. నవదుర్గలకు ప్రణామంగా నవ బతుకమ్మల వేడుకలతో తెలంగాణ రాష్ట్రమంతా పూల పరిమళాలువ్యాపించడం సంతోషాన్ని కలిగించిందన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ అంతటా గౌరిదేవీ పూజలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయన్నారు. ఎపి రాష్ట్రానికి శోభనిచ్చే అమ్మవారి అలంకారాలు ఆదిశక్తి ఆలయాలకు కొత్త కళను తెచ్చాయన్నారు.ఈ విజయ దశమి పర్వదినాన తన పక్షాన, జనసేన శ్రేణుల పక్షాన భారతీయులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్టు పవన్ కళ్యాణ్ ప్రకటనలో స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 24-10-2023, మంగళవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
దశమి మ.3.14, ధనిష్ఠ మ.3.27,
వ.రా.10.04-11.32,
దు.ఉ.8.22-9.09,
2) రా.10.37-11.27
శుభసమయం ఉ.7.30-8.00, చిత్త కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** పనులలో ఒత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

**వృషభం :** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. వివాదాలకు దూరంగా వుండండి.

**మిథునం :** భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కర్కాటకం :** కొత్త మిత్రులు పరిచయమై సహాయసహకారాలు అందుకుంటారు. వస్తులాభం.

**సింహం :** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సంతానంనాకు ఉద్యోగయోగాలు.

**కన్య :** బంధువులతో ఎదురైన వివాదాలు పరిష్కరించుకొంటారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**తుల :** ఆస్తి వివాదాలు తీర లబ్ధి పొందుతారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.

**వృశ్చికం :** కళా, రాజకీయ రంగాల వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. స్వల్ప దనలాభం.

**ధనుస్సు :** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆనందం కలుగుతుంది. వాహన యోగం.

**మకరం :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం :** ముఖ్యమైన పనులు నిదానంగా సాగుతాయి. పోటీపరీక్షలలో పాల్గొంటారు.

**మీనం :** వ్యక్తిగత సమస్యలు ఎదురై చికాకుపెట్టిన అధిగమిస్తారు. దైవదర్శనం చేసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వారం - వర్జ్యం

తేది : 23-10-2023, సోమవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
నవమి సా.5.45, శ్రవణం సా.5.14,
వ.రా.8.56-10.25,
దు.మ.12.15-1.01, 2) మ.2.34-3.21
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** చేపట్టిన పనులు చకచకా సాగుతాయి. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. వస్తు లాభాలు.

**వృషభం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**మిథునం :** బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

**సింహం :** శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పాత బాకీలు వసూలు అవుతాయి.

**కన్య :** ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు పొందుతారు. ఇంటాబయటా అనుకూలంగా వుండును.

**తుల :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**వృశ్చికం :** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. కాంట్రాక్టులు దక్కుతాయి. వాహన యోగం.

**ధనుస్సు :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు

**మకరం :** కొత్త ఉద్యోగ ప్రాప్తి పొందుతారు. సంఘంలో ఆదరణ పొందుతారు. వస్తులాభం.

**కుంభం :** చిరకాల మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** స్థిరాస్తి వివాదాలు చికాకు కలిగిస్తాయి. నూతన రుణాలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సిద్ధిధాత్రి అలంకరణలో అమ్మవారు

## ఆకట్టుకుంటున్న అలంకారాలు



సిద్ధిదాత్రి దేవిగా బొమ్మలకొలువులో జ్ఞానప్రసూనాంబికాదేవి అమ్మవారు

**శ్రీకాళహస్తి, అక్టోబరు 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా నవరాత్రి మహోత్సవాల్లో అలంకారాలు ఆకట్టుకుంటున్నాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని బెజవాడ కనకదుర్గమ్మ, జ్ఞాన ప్రసూనాంబదేవి, బొమ్మల కొలువు అనుబంధ ఆలయాలైన ప్రసన్న వరదరాజస్వామి ఆలయం,ముత్యాలమ్మ అలయం ఏడుగంగమ్మలు నిల్చుస్థలం, శ్రీవాసవి కన్యకారపరమేశ్వరి ఆలయాల్లో అలంకారాలు పోటీలు నిర్వహిస్తున్నారు. ఏడు గంగమ్మల ఆలయంలో, ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారికి 'దుర్గాదేవి' అలంకారంలో ఇట్టే ఆకట్టుకుంది. కాగా నవమి సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో అలంకారాలు ఆకట్టుకుంటుండగా మహిళలు విశేష సంఖ్యలో హాజరై నోములు నోచుకున్నారు.అమ్మవారిని చూపరుల్ని ఇట్టే ఆకట్టుకునే రీతిలో తీర్చి దిద్దుతున్నారు. కనకాచలంపై రోజు రోజుకు మహిళా భక్తుల సంఖ్య పెరుగుతుంది. నవమి సందర్భంగా వేకువజాము నుంచి మహిళలు మొక్కులు తీర్చుకొనుటకు కొండపైకి వెళుతూ కనబడ్డారు.

ఇక ఆలయంలో బొమ్మల కొలువు, బెజవాడ కనక దుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న అలంకారాలు కన్నులు మిరుమిట్లు గొల్పుతుంది. ఆలయంలో మహానవమి సందర్భంగా దుర్గాదేవి అలంకారాలో ఆకట్టుకుంది. బొమ్మల కొలువులో సిద్ధిదాత్రి దేవిగా దర్శనమిచ్చారు. రాత్రి అమ్మ వారిని ఎంతోచక్కగా మహిషాసుర మర్ధిని అలంకా రంలో ఆలయంలో లోపు బాలజ్ఞానాంబిక ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. అక్కడ నైవేద్యాలు, దీపారాధన నిర్వహించారు.గురువారం పట్టణంలోని పలు దుకాణదారులు తమ దుకాణా లకు నవమి పూజలు జరిపారు. దుకాణాల్ని మామిడి తోరణాలతో ముస్తాబు చేసి, అరటి చెట్లతో ఆకట్టుకున్నారు. ఇక ముత్యాలమ్మ అమ్మ వారు, ఆలయంలో వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారు మహిషాసురమర్ధినిలో దర్శనమిచ్చారు.

**కనకాచలంపై ప్రత్యేక ఏర్పాట్లు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై వెలసిన దుర్గమ్మకు ప్రత్యేకాలంకారాలు జరిపారు.వేకువ జాము నుంచి మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అమ్మవారికి మహిషాసుర మర్ధిని అలంకరణ, కుంకుమ అభిషేకాలు జరిపారు. బంగారమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన అలంకారా లతో దక్షిణకైలాస్ నగర్, రాజీవ్‌నగర్,ఎల్ఐసి కాలనీల్లోని ప్రజలు అమ్మవారిని దర్శించుకొని పొంగళ్ళు పెట్టుకున్నారు. కాగా శ్రీకాళహస్తీశ్వరా లయంలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువులో అమ్మవారి అలంకారాలు అకట్టుకున్నాయి. అతిధులుకూడా దర్శించుకున్నారు. ప్రతి ఆలయంలో ప్రతి రోజూ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొని ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు.

## 108 మూలమంత్రాలతో కార్తీకమాసంలో శ్రీవేంకటేశ్వర దివ్యానుగ్రహ విశేషహోమం



**తిరుమల, అక్టోబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికక్షేత్రం తిరుపతినగరంలోని అలిపిరి వద్ద ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో కార్తీకమాసంలో శ్రీవేంకటేశ్వర దివ్యానుగ్రహ విశేష హోమం ప్రారంభించనున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. అలిపిరి సప్తగిరి గోప్రదక్షిణ మండపం వద్ద ప్రతిరోజూ ఈ విశేష హోమం జరిపిస్తామన్నారు. వైఖానస శాస్త్రానుసారం శ్రీవేంకటేశ్వర దివ్యానుగ్రహ హోమంనందు స్వామివారి పరిపూర్ణ తత్వాన్ని ఆవిష్కరించే ఉపనిషత్తులు శ్రీపారమాత్మిక ఉపనిషత్తులోని 108 మూలమంత్రాలతో హోమం జరుగుతంది. ఈ విశేషహోమంలో ప్రతిరోజూ భక్తసంకల్పం, విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, సద్యోన్కురార్పణము, రక్షాబంధనం, అగ్నిప్రతిష్టాపనం, కుంభార్చనలు విశేష పారమాత్మిక మూలమంత్ర హోమం, పూర్ణాహుతి, కుంభసమర్పణం, నైవేద్యం, నీరాజనం, భక్తులకు ఆశీర్వచనం,హోమ ప్రసాద వితరణ తదితరులు ఉంటాయి. గృహస్థభక్తులు ధోవతి, చీర ధరించి హోమంలో పాల్గొనాలి. ఈ విశేషహోమం నిర్వహణపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బస్సు యాత్ర చేసే అర్హత జగన్‌కు లేదు

### ఇది దళితులు, మైనారిటీ, బిసిలపై దండయాత్రే: మాజీ మంత్రి జవహర్

**అమరావతి, అక్టోబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** సామాజిక బస్సు యాత్ర చేసే అర్హత సిఎం జగన్‌కు లేదనిమాజీ మంత్రి జవహర్ పేర్కొన్నారు. దళితుడిని హత్య చేసిన అనంతబాబు జగన్‌కు అప్తుడు అని అన్నారు.. బిసి, మైనారిటీల హంతకులు వైకాపా నేతలే అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీల సబ్‌ప్లాన్ నిధులు 1.14 లక్షల కోట్లను జగన్ దారిమళ్లించారన్నారు.14లక్షల ఎకరాల అసైన్డ్ భూములును కాజేశారని ఆరోపించారు.. 120 సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం రద్దుచేసిందని దుయ్యట్టారు.. 26 మంది బిసిలను హత్యచేశారని, 750 తప్పుడు కేసులు పెట్టారని విమర్శించారు. 2500 మందిపై దాడుల చేశారన్నారు.. బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ రద్దు చేసినాణ్యమైన విద్య అందకుండా చేశారన్నారు. దళిత మైనారిటీ, గిరిజన వెనుకబడిన వర్గాలకు తీవ్రమైన అన్యాయం చేసిన జగన్ సామాజిక యాత్ర ఎందుకు చేస్తున్నారో తెలపాలన్నారు.

## జగనాసుర వధకు జనం సిద్ధం: అచ్చెన్నాయుడు

**అమరావతి, అక్టోబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** సైకోని తరిమికొట్టినపుడే సామాన్యుడి బతుకులు బాగుపడతాయని, దేశమంతా రావణ దహనంతో దసరా చేసుకుంటోందని ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. జగనాసురుడి పాలనకు అంతంపలికి దసరా చేసుకుందామన్నారు. రాష్ట్రంలోని ఒక్కో మహిళ మహిషాసుర మర్ధినిగా చెలరేగి జగన్‌రెడ్డి అరాచకాలను అంతం చేసేందుకు పంతం పూనారన్నారు. జననాసురుడి పీడపోవాలని నినదిస్తూ విజయదశమి నాడు శపథం చేద్దామన్నారు.. సైకో పోవాలి సైకిల్ రావాలి నినాదంతో రాత్రి 7 గంటల నుంచి 7.05 గంటలవరకు రాష్ట్రంలో ప్రతి గడప నిలబడి శపథం పూనుదామని అన్నారు. జగన్‌రెడ్డి అనే దుష్టుడితో జరిగేపోరులో జన బాంధవుడు నారా చంద్రబాబుకి తోడుగా నిలిచి గెలిపించుకుందామన్నారు.

# పొగ ఆరోగ్య హానికరంపై అవగాహన సదస్సు

**విశాఖపట్నం, అక్టోబరు 22, ప్రభాతవార్త :** విశాఖపట్నం బీచ్‌రోడ్‌పై ఎమ్‌సిఎ జంక్షన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గొర్లె శ్రీనివాస నాయుడు ఆధ్వర్యంలో పబ్లిక్ ఎంగేజ్‌మెంట్ ప్రచారం సిగ్నేచర్ క్యాంపైన్ మరియు వినియోగదారుల హెల్త్ అవేర్నెస్‌లో భాగంగా పొగ త్రాగడం మరియు నివారణ, పొగ తాగుట ఆరోగ్య హానికరం ప్లేకార్డులు ప్రదర్శన చేస్తూ అవగాహన కలిపిస్తూ ఎందుకు పొగ తాగాలనిపిస్తుందన్న విషయంపై ప్రజల యొక్క సలహాలు తీసుకొంటూ సర్వే కొనసాగించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎంపి జివిఎల్ నరసింహారావు కార్యక్రమ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ 'సిఆర్‌వో' ఇటువంటి కార్యక్రమం చేయడం శుభ పరిణామమన్నారు. సినిమాలో ధూమపానం ఒక హీరోయిజంగా చూపిస్తున్నారని, ధూమపానం వదులుకున్న వారిని అభినందించి బహుమతులు అందచేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. జాతీయ అధ్యక్షులు నవీన్ ప్రకాష్ శర్మ మాట్లాడుతూ నెల రోజుల నుండి పది రాష్ట్రాల్లో ప్రచారం కొనసాగిస్తున్నామని తెలిపారు. వినియోగదారుల హక్కులు మరియు ఆరోగ్యంపై భారతదేశ మంతటా ప్రచారం చేస్తామన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు గొర్లె శ్రీనివాస నాయుడు, జాతీయ కార్యదర్శి డా.ముల వెంకటరావు'లు మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు సహకారంతో రాష్ట్రంలోని 26 జిల్లాల్లో వినియోగదారులకు విద్య, హక్కులు మరియు ఆరోగ్యంపై ప్రచారం చేస్తున్నామన్నారు. కొనుగోలు విషయంలో జాగ్రత్త, ప్రాణ హానికర పదార్థాలపై అప్రత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో




సదస్సులో మాట్లాడుతున్న ఎంపి జివిఎల్ నరసింహారావు

రాష్ట్ర ఉపాధ్యక్షులు డి చంద్రశేఖర్, శ్రీధర్, లోగిశా గణేష్, పల్లి శ్రీనివాసు నాయుడు, బిసి నాయకులు అడారి కిషోర్, విశాఖపట్నం ఇన్నర్‌వీల్ క్లబ్ ప్రెసిడెంట్ రాజకుమారి, ప్రెసిడెంట్ కాంట్రాక్ట్ లెక్చరర్లు అసోసియేషన్ రోతు గోపి, తదితరులు పాల్గొన్నారు.

# 'పుష్కర' నీరందక ఎండుతున్న వరి పొలాలు



### రైతుల పంటకు నీరందిస్తారా.. నష్ట పరిహారం ఇస్తారా?

### జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర డిమాండ్

**కాకినాడ, అక్టోబరు 22, ప్రభాతవార్త:** మెట్ట ప్రాంతాన్ని గోదావరి జిల్లాలతో సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో నిర్మించిన శ్రీ తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సక్రమంగా నీరందించకలేక ప్రభుత్వం, అధికారులు వైఫల్యం చెందడంతో వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంటలు నీరందక ఎండిపోతున్నాయని రైతులు మొర పెడుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జగ్గంపేట నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన జనం కోసం జనసేన మహాయజ్ఞం 683వరోజు జగ్గంపేట మండలం కాండ్రేగుల గ్రామంలో ఇంటింటికి తిరుగుతున్న నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్రను రైతులంతా కలిసి ఆయన్ను పోలాల్లోకి తీసుకుని వెళ్లి తమ గోడు వెళ్లబోసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. కాండ్రేగుల గ్రామంలోని రైతులు నిమ్మల శ్రీను, దారబందం వెంకట రమణ, తుంపాల సోమనన దొర, వరుపుల రంగారావు, సూరాబత్తుల ఏసుబాబు, తుంపాల రాజు, కర్నాకుల రమణలు మాట్లాడుతూ పుష్కర కాలువ నీరువస్తుందని ఆ నీటిపై ఆధార పడి ఒక్కొక్కరు ఎకరానికి 35 నుండి 50 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి వరి, మిరప, బెండ లాంటి పంటలు వేశామని కానీ వస్తుందనుకున్న పుష్కర సాగునీరు సమయానికిరాక పెట్టిన పంటలు అన్ని ఎండిపోయి కనీసం పశువులు తినడానికి కూడా పనికిరాకుండా పోయాయని వాపోయారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ల క్ష్య వైఖరి వల్ల తాళ్లూరు పుష్కర ఎత్తిపోతల పథకంలో పాడైపోయిన మోటార్లను, పైపులైన్లను తగిన సమయంలో మరమ్మతులు చేయించక రైతులకు సాగునీరు అందించక వారు వేసిన పంటలు అన్ని ఎండిపోయి వారు నష్టాలు పాలవడానికి కారణమయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరించడం వల్ల రైతులకు నష్టం వాటిల్లుతుందన్నారు. ప్రభుత్వ అధికారులు, నాయకులు వెంటనే స్పందించి పంట నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు 50వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని లేకుంటే పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందే వరకూ దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని జనసేన పార్టీ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఉత్తరాంధ్రను అవమానించిన పెద్దిరెడ్డిని బర్తరఫ్ చేయాలి

### - టిడిపి నేత కిమిడి కళావెంకట్రావు

**అమరావతి, అక్టోబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ శ్రీకాకుళం నుంచి కుప్పం కు టిడిపి కార్యకర్తలు చేపట్టిన్ సైకిల్ యాత్రపై వైకాపా సైకోల ప్రవర్తన కలచివేసిందని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళావెంకట్రావు పేర్కొన్నారు.. ఉత్తరాంధ్రను అవమానించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించే హక్కును కాలరాస్తున్నారన్నారు.. చొక్కాలిప్పించి ఒంటిపై నిల్చోబెట్టటానికి మనసెలాఒప్పిందన్నారు.. ఇది మీ రాచరికమా? లేక పెత్తందరీ పోకడలా అని పెద్దిరెడ్డిని నిలదీశారు.. ఘటన జరిగి రెండు రోజులైనా సిఎం స్పందించకపోవటం సైకో మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు.. పుంగనూరులోఅడుగుపెట్టి మళ్లీ వెళ్తారా అని హెచ్చరిస్తారా అంటూ ప్రశ్నించారు..పుంగనూరుఏమైనా పాకిస్థానా? దేశ సరిహద్దుల్లోలేని ఆంక్షలు పుంగనూరులో ఉన్నాయని దుయ్యబట్టారు. ఉత్తరాంధ్ర సంపద, భూములపైనే వైకాపా కన్నుడ తప్ప.. ఈ ప్రాంత ప్రజలపై ఏమాత్రం గౌరవం లేదనానరు. ఘటనపై కనీసం శ్రీకాకుల: జిల్లాకు చెందిన మంత్రులు కూడ స్పందించకపోవటం చూస్తే వారి భానిసత్వం ఏస్థాయిలో ఉందో అర్ధం పడుతోందన్నారు. వైకాపాలోని సిఎం సామాజిక వర్గానికి గులాంగిరి చేయటం మానుకోవాలన్నారు.

# భక్తి శ్రద్ధలతో శివయ్య ఆయుధ పూజ



ఆలయంలో ఆయుధ పూజలు జరుపుతున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,అక్టోబరు 22 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం శాస్త్రోక్తంగా భక్తి శ్రద్దలతో ఆయుధ పూజల్ని నిర్వహించారు.ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిధిగా హాజరుకాగా ఆలయ పొరోహితులు అర్ధగిరి పర్యవేక్షణలో కార్యక్రమాల్ని నిర్వహించారు. ప్రతి ఏడాది ఆలయంలోని ఆకాశ వినాయక ఆలయానికి సమీపంలోని నిత్యకళ్యాణోత్సవం మండపం వద్ద ఆయుధ పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో ఇక్కడ పూజలకు వాడే వస్తువులు, అలాగే ఉత్సవ మూర్తులును ఏర్పాటు చేసారు. ఇక్కడ హోమాలు ఏర్పాటు చేసారు.

పొరోహితులు అర్ధగిరిస్వామి, అలయ ప్రధానార్చకులు కరుణాకర్‌గురుకుల్, నీరంజన్ గురుకుల్ సారధ్యంలో శాస్త్రోక్తంగా స్థానిక సంప్రదాయం మేరకు పూజలు నిర్వహించారు. దసరా నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆయుధ పూజల్ని నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో ఆదివారం ఆయుధ పూజలకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు ప్రత్యేకాహ్వానితులు చింతామణి పాండుల పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో వేద పండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్ పూజలు నిర్వహించారు.అలంకార కవచాల్ని చక్కగా స్వామి రూపంలో రూపొందించారు. వేదపండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా పూజలు నిర్వహించి హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, పొరోహితులు అర్ధగిరి స్వామివేదపండితులు విశ్వనాథ్ శర్మ, అవినాష్‌శర్మ,శ్రీనివాస్‌శర్మ, శివప్రసాద్ అర్ధగిరి, సూపరింటెండెంట్ నాగభూషణం, ఎసి మల్లికార్జున్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి బ్రహ్మోత్సవాలు



## బంగారురథంపై ఉభయదేవేరులతో మలయప్ప

### అశ్వాలుగా రథంలాగిన మహిళా భక్తులు

**తిరుమల,అక్టోబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు బ్రహ్మదేవుడే స్వయంగా కలియుగవైకుంఠం తిరుమలలో తొమ్మిదిరోజులపాటు నిర్వహించే నవరాత్రిబ్రహ్మోత్సవాలలో ఎనిమిదవరోజు ఆదివారం ఉదయం భూదేవిశ్రీదేవిసమేత మలయప్పస్వామి మహోన్నత బంగారురథంపై అధిరోహించాడు. బంగారు గుర్రాలు పూన్చిన స్వర్ణరథాన్ని స్వయంగా మహిళా భక్తులే గోవిందనామస్మరణలతో రథం లాగడం ప్రత్యేకత. ఉదయం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకున్న తరువాత ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామిని ఆలయంముందు మహోన్నత బంగారురథంపై అధిరోహింపజేశారు. అర్చకులు కర్పూరహారతులిచ్చి ఆలయమాడవీధుల్లో ప్రదక్షిణగా బయలుదేరింది. స్వామివారి స్వర్ణరథంముందు భక్తులు గోవిందా...వేంకటరమణ గోవిందా అంటూ నామస్మరణలతో స్వయంగా ఈ రధాన్నిలాగి భక్తిపారవశ్యంతో పునీతులయ్యారు. భక్తులు తిరుమాఢవీధులలో అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామ సంకీర్తనలు, పలురకాల భజనల నినాదాలు మిన్నుముట్టాయి. శ్రీహరి గరుడ ధ్వజుడై నాలుగు గుర్రాలు పూన్చిన బంగారురథంపై విహరించాడు. తిరుమాడవీధులలో స్వర్ణ రథోత్సవంలో ఎలాంటి అపశృతులు,అవాంఛనీయ సంఘటనలు జరగకుండా టిటిడి ఇంజనీరింగ్ అధికారులు గట్టి భద్రతా చర్యలు తీసుకున్నారు. ఈ స్వర్ణరథోత్సవంలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహామండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిటిడి జఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహాకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్యఅదికారిణి డాక్టర్ శ్రీదేవి, ఏపిఆర్ఒనీలిమ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.



## కల్కి అలంకరణలో 'అశ్వవాహనంపై' శ్రీనివాసుడు

**తిరుమల,అక్టోబరు 22 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరునికి తొమ్మిదిరోజులు జరిగిన నవరాత్రి బ్రహ్మోత్సవాల ఘట్టంలో చివరివాహనంగా ఆదివారం రాత్రి అశ్వవాహనసేవ జరిగింది. కలియుగాంతంలో స్వామి కల్కిమూర్తియై గుర్రంపై పయనిస్తూ,ఖడ్గధారియై దుష్టశిక్షణం, శిష్టరక్షణం చేస్తాడని పురాణాలు పేర్కొన్నాయి. ఈ అశ్వవాహనత్వం, కల్కి అవతారాన్ని గుర్తుచేస్తుంది. ఇంద్రునికి ఏనుగుతోబాటు గుర్రం కూడా వాహనంగా వుంది. ఆధ్యాత్మికంగా పరమాత్మే అశ్వం. ఆయనే మనహృదయంలోవుండి ఇంద్రియాల్ని నియంత్రిస్తున్నాడు. శ్రీమహావిష్ణువు కలియుగంలో తొలుత వేంకటాచలం చేరి అనంతరం పద్మావతిదేవిని పెండ్లాడటానికి మొట్టమొదట వేటనెపంతో గుర్రంపైనే వచ్చాడట. ఈ గుర్రమే తనకు వివాహ వాతావరణాన్ని కల్పించదనడంలో ప్రముఖ సాధనమైంది. అశ్వవాహనం ఓంకారానికి సంకేతమై కుండలినీ యోగంతో ప్రణవాన్ని చేరి, ఆనిందించే తత్వాన్ని ఈ బ్రహ్మోత్సవాలు కలిగిస్తున్నాయి.



## నేడే 'చక్రస్నానమహోత్సవం'

### ముగింపునకు చేరుకున్న నవరాత్రిబ్రహ్మోత్సవాలు

**తిరుమల, అక్టోబరు 22ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్రపుణ్యక్షేత్రంశేషాచలంకొండల్లో సప్తగిరుల్లో వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవ వైభవం సోమవారం (నేటి)ఉదయంతో ముగింపుకుచేరుకుంటుంది. బ్రహ్మోత్సవాల్లో చివరివాహనంగా అశ్వవాహనసేవ ఆదివారంరాత్రి జరిగింది. చివరిఘట్టంగా చక్రస్నానమహోత్సవం నిర్వహిస్తారు. చక్రత్తాళ్వార్‌కు జరిగే ఈ పవిత్ర కార్యక్రమం ఆలయానికి పక్కనేవున్న శ్రీవరాహస్వామి ఆలయంకు ఆనుకుని ఉన్న పుష్కరిణిలో జరుగుతుంది. సోమవారం ఉదయం 6గంటల నుండి 9గంటల మధ్య శుభముహూర్తాన ఈ పవిత్రకార్యక్రమం నిర్వహిస్తారు. పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం ముందు మలయప్పస్వామివారికి ఉభయ దేవేరులకు విశేష తిరుమంజనం నిర్వహిస్తారు. పాలు,పెరుగు, నెయ్యి,తేనె కొబ్బరిజలం ఇత్యాది పవిత్రసుగంధద్రవ్యాలతో ఈ అభిషేకం చేస్తారు. ధూపదీపాలతోస్వామివారు ప్రసన్నుడవుతాడు. చక్రస్నా సమయంలో భక్తులు,అర్చకులు, అధికారులు అందరూ పవిత్ర స్నానం ఆచరిస్తారు. ఇప్పటికే టిటిడి అధికారులు,పోలీసు యంత్రాంగం పుష్కరిణి వద్ద గట్టి ఏర్పాట్లుచేసింది. భక్తులు రోజంతా పవిత్ర స్నానం ఆచరించేలా అన్ని చర్యలు తీసుకుంది. ఈ పవిత్ర కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమవుతాయి. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, అవరోహణం ఉండవు.

**చక్రస్నానమహోత్సవానికి సిద్ధం: టిటిడి ఇఒ ధర్మారెడ్డి**

ఏడుకొండలదేవుడి తొమ్మిదిరోజుల నవరాత్రిబ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయంతో ముగింపుకుచేరుకొంటున్నాయి. బ్రహ్మోత్సవాల్లో చివరిఘట్టం చక్రస్నానమహోత్సవం స్వామివారిపుష్కరిణిలో జరుగుతుంది. నేటి ఉదయం 6గంటల నుండి 9గంటల మధ్య ఈ కార్యక్రమం నిర్వహిస్తారు.ఎంతో పవిత్రమైన చక్రస్నానమహోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసినట్లు టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి తెలిపారు. తిరుమలలో చక్రస్నాన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. భక్తులు పుష్కరిణిలోనికి ప్రవేశించేందుకు,తిరిగి వెలుపలకు వెళ్ళేందుకు వీలుగా ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. టిటిడి అధికారలు,విజిలెన్స్, పోలీసులు సమన్వయంచేసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తారాన్నారు.

23-10Pg4 :Layout 1 1/1/02 5:44 AM Page 1



వార్త

సాధారణమైన జీవనం, ఉన్నతమైన భావాలు కల మనిషి ధన్యుడు.

-వర్డ్స్‌వర్త్

# 'దసరా' కూడా వివాదమేనా?

ఏ శాస్త్రమైనా మథించిన కొద్దీ కొత్త విషయాలు ఆవిష్కరిస్తుంది. శాస్త్రాలను అధ్యయనం చేసిన పండితులు, స్వామీజీలు, పీఠాధిపతులు, ఇతర వైజ్ఞానిక సంపన్నులు వాటిలోని ఆంతర్యాన్ని, తమ మారిన కాల,మాన పరిస్థితులకు అనుగుణంగా సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో అందించాలి. అప్పుడే ఆ శాస్త్రాలపైన, వాటిని బోధించే పెద్దలపైన వీటన్నింటికి మూలమైన దైవంపైన విశ్వాసం మాత్రమే కాదు ఆరాధన కూడా పెరుగుతుంది. ఇందులో దైవం కంటే ఈ పెద్దల పాత్రే కీలకం. అందుకే వారు ప్రవచించడం, ప్రబోధించడమే కాదు వీలైనంత వరకు ఆచరించి చూపించే విధంగా ఆదర్శప్రాయంగా వారి ప్రవర్తన ఉండాలి.అందుకు భిన్నంగా వారి ప్రవర్తన ఉన్నట్లు ప్రజలు భావిస్తే, గ్రహిస్తే,వారి బోధనలకు విశ్వసనీయత ఉండదు. అందుకే కొందరు పీఠాధిపతులకు, మఠాధిపతులకు, స్వాములకు ఎక్కడలేని ప్రజాదరణ ఉండి జనం వారి ప్రవచనాలను వినేందుకు తండోప తండాలుగా తరలివస్తుంటారు. మరికొందరు స్వామీజీల ప్రసంగాలకు రాజకీయ సమావేశాలకు తరలించినట్లు కూలిజనాన్ని తరలించాల్సివస్తున్నది. వాస్తవంగా భారతీయ సంస్కృతిలో శాస్త్రాలకు కొరత లేదు. అన్నింటికి నిర్దిష్టమైన విధి విధానాలున్నాయి. ఏది ఎప్పుడు చేయాలనే వివరాలను చాలాస్పష్టంగా శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. అర్థం చేసుకొని అన్వయించడంలోనే అసలు విషయం దాగి ఉంది. తెలుగు ప్రజలకు ఎన్నో పండుగలున్నాయి. అందులో దసరా, దీపావళి, సంక్రాంతి, ఉగాది లాంటి ముఖ్యపండుగలను పేర్కొనవచ్చు. తెలంగాణకు సంబంధించి దసరా పండుగ అత్యంత ముఖ్యమైన వాటిలో ఒకటిగా చెప్పొచ్చు. అలాంటి పండుగను ఏ రోజు చేసుకోవాలన్న విషయంలో ఎంతటి వివాదాస్పదం చేస్తున్నారో చూసి సామాన్యులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ నెల 23వ తేదీ సోమవారం నాడే దసరా పండుగ చేసుకోవాలని కొందరు శాస్త్రజ్ఞులంటే మరికొందరు 24వ తేదీ మంగళవారం నాడే పండుగను ఆచరించాలని అంటున్నారు. ఇలా పండుగల వివాదం రావడం ఇది మొదటిది కాదు. చివరిది కూడా కాకపోవచ్చు. ఉగాది విషయంలో ఎన్నోసార్లు అభిప్రాయబేధాలు ఏర్పడ్డాయి. అయితే ఇందులో పాలకులపాత్ర కీలకమైంది. వారి ఆదేశాల మేరకు నిర్ణయాలకు అనుగుణంగా ఆయా రాష్ట్రాల్లోని ప్రజలందరూ పండుగ చేసుకుంటారని చెప్పడం లేదు. సెలవు ప్రకటించే అధికారం పాలకుల చేతుల్లో ఉంటుంది. కనుక వారి నిర్ణయాలకు కొంత ప్రాముఖ్యత ఉంటుంది. ఎవరిని అడిగి, ఎవరి సలహా సంప్రదింపుల మేరకు పాలకులు నిర్ణయం తీసుకున్నారో కానీ ఈ నెల 24న మంగళవారం దసరా పండుగ నిర్ణయించి జనవరిలో విడుదల చేసిన ప్రభుత్వ సెలవుల క్యాలెండర్‌లో ప్రకటించారు. కొన్ని క్యాలెండర్‌లలో, పంచాంగంలో కూడా మంగళవారంగా నిర్ణయించారు. తీరా పండుగ వచ్చే సమయానికి మంగళవారం కాదు 23వ తేదీ సోమవారమే పండుగ అని వాదనలు ఎక్కువయ్యాయి. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఈ వివాదం జోలికిపోకుండా రెండు రోజులు పండుగ చేసుకునేలా సోమ, మంగళ వారాలు సెలవు ప్రకటించారు. ఇలాంటి నిర్ణయాల్లో వివాదాలు లేవనెత్తడం, ప్రజల్లో ముఖ్యంగా హిందూమత సంప్రదా యాలను, దైవాలను విశ్వసించే వారిలో ఎలాంటి ప్రభా వం చూపుతుందోనన్న విషయం పండితులు, స్వామీజీలు ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరుగుతున్నా అంతకు రెట్టింపు స్థాయిలో పెరుగు తున్న మానసిక ఒత్తిడుల నుంచి బయటపడి ప్రశాంతత కొరకు దైవంపట్ల మొగ్గు చూపే వారిసంఖ్య క్రమేణా పెరుగుతున్నది. గతంలో యాభై, అరవై యేళ్ల దాటినవారే గుడికి వెళ్లేవారు. ఈ వయసులో గుడులు, గోపురాలెందుకని పిల్లలను వారించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. వయసుతో నిమిత్తం లేకుండా చిన్నా,పెద్ద అందరూ దేవాలయాలకు వెళ్తున్నారు. దేవుడికి సమర్పించుకునే కానుకలు ఏమేరకు సద్వినియోగం అవుతున్నాయోనన్న అనుమానాలు పట్టించుకోకుండా కోట్లాది రూపాయలు సమర్పించుకుంటున్నారు. అదే సమయంలో దేవుడి సొమ్మును దిగమింగే స్వాహాకారుల సంఖ్య కూడా పెరుగుతున్నది. మఠాధిపతులు,స్వామీజీలు, సంతులు, యోగులు, సిద్ధాంతులు, తదితర పెద్దలందరూ పెద్దమనసుతో ఆలోచించాలి. చిన్న చిన్న విషయాల్లో వివాదాలకు దిగి ఒకరినొకరు తులనాడుకొని చులకనచేసుకుంటే ఆ ప్రభావం మొత్తం సమాజంపైనే పడుతుందనే విషయాన్ని విస్మరించరాదు. రాజకీయ నేతలు, పాలకుల మెప్పుకోసం కొందరు స్వామీజీలు, పంచాంగకర్తలు శాస్త్రాలను కూడా వక్రీకరించడంలో పోటీపడుతున్నారనే అభిప్రాయం జనంలో రాను రాను బలపడుతున్నది. సమాజానికి ఏమాత్రం మంచిది కాదు. సంసారనిమగ్నుడైన మానవుని మనోవ్యాకులతను పోగొట్టేందుకు సుఖదుఃఖాలను సమానంగా చూసేందుకు పాపపుణ్యాలను వివరించి వాటివల్ల సంభవించే ఫలితాలను తెలిపి సన్మార్గంలో నడిపేందుకు సనాతన ధర్మ కర్మిష్టులైన మన పూర్వులు ఎన్నో గ్రంథాలు రచించారు. సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో తత్వరహస్యాలతో ఎన్నో ఇతిహాసాలు అందించారు.వీటి ప్రామాణికతను, ప్రాముఖ్యతను వివరించడంలో, ప్రజలకు అందించడంలో ఈ పెద్దలు పోటీపడాలి. అంతేకాదు కోట్లాది మందికి సంబంధించిన ఇలాంటి విషయాల్లో నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఆధ్యాత్మికవిద్యలో ఆరితేరి పంచాంగశాస్త్రం పట్ల సమగ్ర అవగాహన ఉండి సత్ప్రవర్తన కలిగి ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనాలకు తలొగ్గని, జనాదరణ పొందిన పండితుల సలహాల మేరకు నిర్ణయాలు తీసుకోవాలి.

> గతాన్ని సమీక్షించుకొనని వాడు,
> వర్తమానాన్ని ఆలోచించని వాడు,
> భవిష్యత్తుపై ఆశలేనివాడు
> మనిషిగా మనలేడు.
>
> పింట్రో



> ఒక మనిషిని అతని శత్రువులను బట్టి
> మాత్రమే గాక, స్నేహితులను బట్టి
> కూడా నిర్ణయించాలి.
>
> జోసెఫ్ కన్రాడ్



## ప్రజావాక్కు



### ప్రకృతిని కాపాడుకుందాం

మనిషి దురాలోచనతోనే ప్రకృతినాశనం అవుతోంది. ఫలితంగా గుండె నిండా గాలి పీల్చుకున్న ప్రతిసారీ చిటికెడు కాలుష్యాన్ని కూడా ఊపిరితిత్తుల్లో నింపుకుంటున్నాం. మనవల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లడంతో అకాల వర్షాలు పంటలను మింగేస్తున్నాయి.మండే ఎండలకు భూగర్భజలాలు అడుగంటిపోయి, తాగేందుకు గుక్కెడు మంచినీళ్ల దొరకడం గగనమైపోతోంది. ప్రకృతి మనుషుల అవసరాలు తీర్చగలదు కాని అత్యాశలను తీర్చలేదు.అభివృద్ధి పేరుతో సమూలంగా సంపదను దోచేస్తున్నారు. మాయమైపోతున్న అడవులు, పరిసరాలు కోల్పోతున్న పచ్చదనం,ఎండిపోయి జీవకళలేని నదులు ఈ దోపిడీకి ప్రత్యక్ష సాక్ష్యులు.ఎండలు మండిపోతుండడంతో కాలుష్యం బాధిస్తోంది. ఒకపక్క అకాలవర్షాలు, మరోపక్క అడవిలో మంటలు ఇవన్నీ చూస్తుంటే మనిషిమీద ప్రకృతి ప్రతిదాడి చేస్తోందనని పిస్తోంది. ఇంత జరుగుతున్నా మనుషులకు చీమ కుట్టినట్టయినాలేదు.పర్యావరణాన్ని పరిరక్షించాలంటే మనిషి ప్రకృతితో యుద్ధం చేయడం ఆపి సహజీవనం చేయడం నేర్చుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### పార్టీలతో గందరగోళం

తమ మానాన తాము పాలన చేసుకుంటుంటె వారిని డిస్ట్రబ్ చేయడానికి ప్రజలను కన్‌ఫ్యూజన్‌లో పడేయడానికి ఈ మధ్య చాలా మంది బయలుదేరుతున్నారు. పాలకులపై ఉన్న కోపం అయిష్టంతో వారిపై అడ్డదిడ్డమైన విమర్శలు చేస్తున్నారు. అధికారంలోంచి దింపటమే లక్ష్యంగా పని చేస్తున్నారు. రాజకీయ ప్రవేశానికి ఎటువంటి అర్హత అవసరం లేకపోవడంతో ఎవరు పడితే వారు పార్టీలు పెట్టుకుంటూ జనంమీద పడుతున్నారు.

-రాశి, హైదరాబాద్

### చట్టానికి తూట్లు

వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి వినియోగించుకోవడానికి ముందు ఆయా వ్యక్తులబేషరతు అంగీకారాన్ని కంపెనీలు తీసుకోవడం తప్పనిసరి అని 'డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్' చట్టం స్పష్టంచేస్తోంది.సదరు వ్యక్తులకు తమ వివరాలను దేని కోసం వినియోగిస్తున్నారన్న దానిపై కంపెనీలు పూర్తి స్పష్టత ఇవ్వాల్సి ఉంటుంది. దేని కోసం వివరాలను సేకరించారో ఆ పనికోసమే వినియోగించాలి.అయితేవినియోగదారుల వ్యక్తిగత డేటాను అనధికారికంగా సేకరిస్తున్న కొన్ని సంస్థలు వాటిని ఇతర కంపెనీలకు అమ్ముకుంటూ డిపిడిపి చట్టానికి తూట్లు పొడుస్తున్నాయి. కొన్నిసార్లు ఈడేటా విదేశాలకు కూడా అక్రమంగా తరలిపోయిందని పలు ఘటనలు తెలియచేస్తున్నాయి.

-ఎన్. రామ్‌కిశోర్, శ్రీకాకుళం

### వేగం మన పాలిట శాపం

వేగం థ్రిల్లింగ్‌గా, ఆసక్తికరంగా ఉంటుంది. కానీ అది మన ప్రాణాలను అనంత వాయువుల్లో కలిపివేస్తుంది. ప్రతి యేడాది రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల బారినపడి వేలాది మంది మృత్యువాతపడటం అనేది సర్వసాధారణ విషయంగా మారిపోయింది.విచ్చలవిడిగా మత్తుమందు సేవించి డ్రైవింగ్‌కు ఉపక్రమించడం, వేళకాని వేళ రోడ్డు ప్రయాణాలకు బయలుదేరడం ఈ రెండు కూడా మనిషి ప్రాణాలు నిర్దాక్షిణ్యంగా కబళించివేసే తీవ్ర హానికరమైన అంశాలే. ముఖ్యంగా ఈతరం యువత పెద్దలు చెప్పే విషయాలను పెడచెవిన పెడుతూ వేగంగా వెళ్లడమే తమ అభిమతం అంటూ ఏ మాత్రం జాగ్రత్తలు పాటించకుండా బైకులపై జెట్ స్పీడ్ వేగంతో దూసుకుపోతూ, బైక్, కార్ల రేసులు పెట్టుకొని మరీ వేగానికి మారు పేరైన వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లా ఢీ అంటే ఢీ అంటూ దుస్సాహసానికి ఒడిగడుతూ తమ ప్రాణాలను తామే చేజేతులారా హరించుకుంటుండటం, ఇతరుల ప్రాణాలను సైతం కబళిస్తుండటం అత్యంత బాధాకరం, విషాదకరం.

-బి.మధుసూదన రెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### సాధారణ బోగీల సంఖ్యను పెంచాలి

భారతదేశంలోని రవాణా వ్యవస్థలో రైల్వే వ్యవస్థ అతిపెద్దది. నిత్యం వేలమందికిపైగా ప్రయాణికులు రైళ్లలో ప్రయాణిస్తున్నారు. ప్రతిరోజు కొన్నివేల కోట్ల రూపాయల ఆదాయం రైల్వే వ్యవస్థకు వస్తుంది. అయితే ఇప్పుడున్న అన్ని రైళ్లలో సాధారణ బోగీలుచాలాతక్కువగా ఉంటున్నాయి.కొన్నిసంవత్సరాల నుంచి వీటి సంఖ్యను కేంద్ర ప్రభుత్వం పెంచడం లేదు. అందువల్ల ప్రజలు చాలాఇబ్బందులు పడాల్సివస్తోంది.ముఖ్యంగా పండుగ రోజుల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల అదనపురైళ్లను ప్రభుత్వం ఏర్పాటుచేస్తుంది.దీనివల్ల ఎటువంటి ప్రయోజనం ఉండడంలేదు.నిన్న ప్రధానమంత్రిదేశంలోనే తొలి ఒరిజినల్ ర్యాపిడ్ ట్రాన్సిట్‌సిస్టమ్ కారిడార్‌ను ప్రారంభించారు.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### కోతుల బెడద తగ్గేదెలా?

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోని గ్రామాలలో కోతుల బెడద తీవ్రరూపం దాల్చుతుంది.ముఖ్యంగా ఉమ్మడివరంగల్ జిల్లాలో కోతుల బాధ ప్రజలను తీవ్రఇబ్బందులకు గురిచేస్తూ ఉన్నాయి. కోతులు విపరీతంగా తమ సంతతని పెంచుకుని నానా రభస చేస్తున్న సంఘటనలు కోకొల్లలు. ప్రతియేటా ఈ వానరముల ధాటికి తట్టుకోలేక పలు గ్రామాల ప్రజలు వలసపోతున్న సందర్భాలు కూడా ఉన్నాయి.

-కె.సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్థిక వృద్ధి అంకెలలో కాదు ఆకలి తీర్చడంలో రావాలి

**నివేదికలో వెలుగు చూసిన లోపాలను సరిచేసుకునే ప్రయత్నానికి బదులుగా నివేదికను తిరస్కరించడం ప్రభుత్వ అసహనానికి అద్దంపడుతోంది. సామాజిక,ఆర్థిక తారతమ్యాలు, ప్రబలి పోయిన పేదరికం, తగినంత ఆహారాన్ని తీసుకో లేకపోవడం, పోషక విలువలున్న ఆహారం అందుబాటులో లేకపోవడం, ఆరోగ్య పరిరక్షణా కొరత,లోపభూయిష్టమైన వ్యవసాయ పద్ధతులు,ఆహార పంపిణీ విధానాలు, లింగ అసమానతలు వంటివి ప్రపంచ ఆకలి సూచిలో భారతదేశ స్థానాన్ని దిగజార్చడానికి తీవ్ర ప్రభావాన్ని చూపిన అంశాలని పాలకులు గమనించి సార్వజనీయ ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతంచేయడం వంటి ప్రత్యామ్నాయ విధానాలను రూపొందించి అమలు చేయాల్సిన తరుణమిది.**

జి.కిషోర్ కుమార్

అంతర్జాతీయంగా, జాతీయంగా, ప్రాంతీయంగా నిర్దిష్ట సంవత్సరకాలంలో పేదరికస్థాయిని ట్రాక్ చేయడానికి, ఆకలి తీరుతెన్నులు కొలవడానికి ప్రపంచ ఆకలి సూచీ అనేది ఒక ముఖ్యమైన సాధనంగా పరిగణిస్తారు. విలువ, నాణ్యత, వాస్తవికత, అంతర్జాతీయ సంస్థల గణాంకాల ప్రామాణికత వంటి శాస్త్రీయ ప్రమాణాలతో నిర్ధారించబడిన 'గ్లోబల్ హంగర్ ఇండెక్స్' నివేదిక ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. ప్రపంచవ్యాప్తంగా ఆకలిని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలనేదే ఈనివేదిక లక్ష్యం. ఆహారం సరిపడినంతగా దొరకకపోవడం, మొత్తం జనాభాలో పోషకాహార లేమితో ఉన్న జనాభా ప్రాతిపదికన నిర్ధారించే పోషకాహార లోపం (అండర్ నరిష్‌మెంట్),5సంవత్సరాలలోపు పిల్లల్లో ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం (చైల్డ్ స్టంటింగ్),5 సంవత్సరాలలోపు పిల్లల్లో తీవ్రమైన పోషకాహారలేమి వల్ల వయసుకు తగిన ఎత్తు లేకపోవడం (చైల్డ్ వాస్టింగ్), 5 సంవత్సరాలోపు సరిపడ పోషకాహార లేమి వలన అనారోగ్యమైన వాతావరణం వలన జరుగుతున్న శిశుమరణాలు (చైల్డ్ మోర్టాలిటీ) వంటి నాలుగుకీలక సూచికలను కొలమానంగా పరిగణనలోకి తీసుకుని ప్రపంచ ఆకలి సూచీని లెక్కిస్తారు. వెయిటేజ్‌పరంగా విశ్లేషించినప్పుడు హంగర్ ఇండెక్స్‌లో పోషకాహార లోపానికి 1/3, చైల్డ్ స్టంటింగ్‌కు 1/6, చైల్డ్ వాస్టింగ్‌కు 1/6, శిశుమరణాలకు 1/3 వంతుగా ఇమిడి ఉంటుంది.ఆకలిసూచి తీవ్రతను 100 పాయింట్ల స్కేలు ప్రాతిపదికన నిర్ధారిస్తారు. స్కేలులో స్కోరు '0' ఉంటే ఆకలి లేని పరిస్థితులు, '100' ఉంటే ఘోరమైన పరిస్థితులు నెలకొని ఉన్నట్లుగా భావిస్తారు. ఈ స్కోరు 9.9 లేదా అంతకంటే తక్కువ వుంటే 'తక్కువగా' ఉందని, 10-19.9 మధ్య ఉంటే 'మోస్తరుగా' ఉందని, 20-34.9 మధ్య ఉంటే 'తీవ్రంగా' ఉందని, 35-49.9 ఉంటే 'ఆందోళనకరమని' 50 లేదా అంతకంటే ఎక్కువస్కోర్ నమోదు అయితే 'అత్యంత ఆందోళనకరమని' నిర్ధారిస్తారు. ఐర్లాండ్‌కు చెందిన కన్‌సర్న్ వరల్డ్‌వైడ్, జర్మనీకు చెందిన 'వెల్త్ హంగర్ లైఫ్' సంయుక్తంగా వివిధ గణాంకాల సూక్ష్మపరిశీలన అనంతరం నిపుణుల సమూహంతో తయారు చేసి 2006 నుంచి ప్రతియేటా ఈ నివేదికను విడుదల చేస్తున్నాయి. అక్టోబరు 12, 2023వ తేదీన ఈ రెండు నాన్-గవర్నమెంట్ యూరోపియన్ ఆర్గనైజేషన్స్ 'గ్లోబల్ హంగర్ ఇండెక్స్-2023'ను విడుదల చేశాయి. గణాంకాలకు సంబంధించిన వివరాలను ప్రపంచ బ్యాంకు, ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునిసెఫ్, ఎఫ్ఎఓ, డిహెచ్ఎస్,యూఎన్ఐజిహెచ్ఇ వంటి అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన సంస్థలు ప్రచురించిన నివేదికల ఆధారంగా పరిగణనలో తీసుకోబడినాయి. 125 దేశాలను పరిగణనలోకి తీసుకుంటే 28.7హంగర్ స్కోరుతో భారతదేశం 111వ స్థానంలో నిలిచింది. గత యేడాదితో పోలిస్తే మరొక నాలుగు స్థానాలకు దిగజారింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక ప్రకారం ఆకలి ప్రమాదకరస్థాయిలో ఉన్న 40దేశాల జాబితాలోభారతదేశం చేరడం శోచనీయం. మొత్తం 125దేశాల జాబితాలో ఐదు సంవత్సరాలలోపు పిల్లల్లో పోషకాహార లేమితో ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడమనే సూచిక (చైల్డ్ స్టంటింగ్)లో 18.7 శాతంగా నమోదై ప్రపంచంలోనే భారతదేశం అత్యధిక స్థాయిలో నిలవడం ఆందోళనకరం. పిల్లల పోషకాహారలేమికి సంబంధించిన అన్ని సూచికలలో చైల్డ్‌వాస్టింగ్ అనేది తీవ్రమైనదిగా పరిగణించబడుతుంది. ఏదైనా దేశంలో ఇది 15శాతం కంటే ఎక్కువ ఉంటే అత్యంత ఆందోళనకరమైన అంశంగా భావించబడుతుంది. చైల్డ్ వాస్టింగ్ సూచికలో 16.6 శాతంగా నమోదై, పోషకాహార లోప తీవ్రతను ప్రతిబింబించింది. 35 శాతం కంటే ఎక్కువ మంది



పిల్లలు ఈ జాబితాలో ఉన్నారు. ఐదు సంవత్సరాలలోపు శిశు మరణాల రేటు 3.1 శాతంగా నమోదైంది. 15-24 సంవత్సరాల యుక్త వయస్సు కలిగిన మహిళల్లో రక్త హీనతకు సంబంధించిన సూచికలో ప్రపంచంలోనే అధికంగాభారతదేశంలో 58.1 శాతంగా ఉండడం ప్రమాద తీవ్రతకు సంకేతం. ప్రపంచ ఆకలి సూచీలో భారతదేశం తర్వాత తైమూర్, అఫ్ఘానిస్థాన్, హైతి, గునియా, లిబియా, కాంగో, సూడాన్, బురుండి, సోమాలియా, ఎమెన్, మడగాస్కర్, సెంట్రల్ ఆఫ్రికా వంటి 16దేశాలు మాత్రమే ఉండడం గమనార్హం. భారతదేశానికి పొరుగుదేశాలైన పాకిస్థాన్(102), బంగ్లాదేశ్ (81), నేపాల్ (69), శ్రీలంక (60) ర్యాంకులతో మన కంటే ముందునిలిచాయి. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక వెల్లడించిన వివరాల ప్రకారం 9దేశాలు అత్యంత ప్రమాదకర స్థాయిలోను, 34 దేశాలు ఆకలి తీవ్రతతోనూ ఉన్నాయి.ఆకలిని తగ్గించే ప్రయత్నాలలో స్తబ్ధత ఏర్పడిందని,2015 నాటి స్కోర్ 19.1 శాతంగా ఉండగా మధ్యలో కొంత మెరుగుదల సాధించినప్పటికీ ఆకలి సూచీ పోకడలలో తీవ్రత పునరావృతమై తిరిగి 18.3 శాతానికి చేరిందని, 2017 నుంచి పౌష్టికాహార లోపం ఉన్న ప్రజల సంఖ్య 572 మిలియన్ల నుంచి క్రమేపీ పెరిగి సుమారు 735 మిలియన్ల స్థాయికి చేరిందని నివేదిక ఉటంకించింది.కరోనా మహమ్మారి, అంతర్జాతీయ సంఘర్షణలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, వాతావరణ మార్పులు వంటి సవాళ్ల ఈ స్తబ్దకు కారణాలని అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదికను భారత ప్రభుత్వం తిరస్కరించింది.ఇది ఆకలి లెక్కలలో లోపభూయిష్టమైన పద్ధతులను అవలంబించిందని అభివర్ణించింది. కేవలం మూడువేల మంది నమూనాగా నిర్వహించిన సర్వేతో పౌష్టికాహార లోపాన్ని నిర్ధారించడం అర్థరహితమని ఆరోపించింది. మహిళా, శిశు సంక్షేమశాఖ, నివేదికలోని మూల్యాంకన పద్ధతిలో తీవ్ర లోపాలున్నాయని, మొత్తం నాలుగు సూచికలలో మూడు పిల్లల ఆరోగ్యానికి సంబంధించినవని, ఇది మొత్తం జనాభాకు ప్రాతినిధ్యం కాదని పేర్కొంది.నివేదిక విశ్వసనీయత ప్రశ్నార్థకంగా ఉందని, ప్రభుత్వ పోషణ్ ట్రాకర్ ప్రకారం చైల్డ్ వాస్టింగ్‌కు సంబంధించిన 7.2 శాతం ఉండగా నివేదిక ఇచ్చిన గణాంకాలలో 18.7 శాతం చూపారని విమర్శించారు. ప్రభుత్వ విమర్శలను నిశితంగా విశ్లేషిస్తే వాటి వాదనలలో పసలేదనేది ప్రస్ఫుటమవుతోంది. ప్రభుత్వం తానిచ్చిన నేషనల్‌ఫ్యామిలీ హెల్త్‌సర్వే 2019-2021కి సంబంధించి ఇచ్చిన గణాంకాలలో చైల్డ్ వాస్టింగ్ 19.3 శాతంగా, చైల్డ్ స్టంటింగ్ 35.5శాతంగా ఉంది. ఎస్ఓఎఫ్ఐ-2023 నివేదిక ప్రకారం కూడా భారతదేశంలో 24 కోట్ల మంది ప్రజలు పోషకాహారలేమితో ఉన్నారని తేల్చింది. ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ ప్రపంచ నివేదిక 2023లో కూడా ఇది 16.6 శాతంగా ఉన్నది. ప్రజలకు ఆహారాన్ని హక్కుగా అందించే కృషిలో భాగంగా 'ఈట్ రైట్' రక్తహీనత,పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు 'పోషణ్', ప్రసూతి సమయంలో ప్రయోజనాలను అందించేందుకు ప్రధాన మంత్రి 'మాతృ వందన యోజన', ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార ధాన్యాలను లబ్ధిదారులకు అందించేందుకు నిర్దేశించిన 'జాతీయ ఆహారభద్రతా చట్టం' రెండు సంవత్సరాలోపు శిశువుల పరిరక్షణకు 'ఇంద్రప్రస్థ, బడి పిల్లలకు 'మధ్యాహ్నభోజన పథకం' ఆహార ధాన్యాల సరఫరాకు సంబంధించి ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన' వంటి వివిధపథకాలు, కార్యక్రమాలు, చర్యల ద్వారా ఆకలిని తగ్గించి, పోషకాహారాన్ని పెంచే ప్రయత్నాలు చేస్తున్నామని ప్రభుత్వం చేస్తున్న ప్రచారార్భటంలోని డొల్లతనాన్ని ప్రపంచ ఆకలి సూచీలో భారతదేశ స్థానం బహిర్గతం చేసింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ లెక్కించడానికి ప్రాతిపదికగా ఉన్న 4సూచికలు ఐక్యరాజ్యసమితి లక్ష్యాలుగా పెట్టుకున్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగమనేది విస్మరించలేం. ప్రపంచ ఆకలి సూచీ లెక్కించే పద్ధతి కూడా ప్రపంచదేశాలతో ఆమోదించబడి కాలపరీక్షకు నిలిచిందనేది గమనార్హం. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ వివిధ కీలక సూచికలు భారతదేశంలో నెలకొనిఉన్న ఆకలి తీవ్రతను పోషకాహారలేమిని పొంచిఉన్న సవాళ్లను పాలకుల ముందుంచాయి. దేశ ప్రజల భవిష్యత్ ప్రయోజనాల దృష్ట్యా పోషకాహార లోపాన్ని సరిచేసుకోవాల్సిన అవశ్యకతను ఈ నివేదిక నిక్కచ్చిగా వెలిబుచ్చింది. నివేదికలో వెలుగు చూసిన లోపాలను సరిచేసుకునే ప్రయత్నానికి బదులుగా నివేదికను తిరస్కరించడం ప్రభుత్వ అసహనానికి అద్దంపడుతోంది.సామాజిక,ఆర్థిక తారతమ్యాలు, ప్రబలి పోయిన పేదరికం, తగినంత ఆహారాన్ని తీసుకో లేకపోవడం, పోషక విలువలున్న ఆహారం అందుబాటులో లేకపోవడం, ఆరోగ్య పరిరక్షణా కొరత,లోపభూయిష్టమైన వ్యవసాయ పద్ధతులు,ఆహార పంపిణీ విధానాలు, లింగ అసమానతలు వంటివి ప్రపంచ ఆకలి సూచిలో భారతదేశ స్థానాన్ని దిగజార్చడానికి తీవ్ర ప్రభావాన్ని చూపిన అంశాలని పాలకులు గమనించి సార్వజనీయ ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతంచేయడం వంటి ప్రత్యామ్నాయ విధానాలను రూపొందించి అమలు చేయాల్సిన తరుణమిది.●

# ఉచిత పథకాలతో ఊదరగొడుతున్న పార్టీలు

ఫిరోజ్ ఖాన్

బిఆర్ఎస్ ఎట్టకేలకు తన మేనిఫెస్టోను విడుదలచేసింది. కాంగ్రెస్ ఇప్పటికీ కసరత్తు చేస్తూనే ఉన్నది. మేనిఫెస్టో తయారీలో బిజెపి కమిటీ నిమగ్నమై ఉంది. అయితే పార్టీల హామీలు చూస్తే హర్రాస్ పాటలా కనిపిస్తున్నాయి. ఒకరు మహాలక్ష్మి పేరుతో నెలకు రూ. 2500ఇస్తామంటే, మరొకరుసౌభాగ్య లక్ష్మి పేరుతో రూ.3000 మహిళలకు జీవన భృతికిందఇస్తామంటున్నారు. ఒకరు రూ.500కే గ్యాస్ అందచేస్తామంటే ఇంకొకరు రూ.400కే మీ ఇంటికి చేరుస్తామంటున్నారు. దీంతో ఉచితాలు, సబ్సిడీలు,సంక్షేమ పథకాల మధ్య స్పష్టమైన విభజనరేఖ ఉండాల్సిన అవసరముందనే చర్చమళ్లీ మొదలైంది. అంతేకాకుండా ఉచితాలను వ్యతిరేకిస్తూ దాఖలైన పిల్‌పై ఇటీవలే సుప్రీంకోర్టు మధ్యప్రదేశ్, రాజస్థాన్,రాష్ట్రాలతోపాటు ఆర్బీఐ,ఎన్నికల సంఘానికి నోటీసులు జారీచేసింది. మరో రెండువారాల్లో ఈ పిటిషన్ పై విచారణ జరగనున్నది.ఎన్నికలకు ముందే దీనిపై తీర్పు వస్తే ఆ ప్రభావం రాజకీయ పార్టీలపై పడే అవకాశముంది. ఓట్లకోసం ఉచిత పథకాలను అమలు చేయాలనుకోవడం దేశానికి ప్రమాదకరమని ప్రధాని మోడీ గతేడాది హెచ్చరించిన తర్వాత దేశవ్యాప్తంగా ఉచితాలు, సంక్షేమ పథకాలపై చర్చ మొదలైంది. సెమీ ఫైనల్‌గా భావించే ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో పార్టీలు విడుదల చేస్తున్న మేనిఫెస్టోలతో ఈ చర్చ మరింత ఎక్కువగా జరుగుతున్నది.అయితే అసమానతలను తగ్గించేందుకు ప్రవేశపెట్టే పథకాలు ఉచితాలుగా చూడవద్దని కొన్ని పార్టీలు వాదిస్తుండగా, ప్రభుత్వ నిధులను ఇష్టమొచ్చినట్లు పంచేయడం సరికాదని మరికొందరు అంటున్నారు.మరోవైపు పెద్దపెద్దవ్యాపార సంస్థలకు ప్రభుత్వం పన్నురాయితీలు, రుణమాఫీలు ఇస్తున్నప్పుడు పేదలకు ఇచ్చేసబ్సిడీలను మాత్రమే ఉచిత పథకాలని ఎందుకంటారనే ప్రశ్న సైతంఉన్నది. దీంతో ఉచితాలకు, సంక్షేమాలకు లక్ష్మణరేఖ ఎవరు గీస్తారనే చర్చప్రస్తుతం దేశంలోజరుగుతున్నది. ఉచిత పథకాలు ఓటర్లఆలోచనా తీరుపై కొంత మేరకైనా ప్రభావం చూపిస్తాయనడం కాదనలేని వాస్తవం. అంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితు లను బేరీజు వేసుకొని ఏమేరకు పార్టీలు వాటిని అమలుచేస్తాయో ఓటరు ఆలోచించి నిర్ణయం తీసుకుంటాడనడానికి ఇది నిదర్శనం. తెలంగాణలో ఇప్పటికే కాంగ్రెస్ సిక్స్ గ్యారెంటీస్‌ను ప్రకటించింది. ఇందులో మహాలక్ష్మి,చేయూత, రైతుభరోసా పథకాలునేరుగా లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమ చేసేవే. బిఆర్ఎస్ ఇప్పుడు ప్రకటించిన మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన రైతుబంధు, ఆసరా, సౌభాగ్యలక్ష్మి పథకాలు సైతంనేరుగా నగదు బదలీ రూపంలో అందే ప్రోత్సాహకమే. తెలంగాణలో ప్రస్తుతం బిజెపి మేనిఫెస్టో రిలీజ్ కాక పోయినా వివిధరాష్ట్రాల్లో బిజెపిని చూసినా ఉచిత, సంక్షేమ పథకాలు ఎన్నో అమలు చేస్తున్నట్లు కనిపిస్తున్నది. ఇప్పటికే కేంద్రం రైతుల అకౌంట్లో నేరుగా డబ్బులు జమ చేస్తున్నది.ఆయారాష్ట్రాల్లో ప్రతిపక్షాలు సైతం అనేక ఉచిత హామీలను ఇస్తున్నాయి.అయితే ఇందులో ఏవిచట్టబద్ధమైన సంక్షేమ పథకాలు? ఏవి ఉచితాలు?అనేది చెప్పడం చాలా కష్టం. అయితే వ్యక్తి ప్రయోజనం కంటే సమాజానికి ప్రయోజనాన్ని చేకూర్చే విద్య, ఆరోగ్యం వంటి ప్రోత్సహించేలా చేపట్టే చర్యలు మంచి ఫలితాలు ఇస్తాయని ఆర్థికవేత్తలు చెబుతున్నమాట. అయితే సంక్షేమం పేరిట అమలు చేసే పథకాలు ఆరాష్ట్ర, దేశ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలిగించవద్దనే అభిప్రాయం సైతం వ్యక్తమవుతున్నది. నగదును నేరుగా లబ్ధిదారుల అకౌంట్లలో వేసే బదులు, వారికి జీవనోపాధి చూపిస్తూ సబ్సిడీలద్వారా లాభం చేకూర్చడం మంచి విషయమవుతుందని కొందరు ఆర్థికవేత్తలమాట. రైతుబంధు పేరుతో ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నేరుగా రైతుల అకౌంట్లలో యేడాదికి రూ.10వేలను జమ చేస్తున్నది. అయితే ఇది అమలు చేసినప్పటి నుంచి గిట్టుబాటు ధర, ఎరువులు, వ్యవసాయ యంత్రాలు, వివిధ రకాల సబ్సిడీలకు మంగళం పాడింది. ఈ పెట్టుబడి సాయం చిన్న, సన్నకారు రైతులకు మంచిగానే మేలు చేస్తున్నది. అయితే ప్రభుత్వాలకు పన్ను కడుతూ, ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ కోట్లు సంపాదిస్తున్నవారు, వ్యవసాయ చేయనివారు సైతం దీని ద్వారా లబ్ధిపొందుతున్నారు. అదే సమయంలో వివిధ సబ్సిడీలకు అర్హులు దూరమవుతున్నారు. దీంతో నేరుగా నగదు బదలీ చేయడం కంటే ఉచిత విద్యుత్, ఎరువులు, వ్యవసాయ పనిముట్లకు సబ్సిడీ వంటివి పెంచితే అర్హులైన వారికి ఎక్కువ లాభం చేకూరుతుంది. ●

# రాగద్వేషాలకు నైతికత తాకట్టు

బి. లలితానంద ప్రసాద్

దుర్మార్గుల దురాగతాల కన్నా మేధావుల మౌనం మరింత ప్రమాదకరం అంటుంటారు. అది కొంత కాలంగా మన దేశంలో అన్ని స్థాయిలలో కనిపిస్తోంది. దీనికి మించి రాగద్వేషాలతో ఓలలాడే మేధావులు ఇంకా ఎంతో ప్రమాదకారులు. విధ్వంసకారులనేది కళ్లముందు కనిపిస్తున్న కటికనిజం. ఇందుకు ఎప్పటికప్పుడు సాక్షాత్కరించే ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి.వీరి పాక్షిక, ద్వంద్వ ప్రమాణాలకు, బహుళనీతులకు, రీతులకు యావత్తు సమాజం అనుదినం ఏదో రీతిలో మూల్యం చెల్లిస్తూనే ఉంది.పోనీ ఈ పతన విలువలు పాటించేవారు ఏమైనా చిన్నాచితకా అంటే ఏమాత్రం కాదు. వీరంతా లేక వీరిలో అనేకులు పూర్వాశ్రమంలో రాజ్యాంగబద్ధ వ్యవస్థలలో ఉన్నత పదవులు నిర్వహించినవారు. నిరంతరం జనవాళికి సూక్తిముక్తావళి ప్రబోధించినవారు. ఇందుకు తాజా తిరుగులేని నిదర్శనం ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన కాగ్ రిపోర్టు (కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా)కు సంబంధించినది. ఈ కాగ్ స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థ. దీని నివేదిక సాధికారత తిరుగులేనిది. దీనిలో ప్రస్తావించిన అంశాలలో రాష్ట్ర బడ్జెట్‌కు సంబంధించిన అప్పులకు సంబంధించినవి.అసెంబ్లీలో ఎలా అవి ఎలాంటి చర్చలు లేకుండా ఆమోదించింది వివరాలన్నీ ఉన్నాయి. వీటితోపాటు రాజధానికి సంబంధించినవి, అక్కడ భూ కేటాయింపులకు సంబంధించినవి కూడా ప్రస్తావించింది. నిజమైన మేధావులు, విశ్లేషకులు లేక చిత్తశుద్ధితో దీర్ఘకాల ప్రజలందరి బహుళ ప్రయోజనాలు ఆశించేవారు ఈ నివేదికకు సంబంధించి అన్ని విషయాలలో అన్ని కోణాల్లో అధ్యయనం చేయాలి.తద్వారా లోపాల కారకులపై తగు ఒత్తిడితో మార్పులకు నిష్పాక్షికంగా ప్రయత్నించాలి. తమతమ మేధోపర నిజాయితీని స్ఫటిక సాదృశ్యంగా బహిర్గతపరచాలి. కానీవాస్తవంలో జరుగుతున్నది ఇందుకు పూర్తిగా భిన్నం. ఈ కాగ్ రిపోర్టు లాంటి వాటికి సంబంధించిన విషయాలలో కొందరు మేధావులు వారికి ఇష్టమైన వారి విషయంలోఒకలా తమకు ఇష్టం లేనివారి విషయంలో మరొకలా వ్యాఖ్యానాలు చేయడం వారి వారి మేధస్సుకు మచ్చ.అసెంబ్లీలో ఎలాంటి చర్యలు లేకుండానే ఆమోదం పొందాయి అనేవారికి ఇవి ఇలాంటివి అనేకం పార్లమెంటుకు సంబంధించి జరిగినవి, జరుగుతున్నవి ఏమాత్రం పట్టవు. అలాగే అసెంబ్లీ బడ్జెట్‌లో అప్పులు వగైరాలు వెలుగెత్తి చాటే వారికి అదే కాగ్‌రిపోర్టు రాజధానికి సంబంధించిన లేవనెత్తిన ఏ అంశంపై ఎలాంటి ఊసు ఎత్తదు. కాగ్ స్పష్టపరిచిన వాటిలో ఆయా ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థలకు సంబంధించిన భూవిక్రయం ఒకటి.ఇందులో కీలకమైనది, ఒక స్పష్టమైన విధాన రాహిత్యంతో ఏకరీతి లేకుండా ఉండటం పేర్కొంది. ప్రభుత్వ సంస్థలు జాతీయ బ్యాంకులకు అత్యధిక రేట్లకు అమ్మినచోటనే ప్రైవేట్ సంస్థలకు అతి తక్కువ నామమాత్రపు ధరలకు ఇవ్వటం ఏ విధంగా సబబో వారికి తెలియాలి. ప్రైవేట్ అంటేనే లాభార్జన. రెండు జంట పదాలు. ఎవరు కాదననిది, కాదనలేనిది ఒకపక్క ప్రభుత్వ భూమిని ప్రభుత్వ సంస్థలకు అత్యధిక ధరలకు అమ్మడం ద్వారా అందరికి చెందిన ప్రజాప్రభుత్వాలే ప్రజా సంస్థలను పిండి వేస్తుంది ఈ రూపంలో. మరోపక్క అదేవిలువైన భూమిని ప్రైవేట్ వారికి పప్పుబెల్లాల్లాగా పంచుతుంది. వీటికి సంబంధించిన సమస్త వివరాలు అప్పుడు, ఇప్పుడు మీడియాలో వచ్చాయి. కానీ మన ఘనత వహించిన మేధావులకు ఇవి ఏవీపట్టవు. పట్టించుకోరు. ఇలాంటివి ఎన్నైనా వీటికి పాల్పడిన వారినినెత్తిన పెట్టుకుని, కొలుచుకుని సంస్థలకి, వ్యక్తులకు లోటు లేకుండా పరస్పర ప్రయోజనాలు కాపాడుకునే ప్రయత్నంలో ప్రస్తుత, దీర్ఘకాల, బహుళ ప్రజాప్రయోజనాలు హరించుకుపోతున్నాయి. ఇప్పటివారివే కాదు భవిష్యత్ తరాలకు చెందినవి కూడా.ప్రత్యర్థుల్ని వెనకేసుకు వచ్చే వారు ఇలాంటి విషయాల్లో ఏమీ తక్కువతినలేదు. వారికి రాజధానికి సంబంధించి ప్రస్తావించిన అంశాలు తప్ప ఇతరతరాలు ఏమి పట్టవు. పట్టించుకోరు.అచంచల స్వామిభక్తితో వీరికి గిట్టని వారికి చెందిన లోపాలను గోరంతలను కొండంతలుగా చూపించడం అయినవారి విషయంలో కొండంతలను గోరంతలుగా చూపడం వెన్నతోపెట్టిన విద్య.మచ్చుకి అది ప్రమాణాలు, నైతికత, అవినీతి, అసమర్థత, ఆశ్రితపక్షపాతం, బంధుప్రీతి, పార్టీల మార్పులు, పరిపాలన తీరు, చట్టసభల పనిచేసే తీరుతెన్నులు, బహిరంగ ప్రవర్తన, ధూషణ పోషణలో పదప్రయోగాలు, ఆరోపణలు, న్యాయ వ్యవస్థలు, వాటి తీర్పులు వగైరా లాంటివి అనేకం.వీరు తమ సర్వశక్తియుక్తులను ప్రజలు అందునా అట్టడుగు వారికోసం కాక తమకు ఇష్టమైన వారి కోసం ధారపోయడం వారి వారి నైతిక స్థాయికి నిదర్శనం. స్వప్రయోజనాలను ఆశించి ఏకపక్షంగా వ్యవహరించువారు సామాన్య ప్రజానీకానికి ఏవిధంగా ఏ రూపంలో ప్రాతినిధ్యం వహిస్తారు? రాగద్వేషాలకు అతీతంగా నిజమైన నైతిక విలువలతో, విషయపరంగా, బడుగు ప్రజల బాగోగులు పట్టించుకోని వారు ఎలాంటి ప్రజాస్వామ్యపు భాగస్వాములు కాగలరు? గతంలో ఢిల్లీలో 'థింక్ ట్యాంక్' అనేది ఉండేది. ఇందులో అన్ని రాజకీయ పక్షాలకు చెందిన మేధావులు,జిజ్ఞాసపరులు ఉండేవారు. వారు తరచుగా కాకుండా అప్పుడప్పుడు సమావేశం అయ్యేవారు. వారిలో పలువురు పేరెన్నికగల రాజకీయనాయకులు గాక పుస్తక ప్రియులు. మంచి చదువరులు, రచయితలు కూడా ఉండేవారు. అన్నింటికిమించి వారందరికీ ప్రజలపట్ల వారి శ్రేయస్సుపట్ల, వారివర్తమానం, భవిష్యత్తుపట్ల అపారమైన ఆసక్తి కలిగి ఉండి సమాజానికి ఏదో చేయాలని నిరంతరం తహతహలాడేవారు. ఈ ప్రయత్నంలో పరస్పర భావమార్పిడితో జ్ఞానతృష్ణ తీర్చుకునేవారు. పరిణిత వికాసం పొందేవారు. ఆ వికాస సారకాంతుల్ని వివిధ రూపాల్లో విధాన ప్రక్రియ భాగస్వామ్యంలో తమకు చెందిన కార్యాచరణలో అన్నిస్థాయిలకు అంశాలకి విస్తరింపచేసేవారు. అందుకోసం ఎల్లవేళలా తపన చెందేవారు. అలాంటి అత్యున్నత నిలువెత్తు నిజాయితీతో కూడిన మేలు కలయికలు లుప్తం అవ్వటమే ఇప్పటి అనేక అనర్థాలకు మూలకారణం. ఇలాంటివి మానవాళికి ఇప్పటికీ ఎప్పటికీ అత్యంత అవసరం. ●

# హిజ్బుల్లాది చాలా ప్రమాదకరమైన ఆట : ఇజ్రాయెల్



**టెల్అవీవ్, అక్టోబరు 22:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో హిజ్బుల్లా జోక్యం సరికాదని ఇజ్రాయెల్ రక్షణ దళం పేర్కొంది. అది అనవసరంగా లెబనాన్‌ను యుద్ధంలోకి లాగుతోందని మండిపడింది. ఈ మేరకు ఇజ్రాయెల్ సైన్యం మిలిటెంట్ సంస్థ 'హెజ్బుల్లా'ను హెచ్చరించింది. సరిహద్దుల్లోని ఇజ్రాయెల్ దళాలపై హెజ్బుల్లా కూడా దాడులను తీవ్రం చేసిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. 'హిజ్బుల్లా.. లెబనాన్‌ను యుద్ధంలోకి లాగుతోంది. దీని వల్ల వారికి ఏ లాభం లేకపోగా.. నష్టమే ఎక్కువగా ఉంటుంది.' అని ఇజ్రాయెల్‌కు చెందిన ఐడిఎఫ్ అధికార ప్రతినిధి జొనాథన్ కర్నికస్ హెచ్చరిక జారీ చేశారు. హిజ్బుల్లా చాలా ప్రమాదకరంగా చెలగాటమాడుతోంది. వారు పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తున్నారు. రోజురోజుకూ మరిన్ని దాడులు చేయడాన్ని మేము గమనిస్తున్నాం. గాజాలో దక్కున్న ఉగ్రవాదుల కోసం తమ ప్రజల శ్రేయస్సు, సార్వభౌమాధికారాన్ని ప్రమాదంలో పడేసేందుకు లెబనాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందా? ఈ విషయంపై ఆ దేశాధికారులు ఆత్మవిమర్శ చేసుకుని సమాధానం చెప్పాలని' జొనాథన్ అన్నారు. లెబనాన్‌లో ఇటీవల జరిగిన కాల్పుల్లో నలుగురు హిజ్బుల్లా మిలిటెంట్లు, పాలస్తీనియన్ గ్రూప్ ఇస్లామిక్ జిహాద్ సభ్యుడు ఒకరు మరణించారు. హిజ్బుల్లా ట్యాంక్ విధ్వంసక క్షిపణి ప్రయోగించడంతో ముగ్గురు ఇజ్రాయెల్ సైనికులు గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఓ వ్యవసాయ క్షేత్రంలో పనిచేస్తున్న ఇద్దరు థాయ్ కార్మికులు కూడా ఈ ఘటనలో గాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఉత్తర సరిహద్దు వైపున్న తమ ప్రజలను ఖాళీ చేయాల్సిందిగా ఇజ్రాయెల్ ఆదేశాలు జారీ చేసింది. పరిస్థితులు ఉద్రిక్తంగా మారుతుండటంతో వేలాది మంది లెబనాన్ ప్రజలు కూడా తమ దేశంలోని దక్షిణ నగరం టైర్‌కు పయనమయ్యారు. ఇజ్రాయెల్-హమాస్ తాజా ఘర్షణలో తమ ప్రమేయాన్ని విస్తరిస్తామని హెజ్బుల్లా నంబర్-2 నయీం ఖాస్సేమ్ గతంలోనే హెచ్చరించారు. అవసరమైనప్పుడు జోక్యం చేసుకుంటామని కూడా ప్రకటించారు. ఇరాన్ మద్దతున్న హెజ్బుల్లా 2006లో ఇజ్రాయెల్‌తో భీకర యుద్ధం చేసింది. దాంతో లెబనాన్‌లో సుమారు 1200 మంది మరణించారు. మృతుల్లో అధిక శాతం పౌరులు ఉన్నారు. ఇజ్రాయెల్ వైపు 160 మంది మరణించగా.. సైనికులే అధికంగా ప్రాణాలు కోల్పోయారు.

## గాజా నుంచి వెళ్లకుంటే మిలిటెంట్లుగా పరిగణిస్తాం

### అక్కడి నివాసులకు ఇజ్రాయెల్ అత్యవసర హెచ్చరిక



**టెల్అవీవ్, అక్టోబరు 22:** ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చుతున్నది. గాజా నివాసితులను ఇజ్రాయెల్ సైన్యం మళ్లీ హెచ్చరించింది. పాలస్తీనియన్లు ఉత్తరగాజా నుంచి దక్షిణం వైపునకు వెళ్లాలని మరోసారి అభ్యర్థిస్తూ వచ్చింది. లేదా వారిని ఉగ్రవాద సానుభూతిపరులుగా పరిగణిస్తామని పేర్కొంది. ఈ మేరకు అత్యవసర హెచ్చరిక జారీ చేసింది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ పేరు, లోగోతో ఉన్న కరపత్రాలను గాజా ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేశారు. గాజా నివాసితులకు అత్యవసర హెచ్చరిక. గాజాకు ఉత్తరాన ఉన్న మీ ప్రాణాలకు ప్రమాదం. ఉత్తర గాజాను వీడి దక్షిణ ప్రాంతానికి వెళ్లని వారిని తీవ్రవాద సంస్థ సహచరులుగా గుర్తిస్తాం' అని ఆ కరపత్రంలో పేర్కొన్నారు. అలాగే మొబైల్ ఆడియో సందేశాలను కూడా గాజాస్ట్రిప్‌లోని ప్రజలకు ఇజ్రాయెల్ పంపినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ వెల్లడించింది. కాగా, ఇప్పటికే గాజాపై వైమానిక దాడులతో విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్ సైన్యం ఆ ప్రాంతంలో భూతల దాడులకు సన్నద్ధమవుతున్నది. దీని కోసం ఇప్పటికే గాజా సరిహద్దులో సైనిక దళాలు, ట్యాంకులు, ఆయుధాలను భారీగా మోహరించింది.




## పాలస్తీనాకు భారత్ మానవతా సాయం

### 6.5 టన్నుల సామగ్రితో బయల్దేరిన విమానం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 22:** ఇజ్రాయెల్, హమాస్ యుద్ధ నేపథ్యంలో తీవ్రంగా నష్టపోయిన పాలస్తీనా ప్రజలను ఆదుకునేందుకు భారత్ సిద్ధమైంది. విపత్తు సహాయ సామగ్రి, ఔషధాలను ఆదివారం గాజాకు పంపించింది. ప్రాణాధార ఔషధాలు, శస్త్రచికిత్స వస్తువులు, గుడారాలు, స్లీపింగ్ బ్యాగ్స్, టార్పాలిన్స్, శానిటరీ యుటిలిటీస్, నీటిశుద్ధీకరణ మాత్రలు ఇతర వస్తువులను మానవతా సాయంలో భాగంగా పంపిస్తున్నామని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చీ ట్విటర్‌లోపోస్టు పెట్టారు. భారత వైమానిక దళానికి చెందిన ఐఎఎఫ్ సి 17 విమానంలో మొత్తం 6.5 టన్నుల సామగ్రి వెళుతోందని చెప్పారు. ఈ సామగ్రిని తొలుత ఈజిప్టులోని ఎల్ అరిష్ విమానాశ్రయానికి చేరుస్తారు. అక్కడి నుంచి రఫా సరిహద్దు గుండా గాజాకు తీసుకెళతారు. గాజాలో రహదారులన్నీ తీవ్రంగా ధ్వంసం కావడంతో వివిధ దేశాలు పంపించే మానవతా సాయం వేగంగా పాలస్తీనా పౌరులకు చేరడం లేదు. మూడు రోజుల క్రితం భారత ప్రధాని నరేంద్రమోదీ పాలస్తీనియన్ అథారిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా గాజా ఆసుపత్రిపై జరిగిన బాంబుదాడిలో పౌరుల ప్రాణాలు కోల్పోయిన ఘటన పట్ల సంతాపాన్ని తెలియజేశారు. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో పాలస్తీనా ప్రజలకు భారత్ మానవతా సాయాన్ని పంపిస్తూనే ఉంటుందని హామీ ఇచ్చారు. ఆ ప్రాంతంలో ఉగ్రవాదం, హింస, క్షీణిస్తున్న భద్రతా పరిస్థితిపై మా తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశాం. ఇజ్రాయెల్, పాలస్తీనా సమస్యపై భారతదేశం అనుసరిస్తున్న దీర్ఘకాల వైఖరిని పునరుద్ఘాటించాం అని మోదీ ట్విటర్‌లో పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌పై అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాదులు దాడులు జరిపారు. దాంతో ఇజ్రాయెల్ రక్షణ దళం హమాస్ ఉనికే లేకుండా చేసేందుకు గాజాపై దాడులు చేస్తోంది. ఈ క్రమంలో సాధారణ పాలస్తీనా ప్రజలు అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్ర గాయాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. హమాస్ ఆధ్వర్యంలో నడిచే ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం ఇజ్రాయెల్ జరిపిన బాంబు దాడుల్లో 4,300 పాలస్తీనియన్లు మరణించారు. జనసాంద్రత అధికంగా ఉన్న ప్రాంతాలపై ఐడిఎఫ్ దాడులు చేయడంతో అత్యధికంగా మరణాలు సంభవించాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి.

# ఆన్‌బోర్డు కెమెరా తీసిన చిత్రాలు అద్భుతం

## గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ ప్రయోగంలో ఇస్రో విడుదల చేసిన విడియో



టెస్ట్ వెహికల్ నుంచి సిఇఎస్ విడిపోవడం

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 22 ప్రభాతవార్త:** ఆన్‌బోర్డు కెమెరా అద్భుతంచూపించింది. గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ ప్రయోగంలో వివిధ ఘట్టాలను ఈ కెమెరా తీసి పంపించింది. కేవలం కొన్ని నిమిషాల పాటు మాత్రమే జరిగిన ఈ ప్రయోగంలో ఇస్రో మొదట డ్రోన్ కెమెరాలు తీసిన ఫొటోలు మాత్రమే చూపించిఉంది. అయితే ఆదివారం ఇస్రో ఒక వీడియో విడుదల చేసింది. శనివారం ఉదయం శ్రీహరికోట నుంచి ప్రయోగించిన గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ ప్రయోగంలో ఇంజన్ మండుకోవడం నుంచి క్రూ మాడ్యూల్ పరికరం సముద్రంలో పడేదాకా ఈ వీడియోను ఆన్‌బోర్డు కెమెరా చిత్రీకరించి ఉంది. ఇందులో టెస్ట్ వెహికల్‌నుంచి క్రూఎస్కేప్ సిస్టం విడిపోవడం, క్రూ ఎస్కేప్ సిస్టం నుంచి క్రూ మాడ్యూల్ పరికరం సెపరేట్ రావడం, ఆ తర్వాత అంతరిక్షంలోనే ఒక దాని తర్వాత ఒకపారాచూట్ విచ్చుకోవడం, ముఖ్యంగా మెయిన్ పారాచూట్ విచ్చుకొని క్షేమంగా క్రూ మాడ్యూల్‌ను కిందకు దించడం, క్రూ మాడ్యూల్ పరికరం సముద్రంలో పడి ఉన్న దృశ్యాలు ఈ వీడియోలో ఉన్నాయి. వీటిని సామాజిక మాధ్యమాలలో ఉత్సాహవంతులు వైరల్ చేస్తున్నారు. ఇదిలావుంటే శనివారం అర్ధరాత్రిదాటిన తర్వాత సముద్రతీరం నుంచి క్రూ మాడ్యూల్ పరికరాన్ని శ్రీహరికోటకు తీసుకొచ్చినట్లు తెలిసింది. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఆధ్వర్యంలో ఒక బృందం వెళ్లి నేవీ సిబ్బందితో దీన్ని తరలించారు.

**మహిళా వ్యోమగాములు అవసరం: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్:** భారత తొలిమానవ సహిత అంతరిక్ష యాత్రకు మహిళా వ్యోమగాములు అవసరమై ఉన్నారని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ ప్రయోగ విజయం తర్వాత ఆదివారం ఆయన ఒక వార్తాసంస్థతో మాట్లాడారు. గగన్‌యాన్‌లో కీలకమైన టెస్ట్‌వెహికల్ ప్రయోగం పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యిందని ఆయనచెప్పారు. అయితే మహిళా వ్యోమగాములను ఆహ్వానిస్తున్నామని, వారికి శిక్షణ ఇప్పించి గగన్‌యాన్ ప్రయోగంలో అంతరిక్షయాత్ర చేయించే అవకాశం లేకపోలేదన్నారు. 2024లో శ్రీహరికోట నుంచి మానవరహిత గగన్‌యాన్ ప్రయోగం ఉంటుందని, 2025లో మానవసహిత అంతరిక్షయాత్ర చేపడతామని సోమనాథ్ వివరించారు. అంతరిక్షంలోని లోఎర్త్ ఆర్బిట్‌లో భూమినుంచి 400కిలోమీటర్ల దూరందాకా మూడురోజులపాటు ఈ తొలిమానవ అంతరిక్ష యాత్ర చేపడుతున్నట్లు ఆయనచెప్పారు. ఇందుకోసం ప్రమాదాలు జరిగితే క్షేమంగా తప్పించుకోవడం లక్ష్యంగా శనివారం గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ ప్రయోగాన్ని చేశామని వివరించారు.



పారాచూట్లు విచ్చుకోవడం




క్రూ మాడ్యూల్ సముద్రంలో



సిఇఎస్ నుంచి క్రూ మాడ్యూల్ సపరేషన్



## ఫిలిప్పీన్స్ రవాణా నౌకను ఢీకొట్టిన చైనా కోస్టుగార్డ్ షిప్

**బీజింగ్, అక్టోబరు 22:** చైనా మళ్లీ పొరుగు దేశంపై కవ్వింపు చర్యలకు దిగింది. తాజాగా ఫిలిప్పీన్స్ సరఫరాల నౌకను అడ్డుకునేందుకు చౌనా తీరప్రాంత రక్షక నౌక ప్రమాదకర స్థాయిలో ప్రయత్నించింది. ఆ దేశానికి చెందిన ఓ సరుకుల రవాణా నౌకను చైనా కోస్టుగార్డ్ షిప్ ఢీకొట్టింది. ఉద్దేశపూర్వకంగానే చైనా నౌక ఇలా చేసిందని వెల్లడించింది. ఫిలిప్పీన్స్‌కు చెందిన నౌక సెకండ్ థామస్ షోల్ వద్దకు వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకొంది. బీజింగ్ ప్రమాదకర రీతిలో అడ్డుకోవడానికి చేసిన యత్నం తమ నౌక సిబ్బంది ప్రాణాలను ప్రమాదంలో పడేసిందని మనీలా ఆగ్రహం వ్యక్తం చేసింది. మరోవైపు చైనా ఈ ఘటనపై స్పందిస్తూ.. ఫిలిప్పీన్స్ ఉద్దేశపూర్వకంగానే సమస్యను పెంచాలని చూస్తోందని ఆరోపించింది. థామస్ షోల్‌లోని ఫిలిప్పీన్స్ ఔట్‌పోస్టులో ఉన్న బలగాలకు రేషన్ సరఫరా చేసే క్రమంలో ఈ ఘటన చోటుచేసుకొంది. మరోవైపు ఆదివారం ఉదయం చైనాకు చెందిన మిలీషియా నౌక ఢీకొంది. ఈ నెల 4న సెకండ్ థామస్ షోల్ వద్దకు వెళ్లిన సరఫరా బోట్ల విషయంలో ఉద్రిక్తత తలెత్తింది. వాస్తవానికి ఈ బోట్లకు అండగా రెండు గస్తీ నౌకలను పంపారు. వాటిలో ఒకదానిలో పిలిప్పీన్స్ దౌత్యాధికారి థియోడోరో టోక్సిన్ జూనియర్ ఉండటం విశేషం. దేశాధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్ ప్రస్తుతం లండన్‌లో ఫిలిప్పీన్స్ రాయబారిగా ఉనన టోక్సిన్‌ను చైనాకు ప్రత్యేక దూతగా కూడా నియమించారు. ఆయన స్వయంగా దక్షిణ చైనా సముద్రంలో చైనా నౌకాదళ ఆగడాలను వీక్షించారు. టోక్సిన్ పయనిస్తున్న నౌకకు కేవలం 3 అడుగుల దూరంలోకి ఓ చైనా యుద్ధ నౌక దూసుకొచ్చింది. టోక్సిన్ వెంట పయనించిన జాతీయ, అంతర్జాతీయ పాత్రికేయులు కూడా ఈ ఘటనను వీక్షించారు.

## గంటపాటు గుండె ఆగిపోయినా రోగిని బతికించిన నాగ్‌పూర్ వైద్యులు



**ముంబయి, అక్టోబర్ 22:** హార్ట్ ఎటాక్‌తో దాదాపు గంటపాటు గుండె ఆగిపోయిన వ్యక్తిని నాగ్‌పూర్ వైద్యులు సిపిఆర్ చేసి బతికించారు. ఆపై 45 రోజుల పాటు ఇంటెన్సివ్ కేర్‌యూనిట్‌లో వెంటిలేటర్‌పై ఉంచి పరీక్షించారు. పూర్తిగా కోలుకున్న ఆ వ్యక్తి ఈ నెల 13న ఆసుపత్రి నుంచి ఇంటికి చేరుకున్నాడు. పేషెంట్ పరిస్థితి, అత్యవసరంగా చికిత్స అందించాల్సి రావడంతో సిపిఆర్ వివరాలను సరిగ్గా నమోదు చేయలేకపోయామని వైద్యులు తెలిపారు. లేదంటే మెడికల్ రికార్డులో అరుదైన కేసుగా నిలిచిపోయేదని నాగ్‌పూర్ కిమ్స్ కింగ్స్‌వే ఆసుపత్రి వైద్యులు తెలిపారు. నాగ్‌పూర్‌కు చెందిన ఐటి ఉద్యోగి (38) ఆగస్టు 25న అపస్మారక స్థితిలో ఆసుపత్రిలో చేరాడు. అప్పటికి మూడునాలుగు రోజులుగా పలుమార్లు కళ్లు తిరిగిపడిపోయినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. గుండెపోటు కారణంగా అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఆ పేషెంట్‌కు డాక్టర్ రిషి లోహియా నేతృత్వంలోని వైద్యుల బృందం కార్డియోపల్మనరీ రిసక్టేషన్ చేసింది. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సూచనల ప్రకారం 40 నిమిషాల పాటు సిపిఆర్ చేసినా గుండె తిరిగి కొట్టుకోలేదంటే ఆ రోగి చనిపోయినట్లే. అయితే ఈ కేసులో 45 నిమిషాల పాటు సిపిఆర్ చేశామని, ఆ తర్వాత గుండెనెమ్మదిగా స్పందించడం ప్రారంభించిందని డాక్టర్ లోహియా తెలిపారు. అదేవిధంగా, ఇలా సుదీర్ఘంగా సిపిఆర్ చేయడం, షాక్‌లు ఇవ్వడం వల్ల పక్క టెముకలు విరగడం, షాక్‌లకు చర్మం కాలిపోవడం వంటి సైడ్ ఎఫెక్ట్స్ రాలేదన్నారు. పేషెంట్ ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా 45 రోజుల పాటు వెంటిలేటర్‌పై ఉంచి ఐసియులోనే చికిత్స అందించినట్లు డాక్టర్ లోహియా వివరించారు. పూర్తిగా కోలుకున్నాక ఈ నెల 13న ఇంటికి పంపించినట్లు తెలిపారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-12

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్22:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 12 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,01,052కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,67,496మంది కోలుకోగా 265 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,291కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,71,831కి చేరగా, 80,23,221మంది వరకు కోలుకున్నారు. 1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,07,374కి చేరింది. అందులో68,35,316మంది కోలుకున్నారు. 72,043మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,88,891కి చేరింది. అందులో 40,48,516మంది కోలుకున్నారు. 40,359మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,707కి చేరింది. అందులో 35,72,616మంది కోలుకున్నారు. 38,081మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,45,479మందికి కరోనా సోకింది. 21,21,705మంది కోలుకున్నారు. 23,712మంది మరణించారు. పశ్చిమబెంగాల్‌లో కేసుల సంఖ్య 21,26,492కి చేరింది. అందులో 21,04,870మంది కోలుకున్నారు. 21,555మంది మరణించారు. దేశ రాజధాని ఢిల్లీలో 20,41,085మందికి కరోనా సోకగా, అందులో 20,14,408మంది డిశ్చార్ అయ్యారు. 26,666 మంది మరణించారు. ఒడిశాలో 13,48,432మందికి కరోనాసోకగా, అందులో 13,39,163 మంది కోలుకున్నారు. 9,215మంది మరణించారు.

## భారత్ పొరుగున చైనా 500 అణు వార్‌హెడ్‌లు

### పెంటగాన్ వార్షిక నివేదిక ప్రస్తావన!




**బీజింగ్, అక్టోబరు 22:** చైనా సైన్యం భారీగా అణ్వాయుధాలను సమకూర్చుకొంది. 2021తో పోలిస్తే వీటి సంఖ్య ఏకంగా 100 పెరిగినట్లు గుర్తించారు. చైనా ఆర్మీలో జరుగుతున్న అత్యంత కీలకమైన పరిణాలపై అమెరికాకు చెందిన పెంటగాన్ వార్షిక నివేదికలో ప్రస్తావించింది. దీని ప్రకారం.. చైనా వద్ద ప్రస్తుతం 500 అణువార్‌హెడ్‌లు వినియోగించడానికి సిద్ధంగా ఉన్నాయి. వీటి సంఖ్య 2030 నాటికి 1,000 చేరే అవకాశం ఉంది. ప్రస్తుతం పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ వద్ద 300 ఖండాంతర క్షిపణులు భూగర్భ బొరియల్లో సిద్ధంగా ఉన్నాయి. దేశంలోని మూడు ప్రదేశాల్లో క్షిపణులు మోహరించడానికి వీలుగా భూగర్భ బొరియలను 2022లో నిర్మించింది. సంప్రదాయ వార్‌హెడ్‌లను ప్రయోగించే ఖండాంతర క్షిపణి వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలను తీవ్రం చేసింది. విదేశాల్లో సైనిక స్థావరాలను ఏర్పాటు చేయడానికి డ్రాగన్ ప్రయత్నాలను ముమ్మరం చేసింది. బర్మా, థాయ్‌లాండ్, ఇండోనేసియా, యుఎఇ, కెన్యా, నైజీరియా, నమీబియా, మొజాంబిక్, బంగ్లాదేశ్, పపువా న్యూగినియా, సాల్మన్ ఐలాండ్స్, తజకిస్థాన్ వంటి చోట్ల లాజిస్టిక్స్ కేంద్రాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఇక నౌకాదళంలో యేడాది కాలంలో 30 సరికొత్త షిప్‌లను చేర్చింది. దీంతో ప్రపంచంలోనే అత్యధికంగా 370 యుద్ధనౌకలు చైనా వద్ద ఉన్నట్టయింది. ఈ సంఖ్య 2025 నాటికి 395.. 2030 నాటికి 435కు పెరగవచ్చు.

**వాస్తవాధీన రేఖ వద్ద భారీగా నిర్మాణాలు:** వాస్తవాధీన రేఖ వద్ద చైనా పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టినట్లు పెంటగాన్ తన నివేదికలో పేర్కొంది. అండర్‌గ్రౌండ్ స్టోరేజీలు, కొత్తరోడ్లు, సైనిక-పౌర వినియోగానికి వీలుగా ఎయిర్‌పోర్టులు, భారీ సంఖ్యలో హెలిప్యాడ్లు నిర్మిస్తోందని చెప్పింది. అదే సమయంలో డోక్లాం వద్ద కూడా అండర్‌గ్రౌండ్ స్టోరేజీ ఫెసిలిటీలను ఏర్పాటు చేసింది. భూటాన్ సరిహద్దులోన్ల వివాదాస్పద ప్రాంతానికి సమీపంలో గ్రామాల నిర్మానం చేపట్టింది. చైనా 20922లో వాస్తవాధీన రేఖ వద్ద ఒక బోర్డర్ రెజిమెంట్‌ను మొహరించింది. దీనికి మద్దతుగా షింజియాంగ్, టిబెట్ మిలటరీ డిస్ట్రిక్స్‌కు చెందిన రెండు డివిజన్లు పనిచేస్తున్నాయి. వీటితోపాటు నాలుగు కంబైన్డ్ ఆర్మ్స్ బ్రిగేడ్లను రిజర్వ్‌లో ఉంచింది.

## అణుపరీక్షలు ఆపితే 5 బిలియన్ డాలర్లు ఇస్తామన్నారు

### పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ వెల్లడి




**ఇస్లామాబాద్, అక్టోబర్ 22:** తమ దేశం అణుపరీక్షలు చేయకపోతే 5 బిలియన్ డాలర్లు ఇస్తామని అమెరికా చెప్పిందని పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ వెల్లడించారు. కొన్నేళ్ల ప్రవాసం తరువాత పాక్‌లో అడుగుపెట్టిన తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. స్థానికంగా ఏర్పాటు చేసిన ఓ ర్యాలీలో మాట్లాడుతూ తన హయాంలో భారత్ అణుపరీక్షలకు గట్టిగా జవాబిచ్చామని నవాజ్ చెప్పారు. చాలా రోజల తర్వాత మిమ్మల్ని కలిశాను. కానీ మీతో నా బంధం చెక్కుచెదరకుండా అలానే ఉంది. 1999లో పాక్‌కు అయిదు బిలియన్ డాలర్ల ఆఫర్‌ను నాటి అమెరికా అధ్యక్షుడు క్లింటన్ ఇచ్చారు. నాకు కూడా ఒక బిలియన్ డాలర్లు ఇస్తానని ఉండొచ్చు. కానీ నేను పాకిస్తాన్‌లో పుట్టాను. పాకిస్తాన్‌కు అపకారం చేసే పనిని ఎప్పటికీ చేయను. నా స్థానంలో మరెవరైనా ఉంటే ఇలానే స్పందించేవారా? నేను ఎవరిని అంటున్నానో మీకు తెలుసు. మనం అణు పరీక్షలు చేశాం. భారత్ అణు పరీక్షలకు గట్టిగా జవాబిచ్చాం అని అన్నారు. దాదాపు 60 నిమిషాల పాటు మాట్లాడిన నవాజ్ పలుమార్లు ఇమ్రాన్ ఖాన్‌ను తప్పుపట్టారు. పాక్‌నుంచి తనను వేరే చేసింది ఇమ్రానే అని ఆరోపించారు. తాను పాక్‌ను అణుశక్తిగా నిలబెట్టానని చెప్పారు. ప్రస్తుత పాక్ ఆర్థిక పరిస్థితిపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని అభివృద్ధి మారగనం నుంచి పక్కకు తప్పించారని నవాజ్ పేర్కొన్నారు. బ్రిటన్‌లో నాలుగేళ్ల ప్రవాస జీవితాన్ని ముగించుకుని పాక్ మాజీ ప్రధాని ఎట్టకేలకు నిన్న స్వదేశంలో అడుగుపెట్టారు. లండన్ నుంచి దుబాయి చేరుకున్న పాకిస్థాన్ ముస్లింలీగ్ అధినేత అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో ఇస్లామాబాద్ చేరుకున్నారు. పార్టీ నేతలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ జైల్లో ఉన్న సమయంలో మరో మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ దేశంలో అడుగుపెట్టడాన్ని కీలక పరిణామంగా విశ్లేషకులు భావిస్తున్నారు. త్వరలో పాకిస్తాన్‌కు సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో సైన్యం అండతోనే నవాజ్ రంగంలోకి దిగారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

## మమ్మల్ని ఎన్‌కౌంటర్ చేస్తారేమో : ఆజంఖాన్

**రాంపూర్, అక్టోబర్ 22:** నకిలీ బర్త్ సర్టిఫికెట్ల కేసులో ఏడేళ్ల జైలుశిక్షపడిన సమాజ్‌వాది పార్టీసీనియర్ నేత ఆజంఖాన్, ఆయన కుమారుడు అబ్దుల్లా ఆజంను రాంపూర్ జైలు నుంచి వేర్వేరు జైళ్లకు తరలించారు. వీరిద్దరితో పాటు ఆజంఖాన్ భార్య తజిన్ ఫాతిమాకు కూడా ఏడేళ్ల జైలు శిక్ష పడడటంతో వీరిని ఈ నెల 18న రాంపూర్ జైలుకు తరలించారు. అయితే ఆదివారం ఉదయం ఆజంఖాన్‌ను సీతపూర్ జైలుకు, ఆయన కుమారుడు అబ్దుల్లాను హార్డోయ్ జైలుకు తరలించారు. జైలు నుంచి బయటకు వచ్చిన క్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తనకు, తన కుమారుడికి ఏదైనా జరగవచ్చంటూ ఆందోళన వ్యక్తం చేశారు. మమ్మల్ని ఎన్‌కౌంటర్ చేస్తారేమో? అని వ్యాఖ్యానించారు. రాంపూర్ జైలు నుంచి తరలించేటప్పుడు ఆజంఖాన్ తొలుత పోలీసు వాహనం ఎక్కేందుకు నిరాకరించారు. అయితే పోలీసులు ఆయనకు నచ్చజెప్పడంతో ఆయన అందులో కూర్చున్నారు. కాగా, భద్రతా కారణాల రీత్యా వారిని వేర్వేరు జైళ్లకు తరలించినట్లు రాంపూర్ అడిషనల్ ఎస్‌పి సన్సార్‌సింగ్ తెలిపారు.




## భారత్‌లోకి 70 మంది ఉగ్రవాదులు?



**న్యూఢిల్లీ, అక్టోబర్ 22:** నకిలీ పాస్‌పోర్టులతో దేశంలోకి అక్రమంగా ఉగ్రవాదులు ప్రవేశించినట్లు కేంద్ర నిఘా సంస్థలు అనుమానిస్తున్నాయి. దాదాపు 70 మంది ఉగ్రవాదులు నేపాల్ సరిహద్దుల నుంచి దేశంలోకి ప్రవేశించినట్లు ఆ సంస్థలు భావిస్తున్నాయన్నారు. వీరంతా ఐఎస్ఐ, జమాత్ ఉల్ ముజాహిదీన్ బంగ్లాదేశ్‌కు చెందిన వారిగా గుర్తించినట్లుసమాచారం. ఈనేపథ్యంలోనే కేంద్రం బంగ్లాదేశ్ సరిహద్దును అప్రమత్తం చేసింది. భారత్‌లోకి ప్రవేశించిన ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు కేంద్ర భద్రతా వర్గాలు తెలిపాయి.

## 2024 ఎన్నికల్లో పిడిఎదే హవా: అఖిలేష్ యాదవ్




**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు వివాదం నడుస్తోన్న వేళ ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. దీంతో జాతీయ స్థాయిలో విపక్ష కూటమిపై నీలినీడలు కమ్ముకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. విపక్ష కూటమి ఇండియాపై వరుసగా విమర్శలు గుప్పిస్తోన్న వేళ 2024 లోక్‌సభ ఎన్నికల్లో పిడిఎదే హవా అంటూ సోషల్ మీడియాలో పేర్కొనడం చర్చనీయాంశమయింది. మిషన్ 2024. నేతాజీ అమ రుడు. వచ్చే ఎన్నికల్లో పిడిఎ విజయం సాధిస్తుంది. అఖిలేష్ యాదవ్ పేదలకు న్యాయం చేస్తాడుఅని ఓ యువకుడు శరీరంపై రాసుకున్నాడు. ఇలా ఒంటిపై సమాజ్‌వాది పార్టీ రంగులు పులుముకున్న యువకుడి ఫొటోను షేర్ చేసిన అఖిలేష్ యాదవ్ 2024లో ఎన్నికలు ఉన్నాయి. పిడిఎదే హవా అంటూ వ్యాఖ్యానించారు. పిడిఎ అంటే పిచ్‌డే, దళితులు, అల్పసంఖ్యాకవర్గాలు అని అర్థం. రాష్ట్రస్థాయిలో పొత్తులు పనిచేయవని ముందు చెబితే ఇండియా కూటమికి దూరంగా ఉండేవారమని ఇటీవల ఆయన పేర్కొన్న విషయం తెలిసింది. ముఖ్యంగా మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమికి కాంగ్రెస్ ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడం తాజా వివాదానికి కారణమ య్యింది. దీంతో కాంగ్రెస్ 18 చోట్ల అభ్యర్థులను దించింది. ఈ నేపథ్యంలో కొన్ని రోజులుగా కాం గ్రెస్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అఖిలేష్ యాదవ్ ఇండియా కూటమిపై విమర్శలు గుప్పిస్తున్నారు.



## లేఖలు రాయడం కూడా దేశద్రోహమా?

### నారా లోకేష్ ప్రకటన

**అమరావతి, అక్టోబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ జమానాలో లేఖ రాయటం కూడా దేశ ద్రోహమా? నిబంధనలకు విరుద్ధంగా పెన్‌కెమెరాతో వీడియోలు తీసి ఇచ్చినప్పుడు అధికారులకు జైలు నిబంధనలు గుర్తుకు రాలేదా? అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఒక ప్రకటనను ఆదివారం రాత్రి పోస్ట్‌చేశారు. చెయ్యని తప్పుకి 44రోజులుగా జైలులో బంధించారని, ములాఖత్‌లో భాగంగా ఆయన ప్రజలతోచెప్పాలి అనుకున్న అంశాలు అన్నీ మాతో పంచుకున్నారని, ప్యాలెస్ ఆదేశాలకు భయపడి లేఖరాయడం కూడా నేరం అన్నట్టు పోలీసులు పత్రికా ప్రకటన విడుదల చేయడం రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులను తలపిస్తోందని పేర్కొ న్నారు. నాలుగు గోడల మధ్య నిర్బంధంచినా జగన్‌కు కక్ష తీరలేదని, ఆఖరికి ఆయ నకు లేఖ రాసే హక్కు కూడా లేదంటూ వేధిస్తున్నారని లోకేష్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.







### ఆదాయపుపన్నుశాఖ అధికారి పేరుతో ఛీటింగ్

## నకిలీ అధికారి అరెస్టు

**తిరుమల,అక్టోబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఆదాయపుపన్నుశాఖ అధికారి పేరుతో ఏకంగా టిటిడి అధికారులనే నమ్మించి గరుడవాహనం విఐపి పాస్‌తోబాటు విఐపి బ్రేక్ దర్శనాలు పొందిన ఘరానా మోసగాడిని టిటిడి విజిలెన్స్ వింగ్ అధికారులు పట్టుకున్నారు. అతనిని తిరుమల 2టౌన్ పోలీసులకు అప్పగించడంతో అరెస్టు చేశారు. విజయవాడ శ్రీనివాస్‌నగర్ బ్యాంకు కాలనీకి చెందిన వేదాంతం శ్రీనివాస భరత్‌భూషణ్ (52)సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. తన జల్సాల కోసం ఐఆర్ఎస్ అధికారి హోదాలో ఆదాయపుపన్నుశాఖ అధికారినంటూ ఈనెల 18న తిరుమలకు వచ్చాడు. నకిలీ ఐడికార్డుతో తిరుమల అదనపు ఇఒ కార్యాలయంలో 19న జరిగిన గరుడసేవ వాహనం వివిఐపి పాస్‌పొందాడు. అంతేగాక 20వతేదీ విఐపి ప్రోటోకల్ బ్రేక్ దర్శనం పొందాడు. అయితే దీనిపై టిటిడి విజిలెన్స్‌కు అనుమానం రావడంతో వింగ్ అధికారులు ఆరాతీశారు. నకిలీ కార్డులతో ఐఆర్ఎస్ అధికారినంటూ టిటిడిని మోసం చేసినట్లు గుర్తించారు. తిరుమల పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు.




కుంకుమ పూజలో దుర్గమ్మ

## తిథిద్వయం రెండు అలంకారాల్లో దర్శనమివ్వనున్న దుర్గమ్మ


### మధ్యాహ్నం 12 వరకు శ్రీ మహిషాసురమర్ధిని దేవి

### మధ్యాహ్నం 2 నుండి శ్రీ రాజరాజేశ్వరి దేవి

### తెప్పోత్సవానికి ముస్తాబైన హంస వాహనం

### ఆలయానికి కెనరా బ్యాంకు బస్సు విరాళం

### వేద పండితులకు ఘన సన్మానాలు




ముస్తాబైన హంస వాహనం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతూ ఎనిమిదవ రోజు శ్రీ దుర్గమ్మ అవతారంలో భక్తులను ఆశీర్వదించింది. తొమ్మిదవ రోజు తిథిద్వయం కావడంతో మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ మధ్యాహ్నం 12 గంటల నుండి ఆలయ సాంప్రదాయం ప్రకారం అమ్మవారి అలంకరణార్ధం సమయం పట్టనున్నందున మధ్యాహ్నం 2 గంటల వరకు దర్శనం నిలిపివేసి, అనంతరం శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంతో దర్శనమివ్వనున్నది. రోజురోజుకు భక్తుల సంఖ్య పెరుగుతుండడంతో అధికారులు భక్తులకు సులభంగా దర్శనమయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. స్కూళ్లకు కార్యాలయాలకు దసరా శెలవులు కూడా కలిసి రావడంతో ఆదివారం దుర్గమ్మ దర్శనానికి అశేష భక్తజనవాహిని తరలివచ్చింది. తిదిద్వయం సందర్భంగా సోమవారం ఈ ఎనిమిది రోజుల కన్నా ఎక్కువ సంఖ్యలో పెద్దఎత్తున భక్తులు వచ్చే అవకాశమున్నందున తగిన చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. మాలధారణ భవానీలు తమ మొక్కులు చెల్లించుకున్నారు.

**భక్తుల ఉచిత ప్రయాణానికి కెనరాబ్యాంకు బస్సు విరాళం :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు భక్తులు ఉచిత ప్రయాణ సౌకర్యం నిమిత్తం శ్రీ దుర్గాష్టమి రోజున రూ.24లక్షలు విలువైన బస్సును కెనరా బ్యాంకు సర్కిల్ జనరల్ మేనేజర్ పి.రవివర్మ, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు చేతుల మీదుగా ఆలయ ఈవో కెఎస్ రామారావు, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబులకు అందచేశారు.

**దుర్గమ్మకు కళా నీరాజనం :** శరన్నవరాత్రి ఉత్సవాల్లో దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తజనాన్ని అలరించేలా కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరిస్తున్నారు. నృత్య,గాన,సంగీతకచ్చేరిలతో కళాకారులు దుర్గమ్మకు తమకళానీరాజనాన్ని సమర్పించుకుంటుండగా, భక్తులు తన్మయత్వంతో, భక్తి పారవశ్యంతో ఓలలాడారు.

**చతుర్వేద పండితులకు ఘన సత్కారం:** దుర్గమ్మ ఆలయంలో ఏటా శరన్నవ రాత్రి ఉత్సవాల్లో నిర్వహించే చతుర్వేద పండిత సభ ఘనంగా నిర్వహించారు. వేదపండితులైన 100మందిఘనాపాఠీలకు రు.5,000లు, క్షమాపాఠీలకు రూ.4,000లు, సభాధ్యక్షులకు రూ.6,000లు పారితోషికం, శ్రీ అమ్మవారి లడ్డూప్రసాదం, శేష వస్త్రం ఆలయ ఇఓ కెఎస్ రామారావు అందచేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కరికాల్ వళవన్ పాల్గొన్నారు.



బస్సు దాతలు కెనరా బ్యాంక్ సిబ్బందితో కలెక్టర్, ఎమ్మెల్యే వెల్లంపల్లి, ఆలయ ఈవో, చైర్మన్, పాలక మండలి సభ్యులు

# విశాఖలో వెల్లువెత్తిన విజయదశమి సంబరాలు

## పాల్గొన్న ఎమ్మెల్యే ఆనంద్‌కుమార్, యలమంచిలి మున్సిపల్ చైర్మన్ ప్రభృతులు

**విశాఖపట్నం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైఎస్సార్సీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న అక్కాచెల్లెళ్లతో మీ ఆనంద్‌న్న కార్యక్రమంలో విజయదశమి, దీపావళి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమం పండుగ కానుక ఇచ్చే కార్యక్రమంలా కాకుండా ఎన్నికలు జరిగి ఆడారి ఆనంద్‌కుమార్ ఎమ్మెల్యేగా గెలిచి విజయోత్సవ సభ నిర్వహించినట్లుగా జరిగింది. సుమారు పది వేల మంది మహిళలు హాజరవడంతో సభా ప్రాంగణం జనసంద్రంలా మారింది. గోపాలపట్నం హైస్కూల్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి ఆడారి ఆనంద్‌కుమార్‌ని వైఎస్సార్సీ అభ్యర్థిగా ప్రకటించడంతో మహిళల్లో నూతన ఉత్సాహం కలిగింది. మహిళలు నాయకులు, కార్యకర్తలు, ఒక్కసారిగా హర్షధ్వానాలతో ఆడారి ఆనంద్‌కుమార్‌కి అభినందనలు తెలిపారు. ముందుగా వై వి సుబ్బారెడ్డి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆడారి ఆనంద్‌కుమార్‌తో కలిసి మహిళలకు ఆడారి ఆనంద్ కుమార్ ఆర్థిక సహాయంతో సమకూర్చిన విజయదశమి, దీపావళి కానుక కింద చీర, మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఆడారి ఆనంద్‌కుమార్ ఎమ్మెల్యేగా గెలిపించుకునే బాధ్యత మీ అందరిపై ఉందని అన్నారు. ఆనంద్‌కుమార్ గెలిపించుకుంటే అభివృద్ధి ఎలా ఉంటుందో మీకు చేసి చూపిస్తారని అన్నారు. ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేర్చిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్‌రెడ్డి అని అభిప్రాయపడ్డారు. అమ్మఒడి పథకం ద్వారా తమ పిల్లలను ఉన్నత స్థాయిలో చూసుకునే అవకాశాల్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తల్లిదండ్రులకు కల్పించారని అన్నారు. టిడిపి జనసేన మాటలను నమ్మవద్దని ఈసందర్భంగా ఆయన మహిళలకు కార్యకర్తలకు తెలియజేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతూ మనందరం సుఖంగా సంతోషంగా ఉంటామని తెలియజేశారు. విద్య, వైద్య రంగంలో పెను మార్పులు తీసుకువచ్చిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఆయన కొనియాడారు. గడప ముందుకే వైద్య అందించాలని లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. అదేవిధంగా మరలా జగన్ ఎందుకు రావాలి అనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత మనందరిపై ఉంద న్నారు. అనంతరం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ నాకు తండ్రి లేని లోటు వై వి సుబ్బారెడ్డి ద్వారా లభించిందని అన్నారు. ఏ సమస్య ఉన్నా ఆయన దృష్టికి తీసుకువెళ్తే అధికారులుతో మాట్లాడి లేదా ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో నన్ను ఎమ్మెల్యేగా గలిపిస్తే విశాఖ వెస్ట్‌ని దిబెస్ట్‌గా చేసి చూపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. గడపడగపకు ద్వారా నియోజకవర్గంలో ఇప్పటికే ఎన్నో సమస్యలు పరిష్కరిచండం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి, వై వి సుబ్బారెడ్డి సహకారంతో భవిష్యత్తులో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. గెలిచిన తర్వాత ఇంటికే పరిమితమైన నాయకులు కావాలో అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న నాయకులు కావాలో ఆలోచించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో యలమంచిలి మున్సిపల్ చైర్మన్ రమా, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు ఎస్ ఏ రెహమాన్ , జివిఎంసీ కోఆప్షన్ సభ్యులు బహరా భాస్కరరావు నియోజకవర్గంలో ని వివిధ వార్డుల కార్పొరేటర్లు అధ్యక్షులు ఇన్చార్జిలు గృహ సారథులు, వాలంటీర్లు, డ్వాక్రా మహిళలు కన్వీనర్లు, వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






ఆదివారం విశాఖలో దశరా, దీపావళి కానుకలను అందచేస్తున్న ఎమ్మెల్యే ఆనంద్‌కుమార్, వై.వి.సుబ్బారెడ్డి తదితరులు, హాజరైన మహిళలు

## సామాజికన్యాయ బస్సు యాత్ర

బడుగు బలహీన వర్గాల వారిని పూర్తిగా విస్మరించాయని ఒక్క జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మాత్రమే అన్ని వర్గాల వారిని ఆదరించిందని వారి జీవన స్థితిగతులను మార్చిందని సుబ్బారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదరికం తగ్గుముఖం పట్టడానికి జగన్మోహన్‌రెడ్డి నవరత్న పథకాలే కారణమని ఆయన వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా చట్ట సభల్లో సీట్లు నుంచి స్థానిక ఎన్నికలు నామినేటెడ్ పోస్టుల వరకూ అన్నింటిలో ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీ లకు అధిక ప్రాధాన్యం కల్పిస్తూ సామాజిక న్యాయాన్ని సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందించారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 99శాతం అమలు చేశాం అంతే కాకుండా గడపగడపకు మన ప్రభుత్వం కారయక్రంమలో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కార దిశగా కృషి చేస్తున్నామని సుబ్బారెడ్డి వెల్లడించారు. జగనన్న సురక్షలో అన్ని రకాల ధృవీకరణ పత్రాలు అందజేశామని జగనన్న ఆరోగ్య సురక్షతో గ్రామాల్లో ఉచితంగా మెడికల్ క్యాంపులు నిర్వహించి వారికి వైద్య సేవలందిస్తున్నా మన్నారు.

**బస్సు యాత్ర వివరాలు:** ఈనెల 26వ తేదీ నుంచి జరగనున్న సామాజిక న్యాయ బస్సు యాత్ర వివరాలను సుబ్బారెడ్డి మీడియాకు తెలి యజేశారు. ఈనెల 26న ఇచ్ఛాపురంలో యాత్ర ప్రారం భం అవుతుంది అని చెప్పారు. 27న మాడుగుల, 3న పలాస, 4న ఎస్.కోట 6న గాజువాక 7, ఆముదాల వలస, 8న సాలురు 9న అనకాపల్లిలో జరగనున్నట్లు వెల్లడించారు. ఈ యాత్రకు ఉత్తరంధ్ర మంత్రులతో పాటు పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గం లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు బహిరంగ సభలో నిర్వహించి వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుటి నుంచి నేటి వరకూ నాలుగున్నరేళ్ళ పాలనలో రాష్ట్రంలో జరిగిన సంక్షేమం అభివృద్ధి ప్రజలకు వివరిస్తూ గత టిడిపి ప్రభుత్వంలో జరిగిన అవినీతి, టిడిపి ప్రజలను ఎలా మోసం చేసిందో ప్రజలకు వివరిస్తామని సుబ్బారెడ్డి చెప్పారు. రాష్ట్ర విద్య శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన వాగ్దానాలను పూర్తి స్థాయిలో అమలు జరిపి ఇప్పుడు ఎన్నికలకు ప్రజల ముందుకు వెళు_్తన్నామన్నారు. 175 నియోజకవర్గాలల్లో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజాహిత కార్యక్రమాల వివరాలను బస్ యాత్ర ద్వారా ప్రజలకు తెలియజేస్తామనిచెప్పారు. స్వాతంత్ర్యం వచ్చినప్పుటి నుంచి నేటి వరకూ ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమాభివృద్ధి చేశారన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు ఆర్థిక పరిపుష్టి పెరిగింది. బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సచివలయం ద్వారా సాధ్యమైందని మంత్రి వివరించారు ఆర్బికే , వెల్నెస్ సెంటర్లు నాడు నేడు ద్వారా విద్య ఆసుపత్రుల ఆధునికీకరణ, నూతన భవనాలు, మౌలిక సదుపాయాలు కల్పించింది యావత్ దేశమే ఏపీ వైపు చూస్తోంద ఇక్కడ సంక్షేమం అభివృద్ధిని ఆదర్శంగా తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో 8వ తరగతి పిల్లలకు ఉచితంగా ట్యాబ్‌లు అందిస్తున్నామని దీనిపై పవన్ కళ్యాణ్‌కు అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని వ్యాఖ్యనించారు. పవన్‌కల్యాణ్ ఏదైనా అంశంపై మాట్లాడాలని అనుకుంటే దాని పూర్వావరాలు తెలుసుకుని మాట్లాడాలని కనీస అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదని మంత్రి బొత్స సత్యనారాయణ సూచించారు ఈ విషయంలో పవన్‌కళ్యాణ్‌కు అవగాహన లేకుంటే తన దగ్గరకు ట్యూసన్‌కు వస్తే ప్రతీ అంశంపై పూర్తిగా శిక్షణ ఇస్తానని సలహా ఇచ్చారు. టిడిపి జనసేనలు కలిపి అధికారం వస్తుందని కలలు కనడం తప్ప అదిజగన్ సాగిస్తారని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆ డిసెంబర్ నాటికి వస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెప్పారు. దీని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. విశాఖ రైల్వే జోన్‌కు మద్దతుగా మా ప్రభుత్వం బీజేపీ చెప్పింది, విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ కావాలని పదేపదే కేంద్రాన్ని కోరామని దీనికి ఇప్పటికీ స్పందన కనిపించలేదని మా తరపున బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరిని మీరే అడగండి అంటూ మంత్రి మీడియా ప్రతినిధులను కోరారు. ఈకార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వవిప్ కరణం ధర్మశ్రీ, జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, ఎమ్మెల్యేలు, ధర్మాన కృష్ణ దాస్, కెభాగ్య లక్ష్మి, అనకాలప్లి ఎంపీ భీశెట్టి సత్యవతి, చెల్లాన చంద్రశేఖర్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జెసుభద్ర, సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

## డైట్ ఛార్జీలు హెచ్చింపు

న్నారు. అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు. 24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు. అత్యావసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు.సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు (పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు. ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడిక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఆరోగ్యశ్రీ కింద చికిత్సల సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు.వైద్య ఆరోగ్య సేవల విషయంలో క్షేత్రస్థాయి సిబ్బంది కూడా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తే సత్ఫలితాలు సాధించొచ్చన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ఆరోగ్యశ్రీ రోగులకు అందుతున్న వైద్యంపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటూండాలన్నారు. పూర్తిస్థాయిలో పర్యవేక్షణ కొనసాగించాలని చెప్పారు. దీనివల్ల పేద రోగులకు మెరుగైన వైద్యం అందే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చే విషయంలో చాలా జాగ్రత్తగా వుండాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని సౌకర్యాలు, సిబ్బంది ఉంటేనే అనుమతులు ఇవ్వాలని చెప్పారు. ఆరోగ్యశ్రీ కేసులకు చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో చూసే ఆడిట్ కూడా ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో జరగాలని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఇబ్బందులు ఎదురయితే ప్రభుత్వం దృష్టికి రోగులు తీసుకొచ్చేలా మనం టోల్ ఫ్రీ నంబరును అందుబాటులోకి తీసుకొచ్చామని, ఈ వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ఆసుపత్రుల ఆవరణలో అక్కడ అందే ఆరోగ్యశ్రీ వైద్య సేవల వివరాలను అందరికి కనిపించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఇవే బోర్డులు ఆ ఆసుపత్రి పరిధిలోని సచివాలయంలో కూడా కనిపించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సహజ కాన్పులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, కాన్పులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది. కాబట్టి ప్రభుత్వ వైద్యశాలకు ఇది ఎంతగానో దోహదం అవుతుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందాక రికవరీ పిరియడ్ లోపే మళ్లీ అనారోగ్య సమస్య వస్తే ఆ రోగికి ఆరోగ్యశ్రీ కిందే మళ్లీ వైద్యం అందాలని చెప్పారు. సిబ్బంది మొత్తం చిత్తశుద్ధితో పనిచేస్తేనే ప్రభుత్వ ఆశయాలు నెరవేరతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంపీ, డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు.భారీ మార్పులను ఆశించి,దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు. అందుకే విద్య,వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నాన్నారు. అనుభవం. సమర్థత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు.ఒక ముఖ్యమంత్రిగా తాను లక్ష్యాలను నిర్దేశిస్తానన్నారు. వాటిని సీరియస్‌గా తీసుకుని ఆ లక్ష్యాలను అందుకునేందుకు యజ్ఞంలా అధికారులు పనిచేయాలన్నారు. శాఖాధిపతులు వారి కింద పనిచేస్తున్న సిబ్బంది లక్ష్యాలను సవాళ్ళుగా స్వీకరించాలన్నారు.ఆశించిన మార్పుల సాధనకు లక్ష్యాలు చేరుకోవడాని అధికారులతో పాటు సిబ్బంది సీరియస్‌గా పనిచేయాలన్నారు. గుడ్ మానుఫాక్చరింగ్ ప్రాక్టీస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా విలేజ్ క్లినిక్కులు అందుబాటులో ఉంచామన్నారు.రాష్ట్రంలో 1.42కోట్లు కుటుంబాలకు ఈ కార్డులు ఇస్తున్నామన్నారు. నాడు,నేడు పరిధిలో ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటి హెల్త్ సెంటరుల్లో పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రు లను నడపాలన్నారు,దేశ చరిత్రలోనే ఒక విప్లవాత్మకమైన పథకంగా వైఎస్సాఆర్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు. ఆరోగ్యశ్రీలో వైద్యం చేయించుకున్న రోగికి,వైద్యులు సూచించినంత కాలం రోజుకు రూ.225 చొప్పున,నెలకు రూ.అయిదువేలు గరిష్టంగా ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తుందన్నారు.గతంలో ఎవ్వరికైనా చేయి విరిగితే భయం ఉండేదన్నారు.ఇప్పుడా భయంలేదన్నారు.జగనన్న మాతో ఉన్నాడు, ఆరోగ్యశ్రీ,ఆరోగ్య ఆసరాలో సాయం అందుతుందనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందన్నారు. తొమ్మిది రకాల దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారికి నెలకు రూ.మూడు నుంచి రూ.10వేలు ఆర్థిక చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు.కుష్టురోగులకు నెలకు రూ.మూడు వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.బోదకాలు,పక్షవాతం, గుండె ఆపరేషన్, కిడ్నీ మార్పిడి, తలసేమియా, డయాలసిస్ రోగులు,హీమోఫీలియా బాధితులకు నెలకు రూ.అయిదు వేలనుంచి రూ.10వేలు ఫించను వాలంటీర్లు ద్వారా పంపిస్తున్నామన్నామని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిని పూర్తి స్థాయిలో నియంత్రించే దిశలో రాష్ట్రంలో వైద్యసేవలను విస్తరిస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. భారత్‌సహా ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న కాన్సర్ మరణాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.మన రాష్ట్రంలోను క్యాన్సర్ మరణాలు అధికంగా వున్నాయ న్నారు.ఒక్క 2020లోనే 34వేలమంది క్యాన్సర్ మరణాలు సంభవించాయన్నారు. అధికారుల నివేదికను అనుసరించి ప్రాథమిక దశలో ఈ వ్యాధిని గుర్తించనం దువలనే మరణాలు జరుగుతున్నాయన్నారు. విలేజీ క్లినిక్ నుంచి క్యాన్సర్‌ను గుర్తించే చర్యలు చేపడతామన్నారు.విశాఖ,తిరుపతి, గుంటూరులో క్యాన్సర్ నివారణపై సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావాలన్నారు.

# నాణ్యతా లోపం వల్లే కుంగిన మేడిగడ్డ బ్యారేజి

- టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి
- తెలంగాణ ప్రజల సొమ్ము గోదావరిలో పోశారు: సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క
- అంబట్‌పల్లిలో మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికల వేళ మేడిగడ్డ బ్యారేజి వంతెన కుంగుబాటు ప్రతిపక్షాలకు ముఖ్యంగా కాంగ్రెస్‌కు ఒక ఆయుధంగా మారింది. మేడిగడ్డ బ్యారేజ్ వంతెనను పరిశీలించేందుకు వెళ్తున్న మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును అంబట్‌పల్లిలో పోలీసులు అడ్డుకున్నారు. కాళేశ్వరం డొల్లతనం మేడిగడ్డ బ్యారేజ్ వంతెన కుంగటంతో బయటపడింది, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ప్రభుత్వ ఖజానా కొల్లగొట్టడనికి ప్రాణహిత చేవెళ్ల రీ డిజైన్ పేరుతో చేసిన కెసిఆర్ నిజస్వరూపం తెటతెల్లమైందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విమర్శించారు. న్యూఢిల్లీలో విలేఖరులతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచానికే అద్భుతమని గొప్పలు చెప్పారు. రైతులను బస్సుల్లో తీసుకెళ్ళి ఆ ప్రాజెక్టు చూపించారు. చిన్నపాటి వరదలకు పంపు హౌజ్ మునిగి కోట్లల్లో నష్టం వాటిల్లింది. పంపుహౌజ్ మునిగినపుడు కాంగ్రెస్ నేతలను వెళ్ళనివ్వకుండా అడ్డుకున్నారు. ఇపుడు వరదలు లేకుండా బ్యారేజీ వంతెన కుంగిపోయింది. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని రాహుల్‌గాంధీ చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ కుటుంబంకు ఏటిఎంలా మారిందని మేం చెప్తూనే వున్నాం. కేంద్రప్రభుత్వం ఇప్పటికైనా విచారణ జరిపించాలి. కేంద్ర హోం మంత్రి, గవర్నర్ ఎన్నికల కమీషన్ మేడిగడ్డపై విచారణకు ఆదేశాలు జారీచేయాలి. మేడిగడ్డ సందర్శనకు అనుమతి ఇవ్వాలని ఎన్నికల కమీషన్‌ను కోరుతాం. కెటిఆర్ హరీష్ రావు కూడా మాతో అక్కడికి రావాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రహోంమంత్రి అమిత్‌షా, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మేడిగడ్డ సందర్శించాలి. ప్రైవేట్ కంపెనీలు నిర్మించాయని దానితో సంబంధంలేదని ప్రభుత్వం తప్పించుకోవడం బాధ్యతారాహిత్యం అవుతుంది. సంఘవిద్రోహక శక్తులు వున్నాయా మానవతప్పిదం వల్ల జరిగిందా దర్యాప్తులో చేయకుండా ఎలా ప్రభుత్వం నిర్ధారణ చేస్తుందని రేవంత్ నిలదీశారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌తో దర్యాప్తు చేయించాలి. కాళేశ్వరం పనులపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలి అని రేవంత్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం అవినీతిలో మొదటి దోషి కెసిఆర్ కుటుంబ మేనని రేవంత్ ఆపాదించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా కాళేశ్వరం నిర్మాణ వ్యయంను కెసిఆర్, కాంట్రాక్టర్లు దోచుకున్నా రని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతి జరిగిందని ఆరోపించిన బిజెపి మరి కెసిఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కెసిఆర్ ఇపుడు నోరుమెదపటం లేదేం: భట్టి విక్రమార్క:** తెలంగాణ సొమ్మును కెసిఆర్ గోదావరిలో పోశారు. ముప్పైవేల కోట్లతో పూర్తి చేయాల్సిన ప్రాజె క్టుకు లక్షకోట్ల రూపాయలు ఖర్చుచేశారు అని సిఎల్‌పి నాయకుడు భట్టి విక్రమార్క ఆవేదన చెందారు.కాళేశ్వరం ప్రాజెక్టు అద్భుతం అని కెసిఆర్ కెటిఆర్ పదేపదే అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచానికే తలమానికంగా గొప్పలలు చెప్పారు. గత ఏడాది వరదల్లో పంపుహౌజ్‌లు మునిగి కోట్ల నష్టం సంభవించింది. ఇపుడు నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మించడంతో బ్యారేజి కుంగినది. ముఖ్యమంత్రి చేసిన రీడిజైనింగ్ వల్లే కాళేశ్వరం నష్టదాయకంగా మారింది సిఎల్‌పినేత విక్రమార్క విమర్శించారు,.ఇపుడు ముఖ్యమంత్రి నోరు మెద పడంలేదు ఎందుకో అని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం గుదిబండగా మారింది.

**ఆ ప్రాజెక్టును చూసేందుకు రాహుల్‌గాంధీ రావాలా? : శ్రీధర్‌బాబు:** కూలిపోతున్న కుంగిపోతున్న ప్రాజెక్టు మాడల్ చూసేందుకు రాహుల్‌గాంధీ రావా లా? బిఆర్ఎస్ ప్రభుత్వం రాహుల్ రావాలని సవాల్ విసిరాకు కదా ఇదే కదా మీ డొల్లతనం అని శ్రీధర్‌బాబు విమర్శించారు. ప్రజాస్వామిక బద్ధంగా ఈ ప్రాంత ప్రజాప్రతినిధిగా మేడిగడ్డలో ఏం జరిగిందో తెలుసు కోవడానికి వెళ్ళుతుంటే పోలీ సులు అడ్డుకున్నారు అని



శ్రీధర్ బాబు అవేదన చెందారు. మేడిగడ్డ గేట్లు కుంగిపోతున్నాయని తెలియడంతో ప్రజల్లో గందరగోళం భయాందోళలు చెందు తున్నారు. మేడిగడ్డ గేట్లు ఎత్తడం వల్ల నిన్న పాడిపశువులు, వ్యవసాయంకు ఆలంభనగా వుండే ఎడ్లు మేకులు కొట్టుకు పోయాయని ఇదే విధంగా అన్ని గేట్లు రేపు ఎత్తితే జనాలు కూడా కొట్టుకుపోతారని ఆయన ఆందోళన చెందారు. కాళేశ్వరంకు పెద్దఎత్తు ప్రమాదం పొంచివుంది. అధికారులు కూడా స్పందించడంలేదు.సంవత్సరం క్రితం గ్రావిటికెనాల్, తరువాత బహుబలి యంత్రాలు ముని గిపోయినాయి.అంతార్జాతీయ పరంగా ప్రచారం కోసం ఈ నిర్మాణం చేశారు. బాహుబలియంత్రాలు మునిగినపుడు కూడా జీవన్‌రెడ్డి సీతక్క, పొడెం వీరయ్య, జగ్గారెడ్డి నేను వెళ్ళడానికి ప్రయత్నిస్తే పోనివ్వలేదు. ఉప్పట్లకు పోనివ్వలేదు.మీడియాను, ప్రజలను పంపాలని కోరారు.

**శ్రీధర్‌బాబును అడ్డుకోవడం అప్రజాస్వామ్యం : జానారెడ్డి**

మేడిగడ్డ బ్యారేజి సందర్శనకు వెళ్లిన స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును అడుకోవడం సరైనది కాదు. బిఆర్ఎస్ ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తుంది. స్థానిక ఎమ్మెల్యే, స్థానిక ఇతర ప్రజాప్రతినిధులు కూడా వెళ్ళకుండా పోలీసు అడ్డుకుంటే ఎలా? పశుసంపద నష్టం జరిగిందని జనం భయపడుతున్నారని తెలిస్తే ప్రజాప్రతినిధి వెళ్ళకుండా మీలా ఎలా గడిలోనే వుంటారు చెప్పు! మేడిగడ్డపై పూర్తిగా అధ్యయనం చేశాక మాట్లాడుతాను.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం, 23 అక్టోబర్, 2023


# గ్రాండ్ తంబోలా విజేతలు విజేతలు వీరే



8లో

### ఎస్సీలకు సాయంలో దేశంలో ఏపీ అగ్రస్థానం

# మళ్లీ జగన్ సీఎం

## ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి

ఎస్సీలకు సాయం అందించటంలో దేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి చెప్పారు.ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జగన్ సీఎ అయ్యాక బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ఉన్నతికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఎస్సీ ఉప ప్రణాళిక అమలు, దాని ద్వారా ఎస్సీ కుటుంబాలకు సహాయం అందించటంలో నిలిచిందని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో తొలి మూడు నెలల్లోనే 14.43 లక్షల కుటుంబాలకు సాయం అందించటడంతోపాటు పాటు 7.15 లక్షల మంది ఎస్సీ విద్యార్థులకు పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్ మిగతా 8లో

# పశ్చిమ నియోజకవర్గంలో అక్కాచెల్లెళ్లతో మీ ఆనందన్న కార్యక్రమం

## విజయదశమి, దీపావళి సంబరాలు -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి





విశాఖపట్నం అక్టోబర్ 22, ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న అక్కాచెల్లెళ్లతో మీ ఆనందన్న కార్యక్రమంలో విజయదశిమి దీపావళి సంబరాలు అంబరాన్ని అంటాయి ఈకార్యక్రమం పండుగ కానుక ఇచ్చే కార్యరకమలో కాకుండా ఎన్నికలు జరిగి ఆడారి ఆనంద్‌కుమార్ ఎమ్మెల్యేగా గెలిచి విజయోత్సవ సభ నిర్వహించినట్లుగా జరిగింది. సుమారు పదివేల మంది మహిళలు హాజరవడంతో సభా ప్రాంగణం జనసంద్రంలా మారింది. గోపాలపట్నం హైస్కూల్ గ్రౌండ్స్‌లో మిగతా 8లో

# 26నుంచి వైసీపీ సామాజిక న్యాయ బస్సుయాత్ర

విశాఖపట్నం అక్టోబర్ 22, ప్రభాతవార్త

గడచిన నాలుగున్నర సంవత్సరాలలలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పాలనను రాష్ట్ర ప్రజలకు వివరించేందుకు ఈనెల 26వ తేదీ నుంచి సామాజిక న్యాయ బస్సు యాత్రను ప్రారంభించనున్నట్లు వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై .వి.సుబ్బారెడ్డి తెలియజేశారు. స్థానిక ఒక హోటల్లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర సంవతసరాలలో సామాజిక న్యాయం అంటే ఏమిటో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు చేసి చూపించారని అన్నారు. గత ప్రభుత్వాలు పేద బడుగు బలహీన వర్గాల వారిని పూర్తిగా విస్మరించాయని ఒక్క జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మాత్రమే అన్ని వర్గాల వారిని మిగతా 8లో



ఇచ్ఛాపురంలో ప్రారంభం -నవంబర్ 9న అనకాపల్లిలో ముగింపు -నాలుగున్నరేళ్ల జగన్ సంక్షేమ పాలనను ప్రజలకు వివరిస్తాం -ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి

### ఆంధ్రవైద్య కళాశాల

# వందేళ్ల వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్


8లో

### శ్రీవిజయలక్ష్మి అలంకరణలో

# శ్రీకనక మహాలక్ష్మీ అమ్మవారు



విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవములు 2023 శ్రీ అమ్మవారి దేవస్థానం శ్రీదేవి శరన్నవరాత్రి మహో త్సవములలో భాగంగా ఆదివారం శ్రీ దేవి నవరాత్రి మహోత్సవ సంకల్పం మండపారాధన, కలశస్థాపన, సప్తశతి, మహావిద్యా, శ్రీచక్ర నవావరణార్చన పూజలు మహాలక్ష్మి హోమం జరుపబడింది. శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మ వారు శ్రీ విజయలక్ష్మి అమ్మవారి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. విశాఖపట్నం వారులుగా కాగా శ్రీ మిగతా 8లో

# ప్రపంచ పోలియో దినోత్సవంపై మెగా పోలియో అవగాహన




## ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యుడు జివిఎల్ నరసింహారావు



8లో

# జిల్లాలో పలువురు ఎస్సైలకు బదిలీ



అనకాపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో పలువురు ఎస్సైలకు జిల్లా ఎస్పీ కె వి మురళీ కృష్ణ బదిలీ చేశారు. ఎల్ సురేష్ సబ్బవరం నుంచి రోలుగొండకు బదిలీ బి నాగకార్తీక్ రోలుగంట నుంచి డిసిఆర్బికి, కె.లక్ష్మణరావు పోలీస్ కంట్రోల్ నుంచి కొత్తకొట పిఎస్‌కు, ఏ భీష్మన్‌రావు, కొత్తకోట నుంచి నక్కపల్లికి ఉమెన్ ఎస్సై శిరీష నక్కపల్లి నుంచి పోలీస్ కంటోల్ రూమ్‌కి ఆర్ సుధాకర్‌రావు డిటిసి నుంచి నర్సీపట్నం పిఎస్‌కు, ధనుంజయ నాయుడు నర్సీపట్నం టౌన్ నుంచి నర్సీపట్నం రూరల్‌కి ఎం రామారావు, నర్సీపట్నం రూరల్ నుంచి నాతవరం పిఎస్‌కు, బదిలీ చేశారు. వెంటనే వీరు పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేశారు.

# నక్షత్రం దృష్ట్యా నేడు విజయదశమి



మాడుగుల, అక్టోబర్ 22, ప్రభాతవార్త

మంగళవారం లేని శ్రవణ నక్షత్రం శమీ పూజకు ప్రధానం శ్రవణా నక్షత్రం అయోమయం గందరగోళం మధ్య హిందూ సంప్రదాయ పండుగలు ప్రతీ సంవత్సరం ప్రజలను తికమక పెడుతున్నాయి. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా విజయదశమి ఏ రోజున అనే విషయంలో దోబూచులాడుతుంది. ధర్మ శాస్త్ర గ్రంథాలైన నిర్ణయ సింధు, ధర్మ సింధు, ప్రకారం విజయదశమి 23న సోమవారం రోజు జరుపుకోవాల్సన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అసలు కారణం ఏమిటి? విజయదశమి పండుగ ఏరోజు అనే విషయమై గందరగోళ పరిస్థితులను తెరదించే ప్రయత్నంలో భాగంగా విజయదశమి పండుగ పై పూర్తి వివరణ ఇది. విజయదశమి పండుగకు ప్రధానంగా కావలసింది దశమితో కూడిన శ్రవణా నక్షత్రం.... మిగతా 8లో

# రెంటికీ చెడ్డ రేవడిలా.....లేళ్ళ

## వైకాపా ఝలక్‌తో బతుకు బస్టాండ్...?



గాజువాక,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త

తన ఆర్థిక...రాజకీయ ప్రయోజనాలకోసం సైకిల్ వీడి... ఫ్యాన్ పంచన చేరి అవినీతి సామ్రాజ్యాన్ని అంచెలంచెలుగా పెంచుకున్న లిక్కర్ డాన్ 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ళ కోటేశ్వరరావుకు వై యస్ ఆర్ పార్టీ ఝలక్ ఇచ్చింది. సాక్షాత్తు విశాఖ జిల్లా వైకాపా అధ్యక్షుడు కోలా గురువులు కార్పొరేటర్ లేళ్ళ కోటేశ్వరరావుకు వైకాపాకు ఎటువంటి సంబంధం లేదని శనివారం ప్రకటించి లేళ్ళ చీకటి కార్యక్రమాలకు బ్రేక్ వేసింది. దీంతో లేళ్ళ బ్రతుకు అడకత్తిరిలో పోక చెక్కలా తయారైంది. ఇంతవరకు ఫ్యాన్ పార్టీ ముసుగులో వార్డును భూ బాకాసురుడులా తవ్వుకు తింటూ, నమ్ముకున్న కేడర్‌ను నట్టేట ముంచి, కోట్లు వెనుకేసుకుంటున్న లేళ్ళకు అధికార పార్టీ ఇచ్చిన ఝలక్‌తో "రెంటికీ చెడ్డ రేవడు"లా అయ్యింది. దీంతో ముసుగేసుకొన తొంగున్నట్లు వార్డులో మిగతా 8లో

# యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించాలి

## గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి


11లో



# మన్యంలో 'చలి మంచు'

## ఉదయం తొమ్మిది గంటల వరకూ వీడని మంచు

పాడేరు,అక్టోబర్22,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో చలి మంచు ప్రారంభం అయింది.గత కొన్ని రోజులుగా అర్ధరాత్రి నుంచే మంచు కురుస్తూ ఉదయం తొమ్మిది గంటల వరకూ సూర్యుడు కనిపంచటం లేదు. దీంతో వాహన చోదకులు ఎల్లో లైట్లు వేసుకుంటూ అప్రమత్తంగా వాహనాలను నడుపుతున్నారు. అంతేకాకుండా చలికాలం సీజన్ ప్రారంభం కావడంతో గత వారం రోజులుగా చలి ప్రారంభం కావడంతో మన్యం వాసులు జర్కినీలకు,మంకీ టోపీలకు, సాలువాలకు పని చెప్తున్నారు. ఆదివారం సాయంత్రం నుంచి చలి విపరీతంగా పెరిగింది. దీంతో మన్య ప్రజలు ఊలు దుస్తులు వేసుకుంటున్నారు. చలి పంజా మొదటి వారంలోనే విసరడంతో రానూ రానూ చలి తీవ్రత మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని ఈ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.అయితే పర్యాటకులకు మాత్రం ఉదయం మంచు కురుస్తుండటం చలి వేయడంతో పాటు మంచు అందాలతో మన్యం అందాలు ఎంతో అహ్లాదకరంగా దర్శినం ఇవ్వడంతో పర్యాటకులు వింత అనుభూతిని పొందుతున్నారు. చలికాలం సీజన్ ప్రారంభం కావడంతో ఈ అహ్లోదకర వాతావరనాన్ని అనుభవించడానికి వివిద ప్రాంతాల నుంచి పర్యాట కులు బారులు తీరుతున్నారు. ప్రారంభంలోనే ఇలా ఉంటే ముందు ముందు మన్యంలో ఉష్ణోగ్రత పడిపోయే ప్రమాదం ఉంది.ఈ సీజన్ వృద్ధులు ఎదయం సాయంత్రం వేళల్లో బయటకు రాకుండా జాగ్రత్తలు పాటించాల్సి ఉంది.

# రెచ్చిపోతున్న మర్కటాలు,,,భయంగుప్పిట్లో ప్రజలు

## రాత్రిషుగర్‌ఫ్యాక్టరీలో నివాసం,,పగలు పేటలో వీరంగం



పాయకరావుపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త

పాయకరావుపేటలో మర్కటాలు వీరంగం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రాత్రిపూట ఇటీవల మూతపడ్డ తాండవషుగర్‌ఫ్యాక్టరీలో ఉన్న చెట్లమీద నివాసం ఉంటున్నాయి. ఉదయం అవ్వగానే అక్కడనుండి పాయకరావుపేటలో నివాసప్రాంతాల్లో విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. గతమూడునెలలుగా పాయకరావుపేటలోనే తిష్టవేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. మొదట్లో తక్కువగా ఉన్న కోతులు ఇటీవల కాలంలో చీమలదండులా పెరిగిపోయాయి. ముఖ్యంగా ఈకోతులు శాంతినగర్, దుర్గాకోలనీ, ఇందిరాకోలనీ, ఎల్‌టికోలనీ తదితర ప్రాంతాలలో చెలరేగిపోతున్నాయి. ఈకోతులను తరుముతుంటే వాళ్ళమీద తిరగబడుతున్నాయి. ఏమైనా తినుబండారాలు ఇతరత్రా వంటసామగ్రి తెచ్చుకుంటే మనుష్యుల మీదదాడిచేసి లాక్కుని వెళ్ళిపోతున్నాయి. తలుపులు తీస్తుంటే ఇళ్ళల్లోనికి ప్రవేశించి ఇళ్ళల్లో ఉన్న సరుకులు నాశనం చేస్తున్నాయి.కోతులు ఇంటిబయటే ఉండటంతో చాలామంది ఇళ్ళతలుపులు తీసుకుని బైటకు రావడానికి భయపడుతున్నారు. విచిత్రం ఏమిటంటే మనుష్యుల్లో గ్రూపులుగా ఉన్నట్లే కోతుల్లో కూడా గ్రూపులు ఉన్నాయి. రెండుగ్రూపులుగా కోతులు విడిపోయి ఆయాప్రాంతాల్లో తిరుగుతున్నాయి. ఒక్కోసారి ఈరెండు కోతులగ్రూపులు తారసపడితే కీస్,,కీస్‌అంటూ రెండుగ్రూపులు కోతులు కరుచుకోవడం ఈసం ఘటన చూసి జనం మరింతగా హడలిపోతున్నారు. రెచ్చిపోతున్న కోతులను అరికట్టాలని కోతుల వల్ల తరచూ అనేక ఇబ్బందులు ప్రమాదాలకు గురవుతున్నామని పలువురు పంచాయితీకి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని శాంతినగర్‌ప్రాంత నివాసులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. తక్షణం ఉన్నతాధికారులు స్పందించి పాయకరావుపేటలో కోతులనుంచి ప్రజలకు రక్షణ కల్పించాల్సిందిగా కోరుచున్నారు

### సీబీఎస్‌ఈ జాతీయస్థాయి యోగాపోటీలకు

## ఎంపికైన శ్రీప్రకాష్ విద్యార్థులు



పాయకరావుపేటరూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త

ఈనెల20, 21వ తేదీలలో తమిళనాడు రాష్ట్రంలో విల్వాకులం అక్షర పబ్లిక్‌స్కూల్‌నందు జరిగిన సీబీఎస్‌ఈ సౌత్‌జోన్-1యోగా పోటీలనందు శ్రీప్రకాష్ విద్యానికేతన్ విద్యార్థులు అండర్-14 బృందయో గా విభాగంలో బిదేవాన్ష్ నాయుడు, జిసోమసూర్యచరణ్, రక్షిత్, నవనీత్‌బృందం ద్వితీయస్థానం సాధించారని, అండర్-14 బాలురవ్యక్తిగత యోగావిభాగంలో జిసోమసూర్యచరణ్ 4వస్థానం సాధించినట్లు వీరంతా డిశెంబర్‌లో జరగనున్న సీబీఎస్‌ఈ జాతీయస్థాయి యోగాపోటీలకు ఎంపికయ్యా రని విద్యాసంస్థలప్రిన్సిఫాల్ ఎంవివిఎస్‌మూర్తి తెలిపారు. జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థులను విద్యాసంస్థల యాజమాన్యం సిహెచ్‌వికె నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయ ప్రకాష్, వైస్‌ప్రిన్సిఫాల్ అపర్ణ, నీలాదేవి, యోగాగురువులు సురేష్ జయంతి తదితరులు పాల్గొన్నారు.

## జెడ్డంగిలో గజ్జలపూజ : చిన్నారులకు కోలాటంలో శిక్షణ

రాజవొమ్మంగి, అక్టోబరు 22, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో ఆదివారం శ్రీ విజయ దుర్గా భజనమండలి ఆద్వర్యంలో దేవీశరన్న వరాత్రుల సందర్భంగా కోలాటం నేర్చుకునే చిన్నారులకు ముందుగా గజ్జలపూజను శిక్షకులు కొప్పిలి లక్ష్మి నిర్వహించారు. ఈసందర్భంగా లక్ష్మి ప్రభాతవార్తతో మాట్లాడుతూ తాను తిరుమల తిరుపతి దేవస్థానంలో దాస సాహిత్య ప్రాజెక్టు గురువులు నిమ్మగడ్డ శివరామప్రసాద్ వద్ద కోలాటం పొందటం జరిగిందన్నారు. అదే కోలాటంను చిన్నారులకు రెండు నెలలు పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సాంప్రదాయ దుస్తులుతో శిక్షణ కొనసాగుతుందన్నారు. సాంప్రదాయ కోలాటం గ్రామ గ్రామాన విస్తరించాలనే ఆశయంతో పనిచేస్తున్నట్లు లక్ష్మి వివరించారు. ఈకార్యక్రమంలో కొప్పిలి లక్ష్మి, పూర కళావతి, పూర కృష్ణవేణి, పూర శ్రీదేవి, 30 మంది చిన్నారులు పాల్గొన్నారు.

## వంజింగి హిల్స్,కొత్తపల్లి జలపాతం వద్ద పర్యాటకుల సందడి:



పాడేరు,అక్టోబర్ 22,ప్రభాతవార్త:

దసరా సెలవులు కావడంతో అల్లూరిసీతారామరాజు జిల్లా ఏజెన్సీ లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రదేశాలకు పర్యాటకులు తాకిడి ఎక్కువగా ఉంది.పాడేరు ఏజెన్సీ అరకు లోయ ప్రకృతి అందాలను,జలపాతాలను తిలకించడానికి అలాగే పాడేరు ప్రాంతంలో ఉన్న వంజంగి పర్వత అంచు తిలకించి ఎంజాయ్ చేయడానికి అలాగే జి.మాడుగుల మండలంలో ఉన్న కొత్తపల్లి జలపాతాన్ని సందర్శించడానికి శని,ఆదివారాల్లో వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు క్యూ కట్టారు.దీంతో వంజంగి హిల్స్,కొత్తపల్లి జలపాతాలు వద్ద పర్యాటకులతో సందడిగా మారింది.వంజంగి హిల్స్ ను సందర్శించి తెల్లవారుజామున మంచు లోనుంచి సూర్యుడు ఉదయిస్తున్న దృశ్యాలను తిలకిస్తూ వాటిని సెల్ కెమెరాల్లో బంధిస్తూ పర్యాటకులు ఎంజాయ్ చేస్తున్నారు.కొత్తపల్లి జలపాతం వద్ద ప్రకృతి రమణీయమైన జలపాతం దృశ్యాలు చూస్తూ పర్యాటకులు వింత అనుభూతిని పొందుతున్నారు.

## శాంతి స్థాపనకు కృషిచేస్తున్న ఐక్యరాజ్యసమితి

జగదాంబ, అక్టోబర్ 22, ప్రభాతవార్త



1945 అక్టోబర్ 24లో ప్రపంచ శాంతిని నెలకొల్పడం ఉద్దేశ్యంతో ఆవిర్భవించిన సమితి నేటికి 78 ఏళ్ళు పూర్తిచేసుకుంటుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బివి ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హార్మోనీ , ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలిజియస్ ఫ్రీడమ్ ..లయన్స్‌క్లబ్ విశాఖపట్నం నార్త్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ శాంతిని కోరుతూ ఆదివారం ద్వారకానగర్ ప్రాంగణంలో గల బాబాపు భవన్ హాల్లో ప్రత్యేక సమావేశంఏర్పాటుచేశారు. తొలుత లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ప్రజ్ఞానకుమార్.సంస్థచైర్మన్ నరవప్రకాశరావు ప్రంచయుద్ధాల్లో మరణించిన వారికినివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ముఖ్య అతిథిగా హాజరైన నాగార్జున యూనివర్శిటీ పూర్వవైస్‌ఛాన్సలర్, గాంధీ సెంటర్ అధ్యక్షులు వి.బాలమోహన్‌దాస్ మాట్లాడుతూ రెండోప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచ శాంతిని నెలకొల్పడం కోసం ఏర్పాటు చేసిన ఐక్యరాజ్యసమితి 78 ఏళ్ళు.పూర్తిచేసుకున్నది నేడు 193 దేశాలు సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయని, ఎన్నో వాణిజ్యాలతో దేశాల మద్య శాంతిని నెలకొల్పడంకోసం కృషి చేస్తున్నదని మూడో ప్రపంచ యుద్ధం రాకుండా కాపాడగలిగిందని అన్నారు.ఈ సమావేశంలో సౌజన్య, కుమార్‌దాస్,డాక్టర్ గౌరీశంకర్, బెనరీ జ నరసింహారావు,కృష్ణకుమారి, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత వార్త

## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

– 35 ఏళ్ల లోపు వయస్సు – స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ – ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

విశాఖపట్నం జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి, అనంతగిరి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 25-10-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

# రెంటికీ చెడ్డ రేవడిలా.....లేళ్ళ

7వ పేజీ తరువాయి..

ప్రచారం జోరందుకుంది. వైకాపా ముసుగులో వార్డులోని ప్రతీ నిర్మాణంను తన గుప్పిట్లో పెట్టుకొని, యజమానులతోపాటు,బిల్డర్‌లకు చుక్కలు చూపించి, అక్రమ, అనధికార భవనాల నిర్మాణాలకు కొమ్ము కాస్తూ, రెవెన్యూ లోసుగులను సొమ్ము చేసుకుంటూ లేళ్ళ అనకొండను తలపిస్తున్నాడని స్థానికులు ఆరోపనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రవేటు భూములతోపాటు, ప్రభుత్వ భూమిని పాదాలక్రింద నొక్కిపెట్టుకొని అడ్డగోలుగా వార్డును అన్ని విధాలుగా మింగేస్తున్నాడనే వాదన బలంగా వినబడుతుంది. భూవివాదాలను సృష్టించి, వాటిని తనకు అనుకూలంగా మల్చుకుంటూ సొమ్ము చేసుకుంటున్నాడు. స్థానిక ఎమ్మెల్యే పేరు వాడేసుకొని బహిరంగంగా రాజకీయ పబ్బపం గడిపేసుకుంటున్నాడు. అడిగే నాథుడు లేకపోవడంతో లేళ్ళ ఆగడాలకు హద్దులేకపోయింది.రియల్టర్‌గా లిక్కర్ కింగ్ గా సమాజానికి చీడపురుగులా మారిని లేళ్ళతీరుపై పార్టీ శ్రేణులలో, స్థానిక ప్రజలలో వ్యతిరేకత మొదలైందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. యమధర్మరాజు ఎం.ఏ. చిత్రంలో లాగా అధికారం, అవినీతి సామ్రాజ్యం కాపాడుకోవడంకోసం ఏకంగా కుటుంబ సభ్యులనే పక్కపార్టీకి తాకట్టు పెట్టిన వైనం లేళ్ల ఇంటికి ఫ్లేక్సీ పెట్టినట్లు అక్షరాల అతికినట్లుందని వాదన బలంగా వినబడుతుంది. ఉన్నది పోయింది..... ఉంచుకున్నది పోయిందన్న చందంగా లేళ్ళ రాజకీయం జీవితం సిబియన్ మిత్రమండలికే పరిమితం అయ్యిందన్న ప్రచారం జోరుగా సాగుతుంది. ఇలాంటి నీచ రాజకీయాలు నడిపిన వారికి పార్టీ ఏదైనా ప్రజలే మొఖంపై ఉమ్మి వేసి,సమాజానికి దూరం పెట్టాలని కొంతమంది రాజకీయ విశ్లేషకుఉల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీవిజయలక్ష్మీ అలంకరణలో ...

7వ పేజీ తరువాయి..

అమ్మవారికి 9రోజులు అలంకరించుటకు పట్టు చీరలు లక్కీ షాపింగ్ మాల్ ,సౌత్ ఇండియా షాపింగ్ మాల్, విశాఖపట్నం సమర్పించారు. నేటి శాఖాంబరి పూజల దాతలు ఓ నరేష్‌కుమార్ విశాఖ వారుగా సోమవారం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారు స్వర్ణకవచ ఆలంకరణలో గల శ్రీ అమ్మవారికి స్వర్ణపుష్పార్చన (108బంగారు పుష్పములతో) నిర్వహించబడును. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి కె శిరీష ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహాచలం ధర్మకర్తలు బి సత్యరూపవాణి, బి వెంకట రత్నం, ఏం ధనలత బి అనురాధ, ఎస్ సతీష్, వి.మారుతిప్రసాద్, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి, కె తిరుమలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 26 నుంచి వైసీపీ సామాజిక న్యాయ బస్సుయాత్ర

7వ పేజీ తరువాయి..

ఆదరించిందని వారి జీవన స్థితిగతులను మార్చిందని సుబ్బారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదరికం తగ్గుముఖం పట్టడానికి జగన్మోహన్‌రెడ్డి నవరత్న పథకాలే కారణమని ఆయన వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా చట్ట సభల్లో సీట్లు నుంచి స్థానిక ఎన్నికలు నామినేటెడ్ పోస్టుల వరకూ అన్నింటిలో ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీ లకు అధిక ప్రాధాన్యం కల్పిస్తూ సామాజిక న్యాయాన్ని సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందించారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 99శాతం అమలు చేశాం అంతేకాకుండా గడపగడపకు మన ప్రభుత్వం కారయక్రమలో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కార దిశగా కృషి చేస్తున్నామని సుబ్బారెడ్డి వెల్లడించారు. జగనన్న సురక్షలో అన్ని రకాల ధృవీకరణ పత్రాలు అందజేశామని జగనన్న ఆరోగ్య సురక్షతో గ్రామాల్లో ఉచితంగా మెడికల్ క్యాంపులు నిర్వహించి వారికి వైద్య సేవలందిస్తున్నామన్నారు.

### బస్సు యాత్ర వివరాలు..

ఈనెల 26వ తేదీ నుంచి జరగనున్న సామాజిక న్యాయ బస్సు యాత్ర వివరాలను సుబ్బారెడ్డి మీడియాకు తెలియజేశారు. ఈనెల 26న ఇచ్ఛాపురంలో యాత్ర ప్రారంభం అవుతుంది అని చెప్పారు. 27న మాడుగుల, 3న పలాస, 4న ఎస్.కోట 6న గాజువాక 7, ఆముదాల వలస, 8న సాలురు 9న అనకాపల్లిలో జరగనున్నట్లు వెల్లడించారు. ఈ యాత్రకు ఉత్తరంధ్ర మంత్రులతో పాటు పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గం లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు బహిరంగ సభలో నిర్వహించి వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకూ నాలుగున్నరేళ్ళ పాలనలో రాష్ట్రంలో జరిగిన సంక్షేమం అభివృద్ధి ప్రజలకు వివరిస్తూ గత టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, టీడీపీ ప్రజలను ఎలా మోసం చేసిందో ప్రజలకు వివరిస్తామని సుబ్బారెడ్డి చెప్పారు. రాష్ట్ర విద్య శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన వాగ్దానాలను పూర్తి స్థాయిలో అమలు జరిపి ఇప్పుడు ఎన్నికలకు ప్రజల ముందుకు వెళు_్తన్నామన్నారు. 175 నియోజకవర్గాలల్లో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజాహిత కార్యక్రమాల వివరాలను బస్ యాత్ర ద్వారా ప్రజలకు తెలియజేస్తామనిచెప్పారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నేటి వరకూ ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమాభివృద్ధి చేశారన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు ఆర్థిక పరిపుష్టి పెరిగింది. బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సచివలయం ద్వారా సాధ్యమైందని మంత్రి వివరించారు ఆర్బికే, వెల్నెస్‌సెంటర్లు నాడు నేడు ద్వారా విద్య ఆసుపత్రుల ఆధునికీకరణ, నూతన భవనాలు, మౌలిక సదుపాయాలు కల్పించింది యావత్ దేశమే ఏపీ వైపు చూస్తోంద ఇక్కడ సంక్షేమం అభివృద్ధి ను ఆదర్శంగా తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో 8వ తరగతి పిల్లలకు ఉచితంగా ట్యాబ్‌లు అందిస్తున్నామని దీనిపై పవన్‌కళ్యాణ్‌కు అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని వ్యాఖ్యనించారు. పవన్‌కళ్యాణ్ ఏదైనా అంశంపై మాట్లాడాలని అనుకుంటే దాని పూర్వావరాలు తెలుసుకుని మాట్లాడాలని కనీస అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదని మంత్రి బొత్స సత్యనారాయణ సూచించారు ఈ విషయంలో పవన్‌కళ్యాణ్ కు అవగాహన లేకుంటే తన దగ్గరకు ట్యూసన్‌కు వస్తే ప్రతీ అంశంపై పూర్తిగా శిక్షణ ఇస్తానని సలహా ఇచ్చారు. టీడీపీ జనసేనలు కలిపి అధికారం వస్తుందని కలలు కనడం తప్ప అది జగన్ సాగిస్తారని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆ డిసెంబర్ నాటికి వస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెప్పారు. దీని గురించి తన ప్రతే ్యంగా చెప్పాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. విశాఖ రైల్వే జోన్‌కు మద్దతుగా మా ప్రభుత్వం బీజేపీ చెప్పింది, విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ కావాలని పదేపదే కేంద్రాన్ని కోరామని దీనికి ఇప్పటికీ స్పందన కనిపించలేదని మా తరపున బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరిని మీరే అడగండి అంటూ మంత్రి మీడియా ప్రతినిధులను కోరారు. ఈకార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, ఎమ్మెల్యేలు, ధర్మాన కృష్ణదాస్, కె భాగ్యలక్ష్మి, అనకాలప్లి ఎంపీ భీశెట్టి సత్యవతి, చెల్లాన చంద్రశేఖర్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జె సుభద్ర, సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రవైద్య కళాశాల ..

విశాఖపట్నం అక్టోబర్ 22, ప్రభాతవార్త

ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పడి వందేళ్ళు అయిన సందర్భంగా నిర్వహించే వేడుకల ఏర్పాట్లను జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున ఆదివారం పరిశీలించారు. ఈనెల 27, 28, 29తేదీల్లో జరుగనున్న వేడుకలకు ముఖ్య అతిథిగా భారత ఉపరాష్ట్రపతి, కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఇతర ప్రముఖులు ఆంధ్ర ప్రభుత్వం వైద్య కళాశాలలో విదా ్యభ్యాసం చేసి ఉన్నత పదవుల్లో ఉన్నటువంటి పూర్వవిద్యార్థులు హాజరుకానున్నారు. ఈనేపధ్యంలో అక్కడ జరుగుతున్నటువంటి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.ఎ మల్లికార్జున నిర్వాహకులకు తగిన సూచనలు జారీ చేశారు.నిర్ణీత కాలంలో పనులను పూర్తి చేసి వేడుకల నిర్వహణనాటికి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కృషి చేసి పర్యటన విజయవంతం చేయాని చెప్పారు. ఆంధ్రవైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.జి బుచ్చిరాజు, కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. అశోక్‌కుమార్ తదితర వైద్యాధికారుల తో ఏర్పాట్లపై సమీక్షించారు. ఇప్పటివరకు జరిగిన పనుల గురించి ఆరా తీశారు. ఈకార్యక్రమం నిర్వహణకు సిబంధించిన షెడ్యూల్ ప్రణాళిక గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు జీవీఎంసీ కమిషనర్ ఆర్డిఓ ఆంధ్ర వైద్య కళాశాల కేజీహెచ్ వైద్యాదికారులు ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీలకు సాయంలో దేశంలో ఏపీ అగ్రస్థానం

7వ పేజీ తరువాయి..

లను ప్రభుత్వం అందించారని వెల్లడించారు. 2019 ఎన్నికల తర్వాత సీఎం అయిన జగన్, 2024 ఎన్నికల తర్వాత కూడా రెండోసారి సీఎం పదవి చేపడతారని ఎలాంటి సందేహం లేదని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలైన వెంటనే నీలం సంజీవరెడ్డి, మర్రి చెన్నారెడ్డి, ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలు రెండుసార్లు సీఎంలయ్యారన్నారు. అదే విధంగా నవ్యాంధ్రలో జగన్ సీఎం కానున్నారన్నారని ఆయన చెప్పారు. ఎన్టీఆర్ తర్వాత ఎన్నికలయ్యాక రెండుసార్లు అవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్ సీఎం ప్రమాణం చేసే అవకావం జననేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి లభించిందన్నారు.అయిదేళ్ల సీఎంగా పనిచే శక జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంతో రెండోసారి సీఎం ప్రమాణం చేయడం కూడా వైఎస్‌దే రికార్డు అన్నారు. 2014లో తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుతో సీఎం జగన్ అప్పటి అసెంబ్లీ ఎన్నికలయ్యాక అవతరిం చిన నవ్యాం ధ్రప్రదేశ్ మొదటి సీఎం అయ్యారన్నారు. కానీ 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయంతో రెండోసారి ఎన్నికల తర్వాత మరోసారి పదవి దక్కించుకోలేకపోయారని ఆయన గుర్తుచేశారు.

# గ్రాండ్ తంబోలా విజేతలు విజేతలు వీరే..

జగదాంబ, అక్టోబర్ 22, ప్రభాతవార్త

విజయదశమి (దసరా) ముందురోజు వైజాగ్ ఫిల్మ్‌నేజర్ కల్చరల్ సెంటర్‌లో గ్రాండ్ తంబోలా కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. దీనిలో బహుమతి విజేతలు 1.ఫ్రిజ్‌వర్ల్‌పూల్ హరీష్‌రెడ్డి (రూ.31,900)లు, 2.టివి 55 అంగుళాలు (70,000 రూపాయలు), 3 రెనాల్ట్ కార్ ట్రైబర్ విజేత 'సూర్యప్రకాష్', సాయంత్రం జరిగిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కాయల వెంకటరెడ్డి అండ్ క్లబ్ అడ్మినిస్ట్రేషన్ కమిటి చైర్మన్ కంతిపూడి వెంకటేశ్వరరావు , సంయుక్తకార్యదర్శి ఎన్‌ఆర్కె రెడ్డి కమిటి సభ్యులు మెహర్‌కుమార్, ఎంఎస్ఎన్ రాజు పాల్గొన్నారు. 400 మందికి పైగా క్లబ్ సభ్యులు పాల్గొంటున్నారని అధ్యక్షులు కాయల వెంకటరెడ్డి తెలిపారు.

## పశ్చిమ నియోజకవర్గంలో అక్కాచెల్లెళ్లతో మీ ఆనందన్న కార్యక్రమం

7వ పేజీ తరువాయి..

నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి ఆడారి ఆనంద్‌కుమార్‌ని వైయస్సార్సీపీ అభ్యర్థిగాప్రకటించడంతో మహిళల్లో నూతన ఉత్సాహం కలిగింది. మహిళలు నాయకులు, కార్యకర్తలు, ఒక్కసారిగా హర్షద్వానాలతో ఆడారి ఆనంద్‌కుమార్‌కి అభినందనలు తెలిపారు. ముందుగా వైవి సుబ్బారెడ్డి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆడారి ఆనంద్‌కుమార్‌తో కలిసి మహిళలకు ఆడారి ఆనంద్ కుమార్ ఆర్థిక సహాయంతో సమకూర్చిన విజయదశమి, దీపావళి కానుక కింద చీర, మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఆడారి ఆనంద్‌కుమార్ ఎమ్మెల్యేగా గెలిపించుకునే బాధ్యత మీ అందరిపై ఉందని అన్నారు. ఆనంద్‌కుమార్ గెలిపించుకుంటే అభివృద్ధి ఎలా ఉంటుందో మీకు చేసి చూపిస్తారని అన్నారు. ఇచ్చిన హామీలను వంద శాతం నరవేర్చిన ముఖ్య మంత్రి ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్‌రెడ్డి ని అభిప్రాయపడ్డారు. అమ్మ ఒడి పథకం ద్వారా తమ పిల్లలను ఉన్నత స్థాయిలో చూసుకునే అవకాశాల్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తల్లిదండ్రులు కల్పించారని అన్నారు. టిడిపి జనసేన మాటలను నమ్మవద్దని ఈసందర్భంగా ఆయన మహిళలకు కార్యకర్తలకు తెలియజేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతూ మనందరం సుఖంగా సంతోషంగా ఉంటామని తెలియజేశారు. విద్య వైద్య రంగంలో పెను మార్పులు తీసుకువచ్చిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఆయన కొనియాడారు. గడప ముందుకే వైద్య అందించాలని లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. అదే విధంగా మరల జగన్ ఎందుకు రావాలి అనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. అనంతరం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ నాకు తండ్రి లేని లోటు వైవి సుబ్బారెడ్డి ద్వారా లభించిందని అన్నారు. ఏ సమస్య ఉన్న ఆయన దృష్టికి తీసుకువెళ్తే అధికారులుతో మాట్లాడి లేదా ముఖ్యమంత్రి తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో నన్ను ఎమ్మెల్యేగా గలిపిస్తే విశాఖ వెస్ట్‌ని ది బెస్ట్‌గా చేసి చూపిస్తానని ప్రనజలకు హామీ ఇచ్చారు. గడపడగపకు ద్వారా నియోజకవర్గంలో ఇప్పటికే ఎన్నో సమస్యలు పరిష్కరిచండం జరిగిందనిఆయన తెలియజేశారు. ముఖ్యమంత్రి, వై వి సుబ్బారెడ్డి సర్వతో భవిష్యత్తులో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. గెలిచిన తర్వాత ఇంటికే పరిమితమైన నాయకులు కావాలో అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న నాయకులు కావాలో ఆలోచించుకోవాలని అన్నారు.ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ రమా, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు ఎస్ఏ రెహమాన్, జివిఎంసీ కోఆప్షన్ సభ్యులు బహరా భాస్కరరావు నియోజకవర్గంలోని వివిధ వార్డుల కార్పొరేటర్లు అధ్యక్షులు ఇన్చార్జిలు గృహ సారథులు, వాలంటీర్లు, డ్వాక్రా మహిళలు కన్వీనర్లు, వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రపంచ పోలియో దినోత్సవంపై మెగా పోలియో అవగాహన

జగదాంబ, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ప్రపంచ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని వైజాగ్‌లోని రోటరీక్లబ్‌లు సంయుక్తంగా వైజాగ్ బీచ్ రోడ్డులోని వైఎంసిఏ సమీపంలో మెగా పోలియో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాయి. ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యసభ ఎంపి జివిఎల్ నరసింహారావు రోటరీ ఇంటర్నేషనల్, స్థానిక క్లబ్‌లు పోలియో వ్యాధిని అక్షరాస్యంగా తరిమికొటేటందుకు చేస్తున్న కృషిని అభినందించారు. రోటరీజిల్లా 3023 పోలియో చైర్మన్ శోశన్‌ప్రకాష్ మాట్లాడుతూ కేవలం 2 కౌఇంటీలు అంటే పాకిస్తాన్ , ఆఫ్ఘనిస్తాన్‌లలో మాత్రమే ఇప్పటికీ పోలియో ఉందని, పోలియోను పూర్తిగా నిర్మూలించడానికి మన కృషిని కొనసాగించాలని అన్నారు. వివిధ రోటరీ క్లబ్‌ల నుండి 200 మంది రోటేరియన్లు ఈ కార్యక్రమంలో చేరారు. రోటరెక్టర్లు మరియు ఇంటరాక్టర్లుఫ్లాష్‌మాబ్‌లోని ఇతర డ్యాన్స్ క్లబ్‌లలో చేరారు. ప్రతి ఒక్కరిని మంత్రముగ్గులను చేసేలా ఎలక్ట్రిఫయి ్యంగ్ డ్యాన్స్ ప్రదర్శనలు ఇచ్చారు. యువ స్కేటర్లు రోటరీ మరియు ఎండ్ పోలియో జెండాలతో ఉత్సాహంగా స్కేటింగ్ చేసారు. విజయనగరం నుండి ఇన్స్పిరో స్కూల్‌జట్టు.ప్రిజం కళాశాల.సమతాకళాశాల, రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ వైజాగ్ డైమండ్స్, కోటరాక్ట్ క్లబ్‌ఆఫ్ వైజాగ్ రాయల్‌క్లాస్, గోపాలపట్నంలోని జంకార్ డ్యాన్స్ స్కూల్ అధ్భుతమైన ప్రదర్శన ఇచ్చాయి. గత జిల్లా గవర్నర్ సిహెచ్.రోటరీ 1985లో పిలిఫ్ఫీన్స్‌లో పోలియో వ్యాక్సినేషన్‌డ్రైవ్‌ను ప్రారంభించిందని, తర్వాత ప్రతి ఒక్క చినారికి పోలియో చుక్కలు వేయించేందుకు ప్రభుత్వాలతో అనుబంధం ఏర్పడిందని, ఆ ప్రయత్నాల కారణంగా 2014లో భారత్‌ను పోలియో రహిత దేశంగా ప్రకటించామని, అయితే మనం పోరాడుతూనే ఉన్నామని కిషోర్‌కుమార్ చెప్పారు. ప్రాణాంతక వైరస్.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గవర్నర్ రాజారెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి కెప్టెన్ కాళీప్రసాద్, జిల్లా ప్రాంతీయ పోలియో చైర్ రాంబాబు,జిల్లా మహిళా సభ్యత్వ ప్రోత్సాహక చైర్‌సత్యశ్రీ, అసిస్టెంట్ గవర్నర్లు అల్తాఫ్ బాబ్జాన్, సుధీర్, విశాఖపట్నం, అనకాపల్లికి చెందిన పలు క్లబ్‌ల అధ్యక్షులు,సభ్యులు పాల్గొన్నారు.

## పొగత్రాగడంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం

### -రాజ్యసభ సభ్యుడు జివిఎల్ నరసింహం


జగదాంబ, అక్టోబర్ 22, ప్రభాతవార్త




సిఆర్‌ఒ 24 రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతాల కార్యక్రమాలు చేస్తున్న సిఆర్‌ఒ సంస్థ ఈ రోజు విశాఖపట్నంలో బీచ్‌రోడ్డు వైఎంసిఏ జంక్షన్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు గొర్లెశ్రీనివాసనాయుడు ఆధ్వర్యంలో పబ్లిక్ ఎంగేజ్‌మెంట్ ప్రచారం. సిగ్నేచర్ క్యాంపెయిన్, వినియోగదారుల హెల్త్ అవేర్నెస్ లో భాగంగా పొగత్రాగటం మరియు నివారణ పొగత్రాగుట ఆరోగ్యానికి హానికరమని ప్లకార్డులు ప్రదర్శన చేస్తూ అవగాహన కల్పిస్తు ఎందుకు పొగతాగాలనిపిస్తుందో అన్న విషయంపై కమిటి సభ్యులు కలిసి సర్వేచేస్తూ కమిటి సభ్యుల కలిసి సర్వేచేస్తూ ప్రజల సలహాలు తీసుకుని సర్వే చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విచ్చేసిన గౌరవ పార్లమెంట్ సభ్యులు రాజ్యసభ జివిఎల్ నరసింహారావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ సిఆర్‌ఒ ఇటువంటి అవగాహన కార్యక్రమంచేయడం, శుభపరిణామమని కొనియాడారు. సినిమాలో ధుమపానం ఒక హీరోయిజం గా చూపిస్తున్నారని అన్నారు. ధూమపానం వదులుకున్న వారిని అభినందించి వారికి సర్టిఫికేట్లు పంపిణీ చేసారు. రాబోయే రోజులలో సిఆర్‌ఒ విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. జాతీయ అధ్యక్షులు నవీన్‌ప్రకాష్‌శర్మ మాట్లాడుతూ నెల రోజుల వ్యవధిలో ప్రచారం పది రాష్ట్రాలలోఈ ప్రచారం చేస్తున్నాం అని వెల్లడించారు. రాబోయే రోజులలో వినియోగదారుల ఆరోగ్యంపై భారతదేశం అంతటా ప్రచారంచేస్తామని అన్నారు.రా ష్ట్ర అధ్యక్షులు గొర్లెశ్రీనివాసనాయుడు మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు సహకారంతో ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో 26 జిల్లాల్లో వినియోగదారులకు విద్యా, హక్కుల, ఆరోగ్యంపై ప్రచారం చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి డా.మూలవెంకటరావు మాట్లాడుతూ డబ్బులు ఖర్చుచేసి సిగరెట్ ఎందుకు తాగుతున్నారనే విషయంపై సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు నవీన్‌శర్మ, రాజుష్ట అధ్యక్షుడు గొర్లె శ్రీనివాసనాయుడు, జాతీయ కార్యదర్శి డా.మూల వెంకటరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.చంద్రశేఖర్, శ్రీధర్, లోగిశా గణేశ్, పల్లిశ్రీనివాసునాయుడు, బిసినాయకులు ఆడారికిషోర్‌కుమార్,విశాఖపట్నం ఇన్నర్‌వీల్‌క్లబ్ ప్రెసిడెంట్ రాజకుమారి, ప్రెసిడెంట్ కాంట్రాక్ట్ లెక్చరర్లు అసోసియేషన్ రౌతు గోపి, ఉత్తరాంధ్ర విద్యార్థి చైర్మన్ సుంకరరమణ, మహిళా నాయకురాలు కేదారి లక్ష్మి, ఇక్బాల్, జుగల్‌కిషోర్, రాజ, వేణుగోపాల్,సత్యనారాయణ,అమిత్ తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామం నందు దసరా ఉత్సవాలు


పీఎం పాలెం, అక్టోబర్ 22, ప్రభాతవార్త



శిల్పారామం, విశాఖపట్నం నందు దసరా ఉత్సవాలు సందర్భంగా నిర్వహించు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం జోష్ డాన్స్ అకాడమీ విశాఖపట్నం వారిచే ప్రత్యేక శాస్త్రీయ, జానపద నృత్యాలు నిర్వహించబడ్డాయని శిల్పారామం పరిపాలనాధికారి టి.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.

## శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు

విశాఖపట్నం అక్టోబర్ 22, ప్రభాతవార్త



శ్రీకరక చెట్టు పోల మాంబ అమ్మవారి దేవస్థానంలో అత్యంత వైభవంగా శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు భాగంగా ధర్మప్రచార వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సన్నిధిలో వేంచేసి ఉన్న పోల మాంబ కుంచు మాంబ, నిలమాంబ అమ్మవార్లకు ఉత్సవమూర్తికి ఉపాలయాల్లో ఉన్న అమ్మవార్లకు శ్రీ దుర్గాదేవి కి ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు జరిపి చండీ హోమాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం నృత్యభారతి డాన్స్ అకాడమి నాట్య గురువు వి మౌనిక శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య అంశాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఆలయ ఈవో కె గాయిత్రి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ ట్రస్ట్ బోర్డు సభ్యులు మంగరాజు ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభిరామ్ భవాని ఆధ్వర్యంలో మహాఅన్నసమారాధన



ఆరిలోవ, అక్టోబర్ 22, ప్రభాతవార్త

దసరా నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా స్థానిక 12వ వార్డు ఈశ్వరదేవినగర్, సాలిపేటలో అమ్మ వారి ఉపశాకలు, అమ్మవారి పీఠాధిపతి అభిరామ్ గురుభవాని ఆధ్వర్యంలో ఆదివారం మహాఅన్నస మారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామ కృష్ణబాబు హాజరై ఆయన చేతులు మీదుగా అన్నదానం ప్రారంభించారు. అమ్మవారి ప్రసాదం స్వీకరిం చేందుకు చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యుధిష్టర్ చిత్రం పోస్టర్ టీజర్ ఆవిష్కరణ

విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త




యుధిష్టర్ చిత్రం పోస్టర్ టీజర్ ప్రారంబోత్వం ఆదివారం సాయంత్రం పౌరగం థ్రాలయం లో జరిగింది. జె కె క్రియేషన్స్ నూతన తారాగణంతో తొలి బ్యానర్‌గా స్థానికులతో నిర్మించిన ఈ చిత్ర పోస్టర్ను ఏపీ మూవీ ఆర్టిస్ట అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు దాడి సత్యనారాయణ సోషల్‌మీడియా స్టేట్ చైర్మన్ సన్‌మూర్తి ముఖ్య అతిధులుగా హాజరై ఆవిష్కరించారు. ఆంధ్రబ్యాంకు విశ్రాంత మేనేజర్ ఎం వి సుబ్రహ్మణం ఎస్ ఓ ఎస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రవీంద్ర, నటులు సత్యప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని టీజర్ ను ప్రారంభించారు. ఈచిత్రం యశ్వంత్ గొలుసుల దర్శకత్వం లో కందుకూరి ప్రేమకుమార్ నిర్మాతగా హరీష్‌బాబు ముక్కార కోప్రొడ్యూసర్ గా రూపుద్ధికున్న ఈచిత్రం పోస్ట ప్రొడక్షన్ పూర్తి చేసుకొని త్వరలోనే విడుదలకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఈసందర్భంగా ముఖ్య అతిధిగా దాడి సత్యనారాయణ మాట్లాడుతూ మొట్టమొదటి చిత్రంగా తీసిన యుధిష్టర్ చిత్రం ఇటు వెండి తెరపైనా అటు ఓటిటిలోను విజయం సాధించే విధంగా ఉంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. మరో ముఖ్య అతిధిగా సన్‌మూర్తి మాట్లాడుతూ టీజర్ ను చూడడం ద్వారా చిత్రం ఎంత విజయవంతం అవుతుందనే విషయాన్ని అంచనా వేయవచ్చునని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సుబ్రహ్మణ్యం రవీంద్ర, సాంకేతిక నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రప్రభుత్వం దేవాదాయ ధర్మదాయ శాఖ

# పతిష్టాత్మకంగా ధర్మప్రచార వారోత్సవాలు

విశాఖపట్నం అక్టోబర్ 22, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము దేవాదాయ ధర్మదాయ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ధర మ్మప్రచార వారోత్స వాలు విశాఖ టౌన్ కొత్త రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ జగన్నాధ స్వామి వారి దేవాలయంలో ఆదివారం నుంచి ఈనెల 28వరకు జరుగును ఈసందర్భంగా ధర్మప్రచార వారోత్స వాలని దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం కలగ మురళీకృష్ణ చే భాగవత పురాణ ప్రవచనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిసనర్ కె శిరీష, ఆలయ కార్య నిర్వహణాధికారి టి రాజగోపాల్‌రెడ్డి, ఆలయ చైర్మన్ మారోజు శ్రీనివాస్, ధర్మకర్తల మండలి సభ్యులు కంటుముచ్చు సాగర్ వాకాడ రాధ, సూరిని రాము కంచర్ల రవి కొండా జ్యోతి ధనాల రాంబాబు శీల ప్రసాద్, ఎక్స్ ఆఫిషియో సభ్యులు జగన్నాధచార్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్‌కోలనీలో అమ్మవారి లక్షకుంకుమార్చనపూజ

నక్కపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



నక్కపల్లి టీచర్సు కోలనీలో ఆది వారం దసరా నవరాత్రి మహోత్స వాలలో భాగంగా అమ్మవారి లక్షకుంకు మార్చన పూజలను ఘనం గా నిర్వహిం చారు. శ్రీపాదప్రసాద్ ఆధ్వ ర్యంలో జరిగిన ఈపూజాకార్య క్రమంలో అధికసంఖ్య లో భవానీలు మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ సోమలింగేశ్వరస్వామి దేవస్థానంలో కొబ్బరి చెక్కలు, తలనీలాలుకు బహిరంగ వేలం

విశాఖపట్నం అక్టోబర్ 22, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం సోమనాధపురం (లింగాల తిరుగుడు) గ్రామములో వేంచేసియున్న సోమలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు కార్తీకమాసం సందర్భంగా 14వ తారీఖు నుంచి డిసెంబర్ 12 వరకు (29రోజులు) భక్తులు సమర్పించిన కొబ్బరి చెక్కలు, తలనీలాలు ప్రోగు చేసుకొని తీసుకొనుపోవు హక్కునకు తేదీ 26అక్టోబర్ 2023 ఉదయం 10గంటలకు దేవస్థానం ఆఫీసు వద్ద టెండరు కమ్ బహిరంగ వేలంపాట జరుపబడును ఆశక్తి గల వారు కొబ్బరి చెక్కల పాటకు ప్రధమ ధరావత్తుగా రూ. 5వేలరూపాయలు తలనీలాలు పాటకు ప్రధమ ధారవత్తుగా రూ. 1000/- లు చెల్లించి పాటలో పాల్గొనవలెను పాట ముగిసిన వెంటనే హెచ్చుపాటదారు 1/2 వంతు పైకం చెల్లించవలెను మిగిలిన సొమ్ము 2వ కార్తీక సోమవారం నాడు చెల్లించవలెను పాటకాలమందు ఆధార్ కార్డు జెరాక్సు ఇవ్వవలెను సదరు విషయమును తమ పత్రిక నందు న్యూస్‌గా ప్రచరించాలని దేవాలయం సబ్బవరం కార్యనిర్వహణాధికారి కె ఆదినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎక్సెనెక్ట్ టిఎం ఫీచర్స్‌తో నూతన టివిఎస్ జూపిటర్125 విడుదల

జగదాంబ,అక్టోబర్ 22, ప్రభాతవార్త

ప్రపంచం లోనే ప్రఖ్యాత ద్విచక్రవాహనాల త్రీవీలర్ల తయారీదారు అయిన టివిఎస్ మోటార్ కంపెనీ, స్మార్ట్ ఎక్సెనెక్ట్ టిఎం ఫీచర్స్‌తో కొత్త టివిఎస్ జూపిటర్ 125ను విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ విభాగంలో అత్యున్నత సాంకేతికతతో, ఇది అధునాతన కనెక్ట్‌చేయబడిన ఫీచర్‌లతో వస్తుందని టివిఎస్ మోటార్ కంపెనీ-కమ్యూటర్స్, కార్పొరేట్ బ్రాండ్ అండ్ డీలర్ ట్రాన్స్‌ఫార్మేషన్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ అనిరుద్ధహాల్దార్ అన్నారు. ఇది అత్యాధునికనెక్ట్ చేయబడిన ఫీచర్‌లతో రావటంతో పాటుగా తమ కనెక్టెడ్ కస్టమర్‌ల కోసం ఈ శ్రేణిలో మొట్టమొదటి ఫీచర్‌లతో సెగ్మెంట్‌లో కొత్త బెంచ్‌మార్క్‌ను రూపొందించడానికి నిర్దేశించబడిందన్నారు. నూతన స్మార్ట్ ఎక్సొనెక్ట్ టీం వేయిరంట్‌లో ఎలిగెంట్ రెడ్‌మ్యాటీ కాపర్ బ్రాంజ్ అనే రెండు రంగులలో ఈ స్కూటర్ వస్తుందన్నారు. ఇది ఉన్నతమైన రైడింగ్ అనుభవం కోసం అధునాతన ఫీచర్‌ల శ్రేణిని కూడా కలిగి ఉందన్నారు.


వార్త రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో మునగపాక, అచ్చుతాపురం, అనకాపల్లి టౌన్, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె.కోటపాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

– 35 ఏళ్ళ లోపు వయస్సు
– స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ
– ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 05-10-2023 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
ఎన్‌ఆర్‌ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993


# కల్వర్టులకు మరమత్తులు చేయకుంటె రహదారి సౌకర్యం కష్టమే

## రెండేళ్ళ క్రితమే వెలుగులోకి తెచ్చిన వార్త

## సగం కూలీపోయిన కల్వర్టు స్లాబు

చింతూరు అక్టోబర్ 22 ప్రభాతవార్త



ఆ రహదారిలో కల్వర్టులకు మరమత్తులు చేయకుంటె ఆ గ్రామాలకు రహదారి సౌకర్యం ఆగమ్య గోచరమే. చింతూరు మండలం గూడూరు, కొత్తపల్లి,దేవరపల్లి, నేలకోట,వేములరాయి గ్రామాలను కలుపుతూ గొర్లగూడెం నుండి దాదాపు 20 సంవత్సరాల క్రితం పియంజియస్‌వై క్రింద దట్టమైన అడవిలో నుండి సింగిల్ రోడ్డు బిటి,అక్కడక్కడ అవసరాలను బట్టి కొండలపై నుంచి వచ్చే వరదకు రోడ్డు కోతకు గురికాకుండా సిసిరోడ్డు వేసి చిన్న చిన్న వాగులు,సేలయేర్లకు పైపులైన్లు వేసి చిన్నపాటి వంతెనలు,కల్వర్టులు నిర్మించారు.కలక్రమేగా అడవుల్లో భూమికోతకు గురికావటం,భారీ వర్షాలకు వాగుల్లోకి,వంకల్లోలకి పడిపోయిన చెట్లు కొట్టుకోని వచ్చి కల్వర్టు పైపులకు అడ్డుపడి వాటిలో నుండి వెళ్ళావలసిన వరదనీరు వెళ్ళలేక దిశమార్చుకోవటం,లేదా కల్వర్టు పై నుండి పారటంతో చాలాచోట్ల కల్వర్టులు కోతకు గురైనాయి.అందులో చాలా పెద్ద కల్వర్టు గత రెండు సంవత్సరాల క్రితం చెట్లు పడిపోయి వరదనీరు దిశమార్చుకోని కల్వర్టు మొత్తం కోతకు గురై కల్వర్టుపైన పోసిన సిసిరోడ్డు క్రింద భాగంలో సగం వరకు మట్టి కొట్టుకోని పోయింది.దాంతో భారీ వాహనాలు వెళ్ళితె ప్రమాదం జరగవచ్చని,అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని 2021 ఆగష్టులో ప్రభాతవార్త దీనిపై కథనం ప్రచురించింది.చర్యలు తీసుకుంటామని చెప్పిన అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు.ప్రస్తుతం ఆ కల్వర్టు పై ఉన్న సిసి రోడ్డు మీదుగా ప్రొక్లెయిన్ వెళ్తం డగా కూలిపోయింది.అదృష్టం బాగుండి ఎవరికి ఏమి కాలేదు.ఇప్పుడు సగం మాత్రమే మిగిలింది.దీనికి తక్షణం మనమత్తులు చేయకుంటె వచ్చే వర్షాకాలంలో ఉన్నది కాస్త కొట్టుకొని పోవటం ఖాయం.దాంతో సుమారు ఆరుగ్రామాలకు రహదారి సౌకర్యం కష్టకాలమే అవుతుంది.దీనితో పాటు గూడూరు సమీపం లో పాలవాగుపై ఉన్న చప్టా క్రింద భాగం మొత్తం మట్టికొట్టుకొని పోయి నేడో రేపో కూలిపోయేలా ఉంది.ఇప్పటికైనా అధికారులు తక్షణం స్పందించి మరమత్తులకు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ప్రభాతావార్త కోరుకుంటూ ఈ కథనం.

# దుర్గాదేవి అవతారంలో పూజలను అందుకున్న అమ్మవారు

రాజవొమ్మంగి, అక్టోబరు 22, ప్రభాతవార్త



విజయదశమి సందర్భంగా అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోగ్రామ గ్రామాన దేవీశరన్నవరాత్రులు పూజలను చేస్తున్నారు. ఆదివారం అమ్మవారిని దురాదేవి అలంకారంలో భక్తులు పూజలను చేసారు. ఎరుపు రంగు చీర, ఎర్రటిపూలతో అమ్మవారు దర్శనమిచ్చారు. పులిహోర, కట్టుపొంగలి, పూర్ణబూరెలను నైవేద్యంగా పెట్టారు. ఈరోజున మహిసాసుర మర్ధినిగా కూడా అమ్మవారిని పూజిస్తారు. మహిసారుడు అనే రాక్షసురుడిని అమ్మవారు సంహరించారని వేదపండితులు అంటున్నారు. ఈరోజున ఎరుపురంగు చీరలను పేదలకు దానం చేస్తే మంచిదని, అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజించినవారు శత్రువులపై విజయం సాదిస్తారని పండితులు ఉవాచ. మండలంలో అన్ని గ్రామాల్లో పూజలు, భజనా కార్యక్రమాలు జరుగుతున్నాయి.

# రాజవొమ్మంగిలో పోలీసు అమరవీరుల వారోత్సవలు



రాజవొమ్మంగి, అక్టోబరు 22, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలకేంద్రంలో సిఐ షేక్ బాజీలాల్, ఎస్‌హెచ్‌ఓ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ ఆద్వర్యంలో రాజవొమ్మంగి, జెడ్డంగి పోలీస్‌స్టేషన్లకు చెందిన పోలీసులు సంయుక్తంగా పోలీసు అమరవీరుల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజవొమ్మంగి గ్రామ వీధులు గుండా పోలీసులు ర్యాలీని చేసారు. అల్లూరి జంక్షన్ వద్ద మానవహారాన్ని చేసి పోలీసు అమరవీరులకు నివాళులను అర్పించారు. ఈకార్యక్రమంలో సిఐ షేక్ బాజీలాల్, ఎస్.హెచ్.ఓ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, రాజవొమ్మంగి అడిషినల్ ఎస్ఐ జాన్‌కుమార్, జెడ్డంగి అడిసినల్ ఎస్ఐ యం.యస్.యన్.రాజు, రెండు పోలీస్‌స్టేషన్ల సిబ్బంది, ఎపియస్‌పి సిబ్బంది పాల్గొన్నారు.

# పిడతమామిడిలో అగ్నిప్రమాదం-దగ్ధమైన పూరిల్లు

## సర్వంకాలిబూడిదై కట్టుబట్టలతో మిగిలిన కుటుంబం

కొయ్యూరు, అక్టోబర్21, ప్రభాతవార్త



పిడతమామిడి గ్రామంలో జరిగిన ఓ అగ్నిప్రమాదంలో గ్రామానికిచెందిన పిడతమామిడి గ్రామంలో జరిగిన ఓ అగ్నిప్రమాదంలో గ్రామానికిచెందిన సుర్ల బాలకృష్ణకు చెందిన పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ అగ్రిప్రమా దంలో ఇంట్లోని గృహోపకరణసామాగ్రితోపాటు పట్టా దారుపాసుపుస్తకాలు, వివిధ విద్యాభ్యాస ధృవపత్రాలు, ఆధార్,రేషన్ తదితర ధృవీకరణకార్డులు, రూ.18వేల నగదు, కొన్ని బంగారు ఆభరణాలు, బట్టలు, బియ్యం తదితర సామాగ్రి కాలిబూడిదైపోవడంతో కుటుంబయజమాని సుర్లబాలకృష్ణ, భార్య వెంకటలక్ష్మి, ముగ్గరు కుమారులు కట్టుబట్టలతో మిగిలారు. గ్రామస్థులు కలుగజేసుకుని మంటలను అదుపుచేయకపోతే గ్రామంలోని మరికొన్ని పూరిళ్లు అగ్నికి ఆహుతైఉండేవని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ అగ్నిప్రమాదానికి గలకారణాలు స్పష్టంగా తెలియరాలేదు. కాగా ఈ అగ్నిప్రమాదంలో పూర్తినిరాశ్రయులుగా మారిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితకుటుంబం వేడుకుంటోంది.

# బాధితకుటుంబాన్ని ఆదుకున్న 'చేయూతవారియర్స్‌ట్రస్టు'

## హెల్పింగ్‌హ్యాండ్స్ చొరవతో నిత్యావసరసరుకులు అందజేత




కొయ్యూరు, అక్టోబర్22, ప్రభాతవార్త

రోడ్డుప్రమాదంలో కుటుంబయజమాని మృతిచెందడంతో దిక్కుతోచని స్తితిలో ఉన్న బాధితకుటుంబాన్ని చింతపల్లి చేయూ త వారియర్స్ ట్రస్టు తనవంతుగా ఆదుకునే ప్రయత్నం చేసిన సంఘటనిది. మండలంలోని చిట్టింపాడు పంచాయితీ, గోపవరం గ్రామానికి చెందిన సెగ్గెరమణబాబు ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే కుటుంబయజమాని మృతితో భార్య, ముగ్గురుపిల్లలు దిక్కుతోచని స్తితిలో ఉండటంతో ఈ విషయాన్ని హెల్పింగ్‌హ్యాండ్స్ అధ్యక్షుడు టి.మల్లేసు ద్వారా తెలుసుకున్న చింతపల్లికి చెందిన చేయూత వారియర్స్‌ట్రస్టు చైర్మన్ దూనబోయిన రమణ, మరియు సభ్యులు ఆదివారం గోపవరంగ్రామంవెళ్లి బాధితకుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చి నెలకు సరిపడా నిత్యావసరసరుకులు అందజేసారు. ఈ సంధర్భంగా హెల్పింగ్‌హ్యాండ్స్ అధ్యక్షులు టి.మల్లేసు మాట్లాడుతూ- ఎవరికైనా ఆపద కలిగిందంటే చాలు తెలుసుకుని తనవంతు సాయమందిస్తూ సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న చేయూతవారియర్స్‌ట్రస్టు చైర్మన్ రమణ ఏజన్సీలో మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చేయూతవారియర్స్‌టీం సభ్యులు ఈరెల్లిరాజేష్, ఇందుగశేఖర్, ఇమంది మోదగిరి, కిముడుభాస్కర్, రమేష్, నానాజీ, లోవరాజు అలాగే గ్రామపెద్దలు పెట్లగాంధీ, బొజ్జనదొర, సెగ్గెజగ్గారావు,పొల్లుదొర, పాడిచిన్నా, పోతురాజు, రమణబాబు, కొండబాబు, రాంబాబు, శేషు, పలువురు యువత పాల్గొన్నారు.

# గ్రామానికి కమ్యూనిటిభవనం మంజూరుచేయండి!

## అరకుఎంపి గొడ్డేటిమాధవికి పిడతమామిడిగ్రామస్థుల వినతి

కొయ్యూరు, అక్టోబర్22, ప్రభాతవార్త



తమ గ్రామానికి కమ్యూనిటిభవనం మంజూరుచేయాలని అరకుఎంపి గొడ్డేటిమాధవికి మండలంలోని మర్రివాడ పంచాయితీ, పిడతమామిడి గ్రామస్థులు వినతినందించారు. గ్రామంలో కమ్యూని టిభవనం లేకపోవడంతో గ్రామంలో సామాజికహితమైన కార్యక్రమాలు, సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు, అలాగే శుభాశుభకార్యక్రమాలకు ఒక వేదికలేక ఇబ్బందులు పడుతున్నామని, కావున తమ గ్రామానికి కమ్యూనిటిభవనం మంజూరుచేసి తమ గ్రామానికి ఆ సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు సుర్లసింహాద్రి, సుర్ల గణపతి, సుర్లవెంకన్నదొర,సుర్ల పెదసోమరాజు, సుర్లమల్లేసు తదితరులు వేడుకుంటున్నారు.

# ఇరడాపల్లి దుర్గమ్మదేవికి అరకిలో వెండి కిరీటం బహుకరణ

పాడేరు,అక్టోబర్ 22,ప్రభాతవార్త:



1997 సంవత్సరం చింతపల్లి మండలం లోతుగెడ్డ వద్ద మందుపా తర పేలిన ఘటనలో కానిస్టేబుల్ కిముడు అప్పన్నదొర మృతి చెందగా 2021 సంవత్సరంలో కరోనా సోకి కిముడు గుణప్రసాద్ మృత్యువాతకు గురయ్యారు.దీంతో వీరిద్దరి జ్ఞాపకార్ధం కుటుంబ సభ్యరాలు కిముడు కిముడు నారాయణమ్మ పాడేరు మండలం ఇరడాపల్లి గ్రామంలో వెలసిన శ్రీ దుర్గాదేవి అమ్మవారికి అరకిలో వెండితో కిరీటం తయారు చేయించి ఆలయ కమిటీ సభ్యులకు ఆదివారం గ్రామస్తులు,వారి కుటుంబ సభ్యులు సమక్షంతో అందజేసారు.ఇరడాపల్లి గ్రామానికి చెందిన కానిస్టేబుల్ కిముడు అప్పన్నదొర,వారి కుమారుడు కిముడు గుణ ప్రసాద్ జ్ఞా పకార్థం దుర్గమ్మ కు వెండికిరీటం బహుకరించాలని మ్రొక్కు కోవడంతో విజయదశమి దసరా పండుగ సందర్భంగా వెండికిరీటాన్ని ఆలయ కమిటీకి అందజేయడం జరిగిందని కిముడు నారాయణమ్మ స్థానిక విలేకరులకు తెలియజేసారు. ఈకిరీటం సమర్పించిన కార్యక్రమంలో ఇరడాపల్లి గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్ని గుండానికి విరాళం అందజేసిన ఎంవీఆర్ తనయుడు

అనకాపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



అనకాపల్లి స్థానిక నర్సింగరావుపేట శ్రీ దుర్గాసాయి గణపతి దేవాలయం ఆద్వర్యంలో సోమవారం జరగబోయే అగ్నిగుండానికి ఎం వి ఆర్ విరాళం ము త్యాల సతీష్ బాబు చేతలు మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో సంజీవ్ బాబు, టీం సభ్యులు పాల్గొన్నారు.

# గోడ కూల్చివేత ఘటన ను ఖండించిన ప్రజాప్రస్థానం పార్టీ నాయకులు



విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలోగల 19వ వార్డులో జాలారిపేట పరిధిలో సముద్రానికి దగ్గరగా ఉన్నటువంటి రెండు దేవాలయాలకు వెళ్ళే భక్తుల సౌకర్యం కోసం 19వ వార్డు ప్రజాప్రస్థానం పార్టీ అధ్యక్షులు బాలు అభ్యర్ధన మేరకు ప్రజా ప్రస్థానం పార్టీ వ్యవస్థాపకులు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తొట ముకుంద్ నిర్మిస్తున్న గోడ ను కూల్చివేయడం దారుణం అని దీనిని ప్రజా ప్రస్తావనం పార్టీ తరుపున తోట ముకుంద్ తీవ్రంగా ఖండించారు. సంఘటన వివరాల్లోకి వెళితే స్థానిక జాలర్లు మత్య్సకారులు దేవాలయాలకు వెళ్ళేందుకు కాలువపై మెట్లు సహాయంతో గోడ నిర్మాణం చేసి రాంప్ వేసి భక్తులకు ఇబ్బంది కలగకుండా చూస్తామని హామీ ఇచ్చిన హామీ మేరకు శనివారం నాడు స్థానిక జాలర్లు, మత్య్సకారులతో కలిసి తోట ముకుంద్ తన సొంత నిధులతో నిర్మాణ పనులను చేపట్టారు.గుర్తు తెలియని వ్యక్తులు ఆ గోడ నిర్మాణాన్ని ధ్వంసం చేశారని స్థానికుల సహాయంతో తెలుసుకున్న తోట ముకుంద్ తక్షణమే సంఘటన స్థలం వద్దకు వెళ్లి జరిగిన సంఘటనను చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులకు పోలీస్ శాఖ వారికి ఫిర్యాదు చేస్తామని పేద ప్రజలకు సహాయం చేస్తుంటే కొందరు చూడలేకపోతున్నారని తక్షణమే బుద్ధి చెప్పాలని అన్నారు. ఈసందర్భంగా స్థానిక మత్య్సకారులు జరిగిన సంఘటనపై మండిపడ్డారు. ఈకార్యక్రమంలో మత్య్సకారులు, జాలర్లు, మహిళలు, ప్రజా ప్రస్థానం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మప్రచార వారోత్సవాలులో పాల్గొన్న కె కె రాజు

విశాఖపట్నం అక్టోబర్ 22, ప్రభాతవార్త



మనసంస్కృతి సంద్రాయాలపై ప్రజలలో భక్తిని ధరా మ్మచరణ పట్ల అనురక్తిని పెంపొం దించే సదుద్ధే శంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభు త్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభు త్వం ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్మప్ర చార వారోత్స వాలులో భాగంగా ఆదివారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 49వ వార్డు ఎన్‌జీజీఓ ఎస్ కోలని శ్రీ వైభవ వెంకటేశ్వరస్వామి వారి దివ్యక్షేత్రంలో జరిగిన ధర మ్మప్రచార వారోతవం లులో పాల్గొన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ముందుగా శ్రీ వైభవ వెంటకటేశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకు న్నారు. ఈకార్యక్రమం లో డిప్యూ టీ ఫ్లోర్ లీడర్ మండల పార్టీ అధ్యక్షు లు అల్లు శంక రరావు, ఈవో ప్రసాద్, సబ్బవరపు శ్రీను, కిషోర్ శంకర్ చైతనయ, ఎన్‌జీజీఓఎస్ కోలని అసోసియేషన్ పెద్దలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కొమరం భీమ్ 122వ జయంతి



జగదాంబ, అక్టోబర్ 22, ప్రభాతవార్త

గిరిజన యోధుడు జల్-జంగిల్-జబీర్ ఫైటర్ 'కొమరం భీమ్' 122వ జయంతి ఉత్సవాన్ని పెదగంట్యాడ జంక్షన్లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉపాసక బోరా వేణుగోపాల్ గౌతమ్,రా ష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, సీనియర్ దళిత నాయకులు టేకేటి పెంటయ్య, మరిడిపూడి పరదేశి, ములకపల్లి చిన్నారావు, గంట్యాడ గోవిందరావు, కొర్మాటి అన్నవరమ్ పెయ్యిల సిద్ధార్థ, గంట్యాడ పైడికొండ ,జి.అప్పారావు తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

# పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్త జనం



పాడేరు,అక్టోబర్ 22,ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారిని దర్శించు కోవడానికి వివిద ప్రాంతాల నుంచి భవానీ భక్తులు,మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో రావడంతో అమ్మవారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది.శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దరి శ్ంచుకోవడానికి భక్తులు ఆదివారం ఉదయం నుంచే బారులు తీరారు.దీంతో ఆలయం లోపట బయట భక్తులతో రద్దీగా మారింది.భవానీ మాల వేసిన స్వాములు అమ్మవారి దర్శనానికి రావడంతో ఆలయం అంతా కిటకిటలాడింది.అమ్మవారిని దర్శించు కోవడానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఉచితంగా ప్రసాదాన్ని పంపిణీ చేసారు.దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు పర్యవేక్షణలో సభ్యులు కొట్టగుల్లి రామారావు భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించారు.







## సాక్షాత్తూ దుర్గాదేవిగా చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు
### అమ్మవారిని దర్శించుకున్న పి.ఎం.పాలెం పోలీసు సిఐ వై.రామకృష్ణ, ట్రాఫిక్ సిఐ వెంకటరావు



పీఎం పాలెం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవములు ఎనిమిదవ రోజు శోభకృత్ నామ సంవత్సరం ఆశ్వయుజ శుద్ధ అష్టమి సందర్భంగా అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి, ముందుగా అమ్మవారి విరాట్‌కు పంచామృత సుగంధ ద్రవ్యాలు అభిషేకం, జలాభిషేకములు నిర్వహించారు. అనంతరం ఈరోజు అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించడం జరిగింది. అనంతరం లక్ష తులసి పత్రి పూజా సహస్ర కుంకుమార్చనలు నీరాజన మంత్రపుష్పం ప్రసాదాలు వితరణ మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. సూర్య నమస్కారాలు, ఖడ్గ మాలా హోమం, నీరాజన మంత్రపుష్పం, మొదలగు కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, హరిప్రసాద్ శర్మ, మూర్తి శర్మ తదితరులు నిర్వహించారు. చంద్రంపాలెం వాస్తవ్యులు సగురుపిల్లి తమ్మయ్య కుమారుడు అప్పారావు కుమారులు సగురుపిల్లి రామారావు, కనకరత్నం ఆర్థిక సహాయంతో ఆలయంలో ప్రసాదాలు ఏర్పాటు చేసి భక్తులకు పంపిణీ చేసారు. సాయంత్రం కుంకుమార్చనలు నీరాజన మంత్రపుష్పం, పురాణ ఇతిహాసముల నుండి స్వస్తులు మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. ఈరోజు పి.ఎం.పాలెం పోలీసు సిఐ వై రామకృష్ణ, ట్రాఫిక్ సిఐ వెంకటరావు, సిఐడి సిఐ రమణమూర్తి తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఆలయానికి విచ్చేయు అతిధులను శాలువాలతో సత్కరించి అమ్మవారి చిత్రపటం ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఆలయ ధర్మకర్త పిల్లా చంద్రశేఖర్, కమిటీ ప్రతినిధులు పిల్లా సూరిబాబు, ఎస్.ఎన్.మూర్తి, పి.వి.జి.అప్పారావు, నాగోతి తాతారావు, పిల్లా శ్రీనివాసరావు, దుక్కవరం, పిల్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, గూడేల రాజు, పిల్లా సన్యాసిరావు, పొట్నూరి హరికృష్ణ, దుర్గాశి సోంబాబు, యస్.ఆర్.బాబు, కేశనకుర్తి అప్పారావు, పిల్లా రమణ, పిల్లా రాజు, నాగోతి అప్పలరాజు, పిల్లా శ్రీను, బోగవిల్లి రాము చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిల్లా శ్రీనివాసరావు, పీస రామారావు, బి.సత్యన్నారాయణ, జగుపిల్లి నాని, పిల్లా సత్యన్నారా యణ, బోగవిల్లి నాని సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు ఆలయ ముఖ్య సభ్యులు పిల్లా పోతరాజు, జగుపిల్లి అప్పారావు, పిల్లా వెంకటరమణ, పిల్లా అప్పన్న, పోతిన వెంకట రమణ, గరె రామారావు, పిల్లా లక్ష్మణ పాత్రుడు, మరుపిల్లి బుల్లిబాబు, యస్.రమేష్, సతీష్, ఎస్.శ్రీను, పిల్లా శ్రీను, కనకరావు, పి.రాంబాబు, అమ్మవారి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయదుర్గాదేవి ఆలయంలో మహా అన్నసమారాధన
### బారులు తీరిన భక్త జనం -అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

పీఎం పాలెం, అక్టోబర్ 22, ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ విజయదుర్గాదేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగు తున్నాయి. వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తున్న శ్రీ విజయదుర్గా ఎనిమిదవ రోజు శ్రీ దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బారావు, లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో ప్రధానార్చకులు శ్రీకాంత్ శర్మ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ముందుగా అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్య జలాభిషేకములు, విశేష అలంకరణ, అమ్మవారి అవతార హోమము, సహస్ర కుంకుమార్చన, తీర్థ ప్రసాద వితరణ గావించారు. మహోత్సవాల సందర్భంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో భారీ మహా అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్సీపీ 7వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, వైఎస్సార్సీపీ సాంస్కృతిక విభాగ రీజనల్ కో-ఆర్డినేటర్ వంకాయల మారుతీ ప్రసాద్, వైఎస్సార్సీపీ 6వ వార్డు అధ్యక్షులు బొట్టా అప్పలరాజు లు హాజరై ప్రసాద వితరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ గత నలభై ఏళ్లుగా ప్రతీ ఏడాది క్రమం తప్పకుండా అమ్మవారి శరన్నవరాత్రుల మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ అందరిని ఆధ్యాత్మిక మార్గం వైపు నడిపిస్తున్న విజయ దుర్గాదేవి ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బారావు, లక్ష్మి దంపతుల సేవలు గొప్పవన్నారు. లోక కల్యాణార్థం మహోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, పల్లకీసేవ, కలసి యాత్ర, దీపారాధనతో పాటుగా భారీ ఎత్తున అన్న సమారాధన చేస్తున్న బంగారు కుటుంబీకులను కొనియాడారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని కోరుకున్నారు. భారీ ఎత్తున జరిగిన అన్నసమారాధనకు సుమారు నాలు వేల మంది భక్తులు వచ్చి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. విశాఖపట్నం జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు పెంద్ర అప్పన్న, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు పసుపులేటి గోపి,వట్టికుల నాగమ్మ, బెల్లాన పాపారావు, అప్పలరెడ్డి, ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు బంగారు ప్రకాష్, బంగారు అశోక్, ఝాన్సీ, తెంటు మాధవితో పాటుగా దత్తి వాసు, హరి, సూరి, లక్ష్మణ్, నాగరాజు, విక్కీ, చిన్న తదితరులు పాల్గొన్నారు.


## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కాగడాల ప్రదర్శన

యలమంచిలి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా అచ్యుతాపురం మండలం దిబ్బపాలెం గ్రామంలో ఆదివారం కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవాని భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజవర్గ ఇంఛార్జి ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును ఈ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి జైల్లో బంధించిందని, ఈ చర్యను ప్రజలందరూ వ్యతిరేకిస్తున్నారని, చంద్రబాబును నిర్దోషిగా విడుదల చేయాలని, చంద్రబాబు నాయుడు ను, లోకేష్ ను చూసి ఈ ప్రభుత్వం భయపడుతుందని, అందుకే అక్రమ కేసులు పెడుతున్నారని ప్రజలు అందరూ దీన్ని గమనించాలని, త్వరలోనే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వస్తుందని కార్యకర్తలు ఎవరూ నిరుత్సాహపడద్దని, చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని అందరూ దేవునికి పూజలు చేయాలని కోరారు. లాలం భవాని భాస్కర్ మాట్లాడుతూ చంద్ర బాబు నాయుడు విజన్ గల నాయకుడని అలాంటి నాయకుడుని ఈ ప్రభుత్వం వేధిస్తుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళకు చంద్రబాబు నాయుడు తోడునీడగా ఉన్నాడని, ఈ కష్టకాలంలో చంద్రబాబు నాయుడుకి ప్రతి మహిళా తోడుగా నిలబడాలని కోరారు. ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు, క్లస్టర్ ఇంఛార్జి యాంద్ర అప్పలనాయుడు, గ్రామ శాఖ అధ్యక్షుడు లాలం రాజు, కాళ్ల రాజబాబు, అశ్వాపురం మండల మహిళా అధ్యక్షురాలు లాలం శాంతి, చిప్పల ప్రసాద్, యాకా తులసి రావు, రత్తులు మాధవరావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్త, అభిమానులు పాల్గొన్నారు.

## అన్న సమారాధన కార్యక్రమం



యలమంచిలి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో దేవీ నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా గాంధీనగర్లో వేంచేసి ఉన్న దుర్గాదేవి మండపం వద్ద ఆదివారం భారీ స్థాయిలో అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని భక్తులు వేలాదిగా పాల్గొని తీర్థప్రసాదాలు సేకరించారు.

## ఘనంగా కొమరం భీం 122వ జయంతి వేడుకలు



ఎటపాక, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ఆదివారం ఏటిపి ఎటపాక కార్యాలయంలో కొమరం భీం 122వ జయంతిని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సున్నం వెంకట రమణ, ఆట రాష్ట్ర కార్యదర్శి పూనెం క్రీను కొమరం భీం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. సున్నం వెంకటరమణ మాట్లాడుతూ జల్ జంగిల్ జమీన్ నినాదంతో గిరి పుత్రుల హక్కుల కోసం సాయుధ పోరాటం చేసి ఆదివాసిల పోరాట యోధుడు నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన మహోన్నత యోధుడు కొమరం భీమ్ అని, సాయుధ పోరాటంతో ఏజెన్సీలో భూమి, అడివి, నీరు ఆదివాసిలదే అధికారం అనే నినాదంతో ఉద్యమించిన ఆదివాసి మహా నాయకుడు భీం అని, ఆయన ఆదివాసుల హక్కులు, చట్టాలు అమలు చేయించడంలో రాజిలేని పోరాటం చేసి చివరకు తన ప్రాణాల్ని కూడా లెక్క చేయకుండా ఆదివాసి కొరకు పై యుద్ధం చేసి వీర మరణం పొందారని ఆయన అన్నారు.ఆయన ఆశయం కోసం నేటి ఆదివాసి యువత,ఆదివాసీలు ఆయన ఆశయాలు సాధించడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కట్టం వెంకటేశ్వర్లు, ఉమ్మల దుర్గారెడ్డి, సున్నం అశ్విత, పూసం కరణ్ కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు డివిజన్ గ్రామీణ వైద్యుల సమావేశం

ఎటపాక, అక్టోబర్ 22, ప్రభాతవార్త



మండల పరిధిలోని తోటపల్లి శ్రీ ఆదిత్య పాఠశాల నందు ఆదివారం గ్రామీణ వైద్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రామీణ వైద్యులు తమ పరిధిని మించి దాటకుండా ప్రాథమిక వైద్య సేవలు అందించాలని, రోగులు తమ దగ్గరకు వస్తే కేవలం వారి అవసరానికి తగ్గ ప్రథమ చికిత్స చేసి వారిని వెంటనే దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే విధంగా ప్రోత్సహించాలని డివిజన్ గ్రామీణ వైద్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు దసరా సందర్భంగా గ్రామీణ వైద్యులు మూడు రోజులపాటు తమ కుటుంబ సభ్యులతో విహార యాత్రకు వెళ్లటకు గ్రామీణ వైద్యులు నిర్ణయించుకున్నారు. చింతూరు డివిజన్ ముంపు మండలాల గ్రామీణ డివిజన్ అధ్యక్షులుగా ఎస్కె హనీఫ్. డివిజన్ కమిటీ సభ్యులుగా బి చైతన్య ప్రసాద్ అనుసూరి శ్రీనివాస్ ములిసెట్టి రమేష్ గణేష్ బి సాగర్ టి వెంకన్న సత్యనారాయణ ముళిక నిర్మల, సుబ్రహ్మణ్యంతో పాటు 60 మంది గ్రామీణ వైద్యులు అందరు పాల్గొని ఏకగ్రీవంగా తీర్మానించారు.

## దేవస్థానం భూముల్లో వివాదం



ఎటపాక, అక్టోబర్ 22, ప్రభాతవార్త

మండల పరిధిలోని పురుషోత్తం పట్నం గ్రామంలో గల భద్రాచలం దేవస్థానం భూముల్లో రైతులకు, దేవస్థానం అధికారులకు మధ్య వివాదం చోటు చేసుకుంది. వివాదాల్లోకి వెళితే రామయ్య భూముల్లో వేసిన పంట ను అధికారులు ధ్వంసం చేస్తుండగా రైతులు వారిని అడ్డుకున్నారు దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాల వారిని సర్దు చెప్పి పంపించారు.

## ఎన్నికల్లో అవకాశం లభిస్తే వైసిపి నుండి పోటీకి సిద్ధం
### గిరి సేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి -గిరి జాగృతి అసోసియేషన్ అధ్యక్షులు, కోశాధికారి సింహాచలం, ఈశ్వరరావు

అరకులోయ, అక్టోబర్ 22, ప్రభాతవార్త



గిరిజన ప్రాంతంతో పాటు, మైదాన ప్రాంతంలో ఆదివాసీలకు విశేష సేవలు అందిస్తున్న గిరి జాగృతి అసోసియేషన్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు మోరి సింహాచలం, కోశాధికారి కొరతం ఈశ్వరరావులు తమ సేవలను మరింత విస్తృత పరిచేందుకుగాను రాజకీయాల్లో అడుగుపెడుతున్నారు. ఈ నేపథ్యంలో 2024 లో జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అవకాశం లభిస్తే వైసిపి పార్టీ నుండి పోటీ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఆదివారం అరకులోయలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇప్పటివరకు గిరి జాగృతి అసోసియేషన్ ద్వారా గిరిజనులకు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వారు తెలిపారు. ఆర్గనైజేషన్ ద్వారా ఏజెన్సీ ప్రాంతంతో పాటు, మైదాన ప్రాంతంలో ఉన్న ఆదివాసీలకు విద్య వైద్యం వంటి ముఖ్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచాన్ని వణికించిన కోవిడ్ సమయంలో సేవా దృక్పథంతో ప్రాణాలకు తెగించి ఎంతోమంది ప్రాణాలను కాపాడినట్లు వారు తెలియజేశారు. గిరిజనులకు సేవ చేయడమే అదృష్టంగా భావిస్తున్నామని ఈ నేపథ్యంలోనే ఈ సేవలను మరింత విస్తృతపరచాలన్న ఉద్దేశంతో స్వచ్ఛంద రాజకీయాల్లోకి ప్రవేశించాలనుకుంటున్నట్లు వారు తెలియజేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం వైసీపీ పాలన ఎంతో బాగుందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో గిరిజనులకు మంచి జరుగుతుందని అనేక సంక్షేమ పథకాలు నేరుగా ఇంటి వద్దకే వస్తున్నట్లు వారు తెలిపారు. అందుకే వైసిపి తరఫున ఒకరు ఎమ్మెల్యేగా ఇంకొకరు ఎంపీగా పోటీ చేయడానికి సిద్ధమైనట్టు వారు స్పష్టం చేశారు. అన్ని అనుకున్నట్లు జరిగితే తాము వచ్చే ఎన్నికల్లో వైసీపీ తరఫున పోటీకి సిద్ధమన్నారు. భవిష్యత్‌లో తమ సేవా కార్యక్రమాలు విస్తృతమే తమ ముందున్న జేయమన్నారు. ఆదివాసి సమాజాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడం కోసం నిరంతరం పాటు పడతామన్నారు. సేవా కార్యక్రమాలతో పాటు, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు కూడా చేపడుతున్నట్లు వారు చెప్పారు. కాగా అరకులోయ నియోజకవర్గం శాసనసభ్యులుగా మోరీ సింహాచలం, పార్లమెంట్ సభ్యునిగా కొరతం ఈశ్వరరావులు పోటి చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా పార్టీ అధిష్టానానికి తమ ప్రొఫైల్ ను అందించినట్లు వారు తెలియజేశారు.

## అరకులోయకు పర్యాటకుల కళ
### సందడిగా మారిన సందర్శిత ప్రాంతాలు



అరకులోయ, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ప్రముఖ పర్యటక కేంద్రమైన అందాల అరకులోయకు పర్యాటకుల తాకిడి మొదలైంది. ప్రస్తుత సీజన్లో సహజ సిద్ధ అందాలు అరకులోయలో దర్శనం ఇస్తున్నాయి. దీంతో దేశ విదేశీ పర్యాటకలు అరకులోయ అందాలను తిలకించడానికి పర్యాటక కేంద్రానికి అధిక సంఖ్యలో చేరుకుంటున్నారు. దీంతో అరకలోయ పర్యాటకలతో కళకళలాడుతుంది. ముఖ్యంగా బెంగాలీ పర్యాటకలతో ఇక్కడి సందర్శిత ప్రాంతాలు సందడి చేస్తున్నాయి. అరకలోయిలో పసుపు చీర కట్టినట్లుగా వలిసేల సొగసులు, ఘట్టమైన మంచి సోయగాలతో అరకులోయ అందాలు అద్భుతంగా కనువిందు చేస్తున్నాయి. దీనికి తోడు సాయంత్రం వనికించే చలి పర్యాటకులకు మధురానుభూతిని అందిస్తుంది. దీంతో ఆంధ్ర కాశ్మీర్‌గా పేరుందిన అరకులోయకు పర్యాటకుల తాకిటి మొదలైంది. గిరిజన మ్యూజియం, పద్మాపురం ఉద్యానవన కేంద్రం, చాపరాయి జలపాతం, కాఫీ మ్యూజియం వంటి సందర్శిత ప్రాంతాలు సందర్శకులతో కిట కిట లాడుతున్నాయి.


## యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించాలి : గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక, అక్టోబర్ 22,ప్రభాతవార్త

యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించాలని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. గాజువాక నియోజకవర్గ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి బర్తడే సందర్భంగా 22,23,24,25 తేదీలలో సైన్ ఇన్ బ్లూ ఆర్గనైజేషన్ అధ్యక్షులు జెర్రిపోతుల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆదివారం ముఖ్యఅతిథి గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అంతర్జాతీయ క్రీడాకారిణి హైకోర్టు న్యాయవాది అండి బోయిన లక్ష్మీలు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ షైనింగ్ బ్లూ ఆర్గనైజేషన్ వారు ప్రతి ఏడాది దేవన్ రెడ్డి బర్త్ డే సెలబ్రేషన్స్ చాలా ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ పోటీలకు 40 జట్లు క్రీడాకారులు పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతిగా రూ.20 వేలు రెండవ బహుమతిగా రూ.12వేలు మూడవ బహుమతిగా ఎనిమిది వేల రూపాయలు, షీల్డు 25న బహుకరించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ క్రీడాకారుడు అండిబోయిన అప్పారావు ఏపీ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ అండి బోయినలక్ష్మీ, కమిటీ సభ్యులు భార్గవ్ అనిల్ నరేష్ మనోజ్ అశోక్ ఉదయ్ నవీన్ సాయి అరవింద్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మన సంస్కృతి సాంప్రదాయాల ఔన్నత్యాన్ని భావి తరాలకు అందించాలి
### 87వ వార్డులో ఘనంగా శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలు -ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక, అక్టోబర్ 22,ప్రభాతవార్త



మనసంస్కృతి సాంప్రదాయాలను వాటి ఔన్నత్యాన్ని భావి తరాలకు అందించాలి అని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో గల శ్రీ రదాలమ్మ శెట్టి బలిజి సేవా సంఘం,ఈ సేవ గ్రౌండ్, కణితి గౌరీ సేవా సంఘం ఆలయంలో, కణితి గౌరీ యూత్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి నవరాత్రి సందర్భంగా ఏర్పాటుచేసిన విగ్రహాలకు ఆదివారం ఏనిమీదో రోజు అవతారం శ్రీ దుర్గాదేవి అవతారం దుర్గ అష్టమి సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, సింహాద్రి గ్రూప్ అఫ్ ఇండస్ట్రీ చైర్మన్ సిగలపల్లి రవి, వార్డ్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం మండపాల దగ్గర ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ తెలుగు వారు అత్యంత ఉత్సాహంగా జరుపుకొనే పండగ దసరా అని అన్నారు. ముఖ్యంగా కార్మికవర్గం ఈ దసరాతో ఆనందోత్సవంలో మునిగి తెలుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ వైస్సార్సీపీ ఇంచార్జి కోమటి శ్రీను, మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద్, జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, ఆడారి శ్రీను, ప్రగడ రాము, కేశవ, కమిటీ సభ్యులు సూరిశెట్టి పెంటారావు, అతికిని శెట్టి రవి, ఎల్లపు సూరిబాబు, కాకి మధు, గెద్దాడ రాంబాబు, గెద్దాడ అప్పారావు, చొప్ప శ్రీను, దేవర అప్పారావు, పళ్ళ శ్రీను, భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 40వ వార్డులో ఘనంగా అన్నసమారాధన

ములగాడ, అక్టోబర్ 22, ప్రభాతవార్త



వార్డు పరిధి ఆంధ్ర స్టీల్ కాలనీలో, ఏకేసి కాలనీ రేకుల షెడ్స్‌లో అన్నసమారాధన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ గుండపు నాగే శ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్ని, అమ్మవారిని దర్శిం చుకున్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమా లని ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. అమ్మవారి దయతో అందరూ సుఖ సంతో షాలతో ఉండాలని ఆకాంక్షించారు. బంటు రామానాయుడు, శరగడం హరీష్, మునస ప్రసాద్, కిషోర్, శివ, రాజు, బాలకృష్ణ, లోకేష్, బైరాగి, రాము, భవాని భక్తులు, మహిళలు పాల్గొన్నారు.


## రాజరాజేశ్వరి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన వాసవి మాత



మాడుగుల అక్టోబర్ 22, ప్రభాతవార్త

మాడుగుల వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న సర్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు ఆదివారం అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అనేక మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కే జే పురం దుర్గాదేవి ఉత్సవాలకు గబురెడ్డి విరాళం



మాడుగుల అక్టోబర్ 22, ప్రభాతవార్త

మాడుగుల మండలం కే జే పురం గ్రామం లో నిర్వహిస్తున్న శ్రీ దుర్గ దేవి నవరాత్రులలో భాగంగా ఆదివారం మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుర్గ దేవి అమ్మవారి నవరాత్రులుకు 10 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భేశెట్టి శ్రీనివాసరావు, గ్రామ అధ్యక్షులు జోగినాయుడు, ఎంపీటీసీ పైల ముత్యాలనాయుడు, అదిబాబు, బాబ్జి,కురచాసురేష్,రాము,గోవిందు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మజ్జి మాలి నాయుడు చేతుల మీదుగా ఘనంగా అన్నసమారాధన



ములగాడ, అక్టోబర్ 22,ప్రభాతవార్త

శ్రీ దుర్గాదేవి నవరాత్రి పూజ మహోత్సవంలో భాగంగా ఆదివారం త్రినాధపురం గ్రామ కమిటీ, అల్లూరి సీతారామరాజు కాలనీ నవదుర్గ యూత్ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమాన్ని 62వ వార్డ్ తెదేపా అధ్యక్షులు మజ్జి మాలి నాయుడు చేతులమీదుగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మజ్జి మాలినాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సభ్యులు, యూత్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న వైకాపా నేత పత్నిరావు

గాజువాక, అక్టోబర్ 22,ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గం పరిశ్రమ ప్రాంతం 60వ వార్డు అశోక్ నగర్ ప్రాంతంలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగానే ఆదివారం మహా అన్నదానాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర వైయస్సార్సీపి ప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావు ముఖ్యఅతిథిగా పాల్గొని దుర్గా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అనంతరం దుర్గాదేవి మాలధారణ చేసిన భవానీలతోపాటు భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో మరింత భక్తి భావాలు పెంచుకోవాలని తద్వారా వారి భవిష్యత్తు మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని ప్రతి ఏటా ఈ దేవీ నవరాత్రులు దిగ్విజయంగా కొనసాగించడం ఎంతో అభినందనీయమని ఆయన యువతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి నాని గురు భవాని, బాబురావు, రామరాజు, శ్రీనివాసరావు, రాజారావు, శివ, గణేష్, లక్ష్మణరావు, నితీష్ తో పాటు అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

## నయవంచన పాలనకు బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్ రెడ్డి

గాజువాక, అక్టోబర్ 22,ప్రభాతవార్త



వ్యవస్థలను అడ్డుపెట్టుకొని ప్రశ్నించే వారిని వేధిస్తూ నయవంచన పాలనకు ఈ దేశంలోనే బ్రాండ్ అంబాసిడర్ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని విశాఖ పార్లమెంటరీ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాత గాజువాక జంక్షన్‌లో నిరసన దీక్ష శిబిరం వద్ద సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమాలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ గుర్తు అయినటువంటి సైకిల్‌పై కూర్చుని బాబుతో నేను అని ఈ రాష్ట్ర భవిష్యత్తు నారా చంద్రబాబు నాయుడు తన విశ్వాసం వ్యక్తం చేశారు. 25వ తేదీ నుండి జగన్మోహన్ రెడ్డి అక్రమాలపై,అవినీతిపై లోకేష్ సారథ్యంలో రెట్టింపు ఉత్సాహంతో పోరాటం సాగించి వైకాపాన్ని ప్రజా కోర్టులో నిలబడతామని అన్నారు. పుంగనూరులో శ్రీకాకుళం కార్యకర్తలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉత్తరాంధ్ర నుంచి సైకిల్ యాత్ర చేస్తున్న వారిపై
## పుంగనూరు వైసిపి కార్యకర్తలు దాడి చేయడం దుర్మార్గం : మాజీ ఎమ్మెల్యే పల్లా

గాజువాక, అక్టోబర్ 22, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర నుంచి సైకిల్ యాత్ర చేస్తున్న వారిపై పుంగనూరు వైసిపి కార్యకర్తలు దాడి చేయడం దుర్మార్గం అని మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు వైకాపా ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. పాత గాజువాక కూడలిలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అక్రమ రిమాండ్ నిరసిస్తూ గత 43 రోజులుగా పాత గాజువాక కూడలిలో నడుస్తున్నటువంటి నిరసన నిరాహార దీక్ష శిబిరంలో నిరసన కార్యక్రమాలు జరుగుతూన్నాయి. 65వ వార్డు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దాట్ల శ్రీనివాస్ రాజు 12 గంటల నిరసన,నిరాహారదీక్షకు సంకల్పించారు. వారికి సంఘీభావంగా శనివారం పూలమాలను వేసి దీక్షకు కూర్చోబెట్టారు. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ నారా చంద్ర బాబు నాయుడు కుటుంబ సభ్యులను ఉత్తరాంధ్ర శ్రీకాకుళం జిల్లా నుంచి సైకిల్ యాత్ర చేస్తూ వారి యాత్ర పుంగనూరు చేరుకునే సరికి అక్కడ వైసిపి నాయకులు ఆపి వారిని జండాలు తీసి వేయించి షర్టులు విప్పించి బెదిరించడం దుర్మార్గమని అన్నారు. నాడు చంద్రబాబు నాయుడు నవ్యాంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేస్తే నేడు ఈ వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాజధాని లేని రాష్ట్రంగా నవ్వుల ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చారని అన్నారు. పౌర హక్కులకు భంగం కలిగిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ దుర్మార్గపు ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. రాష్ట్రంలో పౌరులందరూ హక్కుల కోసం ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, మహిళా నాయకులు జిల్లా అధికార ప్రతినిధి సమ్మిడి ఉమా, పోలవరపు జ్యోతి, కణితి సన్యాసమ్మ, తదితర తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కొమరం భీమ్ స్ఫూర్తితో హక్కుల కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించుకోవాలి
### ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కావూరి చైతన్య -వైభవంగా కొమరం భీమ్ విగ్రహావిష్కరణ



కూనవరం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ఆదివాసి పోరాటయోధుడు కొమరం భీమ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం కూనవరం మండలం కోతులగుట్టలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసి ఐక్య సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విలీన మండలాల్లోని వందలాదిమంది ఆదివాసీలు, ఆదివాసి ప్రజా ప్రతినిధులు హాజరు కావడం జరిగింది. చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన కావూరి చైతన్య విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తాను బాధ్యతలు స్వీకరించిన తొలి రోజే ఈ కార్యక్రమానికి హాజరు కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కొమరం భీమ్ కాలంలో జల్, జమీన్, జంగిల్ అనే హక్కుల కోసం పోరాడారని అన్నారు. ఆయన స్ఫూర్తితో మీ హక్కుల కోసం ఆదివాసీలంతా ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. చింతూరు ఐటీడీఏలో ప్రతి బుధవారం గ్రీవెన్స్ డే ఉంటుందని, ఆరోజు మీ సమస్యలను తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మా పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. నాకు ఇది ఫస్ట్ పోస్టింగ్ అని ఏజెన్సీలో ప్రాజెక్ట్ అధికారిగా చేయాలని ఆ కోరిక నెరవేరిందని ఆయన అన్నారు. విగ్రహ ఆవిష్కరణ సభలో ఆదివాసీలు వారి సాంప్రదాయ నృత్యాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. విలీన మండలాల గిరిజన సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. వీరితోపాటు కమిటీ మెంబర్లు తుష్టి జోగారావు, మడివి రవితేజ కుంజా అనిల్, మచ్చా వినయ్, విగ్రహ దాత సున్నం వెంకటేశ్వరరావు, నాలుగు మండలాల ఎంపీపీ, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు. ఏఎస్‌డిఎస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు గాంధీ బాబు హాజరయ్యారు.

## కూనవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్‌గా డా.శేషారెడ్డి

కూనవరం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

కూనవరం మండలం కోతులగుట్ట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ టివి శేషారెడ్డి బాధ్యతలను స్వీకరించారు. ఎటపాక మండలం గౌరీ దేవి పేట పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్గా పనిచేస్తూ ఇక్కడకు రావడం జరిగింది. డాక్టర్ శేషారెడ్డి పీజీ డెర్మటాలజిస్ట్ (చర్మవ్యాధి నిపుణులు) ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్‌కు ఆప్షన్ ఇవ్వడంతో ఇక్కడకు సూపరింటెండెంట్‌గా నియమించడం జరిగింది. విలీన మండలాల్లోని అన్ని పిహెచ్సిల్లో డాక్టర్‌గా పనిచేయడంతో అందరికీ సుపరిచితులు. ఇదిలా ఉండగా ఇప్పటివరకు సూపరింటెండెంట్‌గా చింతూరు ప్రధాన వైద్యశాల సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ కోటిరెడ్డి ఇన్చార్జిగా బాధ్యతలను నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఇప్పుడున్న డాక్టర్లతోపాటు అదనంగా త్వరలో డాక్టర్లు రావడం జరుగుతుందని, ఇంకా మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించడం జరుగుతుందని కొత్తగా నియమితులైన సూపరింటెండెంట్ తెలిపారు.

## జనసేన పార్టీని ఆదరించండి...
### పలువురు పార్టీలో చేరిక ....మాజీ ఎమ్మెల్సీ లక్ష్మీ శివకుమారి

నక్కపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడి వారి సమస్యలపై పని చేసే జనసేన పార్టీని ఆదరించాలని మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి పిలుపునిచ్చారు మండలంలోని పెద్ద దొడ్డి గల్లు శివారు సీతంపాలెం గ్రామంలో పలు రాజకీయ పార్టీలు చెందిన కార్యకర్తలు, మహిళలు ఆదివారం జనసేన పార్టీలో చేరేందుకు సిద్ధమవడంతో అనకాపల్లి పార్లమెంట్ పార్టీ నాయకులు గెడ్డం బుజ్జి నాయకత్వంలో పరిచయ వేదిక కార్యక్రమంలో భాగంగా పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ రథసారథి అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందని జనసేన పార్టీ పేదల పక్షాన నిలిచి ఉంటాదని అన్నారు. రానున్న కాలంలో పాయకరావుపేట నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో ప్రతి ఒక్కరిని కలసి జనసేన పార్టీ లక్ష్యాలను తెలియజేస్తానని చెప్పారు. ఆమెతోపాటు నక్కపల్లి మండలం చెందిన జనసేన పార్టీ కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

## మావోయిస్టు ప్రభావిత మారుమూల ప్రాంతాలను సందర్శించిన పోలీసు బలగాలు

### అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మందులు యువతకు వాలీబాల్ కిట్లు అందజేత -చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ అప్పలసూరి

గూడెంకొత్తవీధి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



మారుమూల ప్రాంతాల గిరిజన ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని జీకేవీధి ఎస్ఐ అప్పలసూరి అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన అమ్మవారి దారకొండ పంచాయితీలో అమ్మవారి దారకొండ, చిలక వీధి, జాజిపాకలు, దుర్గం, గడ్డి బంద, నల్లముక, పెబ్బంపల్లి, తడకపల్లి గ్రామాలను తమ బృందాలతో సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ పరివర్తనలో భాగంగా గంజాయి నిర్మూలన చేయుటకు గంజాయి పంటలు అనువుగా ఉన్న మారుమూల ప్రాంతాలను డ్రోన్ సహాయంతో తనిఖీలు చేపట్టారు. గంజాయి పంటను పండించడం నేరమని గంజాయి పంటలకు ప్రత్యామ్నాయ పంటలుగా రాజ్మా, వివిధ రకాల పళ్ళ మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని గిరిజన రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. విత్తనాలు అవసరమైన రైతులు తమను సంప్రదించాలని సలహాలు సూచనలు అందించారు. మావోయిస్టులు అభివృద్ధిని అడ్డుకోవడం వల్ల మారుమూల ప్రాంతాలలో ఎక్కడ స్కూల్, రోడ్లు, సెల్ టవర్లు వంటి మౌళిక సదుపాయాలు గతంలో కల్పించలేదని ప్రస్తుతం మారుమూల ప్రాంతాలలో అభివృద్ధి సరవేగంగా జరుగుతుందని అందుకు మావోయిస్టులకు ఆశ్రయం కల్పించవద్దని వారి వల్ల ఎటువంటి ఉపయోగం లేదని తెలిపారు. ఉన్నత చదువుల ప్రాముఖ్యత, రోడ్లు భద్రత, ఆన్లైన్ మోసాలు, గంజాయి, నాటు సారా వంటి చెడు వ్యసనాలకు పోవద్దని వాటి వల్ల ఆరోగ్యాని కి హానికరమని అవగాహన సదస్సును నిర్వహించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా గ్రామస్తులు అందరికీ మెడిసిన్ అందించి యువతకు వాలీబాల్ కిట్లను, పిల్లలకు చాక్లెట్లు పంచారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సేవే లక్ష్యం : డా.బంగారయ్య



ఎస్.రాయవరం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ప్రజా సేవకు మించిన సేవ మరొకటి లేదని, ప్రజా సేవే లక్ష్యంగా తాను రాజకీయాల్లో కొనసాగుతున్నట్టు కేజీహెచ్ ఎక్స్ ఆర్ ఎంవో, డాక్టర్ బి.బంగారయ్య అన్నారు. ఆదివారం ఉదయం అడ్డురోడ్డులోని బిబిఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆవరణలో పాయకరావుపేట నియోజకవర్గ జర్నలిస్టు మిత్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గంలో పేద ప్రజలకు అడ్డురోడ్డులో ప్రజా వైద్యశాల ద్వారా గడచిన పది సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. అయితే ఈ ప్రాంతప్రజలు అనారోగ్యం బారిన పడడానికి కారణం పౌష్టికాహార లోపంగా గుర్తించామన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో జాతీయరహదారులపై జరుగుతున్న ప్రమాదాల్లో మరణాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. అయితే నక్కపల్లి ప్రభుత్వాసుపత్రిలో ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆ దిశగా నేను కృషి చేసేందుకు ఎమ్మెల్యేగా గెలిస్తేనే పేద ప్రజలకు మరింతగా సేవ చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మాటల్లో పేదవారు బాగుపడాలంటే విద్యపై ఫోకస్ చేయాలన్నారన్నారు. అందుకే రానున్న రోజుల్లో వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా టిక్కెట్టు వస్తే విలేఖరుల సోదరులు తమకు అండగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. తాను వైఎస్సార్ పార్టీలో సభ్యుడిగా కొనసాగుతున్నానన్నారు. నియోజకవర్గంలో పలు సమస్యలున్నా ఇప్పటివరకు పనిచేసిన ఎమ్మెల్యేలు పట్టించుకోలేదన్నారు. అడ్డురోడ్డు నుండి జల్లూరు రోడ్డు, అణుకు గిరిజన గ్రామానికి వెళ్ళే రోడ్డు, నక్కపల్లి ప్రభుత్వాసుపత్రిలో ట్రామాకేర్ సెంటర్, నియోజకవర్గంలో ప్రతి మండలంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు రైతాంగ సమస్యలతో పాటు, నిరుద్యోగ యువత కోసం ఐటి సెక్టార్ ఏర్పాటు వంటి పలు సమస్యల పరిష్కారం దిశగా నేను కృషి చేస్తానని ఆయన తెలిపారు. వైఎస్సార్ పార్టీలో టికెట్ కేటాయిస్తే, ఎమ్మెల్యేగా గెలిపించేదిశగా మీ అందరి సహకారం అందించాలని సూచించారు. టికెట్ రాని పరిస్థితిలో టికెట్ ఇచ్చిన వారికోసం పనిచేస్తానన్నారు. రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే నాయకుడు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, అటువంటి గొప్ప వ్యక్తి నాయకత్వంలో పనిచేయాలనే కోరికతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నానని ఆయన అన్నారు. ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి కార్యక్రమాలు అనగా విద్య, వైద్యం, గృహం ఇలా అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసి చూపించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మరియు వెబ్ ఛానల్ విలేఖర్లు పాల్గొన్నారు.

## అత్యవసర వైద్యానికి నో చెప్పిన వైద్యాధికారి

### -కుక్క కాటు గాయంతో నిరాశతో వెనుదిరిగి జెన్కో అధికారులకు ఫిర్యాదు చేసిన బాధితుడు



గూడెంకొత్తవీధి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

మండలంలో సీలేరు కాంప్లెక్స్ పరిధిలో ఆసుపత్రికి అత్యవసరం వైద్యం కోసం ఓ యువకుడు ఆసుపత్రికి వెళితే వైద్యుడు నాకు డ్యూటీ టైం కాలేదని నేను అప్పుడే రాననడంతో కంగుతిన్న బాధితుడు సంబంధిత వైద్యాధికారి తీరుపై ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సీలేరులోని ఏపీ జెన్కో డ్యాం అండ్ పవర్ హౌస్ విభాగంలో ఫోర్మెన్ గ్రేడ్-2గా పనిచేస్తున్న పి.నారాయణరావు స్థానిక రెగ్యులేటరీ డ్యాం వద్ద ఉదయం షిఫ్ట్ విధులు నిర్వహిస్తుండగా, ఉదయం 6.30గం.లు సమయంలో అక్కడే ఉన్న కుక్క నారాయణరావుపై దాడిచేసి తీవ్రంగా గాయపర్చింది. దీంతో తీవ్రరక్తస్రావం అవుతుండటంతో భయాందోళన చెందిన నారాయణరావు విషయాన్ని అధికారులకు తెలియజేసి విధులు నిర్వహిస్తున్న రెగ్యులేటరీ డ్యాం నుంచి ఏపీ జెన్కో ఆసుపత్రికి వెళ్లారు. అయితే విధుల్లో ఉన్న సిబ్బంది ప్రథమ చికిత్స చేశారు. అయినప్పటికీ తీవ్ర రక్తస్రావం అవుతుండగా బాధితుడు వైద్యాధికారికి ఫోన్ చేయగా, ఉదయం 9.30కు ఆసుపత్రికి వస్తాను, అప్పుడు వరకూ వేచి ఉండమని చెప్పారు. దీంతో బాధితుడు విషయాన్ని జెన్కో అధికారుల దృష్టిలో తీసుకెళ్లడం తో స్పందించి వారు వైద్యున్ని ఆసుపత్రికి పంపించి వైద్య సేవలు అందించారు. వైద్యాధికారి తీరుపై జెన్కో ఈఈ ప్రకారకేకు ఫిర్యాదు చేశారు. దీనిపై బాధితుడు నారాయణరావు మాట్లాడుతూ జెన్కో ఉద్యోగుల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఆసుపత్రిలో అత్యవసర వైద్యం ఇలా ఉంటే ఎలాగని, సామాన్యుడికి వైద్యం అసలు అందే అవకాశం లేదని ఆయన ఆరోపించారు. అధికారులు తక్షణమే స్పందించి సంబంధిత వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు పి.నారాయణరావు అధికారులను కోరారు.

## పేకాట రాయుళ్ళు అరెస్ట్

ఎస్.రాయవరం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని గుడివాడ పంచాయితీ పరిధి గుర్రాజుపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిపై స్థానిక పోలీసులు దాడి చేసి అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం నాడు సాయంత్రం పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి 12,300 నగదు, ఏడు ద్విచక్ర వాహనాలను స్వాధీనపరుచుకున్నామని, వీరిపై కేసు నమోదు చేశామని ఎస్.రాయవరం ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు.

## నక్కపల్లి జూనియర్ కళాశాలలో సందడే.. సందడి.. అధ్యాపకులకు సత్కారం..

నక్కపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



నక్కపల్లి జూనియర్ కళాశాలలో ఆదివారం 2002-2004 సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదువుకున్న పూర్వ విద్యార్థులు సందడే సందడి చేసి ఆనందంగా గడిపారు. నక్కపల్లి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువు కున్న పూర్వ విద్యార్థులు ఒకచోట కలిసి అరే.. దయానంద్, అన్నా శంకర్.. ఏరా శ్రీకాంత్.. అలా ఒకరికొకరు పలక రించుకుంటూ సంతోషంగా సంబరం చేసుకున్నారు. 20సం.కు ముందు ఏ విధంగా కళాశాల జీవితం గడిపామో.. ప్రస్తుతం ఏ స్థితిలో ఉన్నామనే.. ఒకరికొకరు అధ్యాపకులు ఎదుట చెప్పి సంతోషం వ్యక్తం చేశారు. ఆనాడు మీరు బోధించిన పాఠాలే ఈనాడు మా జీవితాలకు ఒక మార్గం దొరికింది అంటూ పూర్వ విద్యార్థులు చెప్పడంతో అధ్యాపకులు ఏమిరా.. రామారావు, వినోద్, దుర్గా, సుజాత, వైష్ణవి.. అని ఒకరినొకరిని పేరు పెట్టి వారు పిలవడంతో వారిలో ఎనలేని సంతోషం కనిపించింది. అనంతరం ఈ పూర్వ విద్యార్థులు అధ్యాపకులకు సాష్టాంగ నమస్కారం చేసి ఘనంగా సత్కరించారు. కళాశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఆదివారం నక్కపల్లిలో ఈ పూర్వ విద్యార్థుల సందడి పలువురు ఆశ్చర్యాన్ని గురిచేసింది. పూర్వ విద్యార్థుల సమావేశానికి సిద్ధమై అందరిని ఒకచోట కలిపిన మా తోటి మిత్రులకు ధన్యవాదాలు అంటూ ఇటువంటి మంచి వాతావరణాన్ని కల్పించినందుకు రుణం తీర్చుకోలేమని వారు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులతో పాటు పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



మండలంలోని చందనాడ సచివాలయం పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఓ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన పోషకాహార స్టాల్సు పరిశీలిస్తున్న రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ తనతో పాటు సర్పంచ్ తళ్ల భార్గవ్, ఎంపీటీసీ గంట తిరుపతిరావు, ఎండిఓ శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజు, కొప్పిశెట్టి హరిబాబు తదితరులు ఉన్న దృశ్యం.. (నక్కపల్లి, ప్రభాతవార్త)



## దిలీప్ చక్రవర్తిని కలిసిన ఎంపీటీసీ మెరుగు..

నక్కపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

భైరాజ్ ఫౌండేషన్ అధినేత దిలీప్ చక్రవర్తిని మండలంలోని పెద్దతీనార్ల ఎంపీటీసీ సభ్యులు మెరుగు నాగేశ్వరరావు హైదరాబాదులో ఆయన కలిశారు. ఆ సందర్భంలో నాగేశ్వరరావు దిలీప్ చక్రవర్తి సత్కరించారు.

## ఎస్ఐ శిరీషకు బదిలీ... నక్కపల్లి ఎస్సైగా విభూషణరావు

నక్కపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



నక్కపల్లి స్టేషన్ హౌస్ అధికారిగా విభూషణరావును జిల్లా ఎస్పీ నియమించారు. విభూషణరావు కొత్తకోట ఎస్సైగా పనిచేస్తూ బదిలీపై నక్కపల్లి వస్తున్నారు. ఇక్కడ ఇంతవరకు ఎస్సైగా పనిచేసిన జి.శిరీష స్థానంలో విభూషణరావు రెండు రోజుల్లో బాధ్యతలు చేపట్టినున్నారు. శిరీష నక్కపల్లి స్టేషన్‌లో మహిళా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అప్పటినుంచి కీలకమైన కేసులు విషయంలో బాధ్యతగా వ్యవహరించి జిల్లా అధికారుల నుంచి మంచి పేరు సంపాదించిన విషయం తెలిసినదే.! నక్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి పరిధి ఎక్కువగా ఉండడం దాని దృష్టిలో ఉంచుకొని రోడ్డు ప్రమాదాలు నివారణ విషయంలో గ్రామీణ ప్రాంతాల్లో పలు కేసుల్లో ఆ వ్యవహరించిన తీరు పలువురు నుంచి ప్రశంసలు అందుకున్నారు. అటువంటి శిరీష ఇక్కడ నుంచి బదిలీ అవ్వడం కొంత బాధాకరమే అన్ని వర్గాలను ఒక త్రాటి మీద ఉంచుతూ కేసు విషయంలో కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఫ్రెండ్లీ పోలీస్ అనే విధంగా శిరీష మొదటి నుంచి వ్యవహరించిన ఆ వ్యవహార శైలి మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారు. అటువంటి శిరీష అనకాపల్లి జిల్లా కేంద్రానికి బదిలీపై వెళ్తున్నారు.

## హక్కుల సాధనకై ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 29న విజయవాడలో ధర్నా కార్యక్రమం

మాధవధార, అక్టోబర్ 22, ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల హక్కులను సంక్షేమాన్ని మరిచిందని ఆ వైపుగా అనేక దఫాలుగా రాయబారాలు జరిపినప్పటికీ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని కారణంగా 29న రాష్ట్రస్థాయిలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం ద్వారా తమ హక్కుల సాధనకై పోరాట కార్యక్రమం రూపొందించింది. రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు జిల్లాలలో ఫెడరేషన్ బాధ్యులు కార్యక్రమ వివరాలు తెలియజేస్తూ పోస్టర్ ఆవిష్కరణ చేయటం జరిగింది. విశాఖ జిల్లాలో జిల్లా అధ్యక్షులు ఎన్ ధనుంజయరావు, ప్రధాన కార్యదర్శి ఆర్‌వి వీరభద్ర రావు, గౌరవాధ్యక్షులు ఏఎస్ నాయుడు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ మేరకు జిల్లాలో ప్రచార కార్యక్రమం చేపట్టడం ద్వారా 29న జరగనున్న ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయ శ్రేణులు హాజరవుతారని తెలియజేశారు. తమ డిమాండ్లలో ప్రధానమైనవిగా ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న అనేక విడతల డిఏలను విడుదల చేయాలని, ఆర్థిక సంబంధంలేని అనేక సమస్యలు దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్నాయని వాటిని పరిష్కరించాలని, పేరిజన్ తక్షణమే అమలు చేయాలని, పే రివిజన్ అమలు చేసే అంతవరకు తాత్కాలిక భృతిని ప్రకటించాలని, తదితర అంశాలపై ధర్నా జరుగునని తెలిపారు. ఉపాధ్యాయులు సామూహికంగా హాజరై ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆవిష్కరణ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ధనుంజయ రావు, వీరభద్రరావు, గౌరవాధ్యక్షులు ఏఎస్ నాయుడు, ఎంజె సేవియర్, జీ దేముడు, ఆర్ రవీంద్ర, పి తిరుపతి, వీరభద్రరావు, ప్రధాన కార్యదర్శి, అధ్యక్షులు ధనుంజయ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చౌదరి కళ్యాణ్ కుమార్ ప్రథమ వర్ధంతి

మాధవధార, అక్టోబర్ 22, ప్రభాతవార్త



మాధవధార వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహకులు కీర్తిశేషులు చౌదరి కళ్యాణ్ కుమార్ ప్రథమ వర్ధంతి మాధవధార ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ అసోసియేషన్ పేరిట ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. ఆయన లేకపోవడం ఎంతో దురదృష్టకరమని అన్నారు. అసోసియేషన్ తరపున భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు ఆయన పేరిట నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు తెలియజేశారు. సుదర్శన్ రావు, కిషోర్, పెద్దరాజు, చంటి, నర్సింగు, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాలు కన్నా అన్నదానం మిన్న : నార్త్ ఇంచార్జ్ విజయబాబు

మాధవధార, అక్టోబర్ 22, ప్రభాతవార్త



అన్ని దానాలు కన్నా అన్నదానం గొప్పదని టిడిపి నార్త్ ఇంచార్జ్ విజయబాబు తెలిపారు. మాధవధార, సీతాన్నాగార్డెన్స్‌లో శ్రీ గాయత్రీదేవి శ్రీ కనకమహాలక్ష్మి శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో కనకదుర్గమ్మ శరన్నావరాత్రి ఉత్సవాలో భాగంగా 22 ఆదివారం ఎనిమిదవ రోజు మధ్యాహ్నం 12 గం. నుండి అన్న సమారాధన (నారాయణ సేవ) విజయబాబు ప్రారంభించారు. సుమారుగా 5000 మంది ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త, టిడిపి సీనియర్ నాయకులు సనపల కీర్తి తెలిపారు. ఎనిమిదో రోజు కనకదుర్గ అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి రోజు అర్చకులు సుబ్రహ్మణ్య శర్మచే పూజలు నిర్వహించబడుతున్నాయి. ఈ పూజల్లో భాగంగా పలువురు భక్తులు అమ్మవారికి జలాభిషేకాలు, కుంకుమార్చనలు జరుగుతున్నాయి. భక్తులకు రోజు తీర్థప్రసాదాలు అందచేస్తున్నట్లుగా ఆలయ ధర్మకర్త సనపల కీర్తి తెలిపారు.

## ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాలకు ఐ.ఎస్.ఓ 21001:2018 సర్టిఫికెట్

మాధవధార, అక్టోబర్ 22, ప్రభాతవార్త




ప్రతిష్టాత్మకమైన టి.యు.వి.ఎస్.యు.డి సౌత్ ఏషియా ప్రైవేట్ లిమిటెడ్ వాళ్లు విశాఖపట్నం నందు గల ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాలకు ఐ.ఎస్.ఓ 21001:2018 సర్టిఫికెట్‌ను అందించారు. ఈ సర్టిఫికెట్ కళాశాల నందు గల కెమికల్ ,పెట్రో కెమికల్, ప్లాస్టిక్ అండ్ పాలిమర్స్, ఆయిల్ టెక్నాలజీ నాలుగు విభాగాలకు ఈ.ఓ.ఎం.ఎస్ ప్రాసెస్‌లో మూడు సంవత్సరాలకు గాను (2023-2026) బహుకరించారు. మన రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ మరియు ప్రైవేటు డిప్లమో కళాశాలలన్నింటిలో ఈ గుర్తింపు పొందిన మొదటి కళాశాలగా నిలవడం పై ప్రిన్సిపల్ డా. కే.వి రమణ హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా విభాగాధిపతులైన డా బి.వి.లక్ష్మణరావుని, సిహెచ్ జయప్రకాశ్ రెడ్డిని, డా.ఎస్.ప్రశాంతి కుమారిని, డి.దామోదర్‌ని అధ్యాపకులను, అధ్యాపకేతర బృందంను కళాశాల ప్రిన్సిపల్ అభినందనలు తెలిపారు.



## శాకంబరీ దేవిగా దర్శనమిచ్చిన దుర్గాదేవి

చోడవరం అక్టోబర్ 22, ప్రభాతవార్త

చోడవరం పాత బస్టాండ్‌లో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు ఆదివారం అమ్మవారు శాకంబరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు హోమాలు కుంకుమ పూజలు నిర్వహించారు. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## విజయదశమికి ఏర్పాట్లు పూర్తి

మాడుగుల/చోడవరం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

శ్రవణ నక్షత్రంతో కూడిన దశమి సోమవారం ఉండడంతో విజయదశమి సందర్భంగా దసరా ఉత్సవాలు నిర్వహించేందుకు చోడవరం మాడుగుల ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. మాడుగుల బస్టాండు ఆవరణలో గల దుర్గదేవి దేవాలయంలో మాడుగుల మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ నుంచి దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. జిసిసి వద్ద గల శ్రీ దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో కూడా దసరా ఉత్సవాల నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కొత్తగా నవరవీధి పోలిపల్లిమ్మ అమ్మవారి ఆలయంలో కూడా దసరా ఉత్సవాలు ప్రారంభించారు. వీటితోపాటు వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కూడా దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అన్ని చోట్ల కూడా సోమవారం విజయదశమి నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామంలో పలుచోట్ల వివిధ సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు ఉత్సవాలు నిర్వహించేందుకు తగు చర్యలు చేపట్టినట్టు మోటార్ వర్కర్స్ యూనియన్ తెలియజేసింది. చోడవరం పాత బస్టాండ్‌లో గల దుర్గా దేవాలయంలో కూడా మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు 15నుంచి నిర్వహిస్తున్నారు ప్రతిరోజు కూడా అమ్మవారు రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. సోమవారం విజయదశమిత్సవాలు నిర్వహించేందుకు ఆలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఉత్సవాలు జయప్రదం చేయాలని ఆలయ కమిటీలు భక్తులకు విజ్ఞప్తి చేశాయి.

మాధవధార కనక మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ఆదివారం శివునికి అభిషేకం చేస్తున్న జిల్లా మెడికల్ , హెల్త్ అధికారి పెద్దాడ జగదీశ్వరరావు (మాధవధార, ప్రభాతవార్త)



## సివిల్స్ ఉచిత శిక్షణ రెండవ దశ పరీక్షకు 503 మంది హాజరు

పాడేరు అక్టోబర్ 22, ప్రభాతవార్త



సివిల్స్ ఉచిత శిక్షణకు రెండవ దశరాత పరీక్షకు 503 మంది అభ్యర్థులు హరయ్యారు. సివిల్స్ ఉచిత శిక్షణకు ఆదివారం తలరిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమ పాఠశాల, ఏపీఆర్జేసీ కళాశాలలో రెండవ దశరథ పరీక్షలు నిర్వహించారు. తలార్ సింగి పాఠశాలకు మంది 265 అభ్యర్థులను కేటాయించగా 257 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఏపీఆర్జేసీ కళాశాలకు 264 మంది అభ్యర్థులను కేటాయించగా 246 మంది అభ్యర్థుల రెండవ దశ పరీక్షకు హాజరయ్యారు.

## భగవాన్ బిర్సా ముండా జయంతి పోస్టర్ ఆవిష్కరణ

### కొమురం భీంకు ఘన నివాళి : ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసి



పాడేరు,అక్టోబర్22, ప్రభాతవార్త

నవంబర్ 14, 15న రెండురోజుల పాటు పాడేరులో జరగనున్న జాతీయ స్థాయి భగవాన్ బిర్సా ముండా 149 జయంతి వేడుకలు జరగనున్నాయని, ఈ వేడుకలను ప్రతీ ఒక్కరు సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలనీ ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసి పిలుపు నిచ్చింది. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు గిరిజన భవనంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. బిర్సా ముండా జయంతి వేడుకల కార్యనిర్వాహన కమిటి అధ్యక్షుడు, ఆదివాసీ జెఎసి ఎ.ఎస్.ఆర్ జిల్లా కన్వీనర్ రామారావు దొర అధ్యక్షతన జరిగిన పోస్టర్, కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ టి. బాబురావు నాయుడు, ఆదివాసీ డిఎఫ్ఓ చిట్టాపులి సూర్యనారాయణ పడాల్, ఎఎస్ ఆర్ జిల్లా డిప్యూటీ డిఇఓ సోమేలి చెల్లయ్య, జెఎసి రాష్ట్ర నాయకులు ఆర్. నాగభూషణం రాజు, కె గంగన్న పడాల్ కొమురం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ టి బాబురావు నాయుడు చేతుల మీదుగా బిర్సా ముండా జయంతి వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో బాబురావు నాయుడు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారిని ఎదిరించి ప్రాణాలర్పించిన ఆదివాసీ స్వాతంత్ర్య సమరయోదులు భగవాన్ బిర్సా ముండా, కొమురం భీంలతో పాటుగా అనేకమంది ఆదివాసులు దేశం కోసం ప్రణాలర్పించారని, వారి త్యగాలవాలనే ఆదివాసులకు ప్రత్యేక హక్కులు వచ్చాయని అన్నారు. అలాగే బిర్సా జయంతి వేడుకల కార్యనిర్వాహన కమిటి అధ్యక్షుడు, ఆదివాసీ జెఎసి జిల్లా కన్వీనర్ రామారావు దొర మాట్లాడుతూ జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల నుండి ఆదివాసి సాంస్కృతిక కళా బృందాలతో సుమారు 500 మంది ప్రతినిధులు బిర్సా ముండా జయంతి వేడుకలకు పాల్గొనున్నారని అయన తెలిపారు. ఈ సమావేశంలోగిరిజన ఉద్యోగులు సంఘం అధ్యక్షులు ముఖి శేషాద్రి, గెమ్మెలి నూకరాజు, జంపారంగి ప్రసాద్, ఆదివాసి జెఎసి రాష్ట్ర కార్యదర్శి సోనాయి గంగరాజు, జెఎసి పాడేరు మండల ప్రధాన కార్యదర్శి తామర సురేష్ బాబు, జేఏసీ మహిళా నాయకులు చెట్టి శాంతి, నానమ్మ, జిల్లా ప్రతినిధులు కిరసాని కిషోర్, బుడిదే మాధవరావులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమరం భీమ్ జయంతి



పాడేరు,అక్టోబర్22, ప్రభాతవార్త

కొమరం భీమ్ 122వ జయంతి సందర్భంగా గిరిజన లైబ్రరీ భవనంలో గిరిజన విద్యార్థి సంఘం జాతీయ నాయకులు సురేష్ కుమార్ పూజారి, గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు సుమన్ బూడిదే చిత్రపటానికి పూమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి విముక్తి కోసం అసఫ్ జహి రాజవాసానికి వ్యతిరేకంగా పోరాడిన ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజనోద్యమ నాయకుడు పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా, తమ భూమిలో తమదే అధికారం అని జల్ జంగల్ జమీన్ (భూమి. అడవి.నీరు మాదే) అనే నినాదంతో ఉద్యమించిన నాయకుడు కావున ఆదివాసీల ప్రాంతంలో పొందు పరిచిన రాజ్యాంగపు హక్కులు చట్టాలకు అనుగుణంగా అధికారులు పని చేయాలి, కానీ చట్టాలకు విరుద్ధంగా ఇప్పుడు ఉనటువటంటి అధికారుల, ఆదివాసీ రాజకీయ నాయకులూ చేస్తున్నారవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిఎస్‌యు నాయకులు బూడిదే మాధవ్, సుమన్, బాబి కిషోర్, సురేష్, కృష్ణ ,వంశీ పాల్గొన్నారు.

## దుర్గాష్టమి సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం



పాడేరు,అక్టోబర్22, ప్రభాతవార్త

చల్లని తల్లి మన అందరి ఇలవేల్పు పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ తల్లి ఆశీస్సులతో అయ్యప్ప మాల భవాని మాలా స్వామిలకు దసరా దేవి నవరాత్రులు పురస్కరించుకొని దుర్గాష్టమి సందర్భంగా శ్రీశ్రీశ్రీ మొదకొండమ్మ తల్లి ఆలయంలో గత 14సం.గా పాడేరు మోదకొండమ్మ తల్లి ఆవరణలో మణికంఠ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో దుర్గ భక్తులతో సహా వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం జరిగింది. వైద్య సలహా ఎపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్భ నరసింగరావు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆదివారం దుర్గాష్టమి కావడంతో అధిక సంఖ్యలో దుర్గా భక్తులు అన్నదాన కార్యక్రమానికి హాజరయ్యారు. శ్రీ మోద కిరణ్ మణికంఠ అన్నదాన ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి శ్రీనివాస్ కుమార్, సభ్యులు ముకుంద,పెనిరెడ్డి దేముడు,సీతారాం, ఆర్కే రాజు, కొండలరావు,కొట్టగుల్లి రామారావు,రమేష్ నాయుడు, బాలూ, నాగు,ఉప్పల వెంకటరత్నం, బాబురావు, పోతురాజు మరియు అజ్ఞాత భక్తుల సహకారంతో భవాని మాల దారులకు ఆదివారం నాడు మధ్యాహ్నం (అన్నదానం) బిక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## దుర్గాష్టమి పురస్కరించుకొని అమ్మవారికి కుంకుమార్చన

పాడేరు,అక్టోబర్22,ప్రభాతవార్త



విజయ దశమి సందర్భంగా దేవినవరాత్రులు పవిత్రదినాలు 8వ రోజు దుర్గాష్టమి పురస్కరించుకొని అమ్మవారికి కుంకుమార్చన, భక్తులకు, భవానీ మాలాడారులకు అన్నప్రసాదం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సేవాకార్యక్రంలో ఎపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్భ నరసింగరావు, ఆలయకమిట్ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు, ఉప్పలవెంకటటరత్నం, సభ్యులు కొట్టగుల్లి రామారావు, సోమరాజు,వనవాసి కళ్యాణాశ్రమ్ పెద్దలు మతం సూర్యనారాయణ, చంద్రశేఖర్, బాబురావు, నరసింగరావు, గబ్బాడ సుబ్బారావు,వర్తన మోహనరావు, బొడ్డనారాయణ,నారాయణమ్మ, కాసులమ్మ,మచ్చమ్మ,బోనంగి రమణ ,నవీన్ ,పాలసీ బాలన్న ,నాగు ,పోతురాజు ,రామకృష్ణ ,లకె శ్రీను పాల్గొన్నారు. అనంతరం పాడేరు శ్రీ ఉమానీలకంటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.


## నక్షత్రం దృష్ట్యా నేడు విజయదశమి.. శ్రవణ నక్షత్రముతో కూడిన దశమి

మాడుగుల అక్టోబర్ 22, ప్రభాతవార్త

మంగళవారంన లేని శ్రవణ నక్షత్రం శమీ పూజకు ప్రధానం శ్రవణా నక్షత్రం.అయోమయం గందరగోళం మధ్య హిందూ సంప్రదాయ పండుగలు ప్రతి సంవత్సరం ప్రజలను తికమక పెడుతున్నాయి. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా విజయదశమి ఏ రోజున అనే విషయంలో దోబూచులాడుతుంది. ధర్మశాస్త్ర గ్రంథాలైన నిర్ణయ సింధు, ధర్మసింధు ప్రకారము విజయదశమి 23న సోమవారం రోజు జరుపుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.అసలు కారణం ఏమిటి? విజయదశమి పండగ ఏ రోజున అనే విషయమై గందరగోళ పరిస్థితులను తెరదించే ప్రయత్నంలో భాగంగా విజయదశమి పండుగ పై పూర్తి వివరణ ఇది.విజయదశమి పండుగకు ప్రధానంగా కావలసినది దశమితో కూడిన శ్రవణా నక్షత్రం... ఈ శ్రవణా నక్షత్రం సమయంలోనే శమీ పూజ జరపవలసి ఉంటుంది. శమీ పూజకు అత్యంత ప్రాధాన్యమైనది. శ్రవణా నక్షత్రం 22న ఆదివారం సాయంత్రం గంటలు 3:35 నిమిషములకు వచ్చి తెల్లవారి సోమవారం 23వ తేదీ సాయంత్రం గంటలు 3:35 నిమిషముల వరకు ఉంటుంది. మంగళవారం నాడు ధనిష్ట నక్షత్రం చొరబడుతుంది. ధనిష్ట నక్షత్రం విజయదశమి పండుగకు విరుద్ధం. ఈ ప్రకారంగా సోమవారంనాడు అపరాహ్ణ ముహూర్తం లో దశమి పగలు గంటలు 2:29 నిమిషములకు వరకు ఉంది. అపరాహ్ణ కాలము పగలు గంటలు 1:00 నుండి మధ్యాహ్నము గంటలు 3: 28 వరకు ఉంటుంది. ఈ సమయంలో శ్రవణా నక్షత్రముతో దశమి కూడితే అది విజయదశమి అవుతుంది. కాబట్టి దశమి తో శ్రవణ నక్షత్రం కూడినందున తేదీ 23 తేదీ సోమవారం రోజు దసరా పండుగ శమీ పూజ జరుపుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. శృంగేరి పీఠంలో కూడా విజయ దశమి శమీ పూజ సోమవారము నిర్వహిస్తున్నట్లు పీఠం నిర్వాహకులు వెల్లడించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లోని పలు దేవస్థానాలలో 23 వ తారీఖున జరుపుకోవాలని చెబుతున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో 23 సోమవారం నాడే విజయదశమి ఆచరించుచున్నారు.ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ పంచాంగం అనుసరించి విజయవాడ కనకదుర్గ దేవాలయంలో కూడా 23 సోమవారం రోజున దసరా పండగ చేయుచున్నారు.పంచాంగ కర్తలందరూ కలసి గత మాసంలోనే విజయదశమి 23 సోమవారం జరుపుకోవాలని నిర్ణయించారు. కాబట్టి 23వ తేది సోమవారం రోజున దసరా పండుగ శమీ జరుపుకోవడం అందరికీ శ్రేయస్కరమని పండిత వర్గం చెబుతుంది.

## రాష్ట్ర ప్రజలందరికీ విజయ దశమి శుభాకాంక్షలు : డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

మాడుగుల,అక్టోబర్,22 ప్రభాతవార్త



చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే విజయదశమి అని అమ్మలగన్నమ్మ, ముగ్గురమ్మల మూలపుటమ్మ అనుగ్రహం కోసం నవరాత్రుల్లో తొమ్మిది రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో దుర్గామాతను పూజిస్తారని ఉపముఖ్యమంత్రి బుడి ముత్యాల నాయుడు పేర్కొన్నారు. దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి పండుగలను పురస్కరించుకుని తెలుగు ప్రజలందరికీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు విజయ దశమి శుభాకాంక్షలు తారువలోని క్యాంపు కార్యాలయం నుండి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆ జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, కనకదుర్గమ్మ వారి దీవెనలు, ఆశీస్సులు ఉండాలని సీఎం జగన్మోహన రెడ్డి సారథ్యంలో రాష్ట్రం వ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమం, ఆరోగ్యం ఎల్లవేళలా ఉండాలనీ ఆకాంక్షిస్తూ.. దసరా శుభాకాంక్షలు తెలిపారు.

23-10Pg7exHMNWJQE:Layout 1 1/1/02 6:56 AM Page 1



# తెలంగాణ వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబురాలు



ఆదివారం తెలంగాణ అమరవీరుల స్మారక కేంద్రం వద్ద నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితరులు

## ● తొమ్మిది రోజుల పూజలతో గౌరమ్మను భక్తితో సాగనంపిన మహిళలు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణవ్యాప్తంగా ఈనెల 14న ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన పూల పండుగ ఉత్సవాలు ఆదివారం సద్దుల బతుకమ్మతో ముగిసాయి. ప్రజల జీవన విధానం నుంచి పుట్టిన ప్రకృతి పండుగ అయిన బతుకమ్మను దేవీదేవతలను అర్చించే పూలతోనే తొమ్మిది రోజుల పాటు పూజించడం ఈ పండుగ విశేషం. ప్రజలకు ప్రకృతిపై ఉన్న ఆరాధన, కృతజ్ఞతా భావనకు ఈ బతుకమ్మ పండుగ ఆధ్యాత్మిక సంకేతంగా నిలుస్తుంది. అటుకులు, ముద్దపప్పు, నానె బియ్యం, అట్ల, అలిగిన, వేపకాయ, వెన్నముద్ద పేరుతో తొమ్మిది రోజులు బతుకమ్మను పూజించి చివరి రోజైన ఆదివారం సద్దుల బతుకమ్మతో సంబరాలు అంబరాన్నంటేలా నిర్వహించి గౌరమ్మను గంగమ్మ ఒడికి సాగనంపారు. మహిళలు తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను మధ్యలో ఉంచి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కొత్తగా నిర్మించిన సచివాలయం, రాజ్‌భవన్, ట్యాంక్‌బండ్, నక్లెస్ రోడ్‌లో మహిళలు వేలాది సంఖ్యలో బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు . ఇందుకు సంబంధించి జీహెచ్ఎంసి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మహిళలు బతుకమ్మ ఆడే ప్రాంతాలలో ప్రత్యేకంగా విద్యుద్దీపాలతో పాటు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లను ఆయా జిల్లాల కలెక్టర్లు పర్యవేక్షించారు. అలాగే, సద్దుల బతుకమ్మను అన్ని మండలాలు, పురపాలికలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లోనూ ఘనంగా నిర్వహించారు. మరోవైపు, దేశ విదేశాల్లోనూ బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. ఆస్ట్రేలియాలోని అడిలైడ్‌తో పాటు లండన్ తదితర నగరాల్లో అక్కడ స్థిరపడ్డ తెలుగు మహిళలు బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు.

# ఆఖరిశ్వాస వరకు కాంగ్రెస్‌లో ఉంటా

## నన్ను కాంగ్రెస్ నుంచి బయటకు పంపేందుకు ఉత్తమ్ కుట్ర: మాజీ పిసిసి అధ్యక్షుడు విహెచ్

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ నుంచి బయటకు పంపేందుకు ఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని నేను గాంధీ కుటుంబానికి వీరాభిమానిని చచ్చేవరకు కాంగ్రెస్‌లోనే వుంటాను పిసిసి మాజీ అధ్యక్షుడు సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గం నుంచి గెలిచి మంత్రిని అయ్యాను అంబర్‌పేట అభివృద్ధికి చాల పనిచేశాను ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను లక్ష్మణ్ యాదవ్ అడుగుతున్నారు. గతంలో ఇక్కడి నుంచి యాదవ్‌లు గెలిచారు. గత ఎన్నికల్లో కోదండరామ్ గట్టిగా పట్టుపట్టి అడిగితే అదిష్ఠానం కూడా చెప్పడంతో వెనక్కి తగ్గినాను. ఇప్పుడు ఉత్తమ్ నా అంబర్‌పేట సీట్ వెంట పడ్డారు. ఇక్కడ నూతి శ్రీకాంత్‌గౌడ్‌ను ఉత్తమ్ ఎగదోస్తున్నాడు. శ్రీకాంత్ నాపై తప్పుడు ఎస్సీఎస్టీ కేసు పెట్టించారు. శ్రీకాంత్‌గౌడ్‌ను ఉత్తమ్ ప్రోత్సహించడం సరైనది కాదు. తనపై దుష్ప్రచారం చేస్తున్నారు అని హన్మంతరావు ఆవేదన చెందారు. గతంలో డబ్బులు తీసుకొని వెనక్కి తగ్గారని నాపై తప్పుడు ప్రచారం చేస్తు న్నారు. హనుమంతరావు డబ్బులు తీసుకున్న వ్యక్తినా, డబ్బులకు అమ్ముడు పోయే వ్యక్తినైతే సగం హైదరాబాద్ నాదే వుండేది. సూర్యపేటలో బిసి మీటింగ్ పెట్టకుండా కుట్రలు చేశారు. ఉత్తమ్ కుమార్ టార్గెట్ చేస్తే నేను ఆయనను టార్గెట్ చేస్తాను. ఆయన మనుష్యులను మహేశ్వరెడ్డి, గూడురు నారాయణరెడ్డి, కౌశిక్‌రెడ్డిని బిఆర్ఎస్‌లోకి పంపింది మీరుకాదా అని నిలదీశారు. జగ్గారెడ్డిని కూడా పార్టీ నుంచి బయటకు పంపాలని కుట్రలు చేశారు. జగ్గారెడ్డితో రేవంత్‌రెడ్డితో ప్రతిరోజు మీడియాలో మాట్లాడించారు. జగ్గా రెడ్డిని టిపిసిసి అధ్యక్షుడు అయ్యే అవకాశం వుంటుందని ఉత్తం ప్రోత్స హించాడు. కాంగ్రెస్‌నుంచి బయటికి పోతానని బ్లాక్‌మెయిల్ చేసి పదవులు తెచ్చుకున్నాడు. నీకు నీ భార్యకు సీట్లు కావాలి మాకు సీట్లు వద్దా అని ప్రశ్నిం చారు. నేను పార్టీ లాయలిస్ట్‌ను అంబర్‌పేట సీటు నాది నాకు దక్క కుండా చేస్తే సహించం నేను ఉత్తమ్‌కుమార్ వెంట పడుతా అని హెచ్చ రించారు. బిసిలకు ఎన్ని సీట్లు ఇచ్చారు? పార్లమెంట్ నియోజకవర్గంకు రెండు సీట్లు ఇస్తామని రేవంత్‌రెడ్డి, కొమటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు ఎన్ని ఇస్తారు బిసిలు కూడా నన్ను అడుగుతున్నరు. బిసిలకు న్యాయం చేయాలి.

# ఐదు వేలు కాజేశాడు.. అడ్డుకున్నందుకు హత్య చేసాడు!

## అజ్మీర్ వెళ్లి గుండు కొట్టించి వేషం మార్చాడు

## నిఘా పెట్టి నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్ (బేగంపేట), అక్టోబరు 22, ప్రభాతవార్త :** బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన హనీషా బేగం (68)ది హత్యగా పోలీసులు నిర్ధారించారు. ఈ కేసులో నిందితుడైన ఆమె మనవడు షేక్ సాబెర్ (28)ని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్స్‌పెక్టర్ జుట్టు భాస్కర్ తెలిపారు. ఆదివారం బేగంపేట పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇన్స్‌పెక్టర్ వివరాలను వెల్లడించారు. ఆయన కథనం మేరకు.. బేగంపేట పాటిగడ్డ సమీపంలోని వికార్‌నగర్ కట్టెలమండీలో ఆరిఫాబేగం(68) ఒంటరిగా నివాసం ఉంటుంది. ఆమె కుమారుడు హబీబ్ కుటుంబంతో చిలకలగూడలోని వెంకటేశ్వర నగర్‌లో నివాసం ఉంటున్నారు. అతడి మూడో కుమారుడు షేక్ సాబెర్ (28)ఆటో నడుపుతుంటాడు.

అప్పుడప్పుడు నానమ్మ హనీషా బేగం వద్దకు వచ్చి డబ్బులు డిమాండ్ చేసేవాడన్నారు. అదే క్రమంలో నానమ్మ ఇంటికి వచ్చిన నిందితుడు సాబెర్ బీరువాలో నుంచి రూ 5000లు తీసుకుంటుండగా ఆమె అడ్డుకోవడంతో నానమ్మను టవల్‌తో ఊపిరి ఆడకుండా చేసాడన్నారు. అపస్మారక స్థితిలో కిందపడిపోయి ఉన్న ఆమెను సమీపంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా ఆమె అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారన్నారు. ఆ తర్వాత నిందితుడు అక్కడి నుంచి పారిపోయి అజ్మీర్ వెళ్లి గుండు కొట్టించుకున్నాడన్నారు. అయితే నిందితుడు నగరానికి చేరుకున్న విషయం తెలుసుకుని అదుపులోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించగా హత్య చేసినట్లు ఒప్పుకున్నాడన్నారు. నిందితుడిని అరెస్ట్‌చేసి అతనివద్ద నుంచి రెండు వేల రూపాయల నగదు. మోటారు సైకిల్‌తోపాటు మొబైల్ ఫోన్‌ను సీజ్‌చేసామని ఇన్స్‌పెక్టర్ తెలియజేసారు.

# సంక్షేమానికి ఎన్నికల కోడ్.. నిధుల విడుదలకు బ్రేక్!

## ● ఎన్నికల తదుపరే బిల్లుల క్లియరెన్స్

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సంక్షేమ నిధులకు బ్రేక్ పడింది. ఇప్పటికే పలు బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో వాటి క్లియరెన్స్‌కు అవాంతరాలు తప్పేటట్టు కనిపించడం లేదు. ఆర్థిక శాఖ చేసిన జాప్యం కారణంగా సంక్షేమ శాఖలకు రెండో త్రైమాసికం నిధుల విడుదల కాలేదు. దీంతో పలు రకాల చెల్లింపులు నిలిచిపోయి బకాయిలు పేరుకుపోయాయి. ప్రధానంగా పోస్టుమెట్రిక్ ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు భారీగా పేరుకుపోయాయి. సంక్షేమ శాఖలు ఆమోదించినప్పటికీ క్లియరెన్స్ రాక సుమారు 1,175 కోట్ల రూపాయల మేర బిల్లులు నిలిచిపోయాయి. ఇవి కాకుండా సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాలయాలకు సంబంధించి డైట్ చార్జీలు మరో 675 కోట్ల రూపాయలు కలిపితే మొత్తంగా 1,850 కోట్ల రూపాయలు పెండింగ్ బిల్లులు ఉండిపోయాయి. ఇవి ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలోని రెండో త్రైమాసికంలో వస్తాయని సంక్షేమ శాఖ అధికారులు ఆశలు పెట్టుకున్నా ఈ నిధులకు మోక్షం కలుగలేదు. విద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాల కింద దాదాపు 12.60 లక్షల మంది లబ్ధిపొందుతున్నారు. వీరితో పాటు, మరో 10 లక్షల మంది గురుకుల విద్యాలయ సంస్థలు, సంక్షేమ వసతి గృహాల్లో ఉంటున్నారు. గత కొంత కాలంగా ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, డైట్ చార్జీలకు నిధుల విడుదలలో జాప్యం చేయడంతో వేల కోట్ల రూపాల బిల్లులు పెండింగ్‌లో పడ్డాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఈ పెండింగ్ బిల్లులకు మోక్షం లభించే అవకాశం లేదని సంక్షేమ శాఖల అధికారులే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# నవంబర్ మూడో వారంలో మాయవతి బహిరంగ సభలు!

## ● పబ్లిక్ మీటింగ్ కోసం ప్లాన్ చేస్తున్న బిఎస్‌పి

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బీఎస్‌పీ అధినేత్రి మాయావతి పాల్గొననున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 4 నుంచి 6 బహిరంగ సభలను ఏర్పాటు చేసేలా బీఎస్‌పీ రాష్ట్ర శాఖ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే బీఎస్‌పీ ఎన్నికల ప్రచారం ప్రారంభించి వివిధ నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. బీఎస్‌పీ మొదటి లిస్టులో 20 మందికి సీట్లను కేటాయించారు. రెండు, మూడు రోజుల్లో రెండో లిస్టును కూడా ప్రకటించడానికి అభ్యర్థుల పేర్లను కసరత్తు చేస్తున్నారు. బీఎస్‌పీ తాము రాష్ట్రంలోని 119 స్థానాల్లో పోటీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా 20 మందికి సీట్లను కేటాయించారు. దాంతోపాటు ఇప్పటికే ఎన్నికల మేనిఫెస్టోను కూడా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రిలీజ్ చేశారు. బీఎస్‌పీ జాతీయ పార్టీ కావడంతో జాతీయ అధ్యక్షురాలు మాయావతితో బహిరంగ సభలను నిర్వహించడానికి పార్టీ ప్లాన్ చేస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీ అధినేత్రిని సంప్రదించగా.. నవంబర్ 19 నుంచి 21 వరకు రాష్ట్రంలో బహిరంగ సభల్లో పాల్గొనడానికి అంగీకారం తెలిపినట్టు తెలుస్తోంది. అయితే మొదటి విడతలో 4 నుంచి 6 వరకు బహిరంగ సభలను నిర్వహించేలా పార్టీ రాష్ట్ర శాఖ కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది.





అమ్మవారి విగ్రహాల నిమజ్జనం నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలకు సంబంధించిన రూట్‌మ్యాప్

# అమ్మవారి విగ్రహాల నిమజ్జనం

## ట్యాంక్‌బండ్ పరిసరాల్లో నాలుగు రోజులపాటు ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** దసరా పండగ సందర్భంగా నగరంలో పలుచోట్ల ప్రతిష్టించిన అమ్మవారి విగ్రహాల నిమజ్జనం పురస్కరించుకుని ఈ నెల 23వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ట్యాంక్ బండ్ పరిసరాలలో నాలుగురోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్ బాబు ఆదేశాలు జారీ చేశారు. ఆంక్షల వివరాలు ఇలావున్నాయి. పంజాగుట్ట, రాజ్‌భవన్ నుంచి వచ్చే వాహనాలను ఖైరతాబాద్ ఫ్లైఓవర్ వైపు అనుమతించకుండా నేరుగా షాదాన్ కాలేజివైపు మళ్లిస్తారు. నిరాం కారి, హెచ్‌టిపి నుంచి ఆక్బాల్ మినార్ వైపు వచ్చే వాహనాలను రవీంద్ర భారతి వైపు మళ్లిస్తారు. లక్డికాపూల్ నుంచి తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింది భాగంవైపు వచ్చే వాహనాలను ఫ్లైఓవర్ మీదుగా కట్టమైసమ్మ దేవాలయం వైపు మళ్లిస్తారు. ట్యాంక్‌బండ్ చౌరస్తా నుంచి తెలుగుతల్లి చౌరస్తా వైపు వచ్చే వాహనాలను ఎన్టీఆర్ మార్గ్ వైపు కాకుండా నేరు గా ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు.

నల్లగుట్ట రైల్వే బ్రిడ్జి నుంచి మినిస్టర్స్ రోడ్, నెక్లెస్ రోడ్, పివి మార్గ్ వైపు వచ్చే వాహనాలను నేరుగా రాణీగం జ్ మార్గంలో మళ్లిస్తారు. బుద్ధ భవన్ నుంచి నల్లగుట్ట, మినిస్టర్స్ రోడ్, నెక్లెస్ రోడ్, పివి మార్గ్ వైపు వచ్చే వాహనాలను రాణీగంజ్ వైపు మళ్లిస్తారు. నాంపల్లి నుంచి బిజెఆర్ సర్కిల్ వైపు వచ్చే వాహనాలను ఏఆర్ పెట్రోల్ బంక్ వైపు మళ్లిస్తారు. కాగా అమ్మవారి విగ్రహాల నిమజ్జనం కోసం సంజీవయ్య పార్క్, నెక్లెస్ రోడ్, జలవిహార్, ఎన్టీఆర్ గార్డెన్స్ వద్ద బేబీ పాండ్స్ ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఆంక్షల సమ యంలో అమ్మవారి విగ్రహాలు వున్న వాహనాలు పోలీసుల సూచనల మేరకు వెళ్లాల్సి వుంటుంది. ట్రాఫిక్ ఆంక్షలు వీలునుబట్టి సడలించడం, లేదా పొడిగించడం చేస్తారు. ట్రాఫిక్ ఇబ్బందులు వుంటే వాహనదారులు, సామాన్య ప్రజలు 9010203626 నంబర్‌కు ఫోన్ చేయాలని సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు కోరారు.

# డిసెంబరు 4 నుండి బ్యాంకు ఉద్యోగుల సమ్మె

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త :** ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబరు 4 నుండి 2024 జనవరి 20వ తేదీ వరకూ విడతల వారీగా బ్యాంకు ఉద్యోగులు సమ్మెకు దిగనున్నారు. ఈ సమ్మెలో దేశ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంక్ ఉద్యోగులు పాల్గొంటారని ఆల్ ఇండియా బ్యాంకింగ్ యూనియన్ అసోసియేషన్ తెలిపింది. దేశ, రాష్ట్ర, ప్రాంతాల వారీగా ఆందోళనలు జరగనున్నట్లు తెలిపింది. కాగా భారత్‌లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంక్‌లకు చెందిన ఉద్యోగులు జనవరి 19, 20 తేదీల్లో దేశ వ్యాప్తంగా సమ్మెకు వెళతారని ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వెల్లడించింది. అంతకు ముందు పంజాబ్ నేషనల్ బ్యాంక్, పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, యూకో బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తదితర బ్యాంకు ఉద్యోగులు డిసెంబరు 4వ తేదీ నుండి 8వ తేదీ వరకూ సమ్మెకు దిగాలని నిర్ణయించారు. డిసెంబరు 11వ తేదీన ప్రైవేటు బ్యాంక్ ఉద్యోగు సమ్మె చేయనున్నారు. అనంతరం జనవరి 2వ తేదీ నుండి 6వ తేదీ వరకూ కూడా ప్రాంతా వారీగా సమ్మె చేయాని ఆల్ ఇండియా బ్యాంకింగ్ యూనియన్ అసోసియేషన్ నిర్ణయించింది. దీంతో ఉద్యోగులు సమ్మెకు వెళుతున్న ఆయా రోజుల్లో బ్యాంకింగ్ సేవలు నిలిచిపోనున్నాయి.

# లోపభూయిష్టంగా కాళేశ్వరం ప్రాజెక్టు

## ● ప్రభుత్వం, సిఎం నైతిక బాధ్యత వహించాలి: ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు



ఆదివారం మంథనిలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతున్న శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల సొమ్ము లక్షల కోట్లతో నిర్మించిన కాళే శ్వరం ప్రాజెక్టును లోపభూయిష్టంగా, నాణ్యత లోపంతో నిర్మించటంతో మేడిగడ్డ లక్ష్మి బ్యారేజీ వంతెన కుంగిపోయి ప్రమాదకర పరిస్థితిలో ఉందని, దీనికి పూర్తిగా నైతిక బాధ్యత బిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్య మంత్రి కెసిఆర్ వహించాలని ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా మంథనిలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ లక్ష్మిబారేజీ వంతెన శనివారం రాత్రి కుంగిపోయి ప్రమాదకర పరిస్థితిలో ఉందని బ్యారేజీలోని బి బ్లాక్‌లోని 18,19,20,21 పిల్లర్ల మద్య ఉన్న వంతెన ఒక అడుగు మేరకు కుంగిపోయిందని ఆయన తెలిపారు. లక్షల కోట్లు ప్రజా ధనాన్ని వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు లోప భూయి ష్టంగా నాణ్యతలేమితో నిర్మాణం చేశారని ఈ విషయంపైన ముఖ్య మంత్రి బాధ్యత వహించాల న్నారు. గొప్పల కోసం తక్కువ సమయంలో నాణ్యత లేకుండా ప్రాజెక్టును నిర్మాణం చేశారని కుంగిపోయిన బ్యారేజీగురించి ముఖ్యమంత్రి ఏం సమాదానం చెపుతారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును నీళ్లలో పారబోసారని ప్రాజెక్టు డిజైన్‌లో నిర్మాణంలో అనేక లోపాలు ఉన్నాయని ఇంజనీరింగ్ అధికారులు చేసిన తప్పి దాన్ని ఇరిగేషన్ ప్రిన్స్‌పల్ సెక్రటరీతోపాటు ముఖ్యమంత్రి కెసిఆర్ భాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు నాణ్యత పైన తెలంగాణ ప్రజ లకు ముఖ్యమంత్రి జవాబు చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టు రిడిజైనింగ్ సరికాదని చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో భూపాలపల్లి డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్‌రెడ్డి, మంథని ఎంపిపి కొండ శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్‌సెల్‌జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి జనగామ నర్సింగరావు, ఉపాధ్యక్షుడు కుడుదుల వెంకన్నతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 'కాళేశ్వరం' పిల్లర్లు కుంగటం ప్రాజెక్టు అవినీతికి నిదర్శనం

## సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలి

## ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అవినీతితోపాటు అప్పుల పాలు అయ్యిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్‌లో ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని 20వ నెంబర్ పిల్లర్ కుంగిపోవడం కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి అద్దం పడుతుంది. కెసిఆర్



మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతున్న దృశ్యం

కమీషన్ల కక్కుర్తి తెలంగాణ ప్రజలను 120 కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. ప్రాణహిత ప్రాజెక్టు నుండి కేవలం ఒక్క లిఫ్ట్ ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీరు చేరే అవకాశం ఉన్నప్పటికీ కెసిఆర్ రీడిజైనింగ్ పేరుతో మేడిగడ్డ అన్నారం సుందిళ్ల లిఫ్టులు నిర్మించి తెలంగాణ ప్రజలపై భారం మోపారు. మేడిగడ్డ 20వ పిల్లర్ వద్ద కుంగడంతో ఇరువైపులా పిల్లర్లపై ప్రభావం పడింది. ప్రాజెక్టు నిర్మాణంలో సాంకేతిక లోపం నిర్మాణ లోపం అవినీతి ప్రత్యక్షంగా కనబడుతున్నాయి. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే సిబిఐ విచారణకు ఆదేశించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.త క్షణమే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.లేని పక్షంలో పూర్తిస్థాయిలో కెసిఆర్ బాధ్యత వహించాలన్నారు.

# పల్లెబాట పట్టిన పట్నం



## ● దసరా సెలవులతో బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో పెరిగిన రద్దీ
## ● అడ్డగోలుగా టికెట్ల ధరలు పెంచేసిన ట్రావెల్స్ నిర్వాహకులు, అదేబాటన ఆర్టీసి
## ● టోల్‌గేట్ల వద్ద వాహనదారులకు తప్పని వెతలు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలో దసరా పండగ సందడి మొదలవడంతో నగర వాసులు పల్లెబాట పట్టారు. హైదరాబాద్‌తో పాటు శివా ర్లలోని లక్షలాది మంది ప్రజలు సొంత ఊళ్లకు బయలుదేరడంతో బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో ఒక్కసారిగా రద్దీ పెరిగి పోయింది. సోమవారం నాడు దసరా పండగ కావడంతో శనివారం నుంచే పట్నంవాసులు పల్లెబాట పట్టగా ఆదివారం ఈ రద్దీ మరింత పెరిగింది. జనం రద్దీ పెరగడంతో బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు ఒక్కసారిగా క్రిక్కిరిసి పోయాయి. ఇదే అదనుగా దూర ప్రాంతాలకు వెళ్లేవారి నుంచి ప్రైవేటు ట్రావెల్స్ అధికంగా ఛార్జీలు వసూలు చేస్తుండగా ఆర్టీసీ కూడా వడ్డనలో తగ్గక పోవడం గమనార్హం. మరోవైపు వాహనాల రద్దీతో తెలంగాణ నుంచి ఎపికి వెళ్లే టోల్ గేట్ల వద్ద ట్రాఫిక్ జాంలు ఏర్పడ్డాయి.

తెలుగు రాష్ట్రాలలో ముఖ్యమైన పండగల్లో దసరా ఒకటనేది తెలిసిందే. ఈ పండగకు నగరంలో వుండే లక్షలాది మంది ప్రజలు తమ సొంత ఊళ్లకు వెళ్లడం ఆన వాయితీగా వస్తుండడం విదితమే. ఈ ఏడాది దసరా పండగ విషయంలో మొదట కొంత సందిగ్ధత నెలకొనడంతో చివరకు సర్కారు ఈ విషయంలో స్పష్టత ఇచ్చి మం గళవారానికి బదులు సోమవారం నాడే దసరా పండగ సెలవు దినం ప్రకటించింది. దీంతో దసరా పండగ విషయంలో స్పష్టత వచ్చాక ప్రజలు శనివారం నుంచి పల్లె బాట పట్టసాగారు. ఆదివారం నాడు ఈ రద్దీ మరింత పెరిగింది. గ్రేటర్ హైదరాబాద్ నుంచే తెలుగు రాష్ట్రాలకు 40లక్షల మందికి పైగా ప్రజలు పల్లెలకు తరలివెళ్లిన ట్లు అంచనా. ఈ నేపథ్యంలో నగరంలోని అన్ని బస్ స్టేషన్లతో పాటు రైల్వే స్టేషన్లు కూడా రద్దీతో నిండిపోయాయి. ఇదే సమయంలో సొంత వాహనాలు వున్న వారు తమ వాహనాలలో నేరుగా ప్రయాణాలు సాగించడంతో విజయవాడ, బెంగళూరు, ముంబాయి జాతీయ రహదారులు వాహనాలతో క్రిక్కిరిసి పోయాయి. ఈ క్రమంలో టోల్ గేట్ల వద్ద వాహనాల రద్దీ బాగా కనిపించింది. దీంతో టోల్ గేట్ల వద్ద వాహనాల తాకిడి ఒక్కసారిగా పెరిగిపోయి ఎక్కడికక్కడ రద్దీ ఏర్పడింది. టోల్‌గేట్ల వద్ద ఇలాంటి పరిస్థితులు ఇంతకు ముందు కూడా అనేక సార్లు నెలకొన్నా పరిస్థితులను చక్కదిద్దే నాధుడు లేక పోవడం గమనార్హం. సాధారణ సమయంలో హైదరాబాద్ నుంచి విజయవాడకు ఐదు గంటల వ్యవధిలో వెళ్ల గలిగితే టోల్ గేట్ల వద్ద ఒక్కోసారి అంతకు రెండింతల సమయం గడపాల్సి వస్తోంది. గత ఏడాది సంక్రాంతి పండగ సమ యంలో కూడా టోల్ గేట్ల వద్ద ఇటువంటి పరిస్థితులే నెలకొన్నాయి. పండగలు, ఇతర ముఖ్య మైన సమ యాలలో టోల్ గేట్ల వద్ద వాహన దారుల ఇబ్బం దులను దృష్టిలో వుంచుకుని మూడు నాలుగు రోజు లకు సంబంధించిన మొత్తం టోల్‌ను తాము చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో పలు సందర్భాలలో పేర్కొన్నా ఇది ఆ చరణలో ఇంత వరకు అమలుకాలేదు. ఈ విషయమై తమకు జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ నుంచి లిఖిత పూర్వక మైన ఆదేశాలు రావాలని, అప్పటి వరకు ఏమీ చేయలేమని నిర్వా హకులు చెబుతుండడం గమనార్హం. మరోవైపు పల్లెబాట పట్టిన పట్నం వాసులకు ప్రైవేటు బస్సుల నిర్వాహకులతో పాటు ఆర్టీసీ కూడా దండిగా వడ్డ నలు చేసి సామాన్య ప్రజల జేబులు ఖాళీ చేయడం విశేషం.

### బోసిపోతున్న రహదారులు.. కాలనీల్లో పోలీసుల తనిఖీలు

ఇదిలావుండగా దసరా పండగ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి లక్షలాది మంది ప్రజలు సొంత ఊళ్లకు ప్రయాణాలు సాగించిన నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్‌లో అనేకచోట్ల రహదారులు ఒక్కసారిగా బోసిపోయాయి. నిన్నటి వరకు నగర రహదారులు వాహనాలతో కిటకిటలాడిపోగా ఆదివారం నాడు ఇందులో మార్పు కనిపించింది.

చాలామంది సొంత ఊళ్లకు వెళ్లడంతో చాలాచోట్ల రహదారులపై వాహనాల రద్దీ తగ్గింది. నగరంలోని అన్ని ప్రధాన రహదారులతో పాటు ఇతర మార్గాలలో వాహనాల రద్దీ తగ్గడంతో వాహనాల సగటు వేగం ఒక్కసారిగా పెరిగింది. నిన్నటి వరకు నగరంలో వాహనాల సగటు వేగం 15 నుంచి 17 కిలోమీటర్లలోపే వుండగా శనివారం ఇది 30 కిలోమీటర్లను దాటడం విశేషం. మరోవైపు జంట నగరాలు శివారు ప్రాంతాలలో అనేక కాలనీలలో ప్రజలు సొంత ఊళ్లకు వెళ్లడంతో ఆయా ప్రాంతాలలో పోలీసులు పహారా పెంచారు. పండగల సీజన్‌లో ప్రజలు ఊళ్లకు వెళ్లిన సమయంలో దొంగలు స్వైర విహారం చేసిన ఉదంతాలు వుండడంతో దొంగల భ రతం పట్టేందుకు పోలీసులు పహారా కాయసాగారు. ఇదే సమయంలో కాలనీలకు దారితీసే మార్గాలలో వాహనాలను తనిఖీ చేయసాగారు. తనిఖీల సమయంలో కాల నీలకు కొత్తవారుగా అనిపించే వారిని ప్రశ్నించి, అనుమానితులుగా వుంటే అదుపులోకి తీసుకుంటున్నారు. పండగ సీజన్‌లో దొంగలు నేరాలకు పాల్పడకుండా వుండేందుకు ట్రైకమిషనరేట్ల పోలీసులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం తెలిసిందే.

# పార్టీచేసిన అభివృద్ధి ప్రతీ ఇంటికి తెలియచేయండి

బొబ్బిలి, అక్టోబర్ 22ప్రభాతవార్త

పార్టీలకు అతీతంగా వైఎస్ఆర్ పార్టీ చేసిన అభివృద్దిని ప్రతీ ఇంటికివెళ్ళి తెలియచేయాలని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు ఆదేశించారు. ఆదివారం స్తానిక పార్టీకార్యలయంలో పట్టణపార్టీ అద్యక్షులు, గృహాసారధులు, సచివాలయ, కన్వీనర్లు, వార్డు మెంబర్లు , తో సమావేశం ఏర్పాటు చేసారు. నవంబర్ 1నుంచి జరగబోవు జగన్ ఎందుకు కావాలి అన్న కార్యక్రమాలనికి ముందు కార్యకర్తలకు దిశనిర్దేశం చేసారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పదకాలు అందిస్తున్న ముఖ్య మంత్రి మళ్ళి 2024లో రావాలని ప్రజలలోకి తీసుకు పోవాలని అన్నారు. దీనికి ప్రతీ గృహాసారధి, కన్వీనర్లు,పట్టణపార్టీ అద్యక్షులతో ముందుగా సమావేశంఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అందరు సమన్యయం తో ప్రతీ ఇంటికి వెళ్ళి మనం ఇచ్చిన సంక్షేమ పథకాలు, గతంలో తెలుగుదేశంపార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రజలకు అర్దమైన రీతిలో తెలియజెప్పాలని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజా బలం ఉందని తెలిసి ప్రతిపక్షపార్టీలు విరుచుకు పడుతున్నాయిని అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీఅద్యక్షుడు చోడిగంజిరమేష్‌నాయుడు, మున్సిపల్ చైర్మన్ సావువెంకటమురలీకృష్ణరావు, శంబంగి వేణుగోపాలనాయుడు, ఇంటిగోపాలరావు,ఇంటి పార్వతి, చెలికాని మురలీకృష్ణారావు, తూముల బాస్కరరావు, పట్టణ కన్వీనర్ రేజేటి విస్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి ఎగ్జిబిషన్ ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్

విజయనగరం అర్బన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త



విజయనగరంలోని స్థానిక బాలాజీ జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అమరావతి ట్రేడ్ ఫైర్ ఎగ్జిబిషన్‌ని రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి ఇతర కార్పొరేటరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ పండుగ సందర్భ ంగా ఇలాంటి మంచి వినూత్నమైన ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. ప్రజలు ఉత్సాహంగా గడిపేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. నిర్వాహకులకి మంచి లాభాలు తెచ్చి పెట్టిలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ అధినేత శ్రీనివాసరెడ్డి, గోల్డ్‌శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న సిరిసహస్ర

విజయనగరం అర్బన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త



విజయనగరం నగరపాకల సంస్థ పరిధిలోని ఒంటితాడి అగ్రహారం గ్రామం, రోంగలి వీధిలో జరుగుతున్న దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి జరిగిన దీపారాధన కార్యక్మమంలో చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరిసహస్ర పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దుర్గానవరాత్రి ఉత్సవ కమిటీ ఆహ్వానంతో అక్కడికి చేరుకున్న సిరిసహస్రను గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎతత్తున భక్త జనులు పూలమాలలతో సత్కరించి, సాదర స్వాగతం పలికారు. తరువాత సిరి సహస్రతో పిల్లలు సెల్ఫీలు తీసుకోవడంలో పోటీ పడ్డారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దుర్గాదేవి అనంతమైన శక్తిగల అమ్మవారని ఆమెను భక్తి శ్రద్దలతో కొలిస్తే మంచి ఫలితాలుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ప్రతినిదులు జాకీర్ హుస్సేన్, రామకృష్ణ, శ్రీనివాసరాజు, హేమంత్ శ్రీనివాస్, అప్పారావు, అప్పలనాయుడు, దక్షిణామూర్తి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడుబండి కథ సుఖాంతం

## ఎమ్మెల్యే అభ్యర్థిగా మళ్ళీ టిక్కెట్టు ఖరారు

శృంగవరపుకోట, అక్టోబర్ 22 ప్రభాతవార్త



రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పాటై దాదాపు నాలుగున్నరేళ్లు కావస్తుంది. మరో ఆరు నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. మరి రానున్న ఎన్నికల్లో టిక్కెట్ వస్తుందో లేదోనని ఇటు మంత్రులు నుంచి అటు ఎమ్మెల్యే వరకు అందరిలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా గతంలో జరిగిన రాష్ట్రస్థాయి వైసిసి విస్తృత సమావేశాల్లో పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలు దృష్టికి తీసుకెళ్ళి ప్రజలతో సత్సంబంధాలు కలిగిన ఎమ్మెల్యేలకు మాత్రమే రానున్న ఎన్నికల్లో టిక్కెట్ ఇస్తామని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ పలు మార్లు చెప్పిన సంగతి తెలిసిందే. అలాగే రానున్న ఎన్నికల్లో ఎవరికి టిక్కెట్ ఇచ్చినా లేక ఇవ్వకపోయినా టిక్కెట్ రాలేదని బాధపడోద్దని టిక్కెట్ రాలేని వారిని పార్టీ గుర్తించి వారికి పార్టీలో గగౌవరంతో పాటు ప్రత్యేక పదవులు కల్పిస్తామని సీఎం జగన్ చెప్పినట్లు కూడా సమాచారం. అయితే ఈ విషయాన్ని పక్కన పెడితే రానున్న ఎన్నికల్లో వైసిసి పార్టీ నుంచి టిక్కెట్‌లను కేటాయించడంలో ఇప్పటివరకు సీఎం జగన్ రాష్ట్రంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరో అని కూడా ప్రకటించలేదు. ఆ సమయం కూడా ఇంకా రాలేదనే తెలుస్తుంది. అయినప్పటికీ ఎస్.కోట నియోజవర్గం నుంచి ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావును రానున్న ఎన్నికల్లో మళ్ళీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో ఒక్కసారిగా ఎస్.కోట నియోజకవర్గంలోని వైసిసి పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాలలో మునిగిపోయారు. ఈ నెల 21 తేదీన ఎస్.కోట నియోజకవర్గంలోని లక్కవరపుకోట మంలంలో జరిగిని వైసిసి పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో రానున్న ఎన్నికల్లో ప్రస్తుతం ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకే టిక్కెట్టు మళ్ళీ రెండో ఖరారు చేస్తూ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వై.వి సుబ్బారెడ్డి ప్రకటించారు. ఆ సమయంలో సమావేశంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షు మజ్జి శ్రీనివాసరావు కూడా ఉన్నారు. ఇక గెలుపు ఓటములు పక్కన పెడితే ఎస్.కో నియోజకవర్గంలోని రానున్న ఎన్నికల్లో కడుబండికు టిక్కెట్ ఇచ్చే దానిపై ఇంతవరకు పార్టీలో నెలకొన్న సందేహం తొలగిపోయినట్లే ఇక కడుబండి కథ సుఖాంతమైందనే చెప్పుకోవాలి మరి.

# ఘనంగా దుర్గాదేవి ద్వితీయ వార్షికోత్సం

వేపాడ, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని నీలకంఠరాజపురం గ్రామంలో శ్రీ దుర్గాదేవి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అలాగే గ్రామానికి చెందిన డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు, ఆలయ దర్మకర్త పడాల గురునాథరావు వారి కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో పరిసర గ్రామాలకు చెందిన రెండు వేల మందికి పైగా భక్తులు పాల్గొని దుర్గాదేవి అన్న ప్రసాదాలను స్వీకరించారు.

# పేదంటి పెళ్ళి కూతురురికి పెళ్ళి కానుక

మక్కువ, అక్టోబర్ 22 ప్రభాతవార్త :



మండలంలోని వెంకట బైరిపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ మరడ వెంకటరత్నం ఎం.ఎస్.ఆర్ పౌండేషన్ ఆధ్వర్యంలో పెళ్ళి కుమార్తె పిట్టా స్వాతికి పదివేల రూపాయల నగదు సాయం అందించారు. నగదు సాయంతో పాటు పెళ్ళి కుమార్తెకు పసుసు, కుంకుమ, చీర, జాకెట్ కూడా అందించారు. ఎం.ఎస్.ఆర్ పౌండేషన్ అందించిన ఆర్థిక సాయంతో పెళ్ళి కుమార్తె కుటుంబం ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.ఆర్ పౌండేషన్ అధ్యక్షుడు మరడ శ్రీనివాసరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపిన ఎస్.ఐ

గుర్ల, అక్టోబర్ 22 ప్రభాతవార్త



అక్రమ మద్యం అమ్మకాలు జరుపుతునన దుకాణంపై ఎస్.ఐ హరిబాబు నాయుడు ఉక్కుపాదం మోపారు. ఆదివారం కెల్ల గ్రామంలో పోలీసులు జరిపిన సోదాల్లో ఏకంగా 380 బాటిళ్లతో అడ్డంగా దొరికిపోయాడు ఒక వ్యక్తి. ఎస్.ఐ హరిబాబునాయుడు అందించిన వివరాలు ప్రకారం అందిన సమాచారం మేరకు అక్రమ మద్యం అమ్మకాలు జరుపుతున్నట్లు సమాచారం ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సోదాలు నిర్వహించామని దీంతో అక్రమ మద్యంతో పాటు నిందితుడిని పట్టుకున్నామని తెలిపారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు. ఈ దాడిలో ఎస్.ఐతో పాటు సిబ్బంది కూడా ఉన్నారు. ఇదిలా ఉండగా ఎస్.ఐగా చారిజ తీసుకున్న అనతి కాలంలోనే మండలంలో ఇప్పటివరకు అరకమ మద్యం కేసులు ఎనిమిది, కేపటా ఆరు, కోడి పందాలు మూడు పట్టుకుని కేసులు నమోదు చేశారు. వీటిని అన్నింటిని రిమాండ్‌కు తరలిచారు. ఈ దాడుల్లో ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా తనపని తాను చేసుకుని పోతున్నానని ఎస్.ఐ హరిబాబు నాయుడు అన్నారు.

# మర్ధిని రూపంలో దర్శనమించిన దుర్గాదేవి

గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండల కేంద్రమైన గుమ్మలక్ష్మీపురం బస్టాండ్ ఆవరణలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు 6వ రోజుకు చేరుకున్నాయి. 6వ రోజైన ఆదివారం అమ్మవారు మహిషార మర్ధిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఉత్సవాల్లో దేవి మాతకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం భక్తులు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలు గ్రామ సర్పంచ్ బి.గౌరి శంకరరావు ఆధ్వర్యంలో స్థానిక వర్తక సంఘం, మోటారు యూనియన్ గ్రామస్తులు సహకారంతో జరుగుతున్నాయి.

# చిన్న హరిజన పేటలో బాబుతో నేను : సంధ్యారాణి

సాలూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త



పట్టణంలోని 11వార్డు చిన్న హరిజన పేటలో టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జి గుమ్మిడి సందా ్యరాణి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ బాబుతో నేను అనే కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం అక్కడకు చేరుకున్న సంద్యారాణికి స్థానికులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె పార్టీ శ్రేణులతో కలిసి వీధిలో ఉన్న ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేసే చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఆశీస్సులతో అదినేత చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని వైఎస్సార్ పార్టీ కుట్రలు ఎంతో కాలం సాగవన్నారు. వైఎస్సార్ జగన్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి శూన్యమని చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్ర అభివృద్ధి ఎలా చేయాలో చూపెడతారని తెలిపారు. అందువల్ల రాబోవు ఎన్నికల్లో ప్రజలంతరూ తెలుగుదేశంపార్టీని ఆశీర్వదించాలని కోరారు. పార్టీ పట్టణ అధ ్యక్షుడు నిమ్మాది చిట్టి, కూనిశెట్టి బీమారావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# భగవంతుడా చంద్రబాబును విడుదల చేయి

రామభద్రపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని ఇట్లమామిడి పల్లి గ్రామంలో ఆదివారం వందలాది మంది మహిళలు తెలుగుదేశంపార్టీ అభిమానులు గ్రామ దేవాలయంలో చంద్రబాబుతోనే నేను కార్యక్రమం ప్రారంభించారు. మండల అధ్యక్షుడు కరణం విజయబాస్కరరావు మాట్లాడుతూ అందరి ప్రార్థనలు విని దేవుడా చంద్రబాబును విడుదల చేయు అని చంద్రబాబుతో మేము అని ప్రార్థంచారు. మహిళలు అందరూ దేవునికి ప్రారథన చేస్తూ అరెస్టును ఖండిస్తూ అలా నినాదాలు చేశారు.

# మాలతమ్మ గుడిని సందర్శించిన సి.ఐ

కురుపాం, అక్టోబర్ 22 ప్రభాతవార్త



కురుపాం మండలం నేరేడువలసలో మాలతమ్మ గుడి వద్ద జరగనున్న విజయదిశమని వేడుకలు ఏరాపట్లును ఎల్విన్‌పేట సిఐ సత్యనారాయణ పరిశీలించారు. క్యూలైన్లు, పార్కింగ్ ప్రదేశాలు పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం స్వచ్ఛందంగా సర్వీస్ చేస్తున్న యువతకు పలు సూచనలు చేసే అబినందించారు. ఆయన వెంట కురుపాం ఎస్.ఐ సి.హెచ్ ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

# వందకి డైల్ చేసినా సరిగ్గా స్పందించని ఎల్.కోట పోలీసులు

లక్కవరపుకోట, అక్టోబర్ 22 ప్రభాతవార్త

మండలంలో ఉనన ఎల్.కోట పోలీస్టేషన్ సిబ్బంది తీరు పట్ల ప్రజల నుంచి పలు విమర్శలు వినిపిస్తునానయి. అత్యవసర మయ్యో లేక పోలీసుల అవసరం అయ్యో ఎవరైనా సిబ్బందికి ఫోన్ చేసిన ఎవరూ సరిగ్గా స్పందించడం లేదని వందకి డైల్ చేసి సమస్య చెప్పినా ఎల్.కోట పోలీస్‌ల స్పందన అంతంత మాత్రంగానే ఉంటుందని ఇలా అయితే ఎలా అని ప్రజలు ప్రశ ఇనస్తున్నారు. శనివారం సంతపేట జంక్షన వద్ద ఒక వృద్దురాలిని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఆమెకి ఒంటి నిండా గాయాలు అయి జంక్షన్‌లోని ఒక వెల్డింగ్ షాపు ముందు స్పృహ లేకుండా పడి ఉండటంతో అక్కడి వారు వారికి తెలిసిన రిపోర్టర్‌కి ఫోన్ చేయగా వెంటనే రిపోర్టర్ అతని దగ్గర ఉన్న ఎ.ఎస్.ఐలు ఇద్దరికి ఇంకో హెడ్ కానిస్టేబుల్‌కి ఉదయం 8 గంటలకి ఫోన్ చేసిన ఎవరు లిప్ట్ చేయక పోవడంతో వందకు ఫోన్ చేసి చెప్పగా వారు ఎల్.కోట పోలీస్‌స్టేషన్‌కి సమాచారం ఇవ్వడంతో ఎవరో సిబ్బంది తిరిగి ఫోన్ చేసి విషయం అడిగి వస్తున్నాం అని పోన్ పెట్టేశారు. ఆయన రెండు గంటల ఎదురు చూసిన ఎవరూ రాకపోవడంతో 109కి ఫోన్ చేసి ఎల్.కోట పిహెచ్‌సిలో ప్రథమ చికిత్స అక్కడే వారు అందించారు. ఇంక ఆ రోజు ప్రమాదంపై ఏ ఒక్క పోలీస్ ఎల్‌కోట నుంచి ఆరా తీయగా పోవడంతో అందరూ ముక్కున వేలేసుకున్నారు. ఇంతల ఆ వృద్దురాలికి ఏదైనా జరిగితే అప్పుడు వచ్చి కేసు నమోదు చేసుకుంటారా? మొన్న ఈ మధ్యన జమ్మాదేవిపేటలో బైకును లారీ మూడు గంటల ప్రాంతంలో ఢీ కొట్టింది. బైకు నడిపే అతనికి రక్త స్రావం అవుతుండటంతో అక్కడి వారు ఎల్.కోట పోలీసులకు ఫోన్ చేసేవారు వస్తారేమో అని ఎదురు చూస్తూ ఉండి పోయారు. ఎప్పటికి ఎవరూ రాక పోవడంతో 108కి ఫోన చేసి గాయాలు పాలైన తండ్రి కూతుర్లును ఆసుపత్రికి తరలించారు. తండ్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు. సాయంత్రం ఐదు గంటలకు ఏ ఎస్.ఐ సంఘటన స్థలానికి వెళ్ళి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ రెండు సంఘటనలు ఉదాహరణలు మాత్రమే ఇలాంటివి బయటకు తెలియని ఇంకెన్ని ఉన్నాయో మరి అలాగే రాత్రి పూట పహారాలు మానేశారు. దీంతో అక్కడక్కడ చిన్న చితక దొంగతనాలు పెట్రోల్ దొంగతనాలు అసాంఘిక కార్యకలాపాలు యధేచ్ఛగా జరుగుతున్నాయి. స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ని దీనిపై ప్రశ్నిస్తే సిబ్బంది కొరత అని బందోబస్తులో ఉన్నారని చేస్తాం చూస్తాం అనే సమాధానాలు వినిపిస్తున్నాయి. ్రజలకు నిత్యం రక్షణ కల్పించే బాద్యత పోలీసులదే కదా ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సబబు అని ప్రజలు నిలదీస్తున్నారు. టార్గెట్స్ కోసం మొత్తం సిబ్బంది రోడ్డుపై వాహనాలు తనిఖీలు శ్రద్ధగా చేస్తున్నారని ప్రజలు రక్షణపై శీతకన్ను వేస్తున్నారని కొందరు విమర్శిస్తున్నారు.

# క్రిప్టో కరెన్సీ మోసాలు


పార్వతీపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త



ఇటీవల కాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆన్‌లైన్ మోసాలలో కొత్త తరహా మోసాలు పెచ్చు మీరుపోతున్నాయి. ఇటీవల కాలంలో కొత్తగా క్రిప్టో కరెన్సీ మోసాలు వెలుగు చూశాయి. క్రిప్టో కరెన్సీ ఒక డిజిటల్ కరెన్సీ, దీనిని క్రిప్టోమనీ, క్రిప్టోగ్రఫీ కరెన్సీ, ఎన్క్రిప్షన్ కరెన్సీ అని కూడా పీలుస్తారు. వీటి విలువ డిమాండ్, సరఫరా ఆధారంగా మారుతూ ఉంటుంది. ఇది ఏ దేశానికి చెందదు. ఏ నియంత్రణ సంస్థ పరిధిలోకి రాదు, అచ్చమైన అంతరాజతీయ కరెన్సీ భారతదేశంలో దీనికి పర్మిషన్ లేకపోయినా ఇటీవల కాలంలో ఉమ్మడి జిల్లాలకు సంబంధించి హైదరాబాద్, కల్వకుర్తికి చెందిన మహమ్మద్ ముజామిల్ అతని సహచరులు, కొంతమంది కొన్ని బ్యాచ్‌లుగా ఏర్పడి పెట్టుబడుల పేరుతో జనాల వద్ద డిపాజిట్లు సేకరిస్తూ అనధికార వ్యాపారాన్ని పెద్దఎత్తున నడిపించడంతో కొంతమంది ప్రజలు నష్టపోవడంతో జరిగిన విషయాన్ని పోలీసులకు కంప్లైంట్ చేయడంతో పోలీసులు అప్రమత్తమైన ఈ సిండికేట్‌కి సంబంధించిన మహమ్మద్ ముజామిల్‌ను అరెస్టు చేసి అతనిని విచారణ చేయడం జరిగినట్లు తెలిసింది. అంతేకాకుండా వాళ్ళ ముఠా సభ్యులను కూడా అరెస్టు చేయడం జరుగుతుందని పోలీసులు చెబుతున్నట్లు సమాచారం. పోలీసులు ఇటువంటి వారిని గుర్తించి ఎప్పటికప్పుడు అరెస్టులు చేస్తూ అదుపు చేస్తున్న అత్యాశపరుల ముందు వీరి ప్రయత్నాలు సాఫల్యం కాకపోగా సామాన్యుల అత్యాశ పోలీసులకు తలనొప్పిగా తయారైంది. తమకేదో లాభం చేకూరుతుందని ఆశపడి లక్షల కొలది డబ్బులు అప్పుచేసి మరీ వారికి కట్టడం ప్రజలకు పరిపాటి ఆయిపోయింది. ఏదిఏమైన పెద్ద పెద్ద పేరున్న చైన్ సిస్టం వ్యాపారం చేసిన సంస్థలే దివాళాలు తీసిన వైనాలు ఎన్నో ఉన్నాయని కాబట్టి ప్రజలే వీటిపై అవగాహన కలిగి జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేధావులు అంటున్నారు. పోలీసులు కూడా ఇటువంటి సంస్థలపై నిఘా వేసి కొతమందిని అరెస్టు చేసి ఒక పక్క కేసులు పెడుతున్న ప్రజల్లో కూడా చైతన్యం రావాలన్నది నిజం. ప్రజలు ఇటువంటి వాటిపై అప్రమత్తంగా ఉండాలని అలాగే తమకు తెలిసిన సమాచారాన్ని పోలీసులతో పంచుకోవాలని పోలీసులు కోరుతున్నారు.

# జిల్లాస్థాయి బాడ్మంటన్ ఎంపిక పోటీలు

శృంగవరపుకోట, అక్టోబర్ 22 ప్రభాతవార్త



జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ -14,17 బాడ్మింటన్ ఎంపిక, టోర్నమెంటు పోటీలను ఈ నెల 26వ తేదీన ఎస్.కోటలోని సిరికి రిసార్ట్స్ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు ఎస్.కోట మండల క్రీడా కో ఆర్డినేటర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని తొమ్మిది నియోజకవర్గాల్లో నుంచి 180 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. క్రీడాకారులకు సిరికి రిసార్ట్స్ అధినేత చిత్రగుప్తా భోజనాల ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు షూస్, బ్యాట్స్, షటిల్‌కాక్‌తోపాటు క్రీడా దుస్తులు కూడా ఎవరికి వారే సొంతంగా తీసుకురావాలని ఆయన తెలిపారు. క్రీడాకారులు ఈన ఎల 26వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9490265104 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని కోఆర్డినేటర్ పి.శ్రీరాములు తెలిపారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# పెద్దిరెడ్డి చర్యల్ని ఖండించిన బలరాం

గరివిడి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



రాష్ట్ర మ ంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి తెలుగుదేశం కార్యకర్తలను దేశ అనుచరులను బెదరించడం పట్ల జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు మాజీ ఎంపిపి పైలబలరాం తీవ్రంగా ఖండించారు. పెద్దిరెడ్డి చర్యలపై ఆయన పండిపడ్డారు. రాష్ట్రం వైకాపా జాగీరా అని ఆయన ప్రశ్నించారు. బలరాం మీడియాతో మాట్లాడుతూ శ్రీకాకుళం నుంచి కుప్పం వరకు సైకిల్ ర్యాలీ చేపట్టిన తెలుగుదేశం కార్యకర్తల్ని పుంగనూరులో పెద్దిరెడ్డి అనుచరులు అడ్డుకుని పార్టీ జెండాలు తొలగించి హేయమైన చర్య అని అన్నారు. మరో ఆరు నెలల్లో ఇంటికి పరిమితమయ్యే పెద్దిరెడ్డి ఇటువంటి చర్యలకు పాల్పడం దారుణమనా న్నరు. వైకాపా నేతలు చేష్టలను ప్రజల గమనిస్తున్నారని, తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని బలరాం హెచ్చరించారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

తెర్లాం, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండల పరిధిలోని గొలుగువలస గ్రామ సమీపంలో లింగిబేరివాని చెరువులో గుర్తు తెలియని మృతదేహాన్ని ఆదివారం స్థానికులు గుర్తించారు. అందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామస్తులు పొలం పనులు కోసం లింగి బేరి వాని చెరువు గట్టుపై నుంచి వెళుతుండగా గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఇన్‌చార్జి ఎస్.ఐ సురేంద్ర నాయుడు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకి తీసి, పోస్టు మార్టం నిమిత్తం బాడంగి సిహెచ్‌సి మృతదేహాన్ని తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు ఎరుపు రంగు గడుల చొక్కాను, నలుపు రంగు డజాల్‌చాట్‌ను, ధరించాడు. గెడ్డం ఉంది. ఆచూకీ తెలిసిన తెర్లాం పోలీసులకు సమాచారం తెలిపాలన్నారు.

# ఎంసెట్, ఈసెట్ మూడో విడత కౌన్సెలింగ్ తక్షణమే చేపట్టాలి

విజయనగరం అర్బన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త



ఇంజనీరింగ్ చదువుకున్న విద్యార్థులకు నిర్వహిం చాల్సిన మూడో విడత కౌన్సెలింగ్ నిర్వహించుకున్న స్పాట్ అడ్మిషన్లు పేరుతో అర్హత కలిగిన విద్యార్థులను మోసం చేస్తున్నారని తక్షణమే వాళ్ల న్యాయం చేయా లని విదా ్యశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ , ఎఐఎస్ఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.నాగభూషణం మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు పద్ధతిగా జరగాల్సిన మూడో విడత కౌన్సెలింగ్‌లో తమకు దగ్గరలో కోరుకున్న బ్రాంచ్ వస్తుందని నిరీక్షిస్తున్న వేలాది మంది విద్యార్థులకు ఈ స్పాట్ అడ్మిషన్లు నిర్వహించడం వల్ల తల్లిదండ్రులకు మొహం చూపించలేక ఆత ్మహత్యలకు పాల్పడుతున్నారని తొలి విడతల్లో దూర ప్రాంత కాలేజీల్లో సీట్లు వచ్చిన విద్యార్థులు మూడో విడత కౌన్సిలింగ్ కోసం నరిక్షిస్తుంటే స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేయడమేనని అన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ కౌన్సెలింగ్ డేట్ ఇస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చి మరి మోసగించారని రాష్ట్రంలో ఇప్పటి వరకు ప్రతి యేటా మూడు విడుదల కౌన్సెలింగ్ నిర్వహిస్తుండగా ఈ ఏడాది రెండు విడతలకే పరిమితం చేయడం వెనుక అంతర్యం ఏమిటో అని ప్రభుత్వం వేలాది మంది విద్యార్థుల తల్లిదండ్రులు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అలాగే స్పాట్ అడ్మిషన్లు అయితే ఫీజు రీయాంబర్స్‌మెంటు చెల్లించక్కర్లేదని కౌన్సెలింగ్ సీటు అయితే చెలి ంచాల్సి వస్తుందని కుతంత్రంతోనే ఏకంగా మూడో విడత కౌన్సెలింగ్ సీట్ రద్దు చేయడం అన్యాయమన్నారు. మూడో విడత కౌన్సెలింగ్ నిర్వహించాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూర వాసు, ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గౌరీశంకర్, పట్టణ కార్యదర్శి ఎ.సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# అపోహాలు వీడి రక్తదానానికి ముందుకు రావాలి

విజయనగరం అర్బన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మనం చేసే రక్తదానం ఆపదలో మరొకరి ప్రాణాలకు నిలుపుతుందని ఏపి శానసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అనానరు. ఆరోగ్యకరమైన వ్యక్తి 3-4 నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని తెలిపారు. అసోహాలు వీడి, ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. పలు స్వచ్ఛంద సంస్థలు బ్లడ్ బాయంకుల ఆధ్వర్యంలో పైడితల్లి అమ్మవారి పండుగ, విజయనగరం ఉత్సవాల నేపథ్యంలో స్థానిక రాజీవ్ క్రీడా ప్రాంగణం నుంచి వాక్ ఫర్ విజయనగరం ర్యాలీని ఆదివారం ఉదయం జెండా ఊపి ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఈ రోజున స్వచ్ఛంద సంస్థలు, బ్లడ్ బ్యాంకుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం అబినందనీయమన్నారు. ప్రతీ ఒక్కరూ తాము జీవిస్తున్న ఊరికి ఎంతో కొంత మేలు చేయాలని అప్పుడే ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని చెప్పారు. రక్తదానం చేస్తే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయేమోనని చాలా మందికి అపోహ ఉందని, దీనిపై ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. గతం మీద ఇప్పుడు అవగాహన పెరిగిందని అధిక శాతం మంది స్వచ్ఛందంగానే ముందుకు వచ్చి రక్తదానం చేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, బ్లడ్ బ్యాంకు నిర్వాహకులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉపాధ్యాయుడు బిజెపి నాయకులు మృతి

మెంటాడ, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని జయతి గ్రామంలో నాగభూషణరావు కొన్నేళ్ళుగా ఉపాధ్యాయునిగా సేవలందిస్తూ రిటైరైన తరువాత మోంటాడ మండల బిజెపి జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తుది శ్వాస విడిచారు. ఈయనకు సంతానం ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఉపాధ్యాయుడు ఆత్మకు శాంతి కలగాలని సర్పంచ్, ఎంపిటిసి గ్రామ ప్రజలందరూ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భారతీయ జనతాపార్టీ నాయకులు బోనిచంద్రునాయుడు, ప్రసాద్, వుడమల సన్యాసిరావు, పార్టీకి తీరలోటని కొనియాడారు.

# ఘనంగా పైడితల్లి అమ్మవారి ఉత్సవ చాటింపు

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త



ఉత్తతరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం చాటింపు కార్యక్రమం ఆదివారం అమ్మవారి ఆలయం వద్ద ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సుధారాణి, సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు, ఆలయ తలయారీ రామవరపు చిన్న పైడిరాజు, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎల్‌కోటలో వైభవంగా లక్ష కుంకుమార్చన పూజ

లక్కవరపుకోట, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ సీతారామ ఆలయంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా ఆదివారం 8వ రోజు అమ్మవారు మంగళ గౌరీ దేవి రూపంలో భక్తులచే పూజలు అందుకున్నారు. సాయంత్రం వేద పండితులు అక్కాజోష్యుల శ్రీహరి శర్మ ఆద్వర్యంలో గౌరి దేవికి లక్ష కుంకుమార్చన పూజను మహిళలు భక్తి శ్రద్దలతో వైభవంగా నిర్వహించారు. అనేక అవతారాలు కలిగిన అమ్మవారి గౌరి దేవి అవతారంలో మహిళలకు సౌభాగ్యాఇన్న ప్రసాదిస్తుందని అనే ప్రగాఢ నమ్మకాన్ని మహిళలు కలిగి ఉండటంతో అమ్మవారికి కుంకుమ పూజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నిర్వహించారు.

# విజయద'శమీ' వైశిష్ట్యం



భారతీయ సంస్కృతిలో పండుగలకు ఒక విశిష్ట స్థానం ఉంది. పేద వాళ్ళు, గొప్పవాల్లుఅనే తేడాలేకుండా ఎవరికి వారు తమ శక్తినుసారం ఉన్నదేదోతిని ఆనందంగా గడిపే రోజులే పండుగ రోజులు. సామాన్య ప్రజలకేకాక సాధకులకు కూడా సంతృప్తినిచ్చేవి దసరా (దశహారా) పండుగలు.

**'దసరా' అంటే...!** 'దశవారా' అనే సంస్కృత పదం వికృతి రూపం దాలిస్తే 'దసరా' అయ్యింది. 'దశవారా' అంటే పదిజన్మల పాపాల్ని నశింపజేసేది అని అర్థం. పదిరాత్రులు జరిగే ఉత్సవం కనుక 'దశహోరా' కాల క్రమేణ 'దసరా'గా మారిందని ఒకవాదన. భగవతి ధ్యానంలో దేవిని (శక్తిని) ఉపాశించడానికి నవరాత్రి వ్రతం చెప్పబడింది. పదోరోజు విజయోత్సవం అంటే విజయదశమి. దీనికే దసరాపండుగని అర్థం. 'దసనం దసరా'. దసనమంటే నాశనం, నాశనాన్ని నివారించేది 'దసరా'. అధర్మం మీద ధర్మం సాధించిన విజయమే 'దసరా'.

**శరదృతువు విశిష్టత ..** మానవజన్మకు సార్థకతను చేకూర్చేది అతని బుద్ధి. మనస్సును సక్రమంగా ఉంచుకుంటే బుద్ధి ఋజుమార్గంలో ఎక్కువగా పండించేకాలమే శరదృతువు. ఆశ్వయుజ కార్తీక మాసాలురెండూ శరదృతువే! 'శృణాతి పంకం ఇతి శరతి' శృహింసాయాం ధాతువు, అనగా బురదను పోగొట్టునది. అని అమరసింహుడు చెబుతున్నాడు. అనగా బురదను పోగొట్టి నిర్మలంగా ఉంచేది శరత్. కనుక శరదృతువులో మనస్సును నిర్మలంగా నిశ్చలంగా ఉంచుకోవడానికి మహర్షులు చెప్పిన మార్గాల్లో జగన్మాత ఆరాధన ముఖ్యమైంది. జ్యోతిషశాస్త్ర రీత్యా చంకరదదంటే తల్లి. జగజ్జనని పూర్ణమైన చైతన్య స్వరూపిణి. అని శరదృతువులో నవరాత్ర వ్రతం చేయాలి అని స్కాందపురాణమ్ చెబుతోంది. ఎందువలనంటే వసంతఋతువుశరద్ఋ తువులు రెండూ మానవులకు రోగాల్ని కలిగిస్తాయి. వాటి నివారణకై శరదృతువులో దేవినవరాత్రులు చెయ్యాలి. వసంత ఋతువులో శ్రీరామనవరాత్రులు చెయ్యాలి. నవ అంటే తొమ్మిది అనీ నూత్నమైన అనీ అర్థాలున్నాయి. ఇవేకాక నవ అంటే పరమేశ్వరుడని, రాత్రి అంటే పార్వతి అనీ కనుక నవరాత్రి అంటే పార్వతీపరమేశ్వరులని అర్థం శివశక్తులు ప్రకృతీ పురుషుల ఆరాధనలేక వ్రతము. పూజా అనే అర్థముంది.



**చారిత్రక విశేషం..** ఈ రోజు రామచంద్రుడు రావణ సంహారం చేయడానికి వెళ్లెనని ఈ ముహూర్తం విజయనామక అభిజిత్ ముహూర్తమని చెప్పారు ఆధ్యాత్మిక కోవిదులు. భగీరథుడు దివినుండి గంగను భువికి తెచ్చింది ఈ రోజేనట. రావణ వధానంతరం శ్రీరాముడు భరతుని కలుసుకున్నాడని జనశ్రుతి. విరాటరాజు కొలువులో ఉన్న పాండవులు ఉత్తర గోగ్రహణ సమయంలో అజ్ఞాతవాసాన్ని పూర్తి చేసుకొని గాండీవాన్న చేత ధరించిన అర్జునుడు కౌరవ సేనలపై విరుచుకుపడింది విజయదశమి రోజునే. అజ్ఞాతవాసం ప్రారంభించింది. విజయదశమి రోజునే.



**జమ్మి చెట్టు ప్రాశస్త్యం ....** విజయాన్ని సాధించిన దశమి కనుక దీనికీ ఆ పేరు వచ్చిందని మన పూర్వీకులు చెబుతున్నారు. ఉదయాన శ్రవణా నక్షత్రంతో కూడిన తిథి 'విజయ' అనుపేరు కల్గిన అధిగా గుర్తించాలి. ఈ రోజు ఏకాదశియన్నను 'విజయదశమి'గానే గ్రహించాలి. ఈ విజయ దశమి తిథియందు సీమను (హద్దును) దాటి శమీవృక్షాన్ని సమీపించి దానికి అర్చనాదులను ఆచరించాలి. సాయంకాలము కొంచెము తారలు ఉదయిం చుచుండగా సమోల్లంఘనము చెయ్యాలి. ఈ కాలము సర్వకార్యములకు విజయము లభిస్తుంది. శ్రీరామచంద్రుడు ఈ సమయంలోనే శమీ (జమ్మి) వృక్షాన్ని పూజించాడు. జమ్మిచెట్టు యొక్క ప్రాశస్త్యం గోపథ బ్రాహ్మణవలో చక్కగా విశదీకరింపబడింది. ఓ శమీవృక్షమా! నీకు అమంగళములను పాపాలను నాశనము చేయుదానవు. దుస్వప్నాలను నాశనం చేయుదువు. శుభాకరమగు నిన్ను నేను సేవించున్నాను. అని భావం. విజయదశమి అన్ని శుకర్మలను ప్రారంభించుటకు మంచి రోజు. శ్రవణ నక్షత్రంలో కూడిన దశమి పట్టాభిషేకానికి యోగ్యమని శాస్త్రాలు చెబుతున్నాయి. అనగా ఎట్టిని ముళ్లుగల శమీ వృక్షము పాపాన్ని నశింపచేస్తుంది. పాండవుల అజ్ఞాతవాసమునందు అర్జునునిని దివ్యాస్త్రాలను దాచింది. అట్టి ఓ శమీవృక్షమా! నీవు రామునిచే రావణ సంహారణార్థం పూజింపబడి ఆన్నిఇచ్చావు. నేచేసెదు యాత్రయందు నిర్విఘ్నంగా సౌఖ్యం ఇమ్మని అర్థం ఒకవేళ శమీ వృక్షం లేనపుడు అశ్మంతక వృక్షాన్ని తెచ్చి పూజించాలి.

అశ్మంతక మహావృక్ష మోదోషనివారణ ఇష్టానాం దర్శనం దేమి శత్రూణాంచ వినాశనం' అని ప్రార్థించాలి. రాజు శత్రువును ప్రతిమగచేసి, ఖడ్గంతో చేధించాలి. దోషాలన్నీ నశింపచేసి, ఇష్టకామ్యాలను తీర్చే ఓ అశ్మంతక మహావృక్షమా! శత్రువుల లేకుండా నన్ను కాపాడుము.

'గృహీత్వా సాక్షతామార్ద్రాం శమీమల గతాంమృదం గీతవాదిత్ర నిర్ఘోషై దానయేత్ స్వగృహం ప్రతి తతో భూషణవస్త్రాది ధారయేతి స్వజనైస్సహ నీరాజ్యమానః పుణ్యాభి యువతీభిః సుమంగలం'

ధర్మసింధు ద్వితీయ పరిచ్ఛేదము. అనగా రాజు శమీపూజానంతరమందు దాని మొదటి యందు అక్షతలతోకూడా తడిసియున్న మృత్తిక (మట్టి) తీసి పాత్రలో నుంచి గీతావాద్యములతో కూడా ఇంటికి తెచ్చి మంచి వస్త్ర భూషణాదులను బంధువులతో ధరించి పుణ్యస్త్రీలచే మంగళమగు నీరాజనాన్ని గైకొనాలి. అనిఅర్థం. దేశాంతరమునకు వెళ్లవారు ఈ దశమియందు విజయ' ముహూర్తాన చంద్రతారాబం లేకపోయిన ప్రయాణము చేయవచ్చునని శాస్త్రాలు చెబుతున్నాయి. ఆశ్వయుజశుక్ల దశమి విజయనామముకలది కనుక సర్వకాలం శుభప్రదమౌతాయి.

- ఆచార్య శ్రీవత్స

## 2 అలంకారాల్లో నేడు దుర్గమ్మ

## శ్రీ మహిషాసురమర్ధినిగా దుర్గమ్మ



**" మహిషమస్తకనృత్త వినోదిని స్ఫుటరణన్మణి నూపుర మేఖలా జననరక్షణ మోక్ష విధాయిని జయతి శుంభ నిశుంభ నిషూదిని "**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో నవమి తిథిన అమ్మవారు మహిషాసురమర్దినిగా దర్శనమిస్తుంది. దేవీ నవావతారాలలో అత్యుగ్రరూపం మహిషాసురమర్దినీదేవి. ఆశ్వయుజ శుద్ధ నవమి రోజున అమ్మ మహిషాసురమర్దినిగా అవతరించి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ చేసింది. ధర్మ విజయానికి సంకేతంగా ఆశ్వయుజ శుద్ధనవమినే 'మహర్నవమి' గా భక్తులు ఉత్సవం జరుపుకొంటారు. సింహ వాహనారూఢియై పాశం, పరుశు, త్రిశూలం, చక్రం, ఖడ్గం, విల్లు, ఆదిగా గల ఆయుధాలను ధరించిన అమ్మ సకల దేవతల అంశాలతో మహాశక్తి రూపంతో ఈ రోజున దుర్గమ్మవారు దర్శనమిస్తుంది. మహిషాసురుడనే రాక్షసుడిని సంహరించిన అమ్మను మహిషాసురమర్దినీదేవీగా పూజిస్తే శత్రుభయం తొలగిపోయి సకల విజయాలు కలుగుతాయి. విజయవాడలో ఇంద్రకీలాద్రిపై అమ్మవారు ఆ ఉగ్రరూపంతోనే పూర్వకాలంలో దర్శనమిచ్చేది. ఆ తల్లి ఉగ్రరూపాన్ని శ్రీ చక్రంలోకి ప్రతిపాదించి 'అయిగిరి నందిని నందిత మేథిని' అంటూ స్తుతిస్తూ స్తోత్రం చేశాడు శంకరాచార్య స్వామివారు. దీంతో అమ్మవారు శాంతస్వరూపిణిగా సకల జీవకోటిని తన చల్లని చూపులతో అనుగ్రహిస్తోంది. ఈ అమ్మను పూజిస్తే సకల దేవతలను పూజించిన ఫలితం లభిస్తుంది.

**అలంకారం:** అమ్మవారిని మిరప పండు వర్ణంతో కూడిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**మంత్రం:** "ఓం ఐం హ్రీం శ్రీం సర్వసమ్మోహిన్యైస్వాహా" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. చండీ సప్తసతి హోమం చెయ్యాలి.

**నైవేద్యం:** చిత్రాన్నం (పులిహోర), గారెలు, వడపప్పు , పానకం నివేదన చెయ్యాలి.

## శ్రీ రాజరాజేశ్వరి దేవి



**"అంబారౌద్రిణి భద్రకాళి బగళా జ్వాలాముఖీవైష్ణవీ బ్రహ్మాణీత్రిపురాంతకీ సురనుతాదేదీప్యమానోజ్జ్వలా చాముండాశ్రిత రక్షపోష జననీదాక్షాయణీ పల్లవి చిద్రూపి పరదేవతా భగవతీ శ్రీరాజరాజేశ్వరీ"**

దసరా ఉత్సవాలలో దశమి తిథిన అమ్మవారు శ్రీరాజరాజేశ్వరీదేవిగా దర్శనమిస్తారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారి చివరి రూపం శ్రీరాజరాజేశ్వరీదేవి. సకల భువన బ్రహ్మాండాలకు ఈమె ఆరాధ్యదేవత. మహాత్రిపుర సుందరిగా ఈ దేవత త్రిపురాత్రయంలో పూజలందుకుంటుంది. ఈమెను 'అపరాజితాదేవి' గా కూడా భక్తులు పూజించే ఆచారం ఉంది. ఈమె స్వప్రకాశ జ్యోతి స్వరూపిణి. కోటి సూర్య సమప్రభ. కోటి సూర్యులను ఒకసారి ఒకేచోట చేర్చినంత ప్రకాశవంతంగా ఈ తల్లి వెలుగొందుతుంటుంది. పరమేశ్వరుడి వామఅంకం ఈమెకు ఆసనం. ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తులను ఈ మూర్తి తన భక్తులకు వరాలుగా అనుగ్రహిస్తుంది. ఈమె యోగమూర్తి. మాయా మోహిత పూరితమైన మానవ మనోచైతన్యాన్ని శ్రీరాజరాజేశ్వరీదేవి ఉద్దీపితం చేసి, మోక్ష కైవల్యాన్ని కలిగిస్తుంది. అనంత శక్తి స్వరూపమైన శ్రీచక్రానికి ఈమె అధిష్టాన దేవత.

**అలంకారం :** ఆకుపచ్చ వర్ణం లేదా లేత కనకాంబరం వర్ణం కలిగిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**.మంత్రం:** ఐం క ఏ ఈల హ్రీం, క్లీం హసకహల హ్రీం సౌః సకల హ్రీం" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. శ్రీలలితా సహస్రనామం పారాయణ చేసి కుంకుమార్చన, సువాసినీ పూజ చెయ్యాలి. వీలైనవారు శ్రీచక్రార్చన చేస్తే మంచిది.

**నైవేద్యం:** అమ్మవారికి లడ్డూలు నివేదన చేయ్యాలి.

-భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ

## విజయదశమి

ఆలోచనలను కట్టిపెట్టి
కార్యోన్ముఖుడవ్వాలని
ఆయుధాలను చేతపట్టి
యుద్ధరంగంలో కాలుదువ్వాలని !
కష్టాలు ఎన్ని ఎదురైనా
చివరన నిజానిదే విజయమని
అసురత్వం ఆశ్వాశ్వతమని
గెలుపు సురమని తెలిపే పండుగ !
దానవత్వంపై మానవత్వం
ఆధిపత్యం వహించిన రోజు
రాక్షసత్వం శిక్షకు అర్హమని
ధర్మానిదే పై చేయని చెప్పిన రోజు!!
విజయాలను ఉత్సాహంగా
జరుపుకునే రోజు విజయదశమి!!

- జగ్గయ్య.జి

# ఆడపిల్లలను పూజిస్తారు !



**పంజాబ్‌లో శరన్నవరాత్రులు ...** పంజాబీలు నవరాత్రులను స్త్రీత్వానికి ప్రతీకగా నిర్వహించు కుంటారు. తొమ్మిది రోజులూ అమ్మవారి రూపాలన్నీ కలిపి శక్తిగా పూజిస్తారు. మహిళలు తొలి ఏడు రోజుల్లో ఉపవాసం ఉండి, ఒంటి పూట ఫలహారం, పండ్లనే తీసు కుంటారు. ఉల్లి, వెల్లుల్లిని దరి చేరనీయరు. ఎనిమిది, తొమ్మిది రోజుల్లో తొమ్మిదిమంది బాలికలకు 'కంజక్ పూజ' (కన్యాపూజ) నర్విహిస్తారు. మగవాళ్లు ఆ పిల్లల కాళ్లు కడిగితే.. మహిళలు నుదుటిన కుంకుమ పెట్టి, వాళ్లని అలంకరిస్తారు. తర్వాత వారికి పూరీ, హల్వా వంటివి వండిపెడతారు. ఆ అమ్మాయిలనే అమ్మవారిగా భావించి, ఆశీర్వచనం తీసుకుంటారు. ఆపై మిఠాయిలు, బహుమతులూ ఇచ్చి పంపిస్తారు. కొందరు నవరాత్రి తొలిరోజున ఒక కుండలో గోధుమ విత్తనాలు చల్లి, ప్రతిరోజూ పూజలు నిర్వహిస్తారు. ఎనిమిదో రోజున నీటిలో నిమజ్జనం చేస్తారు. రాత్రుళ్ల గార్బా, దాండియా నృత్యాలు చేస్తారు. విజయదశమి రోజున చెడుపై మంచి గెలుపునకు గుర్తుగా రావణ, కుంభకర్ణ, మేఘనాథుడి రూపాలను దహనం చేస్తారు. ❑

# వేడుకల్లో అందంగా..



అందం విషయంలో తొలి ప్రాధాన్యం ముఖానిదే! ఈ క్రమంలోనే ముఖం, కళ్లు, పెదాలు.. కళగా ఉంటేనే ముఖ సౌందర్యం ఇనుమడిస్తుంది. అందుకోసం ఈ చిట్కాలు పాటిస్తే సరి.

**ముచ్చటైన మోము కోసం..**

- చివరి నిమిషంలో అందంగా కనపడాలన్న ఆలోచనతో కనుబొమ్మలు సరిచేయడం, ముఖంపై గల అవాంఛిత రోమాలను తొలగించడం చేయకూడదు. కనుబొమ్మలు మరీ ఎక్కువగా పెరిగాయనుకుంటే చుట్టూ ఉన్న కొన్ని వెంట్రుకలను మాత్రం తొలగించి మిగిలిన వాటిని కన్సీలర్ సహాచయంతో చర్మం రంగులో కలిసేలా చేయాలి. తద్వారా సహసిద్ధంగా కనిపించే అవకాశం ఉంటుంది.
- ఒకవేళ కళ్ల కింద నలుపు ఎక్కువగా ఉన్నట్లు అనిపిస్తే చల్లని పాలలో దూదిని ముంచి కళ్లపై పెట్టుకుని కాసేపు కునుకు తీయండి. అదే సమయంలో అందుబాటులో ఉన్న ఏదైనా ఒక పండు గుజ్జునో లేక టొమాటో రసాన్నో ముఖానికి, మెడకి ప్యాక్‌లా వేసుకుని ఇరవై నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేస్తే ఒకసారి రెండు పనులూ పూర్తవుతాయి.
- సరైన నిద్ర ముఖాన్ని మరింత కాంతివంతం చేస్తుందని మర్చిపోకండి. అందుకే ఎంత హడావిడిగా ఉన్నా నిద్ర సమయాన్ని మాత్రం తగ్గించకండి.
- కాస్త ఉప్పు, చిటికెడు వంటసోడా కలిపి దంతాల ను శుభ్రం చేసుకుంటే దంతాలు మిలమిలా మెరుస్తాయి.
- పెదాలను చక్కరతో స్క్రబ్ చేసి, కడిగిన తర్వాత వెంటనే మాయిశ్చరైజర్ రాసుకోవాలి.



**కురులు కూడా ముఖ్యమే!**

హెయిర్ ప్యాక్ వేసుకునే సమయం లేకపోతే నాలుగు విటమిన్-ఇ ట్యాబ్లెట్లను కత్తిరించి, అందులోని లిక్విడ్‌ని మీ వెంట్రుకలకు సరిపడేంత కొబ్బరి నూనెలో కలిపి కుదుళ్ల నుంచి వెంట్రుకల చివర్ల వరకు పట్టించాలి. ఆపై ఒక ఐదు నిమిషాలు మర్దన చేసి ఇరవై నిమిషాల తర్వాత షాంపూ చేసుకోవాలి. (కళ్లకు, ముఖానికి ప్యాక్ చేసుకున్న సమయంలోనే ఈ నూనెను కూడా అప్లై చేసుకోవడం వల్లసమయం కలిసొస్తుంది.)



**మృదువైన చేతులు, సున్నితమైన పాదాల కోసం..**

- మెనిక్యూర్, పెడిక్యూర్ చేయించుకునే సమయం లేనప్పుడు చేతికి, కాలికి ఉన్న గోళ్లని షేప్ చేసుకుని, హెయిర్ మాస్క్ కోసం తయారు చేసుకున్న కొబ్బరి నూనె మిశ్రమాన్ని పట్టించాలి.
- మడమలకి ఉన్న పగుళ్లని, మృత చర్మాన్ని స్క్రబ్బర్‌తో తొలగించాలి.
- ఇందాక తయారు చేసుకున్న ఫేస్‌ప్యాక్‌ని గోళ్ల భాగం వదిలి.. కాళ్లు, చేతులకు రాసుకుని ఆరిన తర్వాత కడిగేయాలి. కడిగిన వెంటనే మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ❑



# చిన్న వయసులోనే పుస్తకాల్ని..

పుస్తకానికి మించిన నేస్తం వేరొకరు ఉండరేమో. కానీ పుస్తకంతో దోస్తీ అంత సులభం కాదు. అలాగని కష్టమూ కాదు. అయితే వీలైనంత చిన్న వయసులోనే పిల్లలకు పుస్తకాల్ని పరిచయం చేస్తే అవి వారి జీవితంలో భాగమై పోతాయంటున్నారు నిపుణులు. అందుకోసం వాళ్ల సూనలేంటంటే..

- అప్పుడప్పుడే పదాలు పలుకుతున్న ఆరేడు నెలల పిల్లల నుంచి మాట్లాడ గలిగే రెండేళ్ల పిల్లల వరకు ఎవరికైనా పుస్తకాల్ని పరిచయం చేయొచ్చు. వయసునుబట్టి చిన్నారుల్ని వీలైనంత తక్కువ సమయం పుస్తకాల ముందు కూర్చో బెట్టాలి. ఎందుకంటే వీళ్లు ఎక్కు సమయం దేనిమీదా ధ్యాస పెట్టలేరు. పుస్తకాల విషయంలోనూ అంతే. పూటకు 5-10 నిమిషాలు కేటాయిస్తే చాలా ఎక్కువ.
- పిల్లలకు పుస్తకాలు చదివి వినిపించేటప్పుడు వాళ్లని ఒళ్లో కూర్చోబెట్టుకోండి. అంటే దగ్గరగా తీసుకోండి. ఆ సమయంలో వారికెంతో హాయిగా అనిపిస్తే చాలు. చెప్పింది శ్రద్ధగా వింటారు.
- పిల్లలను నిద్ర పుచ్చే ముందు కథలు చెప్పటం అందరికీ అలవాటు. అదే సమయానికి పుస్తకంలో కథ చూడమూ అలవాటు చేయండి. బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజన సమయం.. ఇలా రోజూ ఒక సమయానికి పుస్తకంలో కథ చూపడమూ అలవాటు చేయండి. బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజన సమయం.. ఇలా రోజూ ఒక సమయానికి పుస్తకంలో కథలు చెప్పడం అలవాటు చేయడం మంచిది. దీనివల్ల వాళ్లూ ఆ సమయం వచ్చేసరికి మానసికంగా స్థిమైపోతారు.
- పిల్లలకు చదివి వినిపించడంకంటే కూడా బొమ్మలు చూపిస్తూ కథ చెప్పడం చాలా ముఖ్యం. మీరు చదువుకుంటూ పోతుంటే వారి ధ్యాస ఇంకో అంశం మీదకి మళ్లుతుంది. అదే బొమ్మల్ని చూపిస్తూ వివరిస్తే శ్రద్ధగా వింటారు. ఇలా కొన్నాళ్లు అలవాటు చేస్తే చాలు. స్కూల్‌కి వెళ్లాక వాళ్లు పుస్తకాల పురుగులైపోతారు. ❑



## చెలి చిట్కా

బియ్యాన్ని మిక్సీ పట్టేటప్పుడు అందులో చెంచా పంచదార కలిపితే బియ్యపిండి తెల్లగా వస్తుంది.





## ఘనంగా దుర్గాష్టమి పూజలు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

దుర్గాష్టమి సందర్భంగా అన్ని అమ్మవారి ఆలయాల్లో ఘనంగా పూజలు నిర్వహించారు. ఉప్పాడవీధిలో కొలువుదీరిన రణాసుర అమ్మవారి ఆలయంలో అష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా ఇదే రోజు ఉప్పాడవీధి, బోయవీధి, నీలకంఠేశ్వరవీధి, కృష్ణబజార్‌వీధి మీదుగా తిరువీధి నిర్వహించడం ఆనవాయితీ. అనంతరం దానంపేట మీదుగా పీర్లకొండ, సూదికొండ మధ్యలో గల పుట్టవద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కోడిపిల్లను సజీవంగా విడిచి పెట్టడం సాంప్రదాయం. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొని మొక్కుబడులు చెల్లించారు. అలాగే ఫకీరుపేట ట్రయాంగిల్ జంక్షన్‌లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుంకుమపూజలు నిర్వహించారు. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో మహాగౌరీ రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. తులసిగాం బోహిదేవి అమ్మవారు దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.

## జిల్లా మాజీ సైనికుల సర్వసభ్య సమావేశం

ఆమదాలవలస, అక్టోబర్ 22 ప్రభాతవార్త



పట్టణంలోని పెద్దరెల్లివీధిలో ఆదివారం మాజీ సైనికుల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నలుమూలల నుంచి మాజీ సైనికులు, వీరమాతలు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇటీవల జిల్లా ఎంపీని కలిసి ఫెడరేషన్ భవనం ఆధునీకరణ గురించి ప్రస్తావించినట్లు ఎంపీ కూడా సానుకూలంగా స్పందించారని వాటి వివరాలను జిల్లా ప్రెసిడెంట్ పూర్ణచంద్రరావు కటకం తెలిపారు. అలాగే జిల్లాలో మెడికవర్ హాస్పిటల్ ఇసిహెచ్ఎస్‌కి ఎంపానల్మెంట్ స్టేటస్ వివరించారు. ఫరీద్‌పేటలో మాజీ సైనికుల భవన నిర్మాణానికి 3 సెంట్ల స్థలాన్ని కేటాయించిన ఎచ్చెర్ల ఎంపీపీ చిరంజీవిని సభాముఖంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే సెంట్రల్ గవర్నమెంట్ ప్రాజెక్ట్ అయిన ఇంటిగ్రేటెడ్ సైనిక్ భవన్ గురించి 73 సెంట్ల స్థలాన్ని కేటాయించిన రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇంటిగ్రేటెడ్ సైనిక్ భవన్‌కు స్థల సేకరణలో సహకరించిన జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠ్కర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ భవానికి కావల్సిన తొలి విడత నిధులు మంజూరు అయ్యాయని త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎ.శైలజ తెలిపినట్లు చెప్పారు. ముఖ్యంగా జిల్లాలో అమర జవాన్ స్మారక స్థూపం అని మండల యూనియన్‌ల సహాయ సహకారాలతో ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అలానే ప్రతి నెల సైన్యం నుంచి పదవీ విరమణ అనంతరం వస్తున్న సైనికులను కూడా సత్కరించి వాళ్లను కూడా సాదరంగా ఫెడరేషన్‌లోకి ఆహ్వానిస్తామని అన్నారు. జిల్లా మాజీ సైనికుల సమాఖ్య ఉపాధ్యక్షుడు విరోధుల సూర్యనారాయణ మాజీ సైనికులకు హౌసింగ్ సొసైటీ ఏర్పాటు గురించి వాటా లాభాలను వివరించారు. జిల్లా మాజీ సైనికుల సమాఖ్య ట్రెజరర్ ఐ.ఢిల్లేశ్వరరావు ఫెడరేషన్ జమా ఖర్చు వివరాలను సభకు వివరించారు. ఆఖరిగా జిల్లా మాజీ సైనికుల సమాఖ్య చైర్మన్ గ్రూప్ కెప్టెన్ పి.ఈశ్వరరావు (రిటైర్డ్) మన టీంలో ఆర్మీ, నేవీ మరియు ఎయిర్‌పోర్స్ అందరూ వున్నారని ఐకమత్యంతో ఉంటే ఏదైనా సాధించవచ్చు అని చెప్పారు. అందరికీ దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గ్రూప్ కెప్టెన్ పి.ఈశ్వరరావు, ప్రెసిడెంట్ పూర్ణచంద్రరావు, కటకం, వైస్ ప్రెసిడెంట్ వి.సూర్యనారాయణ, జాయింట్ సెక్రటరీ పి.మురళీధరరావు, ట్రెజరర్ ఐ.ఢిల్లేశ్వరరావు, ఫైనాన్షియల్ అడ్వైజర్ ఎ.వి.జగన్మోహనరావు, కరస్పాండెంట్ టి.జనార్ధనరావు, అడ్వైజర్లు ఎస్.లక్ష్మణరావు, బి.ఈశ్వరప్రసాద్, డి.వాసు, ఎస్.రామకృష్ణ, మహిళా సెక్రటరీ పి.పద్మావతి, కె.జగ్గమ్మ, ఆర్.లక్ష్మి, మాజీ సైనిక కుటుంబాలు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## తలుపులు విరగొట్టి అంగన్వాడీ కేంద్రంలో దూరిన ఎలుగుబంటి

సంతబొమ్మాళి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలో గల రాత్రి ఓ ఎలుగుబంటి అంగన్వాడీ కేంద్రం భవనం తలుపులు విరగ్గొట్టి భీభత్సం సృష్టించింది. స్థానిక పెద్ద కొండ దరిన 7వ నెంబర్ అంగన్వాడీ కేంద్రం భవనం ఉంది. తాళాలు వేసి ఉన్న భవనంలోకి ఒక తలుపు విరగ్గొట్టి ఎలుగు దూరి వంట గదిలో ఉన్న వాడిన ఆయిల్ ప్యాకెట్ తాగి కొంత సేపు స్టోర్ రూంలో కలియ తిరిగిందని కోడిగుడ్లు ఉన్న వాటిని ధ్వంసం చేయలేదని కార్యకర్త సత్యవతి తెలిపారు. హాల్, కిచెన్, స్టోర్ రూంలలో బంటి అడుగుజాడలు, వెంట్రుకలు ఉండడంతో స్థానికులు ఇది ఎలుగు బంటి చేసిన పనే అని అంటున్నారు. తెల్లవారి జామున అంగన్వాడీ కేంద్రం పరిసరాల్లో ఉన్నవారు తలుపులు విరిగిపోయిన విషయం చెప్పడంతో తోటి అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి వచ్చి పరిశీలించామని ఈ విషయంపై అధికారులకు తెలియజేశామన్నారు. ఇటీవల గ్రామంలో తిరిగిన ఎలుగుబంటి అయి ఉంటుందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికే భయాందోళన చెందుతున్న గ్రామస్తులు ఎలుగు భవనం తలుపులు విరగొట్టి భీభత్సం సృష్టించడంతో మరికొంత ఆందోళన చెందుతున్నారు.

## హార్‌వక్త్ కే లియే తైయార్ భాగస్వామ్యం చేసుకున్న టాటా ఏఐఏ

ఎల్.ఎన్.పేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త

భారతదేశంలో ప్రముఖ జీవిత బీమా కంపెనీలలో ఒకటైన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సురెన్స్ తమ కొత్త బ్రాండ్ పొజిషనింగ్ నేపథ్యం, హార్‌వక్త్‌కే లియే తైయార్ ని ప్రారంభించింది. ఈ నూతన నేపథ్యం విభిన్న పరిష్కారాల ద్వారా తమ వినియోగదారులతో భాగస్వామ్యం చేయడంపై తమ దృష్టిని ప్రధానంగా వెల్లడి చేస్తుందని టాటా ఎఐఎ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ గిరీష్ కల్రా చెప్పారు. ఈ కొత్త బ్రాండ్ థీమ్‌ని ఆకర్షణీయంగా అందించడానికి, టాటా ఎఐఎ ఓగిల్వి ఇండియాతో భాగస్వామ్యం చేసుకుందన్నారు. ఈ అసాధారణమైన కథాంశంలో నీరజ్ చోప్రా విభిన్న అవతారాలలో కనిపించారు. టాటా ఏఐఏ లైఫ్ ఇన్సురెన్స్ సొల్యూషన్స్‌ఓ వినియోగదారులు ఇప్పుడు తమ భవిష్యత్తు గురించి ఎలాంటి భయాలు లేవు అని సునిశిత హాస్యంతో వెల్లడించారు.

## కాకరగూడలో జిల్లేడు తూటికాడ ద్రావణం తయారీ విధానం

కొత్తూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన కాకరగూడలో ఆదివారం ఏపిసిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది ఐసిఆర్‌పిఎస్ వెంకటరావు ఆధ్వర్యంలో సామూహికంగా జిల్లేడు ద్రావణం తూటికాడ కషాయం తయారీ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం వరి పంట పొలాల్లో దోమపోటు విపరీతంగా ఉన్నట్లు రైతులు గుర్తించడం జరిగింద న్నారు. ప్రధాన సమస్య దోమపోటుకు నివారణగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ప్రకృతిలో దొరికే తూటికాడ (సిగ్గుమాలిన)మొక్క ఆకులు మరియు ఆవు మూత్రంతో ఎటువంటి ఖర్చు లేకుండా దోమపోటును నివారించవచ్చని రైతులకు ఎస్.వెంకటరావు తెలిపారు. అలానే పొటాష్ వద్దు జిల్లేడు, తూటికాడ ద్రావణం తయారీ వాటిని వాడే విధానం వాటి ఉపయోగాలు గురించి డెమో రూపంలో తెలియజేయడం జరిగింది. ఐసిఆర్‌పిలు ఎస్.వెంకటరావుతో సహా గ్రామానికి చెందిన రైతులు హాజరయ్యారు.

## అట్టడుగు వర్గాల ఆయుధం అంబేద్కర్

### అతని ఆశయాలకు వారసులుగా నిలుద్దాం : ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, అక్టోబర్ 22 ప్రభాతవార్త



అట్టడుగు వర్గాల ఆయుధం, పీడిత వర్గాల పెన్నిది ఒక తత్వశాస్త్రవేత్త, ఒక సంఘ సంస్కర్తగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చరిత్రలో నిలిచారని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆదివారం మండలం గాజుల కొల్లివలస గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి సభాపతి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారత తొలి న్యాయశాఖామంత్రిగా, స్వాతంత్ర్యోద్యమ దళిత నాయకుడుగా, న్యాయవాదిగా, ధర్మశాస్త్ర పండితుడుగా, పునరుద్ధరణ కర్తగా ఇలా అన్ని విధాలుగా నాటి భారతీయ సమాజంలో కీర్తి గాంచారన్నారు. ఎన్నో అసమానతలు, వర్ణ వివక్ష నిర్మూలన కొరకు జీవితమంతా పోరాడిన ఒక మహాశక్తి. దళితుల భవిష్యత్తుకు బాటలు వేసిన క్రాంతి కిరణంగా అంబేద్కర్ నిలిచారని, ఒక ఆదర్శనీయుడుగా నిలిచారన్నారు. బహుజనుల విధిరాతను తిరగరాసిన మరో విధాతగా నిలిచారన్నారు. సమస్త భారతావనికి దిక్సూచిగా భవిష్యత్తు ప్రయాణాన్ని సూచించిన కలియుగ నేత అంబేద్కర్‌ను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. బౌద్ధం హిందూ మతంలో భాగమని, ఈ దేశ చరిత్ర సంస్కృతి మార్పిడి వల్ల దెబ్బ తినకుండా చూస్తానని సగర్వంగా చాటారన్నారు. నిరంతర కృషితో సాగిన అంబేద్కర్ జీవన పోరాటం ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోసిందని గుర్తు చేశారు. ఎన్నో సంఘ సంస్కరణలు ఎన్నో రచనలు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వ్యక్తులు, వ్యవస్థలు అంబేద్కర్‌ను కొనియాడారన్నారు. ఐక్యరాజ్యసమితి సైతం అంబేద్కర్ వర్ధంతికి నివాళులు అర్పించే స్థాయికి ఎదిగారన్నారు. విశ్వ జ్ఞానిగా పేరు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెండి గోవిందరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ మొండేటి కూర్మారావు, గొంటి కృష్ణ, దుంపల శ్యామలరావు, కంట వేణు, బోసు మన్మధరావు, నత్తల కృష్ణ, దళిత సంఘం నాయకులు కల్లేపల్లి రామ్‌గోపాల్, సవలాపురపు రాజా, సుజాత, యశోదమ్మ, రాజు కో ఆర్డినేటర్‌స సవిరి ప్రసాద్, సవిరి రవి, సవిరి రమేష్, సవళాపురపు కృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు బొడ్డేపల్లి రాజశేఖర్, కామిరెడ్డి రమణ, పేడాడ శ్యామసుందర్, సురవరపు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు బహుమతులు

సంతబొమ్మాళి, అక్టోబర్ 22 ప్రభాతవార్త

సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయంలో దసరా సెలవుల సందర్భంగా నిర్వహించిన శిక్షణ శిబిరంలో వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు లైబ్రేరియన్ కె.రామకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో పోటీ విజేతలు రీడర్స్ నారాయణ, ఉమామహేష్, పాపారావు, హెల్పర్ బాబూరావు పాల్గొన్నారు.

## నాగావళి నదిలో గల్లంతైన విద్యార్థి మృతి

### ప్రకాశం జిల్లా ఇంజనీరింగ్ విద్యార్థిగా గుర్తింపు -నదిలో గాలించిన అగ్నిమాపక దళం, స్థానికులు

బూర్జ, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని దొంకలపర్త పంచాయతీ పరిధిలో ఉన్న యేటోడ్డు పర్త (వై.పర్త) గ్రామానికి సమీపంలో ఉన్న నాగావళి నదిలో యువకులు స్నానం చేస్తుండగా గల్లంతైన కల్లూరి వెంకటనారాయణ (20) అనే ఇంజనీరింగ్ విద్యార్థి ఆదివారం మృతి చెందాడు. స్నానం చేస్తున్న తోటి మిత్రుడు నీటిలో మునిగి బయటికి రాకపోయే సరికి మిగిలినవారు వెంటనే గ్రామంలో సమాచారం అందించారు. స్థానికులు అగ్నిమాపక సిబ్బంది సమాచారం అందించి వెంటనే నాగావళి నదికి చేరుకుని ఆ యువకుడి కోసం స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది గాలింపు చేశారు. సాయంత్రం మూడు గంటల సమయానికి మృత దేహం లభ్యం అయ్యింది. పోలీసుల కథనం ప్రకారం ప్రకాశం జిల్లా పి.సి.పల్లి మండలం మర్రికొంటపల్లి గ్రామానికి చెందిన కెల్లూరి వెంకటనారాయణ మృతదేహంగా గుర్తించారు. మృతుడు విజయవాడలోని కెఎల్ యూనివర్శిటీలో తృతీయ సంవత్సరం బీటెక్ చదువుతున్నాడు. ఆ కళాశాలకు దసరా సెలవులు ప్రకటించడంతో తనతో పాటు చదువుతున్న తోటి విద్యార్థులతో శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం లక్కుపురం గ్రామానికి చేరుకున్నాడు. ఆదివారం అందరూ సరదాగా వైపర్త గ్రామానికి సమీపంలో ఉన్న నాగావళి నదికి స్నానం కోసం వెళ్లారు. స్నానం చేస్తుండగా వెంకటనారాయణ నీటిలో మునిగిపోయారు. ఆ విద్యార్థికి తల్లిదండ్రులు జయమ్మ, వెంకటేష్ అక్క ప్రియాంక ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులు సాయంత్రానికి చేరలేకపోవడంతో మృతదేహాన్ని పాలకొండ ఏరియా ఆసుపత్రికి పోలీసులు తరలించారు. ఎఎస్సై కె.వి.రమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పెద్దపులి సంచారం

### ఒడిశా అధికారుల సీసీ కెమెరాల్లో కనిపించిన పులి కదలికలు -'పలాస, మందస, మెళియాపుట్టి మండలాల్లో అప్రమత్తత

పాతపట్నం, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మహేంద్రగిరి పాదాల చెంత ఆంధ్రా ఒడిశా సరిహద్దులో అరుదైన పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. ఒడిశా గజపతి జిల్లా రాయగడ బ్లాక్‌లో ఉన్న సంతోషిపురం గ్రామంలో పెద్దపులి సంచరించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మొదట దీన్ని పుకారుగా అంతా కొట్టి పడేశారు. అయితే ఈ నెల 19 అర్ధరాత్రి అదే గ్రామంలో ఆవును ఈడ్చుకుపోయి చంపి తినేయడంతో పెద్దపుల్లి తిరుగుతుందని స్థానికులు నిర్ధారణకు వచ్చారు. గిరిజనులు వేటకు కూడా దిగిపోయారు. ఫారెస్ట్ సిబ్బంది ఉన్నతాధికారులకు విషయం చెప్పడంతో అప్రమత్తమయ్యారు. శుక్రవారం, శనివారం ఆంధ్రా ఒరిస్సా సరిహద్దులు పంచుకునే పలాస మండలం లొత్తూరు, వరహాలగెడ్డ రిజర్వాయర్, మెళియాపుట్టి మండలం గొప్పిలి గ్రామాల సమీపంలో పులి సంచించినట్లు అక్కడి రైతులు చెప్పారు. దీంతో ఒడిశా, ఆంధ్రా ఫారెస్ట్ అధికారులు గొప్పిలి చేరుకుని గండహతి వెళ్లే పర్యాటకులకు హెచ్చరించారు. ఒడిశా ఫారెస్ట్ అధికారులు అమర్చిన సీసీ పుటేజీలలో పెద్దపులి చిత్రాలు కనిపించడంతో పులి తిరుగుతున్నట్లు నిర్ధారణ జరిగింది. దీంతో రెండు రాష్ట్రాల అధికారులు బోర్డర్‌లో ఉన్న లావణ్యకోట, గారబంద, దంప, గొప్పిలి, కంట్రగడ, లొత్తూరు, సందూరు గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. పులి సంచారంపై కాశీబుగ్గ ఫారెస్ట్ రేంజర్ మురళీకృష్ణనాయుడును వివరణ కోరగా పెద్దపులి ఒడిశాలో తిరుగుతున్న విషయం వాస్తవమేనని దాని అడుగులు, ఆవును తిన్న స్థలంలో పులి వెంట్రుకల ఆధారంగా ఒడిశా అధికారులు నిర్ధారించారని చెప్పారు. పెద్దపులి దిశను మార్చుకుని ఆంధ్రాలోకి అడుగు పెట్టిందని కాశీబుగ్గ రేంజ్ పరిధిలో ఉన్న పలాస, మందస మండలాలకు అప్రమత్తం చేశామని తెలిపారు.

## జన సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, అక్టోబర్ 22 ప్రభాతవార్త



పాతపట్నం మండలంలోని పాసిగంగుపేట గ్రామం మరియు పెద్దసీది గ్రామాల నందు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రెడ్డి శాంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రెడ్డి ఇంటింటికి వెళ్లి జననేత జగనన్న నాలుగు సంవత్సరాల నాలుగు నెలల పాలనలో ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని బుక్‌లెట్ ద్వారా వివరించి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ పేద ప్రజల ఆర్థికాభివృద్ధే జగనన్న ప్రభుత్వ ధ్యేయమన్నారు. సిఎం జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అత్యంత పారదర్శకంగా అందుతున్నందునే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు వల్ల ప్రజలు ఎంతో సుభిక్షంగా ఉంటున్నారని, రాబోయే ఎన్నికల్లో మళ్లీ తమ ఓటు జగనన్నకే వేస్తామని ప్రజలు హర్షాన్నీ వ్యక్తం చేస్తున్నారన్నారు. సీది గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు వైఎస్సార్‌సీపీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రెడ్డి శాంత

పాతపట్నం, అక్టోబర్ 22 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గంలోని ప్రజలకు, పార్టీ శ్రేణులకు, శ్రేయోభిలాషులకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవశక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే విజయదశమి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పాతపట్నం క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆమె మాట్లాడారు. అమ్మలన్నయమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అనుగ్రహం కోసం నవరాత్రుల్లో తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో దుర్గామాతను పూజిస్తారని తెలిపారు. దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి పండుగలను పురస్కరించుకుని పాతపట్నం నియోజకవర్గంలోని ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆ జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో సిరిసంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని ఆ కనకదుర్గమ్మ వారి దీవెనలు, ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

## బ్రాహ్మణవీధిలో దుర్గాదేవి పూజలు

పాతపట్నం, అక్టోబర్ 22 ప్రభాతవార్త



దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పాతపట్నం బ్రాహ్మణవీధిలో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రతిష్టించిన దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. మూడు రోజుల పాటు ఘనంగా పూజలు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు.

## టీడీపీలో చేరిన అల్లెన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

బూర్జ, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని అల్లేన గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు టంకాల వైకుంఠరావు, తన భార్య బూర్జ మండల మహిళ అధ్యక్షురాలు టంకాల భారతి, యూత్ లీడర్ సాయిబాబు అనుచరులతో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారు గతంలో వైఎస్సార్ సీపీకి అనేక సేవలు అందించినప్పటికీ గుర్తింపు లేకపోయిందని, దీంతో ఆ పార్టీకి, పదవికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. రవికుమార్ వారికి టీడీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.




## ఉత్తరాంధ్ర తెదేపా కార్యకర్తల దాడిపై మంత్రి పెద్దిరెడ్డి రాజీనామా చేయాలి : కలమట

కొత్తూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మొన్న పుంగనూరు (రాయలసీమ)లో శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల, టీడీపీ కార్యకర్తలు కె.రామకృష్ణ (బీసీ రెడ్డిక) మరియు కొంత మంది ఉత్తరాంధ్ర తెదేపా కార్యకర్తలపై దాడిని తీవ్రంగా ఖండిస్తూ మంత్రి పెద్దిరెడ్డి క్షమాపణలు చెబుతూ తక్షణమే రాజీనామా చేయాలని పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని మాతల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కలమట మాట్లాడుతూ మనం ఉండేది ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా ఎక్కడైనా మాట్లాడే హక్కు, పర్యటించే హక్కు లేదా అని అడుగుతున్నానని, మొన్న మా ఉత్తరాంధ్ర కార్యకర్తలు పెద్దిరెడ్డి అనుచరులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై జెండాలు తీసివేసి బట్టలు విప్పించడం అనేది హేయమైన చర్య అని ఈ పెద్దిరెడ్డి పొంగునూరు పుడింగా అని ఎద్దేవా చేశారు. ఈ పెద్దిరెడ్డి, వైవిసుబ్బారెడ్డి, విజయ్‌సాయిరెడ్డి శ్రీకాకుళం రా అని ఒక ప్రాంతం నుంచి ఒక ప్రాంతానికి వెళ్లే హక్కు లేదా అని ఈ సందర్భంగా అడుగుతున్నానని ఆయన అన్నారు. అయ్యా పెద్దిరెడ్డి గారూ మీరు సంస్కారవంతులు, మంచివారు అని అనుకున్నా మీమీ అనుచరులు చేసిన దాడికి వెంటనే క్షమాపణ చెప్పి మీ మంత్రి పదవికి రాజీనామా చేయాలి అని ఉత్తరాంధ్ర తరపున డిమాండ్ చేస్తున్నామని హితవు పలికారు. ఉత్తరాంధ్ర అంటే మీ పెద్ద రెడ్డిలకు అంత చులకన. శ్రీకాకుళం నుంచి వచ్చావా రా అని అంటున్నారు. మీ రెడ్డిలకు మేము ఏమో మా శ్రీకాకుళం అంటే వెనుకబాటుతనంతో ఉన్నాం అనే అలుసా, మా ఉత్తరాంధ్ర పౌరుషం ఏమిటో రేపు ఎన్నికల్లో చూపిస్తామని హెచ్చరించారు. మీ వైకాపా నాయకులు అయిన వై.వి.సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి ఎందుకు ఈ విషయంపై స్పందించలేదని అడిగారు. ఉత్తరాంధ్ర వైకాపా నాయకులు అయిన మంత్రులు ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యన్నారాయణ మరియు స్పీకర్ తమ్మినేని సీతారాం అనవసరమైన విషయాలపై స్పందిస్తారు కానీ విషయంపై ఎందుకు స్పందించలేదు. రేపు మీరు మా ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో నియోజకవర్గాల్లోకి జెండాలు పట్టుకుని రారా అని అన్నారు. ఇది ఉత్తరాంధ్రకి సిగ్గు చేటని ఈ విషయంపై పార్టీలకతీతంగా స్పందిస్తూ ఖండించాలన్నారు.

## బాలింతరాలు మృతి

బూర్జ, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని నీలాదేవపురం (నీలంపేట) గ్రామానికి చెందిన వావిలపల్లి భాగ్యలక్ష్మి (43) అనే బాలింతరాలు శ్రీకాకుళంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందింది. స్థానికుల సమాచారం ప్రకారం భాగ్యలక్ష్మి హైరిస్క్ గర్భిణీ కావడం వలన ఆమెను కుటుంబ సభ్యులు ఈ నెల 16వ తేదీన శ్రీకాకుళంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. 17న సిజిరియన్ ఆపరేషన్ చేశారు. కవల పిల్లలకు జన్మనిచ్చింది. బాబు పాప ఇద్దరు క్షేమంగా ఉన్నారు. భాగ్యలక్ష్మి అకాల మరణంతో భర్త నీలకంఠం, కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. ఆమె అకాల మరణంతో నీలంపేట గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## కొత్తమ్మతల్లిని దర్శించుకున్న జాయింట్ కలెక్టర్

కోటబొమ్మాళి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



కోటబొమ్మాళిలో వేంచేసియున్న కొత్తమ్మతల్లిని పార్వతీపురం మన్యంజిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి గోవిందరావు తన కుటుంబ సమేతంగా ఆదివారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ అధికారులు, పురోహితులు ఆలయ ప్రధాన ద్వారం నుంచి గర్భగుడి వరకు మంత్రోచ్చరణల మధ్య తోడ్కొని వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఈఓ వాకచర్ల రాధాకృష్ణ దుశ్శాలువతో సత్కరించి అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయిన కృష్ణారావు, తదితరులు ఉన్నారు.

## పాకివలసలో పోలీసుల తనిఖీ

కోటబొమ్మాళి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని కురుడు పంచాయతీ పాకివలస గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళి ఆధ్వర్యంలో పోలీసు బృందాలు ఇంటింటా తనిఖీలు నిర్వహించారు. మందుగుండు సామాగ్రి నిల్వలు గాని, వాహనాలకు ఎటువంటి లైసెన్స్‌లు లేకపోవడం గాని, అనుమానిత వ్యక్తులు సంచారం గాని తదితర విషయాలపై సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు. ఎటువంటి కాగితాల ఆధారాలు లేని 15 ద్విచక్ర వాహనాలకు సీల్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో స్థానిక ఎస్సై ఎస్.కె.మహమ్మద్ ఆలీతో పాటు టెక్కలి సర్కిల్ పరిధిలోని ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ధర్మవరంగా నామకరణానికి తీర్మానం

కోటబొమ్మాళి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండలం హరిశ్చంద్రపురం పంచాయతీ పరిధిలోని ఉప్పరపేట గ్రామానికి ధర్మవరం అనే కొత్తపేరు పెట్టుకుంటామని స్థానికులు చేసిన విన్నపానికి జిల్లా కలెక్టర్ స్పందించారు. ఈ మేరకు గ్రామంలో శనివారం రెవెన్యూ అధికారి బమ్మిడి విశ్వనాథం, సర్పంచ్ గురువెల్లి కేశవరావు, ఎంపీటీసీ ప్రతినిధి బగాది దివాకర్, గ్రామస్తులు కలిసి గ్రామసభను నిర్వహించారు. ఆ ఊరి పేరును గ్రామస్తులందరూ అంగీకారంతో ధర్మవరంగా నామకరణం చేయడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ గ్రామసభలో ఉపసర్పంచ్ మొగిలి రామారావు, చదునుపల్లి శ్రీనివాసరావు, చెన్నంశెట్టి చిన్నయ్య, వెంకటరావు, మొగిలి నారాయణరావు, జలతారు రాములు, చదునుపల్లి చిన్నవాడు తదితరులు ఉన్నారు.



జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన తూర్పుకాపు వ్యవస్థాపక అధ్యక్షులు పిసిని చంద్రమోహాన్‌ను అభినందించి సత్కరించిన జనసేన పార్టీ ఆముదాలవలస నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహాన్‌రావు. ప్రభాతవార్త-ఆమదాలవలస



పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు రెడ్డి శాంతి శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గమ్మ వారిని తన కుటుంబ సభ్యులైన తల్లి, కుమారులు మరియు కుమార్తెతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభాతవార్త-పాతపట్నం






# కివీస్‌పై భారత్ విజయం

ధర్మశాల: కివీస్‌తో మ్యాచ్ ద్వారా తొలిసారి వరల్డ్‌కప్ మ్యాచ్‌లోకి అడుగుపెట్టిన సూర్యకుమార్ యాదవ్ కాసేపటికే రనౌట్ అయ్యాడు. అనవసర పరుగుకు యత్నించిన సూర్య కోహ్లితో సమన్వయ లోపం కారణంగా రనౌట్ అయ్యాడు. దీంతో 274 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్ 191 పరుగుల వద్ద ఐదో వికెట్ కోల్పోయింది. సూర్య రనౌట్‌కు కోహ్లీ స్వార్థమే కారణమంటూ కొందరు విరాట్‌ను టార్గెట్ చేస్తుండగా కొందరు మాత్రం ఇది సూర్య తప్పిదమేనని అంటున్నారు. వరల్డ్ కప్ తొలి మ్యాచ్‌లో సూర్య రనౌట్. కోహ్లితో సమన్వయం చేసుకోలేకపోయిన సూర్య. విరాట్ స్వార్థం వల్లే రనౌట్ అంటున్న నెటిజన్లు. ధర్మశాల వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతోన్న వరల్డ్‌కప్ మ్యాచ్‌లో భారత్ కీలకమైన సూర్యకుమార్ యాదవ్ వికెట్ కోల్పోయింది. విరాట్ కోహ్లీతో సమన్వయ లోపం కారణంగా సూర్య రనౌట్ అయ్యాడు. బౌల్ట్ వేసిన ఇన్నింగ్స్ 33. 5వ ఓవర్లో సూర్య కవర్ దిశగా షాట్ ఆడాడు. బంతి ఫీల్డర్‌ను దాటి వెళ్లిందనుకుని ముందుకు పరిగెత్తుకుంటూ వచ్చాడు. కానీ ఫీల్డర్ డైవ్ చేసి బంతిని అందుకోవడంతో కోహ్లీ వెనక్కి తగ్గాడు. కానీ ఫీల్డర్‌ను చూసుకుని సూర్య పరిగెత్తుకుంటూ కోహ్లి దాకా వెళ్లిపోయాడు. కానీ విరాట్ ముందుకు పరిగెత్తకపోవడంతో సూర్య వెనక్కి తిరగాల్సి వచ్చింది. కానీ సూర్య క్రీజ్‌కుచాలా దూరంలో ఉండగానే ఫీల్డర్ వికెట్ కీపర్‌కు బంతిని అందించడం లాథమ్ వికెట్లను గిరాటేయడం జరిగిపోయింది. దీంతో వన్డే వరల్డ్‌కప్‌లో తొలి మ్యాచ్ ఆడుతోన్న సూర్య 4 బంతుల్లో 2 పరుగులు చేసి నిరాశగా పెవిలియన్ చేరాల్సి వచ్చింది. అయితే కోహ్లి స్వార్థం వల్లే సూర్య రనౌటయ్యాడని ఫ్యాన్స్ ఆరోపిస్తున్నారు. వికెట్ల మధ్య వేగంగా పరిగెత్తుకుంటూ వెళితే తేలిగ్గా సింగిల్ వచ్చేదని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. వాస్తవానికి నాన్‌స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న బ్యాటర్ వేగంగా పరిగెత్తడానికి అవకాశం ఉంటుంది. అందులోనూ కోహ్లి లాంటి ఫిట్‌గా ఉండే ఆటగాడు వేగంగా పరిగెత్తగలడు. అయినా సరే కోహ్లి ఫీల్డర్‌ను గమనిస్తూ పరిగెత్తకుండా ఆగిపోయాడు. మరో కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ మాత్రం ఇది సూర్య తప్పిదం అని అభిప్రాయపడుతున్నాడు. సూర్యకోహ్లి వైపు చూస్తున్నాడు. కానీ కోహ్లి మాత్రం బంతివైపు చూస్తున్నాడు. సూర్య ఔట్ కావడం బాధించింది. వరల్డ్‌కప్ ఫస్ట్ మ్యాచ్‌లోనే రనౌట్‌గా వెనుదిరగాలని ఎవరూ కోరుకోరు అని కామెంట్రీ సమయంలో మంజ్రేకర్ వ్యాఖ్యానించాడు. సాధించాల్సిన రన్ రేట్ ఓవర్‌కు ఆరు పరుగులోపే ఉన్నప్పుడు సూర్య ఆ పరుగు కోసం ప్రయత్నించకుండా ఉంటే బాగుండేది. కానీ కొందరు నెటిజన్లు మాత్రం కోహ్లినే తప్పుబడుతున్నారు. 2020 ఐపీఎల్ ఫైనల్లో సెటిల్ అయిన బ్యాటర్ రోహిత్ కోసం వికెట్ త్యాగం చేసిన సూర్య ఇప్పుడు కూడా అలాగే చేశాడని కొందరు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. రనౌట్ విషయంలో తప్పు ఎవరిదైనా కావచ్చుకానీ భారత్‌ను మాత్రం సూర్య త్వరగా ఔట్ కావడం ఒకింత కంగారుపెట్టింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో 273 పరుగులకు ఆలౌట్ కాగా భారత్‌కు ఓపెనర్లు రోహిత్, గిల్ తొలి వికెట్‌కు 71 పరుగులజోడించి శుభారంభం అందించారు. కానీ రోహిత్, గిల్ 5 పరుగుల వ్యవధిలో ఔటయ్యారు. ఈ దశలోకోహ్లి, శ్రేయస్ అయ్యర్ మూడో వికెట్‌కు 52 పరుగులు జోడించారు. నాలుగో వికెట్‌కు కోహ్లి, రాహుల్ 54 పరుగులు జోడించారు. ఈ భాగస్వామ్యం బలపడుతుండగా, శాంటర్న్‌రాహుల్‌ను ఎల్బీగా ఔట్ చేశాడు. తర్వాత కాసేపటికే జట్టు స్కోరు 191 పరుగుల వద్ద సూర్య రనౌట్ అయ్యాడు.

## సిగ్గుపడితే పాకిస్థాన్‌కు వచ్చేయ్..

### ఇండియన్ జర్నలిస్ట్‌పై కనేరియా ఫైర్!

ఇస్లామాబాద్: భారత మహిళా జర్నలిస్ట్ ది వైర్ సీనియర్ ఎడిటర్ ఆర్ఫా ఖనుమ్ షెర్వానీపై పాకిస్తాన్ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా మండిపడ్డాడు. భారతీయురాలిగా ఉండేందుకు సిగ్గుపడితే పాకిస్తాన్‌కు వచ్చేయాలని సూచించాడు. వన్డే ప్రపంచకప్ నేపథ్యంలో భారత అభిమానుల ప్రవర్తనను తప్పుబడుతూ ఖనుమ్ షెర్వానీ ట్వీట్ చేయగా డానిష్ కనేరియా ఘాటుగా స్పందించాడు. ప్రపంచకప్ మ్యాచ్‌ల సందర్భంగా భారత అభిమానులు హద్దులు దాటి ప్రవర్తిస్తున్నారు. వారి ప్రవర్తన భారతీయురాలిగా నాకే ఇబ్బందిగా, సిగ్గుగా అనిపిస్తోంది. ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడానికి తీసుకొచ్చే క్రీడలను కూడా మోడీ, ఆరెస్సెస్ విద్వేషం నాశనం చేసిందని అని ఖనుమ్ షెర్వానీ ట్వీట్ చేసింది. ఈ ట్వీట్‌పై డానిష్ కనేరియా ఘాటుగా స్పందించాడు. భారతీయురాలిగా సిగ్గుపడితే మా దేశం పాకిస్తాన్‌కు వచ్చేయండి. మీలాంటి వారికి భారత్‌లో చోటు లేదు. ప్రపంచకప్‌తో భారత్‌లో చాలా మంది ప్రజలు ఆస్వాదిస్తున్నారని ఖచ్చితంగా చెప్పగలను అని డానిష్ కనేరియా ట్వీట్ చేశాడు. ప్రస్తుతం ఈ ట్వీట్లు నెట్టింట వైరల్‌గా, కనేరియాకు భారత అభిమానులు మద్దతు తెలుపుతున్నారు. హిందువైన కనేరియా పాకిస్తాన్ తరఫున 61 టెస్టులు, 18 వన్డేలు ఆడాడు. తాజా నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఫొటోలను కూడా కనేరియా ట్విటర్ వేదికగా పంచుకున్నాడు. ఈ ఫొటోలను చూసి అవాక్కైన నెటిజన్లు పాకిస్తాన్‌లో ఇది ఎక్కడ? అని ప్రశ్నిస్తున్నారు. అక్కడ నవరాత్రి ఉత్సవాలు కూడా జరుపుతారా? అని అడుగుతున్నారు. దేశ విభజన సమయంలో కొందరు హిందువులు అక్కడే ఉండిపోయారు. అలా ఉండిపోయిన కుటుంబాల్లో కనేరియా ఫ్యామిలీ ఒకటి. భారత్‌పై అతను ప్రేమ చూపించడం ఇదే తొలిసారి కాదు. భారత ప్రధాని నరేంద్ర మోడీని కనేరియా విపరీతంగా అభిమానిస్తాడు. ఆయన పుట్టినరోజుకు విషెస్ కూడా తెలియజేశాడు. ఈ క్రమంలో కనేరియా సొంత అభిమానుల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు.

## స్టార్ ఓపెనర్‌గా అరుదైన ఘనతను సొంతం చేసుకున్న శుభ్‌మన్‌గిల్



ధర్మశాల: టీమిండియా స్టార్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగంగా 2000 పరుగుల మైలురాయిని అందుకున్న బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. వన్డే ప్రపంచకప్ 2023లో భాగంగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో శుభ్‌మన్‌గిల్ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో ట్రెంట్ బౌల్ట్ వేసిన 7వ ఓవర్‌లో నాలుగో బంతిని బౌండరీ బాది వన్డేల్లో 2000 పరుగుల మైలురాయి అందుకున్నాడు. 38 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఫీట్ సాధించిన శుభ్‌మన్‌గిల్ అత్యంత వేగంగా 2000 పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో హషీమ్ ఆమ్లా 12 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టాడు. 40 ఇన్నింగ్స్‌ల్లోనే 2000 పరుగులు పూర్తి చేసుకున్న హషీమ్ ఆమ్లా ఇప్పటి వరకు అగ్రస్థానంలో ఉండగా శుభ్‌మన్‌గిల్ వెనక్కి నెట్టాడు. అతనితో పాటు 45 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్‌సాధించిన జహీర్ అబ్బాస్, కెవిన్ పీటర్సన్, బాబర్ ఆజామ్, రాసీ వాన్ డెర్ డస్సెన్‌లను కూడా గిల్ అధిగమించాడు. ఈ మ్యాచ్‌లో 5 బౌండరీలతో మంచి టచ్‌లో కనిపించిన శుభ్‌మన్‌గిల్ ఫెర్గూసన్ షార్ట్ పిచ్ బాల్‌కు క్యాచ్ ఔటై వెనుదిరిగాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 273 పరుగులకు ఆలౌటైంది. డారిల్ మిచెల్ సెంచరీతో చెలరేగగా రచిన్‌రవీంద్ర హాఫ్ సెంచరీతో రాణించాడు. టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ కివీస్ పతనాన్ని శాసించాడు. కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీయగా బుమ్రా, సిరాజ్ తలో వికెట్ దక్కించుకున్నారు.

## 48 యేళ్ల ప్రపంచకప్ చరిత్రలో ఒకే ఒక్కడు!




ధర్మశాల: టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ సంచలన ప్రదర్శనతో అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు. 48 యేళ్ల ప్రపంచకప్ చరిత్రలో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేసిన తొలి బౌలర్‌గా నిలిచాడు. వన్డే ప్రపంచకప్ 2023లో భాగంగా న్యూజిలాండ్‌తో తొలి అవకాశాన్ని అందుకున్న మహమ్మద్ షమీ సంచలన బౌలింగ్‌తో నిప్పులు చెరిగాడు. హార్దిక్ పాండ్యా గాయంతో తుది జట్టులో చోటు దక్కించుకున్న షమీ ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక వికెట్లు తీసిన తొలి భారత బౌలర్‌గా నిలిచాడు. వన్డే ప్రపంచకప్‌లో ఇప్పటి వరకు 12 ఇన్నింగ్స్‌లు ఆడిన షమీ 36 వికెట్లతో సత్తా చాటాడు. 48 యేళ్ల ప్రపంచకప్ చరిత్రలో 12 ఇన్నింగ్స్‌ల తర్వాత షమీ సాధించిన రికార్డులను మరే బౌలర్ కూడా అందుకోలేదు. అత్యధిక వికెట్లు, ఎక్కువసార్లు అయిదు వికెట్ల ఘనత అందుకోవడంతో పాటు మెరుగైన యావరేజ్, తక్కువ స్ట్రైక్‌రేట్‌తో బౌలింగ్ చేసిన బౌలర్‌గా మహమ్మద్ షమీ గుర్తింపు పొందాడు. ప్రపంచకప్ చరిత్రలో 12 ఇన్నింగ్స్‌ల్లో మిచెల్ స్టార్క్ 31 వికెట్లు తీయగా, లసిత్ మలింగా 26 వికెట్లు తీసారు. ఈ ఇద్దరిని తాజా ఇన్నింగ్స్‌తో షమీ అధిగమించాడు. చివరి మూడు వన్డేల్లో షమీ రెండు సార్లు అయిదు వికెట్ల ఘనతను అందుకోవడం విశేషం. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 273 పరుగులకు ఆలౌటైంది. డారిల్ మిచెల్ సెంచరీతో చెలరేగగా రచిన్‌రవీంద్ర హాఫ్ సెంచరీతో రాణించాడు. టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీ కివీస్ పతనాన్ని శాసించాడు. కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీయగా, బుమ్రా, సిరాజ్ తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం లక్ష్యఛేధనకు దిగిన భారత్ నిలకడగా ఆడుతోంది. ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్‌గిల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. తొలి వికెట్‌కు 71 పరుగులు జోడించిన అనంతరం రోహిత్, శుభమన్‌గిల్ 5 పరుగుల వ్యవధిలో వెనుదిరిగారు. ఈ పరిస్థితుల్లో ధాటిగా ఆడిన శ్రేయస్ అయ్యర్‌ను ట్రెంట్ బౌల్ట్ షార్ట్ పిచ్ బాల్‌తో బోల్తా కొట్టించాడు. దాంతో భారత్ 128 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయింది. క్రీజులోకి వచ్చిన కెఎల్ రాహుల్, కోహ్లి నిలకడగా ఆడుతున్నారు.

# దిగ్గజ కంపెనీలు ఉక్కిరిబిక్కిరి!

న్యూఢిల్లీ, అక్టోబరు 22: 140 కోట్లకుపైగా జనాభా కలిగిన భారతదేశంలో అనేక ఇతర దేశాలకు చెందిన బహుళజాతి సంస్థలు తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నాయి. ఇందులో చాలా కంపెనీలు స్నేహపూర్వక దేశాలకు చెందినవే. అయితే



ప్రస్తుతం ఆదాయపు పన్ను చట్టంపై అక్టోబరు 19న సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు దేశంలో వ్యాపారాలు చేస్తున్న అనేక బహుళ జాతి (ఎంఎన్‌సి) కంపెనీలకు ఆందోళన కలిగిస్తోంది. ఎందుకంటే ఈ తీర్పు వల్ల వారు అధిక పన్నులు చెల్లించాల్సి రావొచ్చు. అలాగే అదనపు పన్ను చెల్లించడంతో పాటు గతంలోని కేసులను కూడా తిరిగి తెరవడానికి దారితీయవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పన్ను ఒప్పందాల ప్రకారం, 'అత్యంత అనుకూలమైన దేశం' నిబంధన ఆదాయపు పన్ను చట్టం కింద నోటిఫై చేయబడే వరకు స్వయంచాలకంగా ట్రిగ్గర్ కాదంటూ సుప్రీం ధర్మాసనం సంచలన తీర్పును వెలువరించింది. దీని కారణంగా ప్రభుత్వానికి మిలియన్ డాలర్ల అదనపుపన్ను రాబడులు వచ్చే అవకాశం ఉంది. తీర్పుకు అనుగుణంగా పన్నుఅధికారులు తాజాగా చర్యలు చేపట్టి పెండింగ్‌లో ఉన్న అంశాలను కూడా పునరుద్ధరించే అవకాశం ఉందని ఎకెఎం గ్లోబల్ టాక్స్ పార్ట నర్ అమిత్ మహేశ్వరి పేర్కొన్నారు. ద్వంద్వ పన్నుల ఎగవేత ఒప్పందాల వర్తించే తేదీని, మోస్ట్‌ఫేవర్డ్ నేషన్ నిబంధనలకు దాని సంబంధాన్ని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. దీంతో కోర్టులో పెండింగ్‌లో ఉన్న 11 పిటిషన్లు పరిష్కరించబడ్డాయి. ఏప్రిల్ 2021లో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును పక్కనబెట్టి సుప్రీం కోర్టు డివిజన్ బెంచ్ ఈ తీర్పును వెలువరించింది. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్‌లో సభ్యులుగా ఉన్న దేశాలతో వివిధ భారతీయ ఒప్పందాల్లో ఉన్న ఎంఎఫ్ఎన్ క్లాజ్ వివరణతో కూడిన ఢిల్లీ హైకోర్టు నిర్ణయాల నుంచి అప్పీళ్లు తలెత్తాయి. ద్వైపాక్షిక ఒప్పందాలు నెదర్లాండ్స్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ మధ్య ఉన్నాయి. మొత్తానికి దీంతో ఆదాయపు పన్ను అధికారులు పాత కేసులను తిరిగి తోడే అవకాశం ఉందని తెలుస్తోంది.

## బ్లూ ఆధార్ కార్డుతో ఉపయోగాలెన్నో..

న్యూఢిల్లీ, అక్టోబరు 22: దేశంలోని ప్రజలకు ఆధార్ కార్డును భారత ప్రభుత్వం తప్పనిసరి చేసిన విషయం విదితమే. ప్రభుత్వం నుంచి ఎలాంటి సంక్షేమ పథకాలు, సబ్సిడీలు పొందాలన్నా, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకుల్లో పనులు కావాలన్నా ఇది తప్పనిసరి. 12 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య కలిగిన కార్డులను కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న విషయం విదితమే. అయితే 2018లో బ్లూ ఆధార్ కార్డులను ప్రవేశపెట్టింది. అయితే ఈ ప్రత్యేక గుర్తింపు కార్డులు ఐదేళ్లలోపు పిల్లల కోసం తీసుకురాబడింది. కానీ ఐదేళ్లు నిండిన తర్వాత మాత్రం ఇది పనిచేయదు. సాధారణ ఆధార్ వినియోగదారుల మాదిరిగా వేలిముద్రలు, రెటీనా వివరాలు బ్లూ కార్డుల్లో 5 యేళ్లు నిండిన తర్వాత పొందుపరిచి అప్‌డేట్ చేస్తారు. పిల్లలకు బ్లూ ఆధార్ కార్డు పొందడానికి తల్లిదండ్రులు అవసరమైన డాక్యుమెంట్లతో దగ్గరలోని ఆధార్ కేంద్రాన్ని సంప్రదించాలి. కార్డును పొందేందుకు అడ్రస్ ప్రూఫ్, సదరు పిల్లల బర్త్ సర్టిఫికెట్ తమతో పాటు తీసుకెళ్లాలి. దరఖాస్తు ఫారమ్‌తో పాటు సర్టిఫికెట్లను జతచేయాలి. తల్లిదండ్రుల ఆధార్ వివరాలతో పాటు మొబైల్




నంబర్ వివరాలు జతచేయాలి. కార్డుపై ముద్రించేందుకు ఆధార్ కేంద్రంలో చిన్నారుల ఫోటోను తీస్తారు. అన్ని వివరాలు వెరిఫై చేసిన తర్వాత 60 రోజుల్లోపు బ్లూ ఆధార్ కార్డు జారీ అవుతుంది. బ్లూ ఆధార్‌కార్డును పిల్లలకు గుర్తింపు రుజువుగా వినియోగించవచ్చు. బ్లూ ఆధార్ కార్డు సహాయంతో పిల్లలు అర్హత కలిగిన ప్రభుత్వ సబ్సిడీ పథకాలను పొందవచ్చు. పిల్లలకు మధ్యాహ్న భోజన స్కీమ్ పొందడానికి ఈ బ్లూ ఆధార్‌కార్డు ఉపయోగపడుతుంది. నకిలీ-నిజమైన విద్యార్థుల వివరాలను వినియోగించుకుంటుంది. అలాగే అడ్మిషన్ ప్రక్రియ కోసం తల్లిదండ్రులు బ్లూ ఆధార్ కార్డులను అందించాలని అనేక పాఠశాలలు పట్టుబడుతున్నాయి. పసిబిడ్డను నమోదు చేయడానికి తల్లిదండ్రులు హాస్పిటల్ డిశ్చార్జ్ స్లిప్ లేదా జనన ధృవీకరణ పత్రాన్ని అందించాల్సి ఉంటుంది.

## స్టాక్ మార్కెట్ ఆదాయానికి పన్ను ఇలా లెక్కిస్తారు..

ముంబై, అక్టోబరు 22: ప్రస్తుతం దేశంలో చాలామంది తమ డబ్బును స్టాక్ మార్కెట్ ఈక్విటీల్లో పెట్టుబడులుగా పెడుతున్నారు. పెట్టుబడులపై పెరుగుతున్న అవగాహనతో యువత ఎక్కువగా తమ డబ్బును స్టాక్ మార్కెట్ సాధనాల్లో ఇన్వెస్ట్ చేసి మంచి రాబడులను పొందుతున్నారు. అయితే ఇప్పుడు చాలా మందిలో ఉండే అనుమానం దీని నుంచి వచ్చిన ఆదాయానికి ఎలా పన్ను లెక్కిస్తారు అన్నదే. అసలు దీనిపై పన్నులు చెల్లించాలా, అక్కర్లేదా అనే విషయాలు తెలుసుకోవాలి. స్టాక్ మార్కెట్లో కొనుగోలుచేసిన షేర్లను విక్రయించడం ద్వారా వచ్చిన ఆదాయం బిజినెస్ ఆదాయం లేదా కేపిటల్ గెయిన్స్ విభాగం కింద చూపించాల్సి ఉంటుంది. అంటే ఇటీవల మార్కెట్ల ర్యాలీ కారణంగా వాటాలు విక్రయించి లాభాలు సంపాదించిన వారు దీనిని తప్పకుండా గ్రహించాల్సి ఉంటుంది. అయితే పన్నును మీరు అమ్మిన షేర్లను ఎంత కాలం పాటు హోల్డ్ చేశారనే ప్రాతిపదికన లెక్కించడం జరుగుతుంది. షేర్లను 12 నెలల కంటే తక్కువ



కాలంలో కొనుగోలు చేసి అమ్మితే సదరు లాభాలపై షార్ట్ టర్మ్ కేపిటల్ గెయిన్స్, అలాగే 12 నెలల కాలం తర్వాత విక్రయిస్తే దానిపై లాంట్ టర్మ్ కేపిటల్ గెయిన్స్ టాక్స్ విధించబడుతుంది. మీరు ట్రేడింగ్ పోర్ట్‌ఫోలియోలో షేర్లను కలిగి ఉన్నట్లయితే, వాటి విక్రయం, కొనుగోలు కారణంగా వచ్చే ఆదాయం లేదా నష్టాన్ని వ్యాపార ఆదాయంగా పరిగణిస్తారు. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్‌లలో ట్రేడింగ్ వల్ల వచ్చే ఆదాయాన్ని నాన్ స్పెక్యులేటివ్ వ్యాపార ఆదాయంగా పరిగణించబడుతుంది. ఆదాయపు పన్ను చట్టం ప్రకారం షార్ట్‌టర్మ్ కేపిటల్ గెయిన్స్ కింద 15శాతం, లాంగ్ టర్మ్ కేపిటల్ గెయిన్స్ కింద 10శాతం సంపాదించిన లాభాలపై పన్ను వసూలు చేయడం జరుగుతుంది. అలాగే ఐపిఒల నుంచి సంపాదించిన ఆదాయాన్ని కూడా ఇదే ప్రాతిపదికన లెక్కిస్తారు. కానీ ఇందులో హోల్డింగ్ పిరియడ్ షేర్లను అలాట్‌చేసిన రోజు నుంచి లెక్కించడం జరుగుతుంది.

## హెచ్‌ఎస్‌బిసి మెసేజ్‌లు బ్లాక్ !

న్యూఢిల్లీ, అక్టోబరు 22: ప్రముఖ అంతర్జాతీయ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌ఎస్‌బిసి తన ఉద్యోగులు ఆఫీస్ మొబైల్ ఫోన్ల నుంచి మెసేజ్‌లు పంపే వీలు లేకుండా కట్టడి చేస్తోంది. అనధికారిక కమ్యూనికేషన్ పద్ధతులను ఉపయోగించడంపై రెగ్యులేటరీ సంస్థలు ఇటీవల చర్యలు చేపట్టిన నేపథ్యంలో హెచ్‌ఎస్‌బిసి తమ సిబ్బందిని ఆఫీస్ ఫోన్‌లలో సందేశాలు పంపకుండా బ్లాక్ చేస్తోంది. కంపెనీ ఉద్యోగులకు జారీ చేసిన ఫోన్‌లలో మెసేజ్ ఫంక్షన్‌ను డిసేబుల్ చేసే ప్రక్రియలో ఉందన్న విషయం తెలిసిన కొందరు వ్యక్తుల ద్వారా తెలిసింది. అంటే బ్యాంకు సిబ్బంది తమ ఆఫీస్ ఫోన్ల నుంచి సందేశాలు పంపలేరు. స్వీకరించలేరు. కాగా హెచ్‌ఎస్‌బిసి ఇప్పటికే సిబ్బంది వర్క్ ఫోన్‌లలో వాట్సాప్ ఉపయోగించకుండా బ్లాక్ చేసింది. అయితే కీలకమైన బాధ్యతల్లో ఉన్న కొంతమంది ఉద్యోగులకు మాత్రం దీని నుంచి మినహాయింపు ఇచ్చినట్లు తెలిసింది. వారు తమ వర్క్ ఫోన్ల నుంచి మెసేజ్‌లు పంపించే అవకాశం ఉంది. ఇక ఉద్యోగుల వ్యక్తిగత ఫోన్లపై ఎలాంటి ఆంక్షలూ లేవు. రెగ్యులేటరీ నిబంధలకు అనుగుణంగా ఆమోదించిన కమ్యూనికేషన్ పద్ధతులను అవలంభిస్తున్నట్లు హెచ్‌ఎస్‌బిసి బ్యాంకు ప్రతినిధి చెప్పారు.

# వాణిజ్యం

## పవర్, ఐటి రంగాల్లో విదేశీ నిధుల ఉపసంహరణ

ముంబై, అక్టోబరు 22: ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లో ఉన్నటువంటి అనిశ్చితి పరిస్థితుల కారణంగా భారత మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్లు ఎక్కువగా తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నారు. అక్టోబరు నెలలో పవర్, బిల్డింగ్ మెటీరియల్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) రంగానికి చెందిన స్టాక్స్‌లలో విదేశీ పెట్టుబడిదారులు ఎక్కువగా అమ్మకాలు జరిపారని ఒక నివేదిక పేర్కొంది. ముఖ్యంగా విద్యుత్ రంగం నుంచి రూ.2,069 కోట్లు, మౌలిక సదుపాయాలు, ఐటి రంగాల నుంచి రూ.1500 కోట్లు చొప్పున, ఆయిల్ అండ్ గ్యాస్ నుంచి రూ.1438 కోట్ల నిధులను వెనక్కి తీసుకున్నట్లు డేటా చూపించింది. పెరుగుతున్న అమెరికా బాండ్ ఈల్డ్స్‌ల వల్ల అక్టోబరు నెల ప్రారంభంలో దాదాపు 10వేల కోట్ల రూపాయల షేర్ల విక్రయాలు జరిగాయని నివేదిక పేర్కొంది. అదే సమయంలో టెలికాం, మౌలిక రంగ షేర్లలో నికర పెట్టుబడులు సానుకూలంగా ఉండడం విశేషం.



## ఇన్వెస్టర్లకు లాభాలు తెచ్చిన మల్టీబ్యాగర్ స్టాక్

ముంబై, అక్టోబరు 22: దీర్ఘకాలం ఎందుకు పెట్టుబడులను కొనసాగించాలో మల్టీబ్యాగర్ షేర్లను చూస్తే తెలుస్తుంది. వేల రెట్ల రాబడులను అందించి కోటీశ్వరులను చేస్తున్నారు. అయితే ఆదిత్య విజన్ లిమిటెడ్ కంపెనీ షేర్లు కేవలం మూడేళ్ల కాలంలో ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రాబడులను అందించి వారి తలరాతను మార్చేసింది. ఈ కాలంలో మల్టీ-బ్రాండ్ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ చైన్ షేర్లు 10వేల శాతం కంటే ఎక్కువ రాబడిని పెట్టుబడిదారులకు అందించింది. మూడేళ్ల కిందట ఆదిత్య విజన్ కంపెనీ షేర్ ధర 11 డిసెంబర్ 2020న రూ.26.60 వద్ద ఉంది. అయితే ప్రస్తుతం స్టాక్ ధర రూ.2,700 స్థాయికి చేరుకుంది. అంటే గడచిన మూడేళ్లలో 10,046 శాతం రాబడిని అందించింది. ఈ లెక్కన ఎవరైనా పెట్టుబడిదారుడు మూడేళ్ల కిందట కంపెనీ షేర్లలో లక్ష రూపాయలు పెట్టుబడిగా పెట్టి దానిని ఇప్పటి వరకు కొనసాగించి ఉన్నట్లయితే వారు కోటీశ్వరులుగా మారి ఉండేవారు. ప్రస్తుతం ఈ షేర్ల విలువ సుమారు కోటీ రూపాయలు దాటింది. ఏప్రిల్ 19, 2023న కంపెనీ షేర్లు రూ.1,426.10గా ఉంది. అలాగే ఆరు నెలల కిందట ఎవరైనా ఇన్వెస్టర్ కంపెనీ షేర్లలో పెట్టుబడులు పెట్టినట్లయితే ప్రస్తుతం 90శాతం లాభాన్ని పొందేవారు. అలాగే యేడాది ఇప్పటి వరకు ఆదిత్య విజన్ షేర్లు 76శాతం పెరిగాయి. 1999లో పాట్నాలో స్థాపించబడిన కంపెనీ ప్రస్తుతం జార్ఖండ్, బీహార్, ఉత్తరప్రదేశ్‌లలో 100కిపైగా షోరూమ్‌లను నిర్వహిస్తోంది.



## పెరిగిన విదేశీ కరెన్సీ నిల్వలు

ముంబై, అక్టోబరు 22: భారత విదేశీ నిల్వలు అక్టోబరు 13తో ముగిసిన వారానికి 1.15 బిలియన్ డాలర్లు పెరిగి 585.89 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బిఐపేర్కొంది. అంతకుముందు వారంలో మొత్తంనిల్వలు 2.17బిలియన్ డాలర్లు తగ్గి 584.7 బిలియన్‌డాలర్లుగా ఉన్నాయి. అనేక వారాలుగా క్షీణతగా ఉన్న నిల్వలు ఈసారి పెరగడం విశేషం. ఇంతకుముందు అక్టోబరు 2021లో విదేశీ నిల్వలు ఆల్-టైమ్ గరిష్టానికి 645 బిలియన్లకు చేరుకుంది. ఆతర్వాత ప్రపంచదేశాల్లో ఆర్థిక అస్థిరత, సవాళ్లు, ఒత్తిళ్లు, సంక్షోభం కారణంగా నిల్వలుతగ్గాయి. అలాగే అక్టోబరు 13తో ముగిసిన వారానికి, విదేశీకరెన్సీ ఆస్తులు 178 మిలియన్‌డాలర్లు తగ్గి 519.351 బిలియన్‌డాలర్లకు చేరుకున్నాయి. సమీక్షవారంలో బంగారం నిల్వలు 1.268 బిలియన్ డాలర్లు పెరిగి 43.575 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బిఐ తెలిపింది. అపెక్స్ బ్యాంకు డేటా ప్రకారం, రిపోర్టింగ్‌వారంలో ఐఎంఎఫ్‌లో భారతదేశ రిజర్వ్‌స్థానం 8మిలియన్ డాలర్లు తగ్గి 4.975బిలియన్ డాలర్లకుచేరుకుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.